ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

***Đèþ$…VæüâæýĐéÆæÿ…, Đèþ*Ça 13, 2001***

వాల్యూం -- III నంబరు -- 4

శకసంవత్సరము - 1922, ఫాల్గుణ -22

***TUESDAY, THE 13th MARCH, 2001***

VOL-- III No. 4

22 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( నాల్గవ సమావేశము : పదహారవ రోజు )**
**మంగళవారము, మార్చి 13, 2001**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదాతీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వ్రాతపూర్వకసమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

2001, ఆంధ్రప్రదేశ్ కారాగారాల అభివృద్ధి బిల్లు

7. 2001-2002 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . V -- రెవెన్యూ, జిల్లా పరిపాలన

అభ్యర్థన నెం . VI -- స్టాంపులు, రిజిస్ట్రేషను

అభ్యర్థన నెం . XXXVI -- ప్రకృతివైపరీత్యాలు

అభ్యర్థన నెం . LIII -- ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు

అభ్యర్థన నెం . VIII -- వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం . VII -- అబ్కారీ పరిపాలన

అభ్యర్థన నెం . XXXVII -- మతసంబంధ దేవాదాయముల నిర్వహణ

(ప్రతిపాదించబడినవి)

8. హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్

హైదరాబాద్ పాత నగరంలో 9-3-2001 తేదీ నాడు జరిగిన సంఘటన గురించి

9. సభా కార్యక్రమము

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో బాల కార్మికులను గురించి, ప్రభుత్వం తీసుకొన్న నివారణ చర్యలను గురించి

11. ప్రభుత్వ బిల్లులు

1. 2000, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 37/2000)

2. 2001, ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగు మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 9/2001)

12. ప్రకటన

బిల్లులకు సవరణలు ప్రతిపాదించుట గురించి

13. 2001-2002 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలకై చర్చ (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

### వాయిదాతీర్మానముల అనుమతి గురించి

MADAM SPEAKER: I have received one notice for adjournment motion given by Sri N.Narasimhaiah and others regarding the loss of four hundred lives besides losing source of livelihood during the construction of Srisailam Hydro-Electric Project, causing panic among the public. It has been disallowed.

(Interruptions from Sri N.Narasimhaiah)

Let us go to question hour. Question No.1643 (H)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూపసమాధానములు

### డ్రాయింగు, చేతివృత్తి ఉపాధ్యాయుల నియామకం

ప్రశ్న నెం .141(1643-హెచ్)

శ్రీ బి. సత్యానంద రావు (కొత్తపేట) : గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ప్రాథమిక విద్యాస్థాయిలో బోధించడానికి తగినంత మంది డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్ లేరనే విషయం నిజమేనా?

ఆ. అయితే, సదరు టీచర్లను నియమించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?

ఇ. లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

అ. క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ పోస్టులు ప్రాథమిక విద్యాస్థాయిలో ఉండవు. ఈ పోస్టులు హైస్కూలు స్థాయిలో మాత్రమే ఉంటాయి.

ఆ. అట్టి ప్రతిపాదన ఏదీ లేదు. ప్రాథమిక స్థాయిలో మౌళిక అంశాలను మాత్రమే బోధించడము అవుతున్నది. ప్రాథమిక పాఠశాల దశ తరువాత మాత్రమే వృత్తి విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టడ మయింది.

ఇ. ప్రాథమిక పాఠశాలల కోసం ప్రస్తుతమున్న సిబ్బంది విధానంలో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్ల ఏర్పాటుకు నిబంధన ఏదీ లేదు.

శ్రీ బి. సత్యానంద రావు: మేడమ్, హైస్కూల్ స్థాయి పాఠశాలలలో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పడం ద్వారా, ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులలో మంచి ఫలితాలు రావడానికి ఉపయోగిస్తాయి. చేతి వృత్తులు నేర్పడం ద్వారా వృత్తి విద్యను ప్రోత్సహించడానికి ఉపయోగించే క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని ఖాళీగా ఉన్నాయి? ఎప్పుడు వాటిని భర్తీ చేస్తారు? రాష్ట్రవ్యాప్తంగా ఎప్పటి వరకూ వివిధ డి.ఎస్.సిలలో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు ఎన్నిటిని భర్తీ చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలలలో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. 23 జిల్లాలలో1875 డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వివిధ డి.ఎస్.సిలలో ఎంత మంది ఈ టీచర్స్ భర్తీ అయినారని అడిగారు. ఆ వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు. గౌరవ సభ్యునికి తరువాత అందచేస్తాను. మొత్తం 1994,95,96,97,98,99,2000 డి.ఎస్.సిల ద్వారా ఇప్పటి వరకూ 1,00,552 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చెయ్యడం జరిగింది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : మేడమ్, స్కూల్ లెవెల్‌లో గతంలో క్రాఫ్ట్స్, వృత్తి విద్యలకు సంబంధించిన విధానాలే కాకుండా, డ్రాయింగ్‌లో కూడా చర్యలు తీసుకునే వారు. దీని వల్ల విద్యార్థులలో క్రియేటివిటీ ఉండేది. స్కూల్ వరకూ బాగానే ఉంది. అదే విధంగా ప్రయిమరీలో కూడా గార్డెనింగ్ ఉం డేది. ఇప్పుడు గార్డెనింగ్ ఎక్కడా లేదు. డ్రాయింగ్, క్రాఫ్ట్స్ విషయాలకు సంబంధించి, కన్సాలిడేటెడ్ పేతో పోస్టులను భర్తీ చేస్తారా? వొకేషనల్ సెంటర్స్ పెట్టారు. కంప్యూటర్స్ ఉన్నా, లింకేజిని స్కూల్స్ సవ్యంగా ఉపయోగించుకోవడం లేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే, వొకేషనల్ కోర్సులను లింకేజీ ద్వారా అందరూ ఉపయోగించుకునేట్లుప్రభుత్వం చేస్తుందా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : విద్యార్థులలో నైతిక విలువలు పడిపోతున్న ఈ రోజులలో విద్యా బోధన ద్వారా యువతరంలో తీసుకురావలసిన మార్పులు తీసుకురాలేకపోతున్నామన్న ఆవేదన పడుతున్న ఈ రోజులలో ఇది ముఖ్యమైన ప్రశ్న.

గతంలో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు అంటే 10వ తరగతి వరకూ సిటిజన్‌షిప్ ట్రెయినింగ్, మోరల్ ఇన్‌స్ట్రక్షన్స్ కోసం కొంత కాల వ్యవధి కేటాయించడం ఉండేది. డ్రాయింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, గేమ్స్ సిలబస్‌లో కంపల్సరీగా ఒక భాగంగా ఉండేవి. ఈ నాడు అవన్నీ అదృశ్యమయినాయి. వాటిని రివైవ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? వాటి అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందా? గుర్తిస్తే ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. రఘునాథ రెడ్డి (నల్లమడ) : రాష్ట్రంలో 193 జూనియర్ కళాశాలలు బైఫర్‌కేట్ చేసినప్పుడు క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులను రద్దు చేసి, వాటి స్థానంలో హెడ్‌మాస్టర్ పోస్టులను భర్తీ చేసిన మాట వాస్తవమేనా? 17 స్కూల్స్‌లో వొకేషనల్ కోర్సులను ఏర్పాటు చేశారు. మిగతా స్కూల్స్‌లో కూడా వాటిని ఏర్పాటు చేస్తారా? వొకేషనల్ కోర్సులను బోధిస్తున్న పార్ట్‌టైం టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేసే అవకాశం ఉందా?

శ్రీ కడియం శ్రీహరి: అప్పలసూర్యనారాయణగారు అడిగారు. క్రాఫ్ట్స్ అం డ్ డ్రాయింగ్ టీచర్స్ నియామకాలకు సంబంధించి, పాఠశాల స్థాయిలో ఈ కోర్సులను ఆఫర్ చేసే విషయంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని అడిగారు. బేసిక్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన కోర్సులను ఆఫర్ చేశాము. టైలరింగ్, వీవింగ్, కార్పెంటరీ, అగ్రికల్చర్. వీటి విషయంలో ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ పెడుతూ వచ్చాము. అయితే మారుతున్న పరిజ్ఞానాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకుని, క్రాఫ్ట్ కోర్సులను మోడిఫై చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందుకే ఖాళీలను భర్తీ చెయ్యలేకపోయాము. త్వరలోనే ఎటువంటి కోర్సులను ప్రారంభిస్తే ఉపయోగంగా ఉంటుందనేది ఆలోచించి, రివైజ్డ్ కోర్సులను డిసైడ్ చేసి, వేకెన్సీలను ఫిలప్ చేస్తాము. రాజ్యలక్ష్మిగారు మంచి ప్రశ్న వేశారు. మోరల్ వేల్యూస్ గురించి, ఫిజికల్ ఎడ్యుకేషన్ గురించి అడిగారు. మా స్ట్రాటజీ పేపర్‌లో అదే చెప్పాము. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మార్నింగ్ అసెంబ్లీ కంపల్సరీ చేస్తున్నాము. ప్రతి రోజు విద్యార్థులకు నీతికి సంబంధించి కానీ, గొప్ప వ్యక్తులకు సంబంధించి కానీ తెలియచేసే విధంగా ''సూక్తిసుధ'' అనే బుక్‌ను రీసెంట్‌గా పబ్లిష్ చేశాము. నీతి కథలు, మంచి ఈవెంట్స్ గురించి రోజుకు ఒక కథ చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. మోరల్ వేల్యూస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కరిక్యులంలో కంపల్సరీ సబ్జెక్ట్స్‌గా పెట్టడం జరుగుతుంది. రఘునాథ రెడ్డిగారు చెప్పారు. అన్ని స్కూల్స్‌లో వొకేషనల్ కోర్సులను పెడతారా అన్నారు. అదే గవర్నమెంట్ పాలసీ. దశల వారీగా ఇంట్రడ్యూస్ చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఉ.8.40

## స్టాఫ్ నర్సుల ఉద్యోగాల భర్తీ

ప్రశ్న నెం. 142(2346)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) , శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వైద్యశాఖ స్టాఫ్ నర్సుల పదవుల నియామకం కోసం 2000 నవంబరు, 20వ తేదీన ఒక ప్రకటన జారీ చేసిన మాట వాస్తవమేనా?
ఆ. ఈ పదవుల కోసం అనేక మంది దరఖాస్తుదారులు బోగస్ సర్టిఫికేట్స్‌తో దరఖాస్తు చేసుకున్న మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, అట్టి బోగస్ సర్టిఫికేట్లను దాఖలు చేసినట్లు ఎంత మందిని కనుగొన్నారు?
ఈ. వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. ఎస్. అరుణ)

అ. అవునండీ
ఆ. లేదండీ
ఇ. ఈ ప్రశ్నకు తావు లేదు
ఈ . ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) : ప్రభుత్వ హాస్పటల్స్‌లో డాక్టర్స్ కొరతతో పాటు పారామెడికల్ స్టాఫ్ ముఖ్యంగా నర్సులు, ఇతర టెక్నికల్ అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల వైద్యులకు సరైన రీతిలోసహకారం అందడం లేదనేది వాస్తవం. నవంబరు, 2000లో పారామెడికల్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కు వైద్య శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. నకిలీ సర్టిఫికేట్స్‌కు సంబంధించిన ఆరోపణలు రాలేదని అంటున్నారు. కానీ ఆ రిక్రూట్‌మెంట్స్‌ను మాత్రం వాయిదా వేశారు. పారామెడికల్ స్టాఫ్‌కు సంబంధించి నవంబరు, 2000లో నోటిఫికేషన్ ఇచ్చారు. దానికి అనుగుణంగా రిక్రూట్‌మెంట్ చెయ్యడానికి చర్యలను ఎప్పుడు చేపడతారు? ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఖాళీగా ఉన్న పారామెడికల్, స్టాఫ్ నర్స్‌లతో పాటు ఇతర పారామెడికల్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌ను పూర్తి చేస్తారా? వివరాలు కావాలి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మేడమ్, స్టాఫ్ నర్సెస్ నియామకాలలో 6 పాయింట్ ఫార్ములా ఉంది. నాలుగు సంవత్సరాల పాటు ఇక్కడ చదువుకున్నవారికి నేటివిటీ సర్టిఫికేట్ వస్తుంది. కేరళ నుంచి, బీహార్ నుంచి వచ్చి, ఇక్కడ చదువుకున్నట్లు నేటివిటీ సర్టిఫికేట్ తీసుకుని, ఉద్యోగాలకు అప్లయ్ చేసుకున్న మాట వాస్తవమేనా? ఆటువంటివి తమ దృష్టికి వచ్చినట్లు అధికారులు ఒప్పుకున్నారు. పత్రికలలో కూడా వార్తలు వచ్చాయి. దాని మీద మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తారా?

డా. ఎస్. అరుణః మేడమ్ స్పీకర్, జీవన్ రెడ్డిగారు అడిగారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, వి.వి.పి హాస్పటల్స్‌లో నర్సుల కొరత ఉంది. 1,021 మంది స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చెయ్యడానికి నోటిఫికేషన్ జారీ చేశాము. దాని ద్వారా 576 పోస్టులను మాత్రమే భర్తీ చెయ్యడం జరిగింది. మిగతా 445 పోస్టులకు సరైన అర్హత గల అభ్యర్థులు లేనందున చెయ్యలేకపోయిన మాట వాస్తవమే. వీటిని భర్తీ చెయ్యడానికి కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చెయ్యడానికి ఆదేశాలివ్వడం జరుగుతుంది. వైద్య శాఖలో గల ఖాళీలు – డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని కాంట్రాక్ట్ బేసిస్ మీద భర్తీ చెయ్యడానికి జి.వొ 217, హెచ్ అండ్ ఎం, ఎఫ్ డబ్ల్యు, తేదీ 26.2.2000లో ఆదేశాలను ఇచ్చాము. విశాఖపట్నంలో 101 పోస్టులకు గాను 86 పోస్టులు, రాజమండ్రిలో 102కు గాను 80 పోస్టులు, గుంటూరులో 127కు గాను 75 పోస్టులు, కడపలో 128కి గాను 62 పోస్టులు, వరంగల్‌లో 227కు గాను 132 పోస్టులు, హైదరాబాదులో 281కి గాను 141 పోస్టులు జోన్స్ ప్రకారంగా ఫిలప్ చేశాము. మొతం 576 పోస్టులు ఫిలప్ చేశాము. 445 పోస్టులను రాబోయే కాలంలో కాంట్రాక్ట్ బేసిస్ మీద నియామకాలు చేసుకునే అవకాశం ఉంది. దానికి సెలెక్షన్ కమిటీ ఉంది. జిల్లా కలెక్టరు, రీజనల్ డైరెక్టర్, డి ఎం అండ్ హెచ్ వొ, సూపరింటెండెంట్ ఆఫ్ టీచింగ్ హాస్పటల్, టెక్నికల్ హాస్పటల్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్స్, వీరందరితో జిల్లాలవారీగా కమిటీలు వేసి, వాటి ద్వారా తీసుకోవడం జరుగుతుంది. 6 పాయింట్ ఫార్ములాను ఖచ్చితంగా అమలు చేశాము. అయితే దీని వల్ల కొన్ని ఖాళీలు భర్తీ చెయ్యలేకపోయాము. వాటిని భర్తీ చెయ్యడానికి కాంట్రాక్ట్ బేసిస్ మీద కొంత వరకూ వెసులుబాటు కల్పించి, చేసే అవకాశం ఉంది. ఎక్కడా కూడా బోగస్ సర్టిఫికేట్స్ వచ్చినట్లు వివరాలు రాలేదు. చాలా ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందని తెలియచేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః 6 పాయింట్ ఫార్ములాను అడ్డం పెట్టుకుని , లోకల్‌గా 5 సంవత్సరాలు చదువుకున్నట్లు సర్టిఫికేట్ ఇస్తే లోకల్ క్రిందకు వస్తారు కనుక ఆ విధంగా వస్తున్నారు. దాని వల్ల స్థానికులకు అవకాశం లేకుండా, స్థానికేతరులు వచ్చే అవకాశం ఉంది. ఈ రాష్ట్రానికి సంబంధించిన వారికి 6 పాయింట్ ఫార్ములా మూడు రీజియన్స్‌కు సంబంధించి ఉంటుంది. దానిని వయొలేట్ చేశారని నేను అనడం లేదు కానీ బోగస్ సర్టిఫికేట్స్ స్థానికంగా చదువుకున్నామని కేరళ, బీహార్‌ల నుంచి వచ్చిన కేసులున్నాయి. అవి వారి దృష్టికి వచ్చాయా? ఎంక్వయిరీ చేయిస్తారా? పత్రికలలో వార్తలు వచ్చాయి. ఇటువంటి సర్టిఫికేట్స్ పెట్టి రాష్ట్రేతరులు పోస్టులు పొందారని పత్రికలలో వచ్చింది.

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ గారూ ఎంక్వయిరీ చేయించండి.

డా. ఎస్. అరుణః ఆ రకంగా వచ్చిన సర్టిఫికేట్స్‌ను ఖచ్చితంగా రిజెక్ట్ చేశాము. ఇవ్వలేదు. సభ్యులకు అటువంటివి దృష్టికి వస్తే వివరాలు ఇచ్చినట్లయితే చర్య తీసుకుంటాము.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః రిజెక్ట్ చేశామన్నారు. ఎన్ని చేశారు?

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) ః మేడమ్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా, లేదా? ఎస్.సి. ఎస్.టి పోస్టులలో ఎంత మందిని భర్తీ చేశారు? క్యాండిడేట్స్ లేరని చెప్పి, చాలా కాలంగా ఆ పోస్టులను భర్తీ చెయ్యడం లేదు. ఇంకా ఈ ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) ః మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో ఈ విధమైన బోగస్ సర్టిఫికేట్స్‌తో తీసుకున్నారు. ఎంక్వయిరీ చేస్తారా అని స్పష్టంగా అడిగారు. ఎంక్వయిరీ చేస్తాము, లేదా చేయించము అని చెప్పమనండి. ఎంక్వయిరీ చేయిస్తే బయటకు వస్తాయి. బోగస్ సర్టిఫికేట్స్ రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చాయి. స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః స్టాఫ్ నర్సుల ఉద్యోగాలను భర్తీ చెయ్యడానికి నోటిఫికేషన్ ఇచ్చిన విషయం వాస్తవమని అన్నారు. దానిలో వారి సేవలు కొనబడతాయని అంటూ సేవలు చేసే వారు లేరని అన్నారు. ఇప్పటి వరకూ ఎన్ని హాస్పటల్స్‌లో కాంట్రాక్ట్ విధానంలో నియామకాలు చేశారు? ఎంత మంది సర్వీసెస్ తీసుకున్నారు? నకిలీ సర్టిఫికేట్స్ అనే సాకుతో నియామకాలు ఆపేసి, ఇబ్బంది పెడుతున్నారు. సర్వీస్ చేసే వారు లేక రోగులు ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమా, కాదా?

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) ః హాస్పటల్స్‌లో డాక్టర్స్ ఎంత అవసరమో, నర్సులు కూడా అంతే అవసరం. నోటిఫికేషన్ ఇచ్చారు. కోర్టు స్టే అన్నారు. నకిలీ సర్టిఫికేట్స్ వచ్చాయని ఆపామన్నరు. పత్రికలలో వచ్చిన వార్తలు చూసి అడుగుతున్నాము. కోర్టు స్టే వచ్చిందా? ప్రభుత్వం ఆపిందా?

శ్రీ టి. జీవన్ రెడ్డిః మేడమ్, 6 పాయింట్ ఫార్ములా ప్రకారం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి, తెలంగాణాలో 4 సంవత్సరాల పాటు ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే వారికి వర్తించదు. తప్పుడు సర్టిఫికేట్స్‌తో దరఖాస్తు చేసుకుంటున్నారు. వారి మీద నేరం ఆపాదించబడింది. వాటిపై ఖచ్చితంగా తీసుకున్న చర్యల గురించి చెప్పమనండి. పారామెడికల్ స్టాఫ్, నర్సులతో పాటు ల్యాబ్ అసిస్టెంట్స్, వార్డ్ బాయిస్ పోస్టులు జిల్లాలవారీగా ప్రభుత్వ హాస్పటల్స్‌లో ఖాళీగా ఉన్నాయి.

ఉ.8.50

హాస్పిటల్ కమిటీల నియామకం చేసే కాంట్రాక్టు బేసిస్ పైన తీసుకుంటామంటున్నారు. ఎప్పటిలోగా ఈ నియామకాలు భర్తీ చేస్తారు? ఖచ్చితంగా చెప్పండి.

డా.ఎస్.అరుణః జీవన్‌రెడ్డిగారు అడిగినట్లుగా బోగస్ సర్టిఫికెట్సు ఎక్కడైనా ఉన్నట్లయితే, వాటి మీద చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎక్కడెక్కడ .....

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, హైదరాబాదులో నకిలీ సర్టిఫికెట్సు అమ్ముతూ ఉంటే పోలీస్ కమీషనర్‌గారు పట్టుకున్నారు. దాని గురించి ప్రెస్ కాన్ఫరెన్సు కూడా పెట్టి పత్రికల వారికి చెప్పారు. ఎక్కడైనా ఉంటే, అంటే ఎక్కడ నుంచి తేవాలి?

డా.ఎస్.అరుణః మైసూరా రెడ్డిగారు చెప్పినట్లుగా పోలీసు కమీషనరుగారి ద్వారా ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే , దాని మీద యాక్షన్ తీసుకుంటాము. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా ఫాలో అవుతున్నాము. బ్యాక్‌లాగ్ అన్నీ ఎస్‌సి, ఎస్‌టి ద్వారా వచ్చాయి. నర్సింహయ్యగారు చాలా ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్ః ఇంద్రసేనారెడ్డిగారు మీరడిగింది ఒక ప్రశ్న, శంకర్ రావుగారు అడిగింది ఒక ప్రశ్న. అక్కర్లేదంటే ఎలా?

డా.ఎస్.అరుణః సిక్స్ పాయింట్ ఫార్ములాలో డిస్ట్రిక్ట్‌ను యూనిట్‌గా తీసుకొని చేయడం జరుగుతుంది. ఎస్‌సి, ఎస్‌టి యొక్క బ్యాక్‌లాగ్ వల్ల ఈ యొక్క కొరత ఏర్పడింది. దానికి కూడా రిజర్వేషన్‌ను సడలించి రాబోయే పద్ధతిలో వన్ ఇయర్ కాంట్రాక్ట్ బేసిస్‌లో వాటిని ఫిలప్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఇంద్రసేనారెడ్డిగారు ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్‌లో బోగస్ కార్డ్స్‌ను కనిపెట్టామని చెప్పారు. అవి ఉంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః టైమ్ బౌండ్ పెట్టండి.

డా.ఎస్.అరుణః ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేయబోతున్నాము. వేకెన్సీలు ఎరైజ్ అవ్వగానే ఇమ్మీడియట్‌గా చేస్తాము.

శ్రీ టి.జీవన్ రెడ్డిః ఇమ్మీడియట్‌గా అంటే సంవత్సరాలు గడుస్తున్నాయి.

డా.ఎస్.అరుణః వాటిని ఫిలప్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తప్పకుండా ఫిలప్ చేస్తాము. వన్ ఇయర్ పెట్టి చేస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పించండి.

డా.ఎస్.అరుణః ఆర్.ఆర్.డిస్ట్రిక్ట్‌లో ఉన్న బోగస్ కార్డ్స్ మీద ఖచ్చితంగా ఎంక్వైరీ చేసి, యాక్షన్ తీసుకుంటామని ఇంద్రసేనారెడ్డిగారికి తెలియచేస్తున్నాము.

## శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ రైల్వేగేటువద్ద ఫ్లై-ఓవర్ బ్రిడ్జి

ప్రశ్న సెం .143-2105

శ్రీ కె.రేవతిపతి (టెక్కలి) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ రైల్వేగేటు వద్ద వాహనాల రాకపోకలు అధికమై స్తంభించి పోవడం వల్ల, ప్రజలకు అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవమేనా?
ఆ. కా శీ బుగ్గ రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్ వంతెనను నిర్మించే ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వుందా?
ఇ. అయితే ఫ్లై ఓవర్ వంతెనను ఎప్పుడు నిర్మిస్తారు?

**రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ కె.విజయ రామారావు)**

అ.అవునండీ.
ఆ. లేదండీ.
ఇ. కా శీబుగ్గ పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నది. దీని వల్ల కాసిబుగ్గ రైల్వేగేటు వద్ద రోడ్డు వంతెన నిర్మాణం యొక్క అవసరం తగ్గుతుంది.

శ్రీ కె.రేవతి పతిః రెస్పెక్టెడ్ మేడమ్, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. ఆ బైపాస్ రోడ్డు నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? బైపాస్ రోడ్డు ఉన్నందువల్ల ఫ్లైఓవర్ అవసరం లేదనేది కొంత వరకు ఆయన చెప్పిన సమాధానంలో కనిపిస్తుంది. గౌరవ మంత్రిగారు నేషనల్ హైవేలో వచ్చిన వెహికిల్స్ బైపాస్ రోడ్డు ద్వారా వెళ్లొచ్చు. కాని ఒరిస్సా నుండి వచ్చే, పర్లాకిమిడి, బెరంపూర్, బొబ్బిలి, అదే విధంగా తీర ప్రాంతం నుంచి వచ్చిన సుమారు ఏడెనిమిది మండలాల నుండి వచ్చే వెహికిల్సు కాసిబుగ్గ మీదుగా పాస్ అవ్వాలి. అక్కడ ఫ్లైఓవర్ అవసరం తప్పనిసరిగా ఉంది. కాబట్టి ఆ ప్రతిపాదనలు ఆమోదించి , ఆ ప్రతిపాదనను చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమైనా ఉందా? టెక్కలి ప్రాంతంలో బైపాస్ రోడ్డు కోసం ప్రపోజల్సు పంపించడం జరిగింది. వాటిని ఆమోదించారా? లేదా? శ్రీకాకుళం జిల్లాలో ఫోర్ వే లైన్సు వేయాలని అనుకున్నారా? అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, కాసిబుగ్గ బైపాస్ రోడ్డుతోబాటు శ్రీకాకుళం జిల్లాలో ఎన్ని బైపాస్ రోడ్లు మంజూరు అయ్యాయి? రైల్వే ఓవర్ బ్రిడ్జెస్ కూడా ఎన్ని మంజూరు అయ్యాయి? ఫోర్ లైన్సు మంజూరు అయ్యాయని మంత్రిగారు గతంలో చెప్పారు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఫోర్ లేన్ రోడ్సు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? దానికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఎప్పటికి పూర్తి చేయాలని అనుకుంటున్నారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట) : అధ్యక్షా, శ్రీకాకుళం జిలాల్లో 157 కిలోమీటర్ల హైవే ఉంది. తడ నుంచి ఇచ్చాపూర్ వరకు ఉన్న రోడ్లలో ఏ జిల్లాకు అన్ని ఓవర్ బ్రిడ్జిస్ అవసరం ఏ జిల్లాకు ఉండదు. ఒరిస్సా నుండి వారు ప్రయాణం

చేసిన శ్రీకాకుళం దాటడానికి రైల్వే గేట్సు దగ్గర ఆగడానికి సుమారు ఒక గంట సమయం పడుతుంది. హైవే బ్రిడ్జి ఒకటి టేకప్ చేశారు. కాబట్టి ఫోర్ లైన్సు రోడ్లలో శ్రీకాకుళంలో ఉన్న సెవెన్ రైల్వే గేట్సు ప్లేస్‌లో ఫ్లై ఓవర్ కట్టే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) : అధ్యక్షా, ఫ్లై ఓవర్స్ అనేవి చాలా ఖర్చుతో కూడుకున్నవి. ఫ్లై ఓవర్స్ కడితే చాలా మంచిది. కాసిబుగ్గకు సంబంధించి కాకపోయినా, విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి వద్ద మూడు రైల్వే గేట్లున్నాయి. ఫ్లైఓవర్ కట్టమని అనడం లేదు. బైపాస్ చేయడానికి సర్వే చేశారు. బైపాస్ చేస్తే రైల్వే గేటు అడ్డం లేకుండా, రావడానికి నెల్లిమర్లనుండి విజయనగరానికి బైపాస్ రోడ్డు ఉంది. దానిని డెవలప్ చేయాలి. గరివిడి చీపురుపల్లి రెంటికి కలిపి ఒకే బైపాస్ చేస్తే ఆ గేట్సుతో సంబంధం లేకుండా ఉంటుంది. దీని గురించి ఏమైనా ఆలోచన చేస్తారా?

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రేపతిపతిగారు అచ్చెన్నాయుడుగారు, ధర్మాన ప్రసాద్‌గారు, గద్దె బాబురావుగారు వేసిన ప్రశ్నలకు నా దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్‌ను బట్టి సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. శ్రీకాకుళం జిల్లాలో 136-140 కిలో మీటర్ల నేషనల్ హైవే ఉంది. ఇక్కడ నాలుగు చోట్ల ఆర్ఓబీస్ నిర్మాణం జరుగుతుంది. టెక్కలి, హరిపురం దగ్గర అంటే మందస మరియు పలాస మధ్యలో, పాలవలస దగ్గర, కంచిలి దగ్గర, బెండిగేటు వద్ద, కాసిబుగ్గ రెండు రైల్వే గేట్లను బైపాస్ రోడ్డు ద్వారా ఎవైడ్ చేయడం జరుగుతుంది. Out of six Railway Crossings in Srikakulam district, four ROBs are being built and two Railway Gates are being by-passed. This is the position. అలాగే ఫోర్ లేన్ హైవే గురించి అడిగారు. ఫోర్ లేన్ హైవే 136 కిలోమీటర్లను రు.532కోట్ల ఖర్చుతో నిర్మించడం జరుగుతుంది. బైపాస్ కూడా ఈ నిర్మాణంతోటే పూర్తి అవుతుంది. డిసెంబర్ 2003 నాటికి శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి నేషనల్ హైవే మొత్తం నాలుగు లేన్లుగా రూపుదిద్దుకుంటుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అదే విధంగా మొత్తం ఆరు మేజర్ బ్రిడ్జెస్ కడుతున్నారు. అందులో వంశధార, చంపావతి, బహుద, నాగావళి, కందివలస గడ్డ, బుడుమూరుగడ్డ, మహేంద్ర తనయ అనే ఏడు ప్రాజెక్ట్సు కడుతున్నారు. ఇవి కాకుండా 20, 30 చిన్న ప్రాజెక్ట్సు కడుతున్నారు. ఎక్కడెక్కడైతే బ్రిడ్జెస్ ఉన్నాయో అక్కడ సెకండ్ బ్రిడ్జెస్ వస్తున్నాయి. సో దట్ ఇట్ బికేమ్ ఫోర్ లేన్. బైపాస్‌కు ల్యాండ్ అక్విజిషన్ అయిపోయింది. వారు హ్యాండోవర్ చేయడం జరిగింది. వర్క్ కూడా త్వరలోనే కమెన్స్ చేయబోతున్నారని నేను తెలియచేస్తున్నాను.
ఉ.9.00

ఇక శ్రీకాకుళం జిల్లాలో ఫోర్ లేన్ రోడ్‌కు ల్యాండ్ అక్విజిషన్ పెద్దగా అవసరం లేదు. ఇప్పుడున్న అలైన్‌మెంట్‌నే ఫాలో అవుతున్నారు. అయితే ఎన్‌క్రోచ్‌మెంట్ తొలగించవలసిన పనిని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అన్ని విధాల దీనిని 2003, డిసెంబరు నాటికి పూర్తి చేయాలని చెప్పి దృఢ సంకల్పంతో ప్రభుత్వం మరియు జాతీయ రహదారుల సంస్థ ఉన్నాయని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. ఇక విజయనగరం జిల్లా గురించి గౌరవ శాసనసభ్యులడిగారు. దానికి సంబంధించి వేరే ప్రశ్న వేసినట్లయితే సమాధానం చెప్పగలను.

## ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూబదలాయింపు క్రమబద్ధీకరణ చట్టానిక సవరణ

ప్రశ్న నంబరు 144 (1288)

సర్వశ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) , నోముల నరసింహయ్య,ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) , ఎం.ఎస్. పార్థసారథి (కదిరి) : గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) 1959 ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాల భూమి బదిలీ క్రమబద్ధీకరణ చట్టం, 1957, ఎం .ఎం .ఆర్.డి. చట్టాలను సవరించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

(ఆ) ఈ ప్రతిపాదన గిరిజన హక్కులకు కల్పిస్తున్న రాజ్యాంగపరమైన పరిరక్షణను ఉల్లంఘించినట్లవుతుందా?

(ఇ) ప్రతిపాదిత సవరణల వల్ల సుప్రీంకోర్టు తీర్పును, కేంద్రప్రభుత్వ సలహాను ఉల్లంఘిస్తున్న మాట వాస్తవమేనా?

(ఈ ) అయితే, అందుకు గల కారణాలేమిటి? గిరిజన హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలేమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ మతి ఎం .మణికుమారి ):-**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ ' లేదండీ ' అన్నారు. రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది గిరిజనుల జీవనానికి సంబంధించిన అంశం ఇది. గిరిజన ప్రాంతాల్లో గల అన్ని మౌలిక సదుపాయాలు, వనరులు వారికే చెందే విధంగా 1959లో మరియు 1957 ఎం .ఎం .ఆర్.డి. చట్టాలను రూపొందించడం జరిగింది. వాటి ప్రకారం షెడ్యూలు ఏరియాలోని భూములను గాని, ఖనిజాలను గాని మొత్తం గిరిజనులకే చెందే విధంగా మనం కూడ 1/70 చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. 2000 వ సంవత్సరం, మే 10వ తేదీన జరిగిన ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో గిరిజన శాసనసభ్యులందరూ కూడ 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తీర్మానం పాస్ చేయడం జరిగింది. దాని తరువాత, మే 24 వ తేదీన విశాఖపట్టణంలో జరిగిన గిరిజన సలహా మండలి సమావేశంలో కూడ అధికారపక్ష శాసనసభ్యులను ఒప్పించి, మరోసారి తీర్మానం పాస్ చేయడం జరిగింది. అయితే అందుకు భిన్నంగా ఈ రోజు చింతపల్లి ఏజెన్సీ ఏరియాలో లభించే బాక్సైట్ ఖనిజం ఉపయోగించుకొని ఫ్యాక్టరీలు కట్టేందుకు ఈరోజున ప్రయివేట్ వ్యక్తులకు పర్మిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా లేదా? దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 10-7-2000 వ తేదీన కేంద్రప్రభుత్వానికి చెందిన గనులు మరియు ఖనిజాల మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసిన విషయం వాస్తవమా, కాదా? ఈ విధంగా ఒక వైపున ప్రభుత్వం చట్టాన్ని సవరించమంటూ కేంద్రాన్ని కోరుతూ, ఇక్కడమో లేదండి అంటున్నారు. గిరిజనులు తమ కళ్లను తామే పొడుచుకొనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఏజెన్సీ ఏరియాల్లో లభించే ఖనిజాల వెలికితీతను కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలని ఆనాడు మేమంతా ప్రపోజ్ చేశాం . అయితే ప్రభుత్వం బయట ఒక విధంగా, లోపల మరొక రకంగా మాట చెపుతున్నది. అసలు మేము గిరిజన సలహా మండలి సమావేశంలో పాస్ చేసిన తీర్మానాన్ని మీరు తిరస్కరిస్తున్నారా లేదా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎం. మణికుమారి : - అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మేము అటువంటి ప్రతిపాదన ఏదీ చేయలేదు. గిరిజన సలహా మండలి సమావేశంలో మేము అనేక సబ్జెక్టులు డిస్కస్ చేశాం . 1/70 చట్టాన్ని సవరించే ప్రతిపాదన ఏదీ లేదని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో 1/70 చట్టాన్ని సవరించాలని చెప్పి ప్రతిపాదన చేశారా, లేదా? ఏజెన్సీ ఏరియాల్లో గిరిజనుల హక్కులను పరిరక్షించేందుకు గాను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన చట్టం అది.

దానిని మనం అవాయిడ్ చేయడం కొరకు, అక్కడ ఖనిజ నిక్షేపాలున్నాయి, వాటిని ఉపయోగించుకోవడానికి ఇండస్ట్రీస్ పెడితే, ఎంప్లాయిమెంట్ వస్తుంది, తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుందని రకరకాల కారణాలు చెపుతున్నారు. ఒకవేళ ఏదైన స్పెసిఫిక్ ఏరియాలో ఏదైన ఒక ప్రాజెక్టును నెలకొల్పవలసిన అవసరం ఉంటే, ఆ ప్రాంతానికి సంబంధించినంతవరకే ప్రత్యేకంగా ఒక చట్టాన్ని తీసుకొని రావచ్చు కాని, దాని కొరకు మొత్తం 1/70 చట్టాన్నే మార్చి వేసే పద్ధతి సరైనటువంటిది కాదు. కాబట్టి గిరిజన సలహా మండలి సమావేశంలో కనుక తీర్మానాన్ని పాస్ చేసి ఉన్నట్లయితే, డిస్కస్ చేసి ఉన్నట్లయితే, ఎందుకొరకు దానిని డిస్కస్ చేశారు, ఎందుకు అటువంటి నిర్ణయం తీసుకొన్నారో సభకు తెలియచేస్తే, గౌరవ సభ్యులు సమస్యను అర్థం చేసుకొంటారు ఏ దృష్టితో చేశారో అని.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ అన్నారు కాబట్టి చివరి మూడు ప్రశ్నలకు కూడ ఉత్పన్నం కాదన్నారు. తమరి ద్వారా ప్రత్యేకించి అడిగేదేమిటంటే, ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ మరియు 1957 లో తీసుకొని వచ్చిన మైన్స్ అండ్ మినరల్స్ రెగ్యులేటరీ యాక్ట్‌ను దృష్టిలో పెట్టుకొని, గిరిజనుల సంక్షేమం, ఆచార వ్యవహారాలు, వారి సంస్కృతి, వారి యొక్క సెంటిమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు ఒక క్లియర్‌కట్ డైరక్షన్ ఇచ్చింది. అవునా, కాదా? అయితే మీరు ఆ డైరక్షన్‌ను అధిగమించడం కోసం రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూల్‌ను సవరించాలని చెప్పి భారతప్రభుత్వానికి మీరు ప్రతిపాదనలు పంపించారా లేదా? దానిని స్పష్టంగా తెలియచేయాలని కోరుతున్నాను. బ్రిటీష్ కాలంలోనే గిరిజనులు పోరాడి వారి హక్కులను వారు సంపాదించి, పరిరక్షించుకున్నారు.

శ్రీమతి ఎం. మణికుమారి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి, నరసింహయ్యగార్లు చెప్పినట్లుగా గిరిజన సలహా మండలి సమావేశంలో ఈ సమస్య డిస్కషన్‌కు రాలేదు. ఇక ముందు కూడ అటువంటి కార్యక్రమాలు చేపట్టబోమని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నది కాబట్టి, వారికి అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, గిరిజనుల సంక్షేమం కొరకే హౌజ్ మొత్తం మాట్లాడుతున్నది. కాని చేతలకు వచ్చేటప్పటికి వేరే రకంగా కనపడుతున్నాయి. కౌన్సిల్ సమావేశంలో మేము అనేక విషయాలు చర్చించామన్నారు. అయితే ఈ విషయం గురించి చర్చించలేదంటున్నారు. కాబట్టి ఆ రోజు మీటింగ్ యొక్క మినిట్స్‌ను, ఎజెండాను తీసుకున్న నిర్ణయాలను సభ ముందు ఉంచుతారా?

శ్రీమతి ఎం. మణికుమారి :- అధ్యక్షా, అటువంటిది ఏమీ లేదు. అటువంటి ప్రతిపాదనలు చేయలేదని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- మేడమ్, మీరు మా రెస్క్యూకి రావాలి. నేను మినిస్టర్‌గారిని స్ట్రేట్‌గా అడుగుతున్నాను. మంత్రిగారు ఏమన్నారంటే, మేము అనేక విషయాలు చర్చించాం, అయితే ఈ విషయం గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అటువంటప్పుడు ఆ రోజు జరిగిన సమావేశపు వివరాలను, మినిట్స్‌ను సభ ముందు ఉంచడానికి ఇబ్బందేమిటి అధ్యక్షా?

శ్రీ ఎస్.విజయరామరాజు (నాగూరు) :- మేడమ్ స్పీకర్, ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ యొక్క సమావేశాల నిర్వహణ గురించి డేట్స్ ఇవ్వడం, తరువాత వాటిని పోస్ట్‌పోన్ చేస్తున్నామంటూ, ఇలా మూడు, నాలుగుసార్లు చేయడం జరిగింది. మాకు

ఇచ్చిన ఎజెండాలో మాత్రం స్పెసిఫిక్‌గా చెప్పారు– To discuss the mattrer relating to 1/70 Act అని. కాబట్టి మీకు ఆ ఆలోచన లేనప్పుడు ఎజెండాలో ఆ విషయం ఎందుకు వ్రాశారు? వ్రాసిన మాట వాస్తవమా, కాదా?

శ్రీమతి ఎం . మణికుమారి: –అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా అటువంటి ప్రతిపాదన గాని, ఆలోచన గాని ఏదీ ప్రభుత్వానికి లేదని నేను ఇంతకు ముందే చెప్పాను. ఇదే విషయం గురించి గత శాసనసభలో డిస్‌కషన్‌కు రావడం జరిగింది. అప్పుడు కూడ క్లియర్‌కట్‌గా చెప్పడం జరిగింది.

ఉ.9.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ సలహా మండలి సమావేశంలో జరిగిన మినిట్సును, ఎజెండాను ఈ సభ ముందు ఉంచుతారా, ఉంచరో చెప్పమనండి. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నేను తప్పు బట్టడం లేదు. ఇది చెప్పమనండి.

శ్రీమతి ఎం. మణికుమారి ః– అటువంటి ప్రతిపాదన చేయలేదని ఇంతకు ముందు చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– అధ్యక్షా, సభ ముందు ఉంచమని చెప్పండి.

శ్రీ నోముల నరసింహయ్య ః– అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని నేను తమరి ద్వారా కోరేది, సుప్రీం కోర్టు సూచనలు ఇచ్చినది నిజమా కాదా? దానిని అనుసరించి భారత సర్కారుకు రాశారా లేదా? 5వ షెడ్యూలు మార్చడానికి రాశారా లేదా? వాస్తవం చెప్పండి. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. ప్రభుత్వం క్లియర్‌కట్‌గా రావడం లేదు. అందుకని ప్రొటెస్టు చేస్తున్నాము. దళితులను పేరుకి మాత్రమే రక్షిస్తున్నామంటున్నారు కానీ, నిజానికి భక్షిస్తున్నారు. అందుకు నిరసనగా వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం) సభ్యులు శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్య సభ నుండి వాకవుట్ చేశారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– వాళ్లను చెప్పమనండి. సభలో పెట్టమనండి. మేము యాక్సెప్ట్ చేస్తాము. 'ఎస్' అని గాని 'నో' అని గాని చెప్పమనండి. ఏదీ చెప్పరు.

శ్రీ ఎస్. విజయరామరాజు ః– అధ్యక్షా, గౌరవనీయ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిణి గారు ఎజెండాలో ఈ సబ్జెక్టు పెట్టి కూడా పెట్టలేదని సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. గిరిజనుల హక్కులను కాల రాస్తున్నారు. కాంగ్రెసు పార్టీ తరపున దీనికి ప్రొటెస్టు చేస్తూ కూర్చుంటున్నాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) ః– అధ్యక్షా, ఈ ప్రశ్నలో సారాంశం గిరిజనుల భూమి మరియు హక్కుల గురించి. మంత్రిగారు దీనిలో తప్పుడు సమాచారం ఇచ్చారు. అందుకని నా నిరశన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాను.

( శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుంచి వాకవుట్ చేశారు.)

## కృష్ణాజిల్లా, షేక్ మహ్మద్‌పేట కాజ్‌వే నిర్మాణం

ప్రశ్న నెం. 145(2115)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) , శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ) ః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ప్రతి సంవత్సరం వరదల సమయంలో చెరువులకు గండ్లు పడ్డ కారణంగా కృష్ణా జిల్లా షేక్ మహమ్మద్ పేట వద్ద 9వ నెంబరు జాతీయ రహదారిపై 5 అడుగుల నీరు ప్రవహించడం వల్ల రాకపోకలకు అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవమేనా?
ఆ. అయితే, సదరు ప్రదేశంలో ఒక కాజ్‌వే ను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**( శ్రీ కె. విజయరామారావు):-**

అ. అవునండి. కొన్ని సందర్భాలలో అసౌకర్యం కలుగుతున్నది.
ఆ. అవునండీ. ప్రవాహాన్ని పెంచడానికి వీలుగా హ్యూమ్ పైప్సుతో అదనపు తూములను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్నది. దీని వల్ల నీరు కాజ్‌వే పై ప్రవహించే అవకాశాలు తగ్గిపోతాయి.

శ్రీ ఎస్. ఉదయభాను ః- అధ్యక్షా, కృష్ణాజిల్లా షేక్ మహమ్మద్ పేట అనే గ్రామం 9వ నెంబరు జాతీయ రహదారి మీద ఉంది. ఇక్కడ ప్రతి సంవత్సరం అధిక వర్షాలు వచ్చినపుడల్లా సుమారు 5 అడుగుల లోతు నీరు ప్రవాహంగా వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. గత అసెంబ్లీలో జీరో బేస్డ్ బడ్జెటు సమయంలో మంత్రి గారిని అడిగాము. దాని మీద ప్రతిపాదనలు తయారుచేస్తామని తెలియజేశారు. మంత్రి గారి సమాధానంలో హ్యూమ్ పైప్సుతో ప్రవాహాన్ని తగ్గిస్తామని చెబుతున్నారు. గతంలో 9వ నెంబరు జాతీయ రహదారిలో హ్యూమ్ పైప్పు ద్వారా రెండు సంవత్సరాల క్రితం ట్రయల్ బేసిస్ మీద చూశారు. అయితే అది సక్సెస్ కాలేదు. కాబట్టి తప్పనిసరిగా ఈ జాతీయ రహదారి మీద కాజ్‌వే నిర్మాణం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్ ః- అధ్యక్షా, విజయవాడ – హైదరాబాదు 9వ జాతీయ రహదారి చాలా ప్రధానమైనది. ప్రతి రోజూ వేలాది వాహనాలు దీని మీద ప్రయాణం చేస్తున్నాయి. ఏదైనా అవాంతరం కలిగితే గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా ప్రయాణీకులకు చాలా అసౌకర్యం కలుగుతోంది. విజయవాడ – హైదరాబాదు జాతీయ రహదారిని 4 లేన్ రహదారిగా మార్పు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. మరి ఈ 4 లేన్ రహదారిగా ఎప్పుడు చేస్తారు? పని ఎప్పుడు ప్రారంభించి, ఎప్పుడు పూర్తి చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) ః- అధ్యక్షా, మొన్న భారీ వర్షాలు వచ్చినపుడు దగ్గరదగ్గరగా 48 గంటలు హైదరాబాదు, విజయవాడ వెళ్లే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారన్నది వాస్తవం. పైపుల నిర్మాణం కాకుండా కాజ్‌వే నిర్మాణానికి ప్రభుత్వం నేషనల్ హైవే డిపార్టుమెంటుతో మాట్లాడి దృష్టి పెట్టాలి. చెరువులు గండ్లు పడటం మూలంగా ఇబ్బందులు కలుగుతున్నాయి. పంచాయత్‌రాజ్ డిపార్టుమెంటుతో మాట్లాడి చెరువులకు కావలసిన నిధులు మంజూరు చేయడానికి మంత్రి గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) ః- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించింది కాకపోయినప్పటికీ, కర్నూలు – కడప నేషనల్ హైవే 18 వద్ద ప్రతి సంవత్సరం ఫ్లడ్సు వచ్చినపుడు బ్రిడ్జి ఎత్తు తక్కువ ఉండటం వల్ల నాలుగైదు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తుంది. పోయిన సంవత్సరం వరదలలో 48 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయి, వందలాది వాహనాలు ఆగిపోయాయి. ఒక బస్సు కూడా ఆగిపోతే, ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ పంపించి, ప్రయాణీకులను కాపాడేరు. నేషనల్ హైవే 9లో వరదల వల్ల ఇబ్బంది కలిగే బ్రిడ్జీలు ఎన్ని ఉన్నాయి? వాటికి ఇబ్బంది లేకుండా చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు ః- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉదయభాను గారు, బుద్ధప్రసాద్ గారు, ఉమామహేశ్వరరావు గారు, శోభానాగిరెడ్డి గారు అడిగిన ప్రశ్నలకు మొదటగా, షేక్ మహమ్మద్ పేట వద్ద ఉన్న చెరువు 250 మీటర్ల దూరంలో ఉన్నది. ఆ చెరువుకు కుడి ఎడమ రెండు ప్రక్కల వేయర్సు ఉన్నాయి. ఫ్లో సరిపోక రోడ్డు మీదకు ప్రవాహం వచ్చింది. అప్పుడు ఇబ్బంది వచ్చింది. వెంటనే 5 వెంట్స్ ఒక మీటరు డయా ఉన్న పైప్సుతో పెర్మెనెంటుగా కాజ్ వే నిర్మాణం చేస్తున్నారు. ఈ కాజ్ వే పూర్తయినపుడు నీళ్లు రోడ్డు మీద ప్రవహించే సమస్య తీరుతుంది.

తదుపరి, పెరమనెంటు మెజర్‌గా బుద్ధ ప్రసాద్ గారు అడిగినట్లు, నేషన్ హైవే 9 మీద విజయవాడ – హైదరాబాదు రహదారి కూడా ఉంది. దానిని 4 లేన్ చేయాలనే ప్రతిపాదన ఉంది. కన్సెల్టెన్సీ ఫీజిబిలిటీ రిపోర్టు కూడా ఈ విషయంలో తీసుకోవడం జరిగింది. హైవే ఫీజిబిలిటీ ఉందని రిపోర్టు వచ్చింది. 4 లేన్ బిఓటి బ్రిడ్జి కింద నేషనల్ హైవే డిపార్టుమెంటు, మన ఆర్ అండ్ బి డిపార్టుమెంటు కలసి త్వరలోనే నిర్మాణం చేపట్టబోతున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. షేక్ మహమ్మద్ పేట్ వద్ద బైపాస్ రోడ్డుకు ప్రతిపాదన ఉంది. పెరమెనెంటుగా ఇది సొల్యూషను అవుతుంది.

ఉమామహేశ్వరరావు గారు చెప్పినట్లు నేషనల్ హైవే 9లో చెరువులు ఉన్నాయి. ఓవర్‌ఫ్లో అయినపుడు ఆటంకం కలుగుతోంది. 4లేన్ హైవే టేకప్ చేసినపుడు వీటిని గుర్తించి, ప్రతి చోట బైపాస్ చేయడం జరుగుతుంది. సమస్య దీనితో పోతుంది. ఇది టేకప్ చేస్తున్నామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అట్లాగే, శోభా నాగిరెడ్డి గారు కర్నూలు నేషనల్ హైవే గురించి అడిగేరు. యాక్చ్యువల్‌గా ఈ సంవత్సరం నేషనల్ హైవే పైన ఇంప్రూవ్‌మెంట్సుకు రూ.153 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. వరదల వల్ల గండ్లు పడే చోట్ల రిపేరు చేయడం జరిగింది. స్పెసిఫిక్‌గా చేస్తున్న పనుల గురించి మరొక సారి అవకాశం ఇస్తే, సమాధానం చెబుతాను.

ఉ 9 . 20

## హైదరాబాదులోని లిడ్‌క్యాప్ (LIDCAP) భూమి అమ్మకం

ప్రశ్న నెం . 146 (2161)

సర్వశ్రీ పి . జి . వి . ఆర్ . నాయుడు (పెందుర్తి) , కె . హరిబాబుః గౌరవనీయులైన చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . హైదరాబాదులోని లిడ్‌క్యాప్‌కు చెందిన భూమిని అమ్మే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ . అయితే, ఆ వివరాలేమిటి ?

**చిన్న తరహా పరిశ్రమలు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ టి . సీతారాం .)**

అ . లేదండీ

ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ కె . హరిబాబు : గౌరవ మంత్రిగారు లిడ్‌క్యాప్ సంస్థకు సంబంధించిన స్థలాన్ని అమ్మే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదని ఏదయితే సమాధానం చెప్పారో ఆ సమాధానంతో మరొక ప్రధానమయిన ప్రశ్న ఉత్పన్నం అవుతుంది . స్థలాన్ని అమ్మకపోతే లిడ్‌క్యాప్ సంస్థను కొనసాగించడం కోసం ప్రభుత్వం నిర్ణయం చేస్తుందా ? లిడ్‌క్యాప్ సంస్థను మూసివేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందనేది ఇప్పుడు ఉన్న సమస్య . మూసివేసే ప్రయత్నం జరుగుతుందంటే దయచేసి ఇతర ప్రశ్న అడగడానికి అవకాశం ఇవ్వండి . అటువంటి ప్రతిపాదన లేదు, ఈ సంస్థను కొనసాగిస్తున్నాము అన్నందున ఈ ప్రశ్న అడుగుతున్నాను . చర్మకార వృత్తిమీద అధారపడి లక్షలాదిమంది దళిత కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి . వారి అభివృద్ధికి సంబంధించిన లిడ్‌క్యాప్ సంస్థకు గత 6 సంవత్సరాలుగా ప్రభుత్వం నిధులు ఎందుకు కేటాయించలేదు ? దీనిని అభివృద్ధి పరచడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు ? రెండవది . విజన్ 2020 లో మనం ఏదయితే తోలు ఉత్పత్తి పరిశ్రమ చాలా ప్రధానమైందనీ , దీనివలన ఉపాధి అవకాశాలు చాలా ఎక్కువమందికి వస్తాయనీ, ఎగుమతి అవకాశాలు ఉన్నాయి, రాష్ట్రానికి అత్యధికంగా సేల్స్‌ట్యాక్స్, ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున దీనికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు . అటువంటిది ఎందుకు ఇవ్వడం జరగలేదు ? మూడవది . ఒకవేళ లిడ్‌క్యాప్ సంస్థను కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంటే ఈ సంస్థను లాభాల బాటలో నడిపిస్తామని లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖతో ఎంవోయు పై సంతకం చేసిన మాట వాస్తవమా ? దాని అధారంగా లిడ్‌క్యాప్ సంస్థను నడపడానికి నిర్ణయం చేస్తున్నారా ? నాలుగవది , ఏదయితే ఈ సంస్థలో పనిచేస్తున్న అనేకమంది ఉద్యోగులకు గత 11 నెలలుగా జీతాలు చెల్లించడంలేదనేది వాస్తవమా ? ఒకవేళ వాస్తవమయితే, ఈ సంస్థను కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంటే ఈ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత 11 నెలల జీతం ఎప్పుడు చెల్లిస్తారో నిర్దిష్టంగా సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను .

శ్రీ పి . రాములు (అచ్చంపేట) : అధ్యక్షా, లిడ్‌క్యాప్ సంస్థకు ఎన్ని ఎకరాల భూమి ఉంది ? ప్రభుత్వం గతంలో ఈ భూమి ప్రైవేటువారికి, ఇతర సంస్థలకు అమ్మడానికి జివో జారీ చేయడం జరిగిందా ? ఒకవేళ జారీచేస్తే అట్టి జివోను ఉపసంహరించుకున్నట్లు పత్రికలలో చదవడం జరిగింది . అది ఎంతవరకు వాస్తవం ? మంత్రిగారు చెప్పాలి . ఈ సంస్థ పూర్తిస్థాయిలో పనిచేయని కారణంగా కార్మికులకు సరైన జీవనోపాధి లేక చాలా ఇబ్బందులు పడడం జరుగుతోంది . ప్రభుత్వం చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉంది కాబట్టి , ఇది దళితులకు సంబంధించిన సంస్థ కాబట్టి దీనికి ఎక్కువ నిధులు కేటాయించి వారు ఉపాధి చేసుకోడానికి అవకాశం కల్పించాలని తమద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్) ః మేడమ్ స్పీకర్, దురదృష్టవశాత్తు ఆ లిడ్‌క్యాప్ కార్మిక సంఘానికి నేనే ఛైర్మన్‌గా వున్నాను . ప్రభుత్వానికి మా సంఘం తరఫున ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది . ఆ సంస్థ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు . ఈ మంత్రిగారి దృష్టిలో ఉందో లేదో నాకు తెలియదు గానీ శేరి లింగంపల్లి మునిసిపాలిటీ పరిధిలో లిడ్‌క్యాప్ సంస్థకు ఉన్న 25 ఎకరాల భూమి టిడిపి నాయకులకు ఎప్పుడో హ్యాండెండ్ ఓవర్ అయింది . మంత్రిగారికి అందులో ప్రమేయం ఉందో లేదో నాకు తెలియదు గానీ కోట్ల రూపాయల విలువ జేసే ఆ 25 ఎకరాల భూమి మెయిన్ రోడ్డు మీద, ఓల్డ్ బాంబే హైవే మీద ఉంది . ఈ సంస్థలో ఉన్న భూమి ఇప్పటికే చాలావరకు అధికారపార్టీ వారి కబంధహస్తాల్లోకి పోయింది . దానిని కాపాడడానికి, కార్మికులు జీతాలు లేక కుటుంబాలు అప్పుల పాలై ఎన్నో స్యూసైడ్స్ జరిగాయి . ఆ సంస్థకు ఇంతకుముందు ఉన్న మంత్రిగారు .....

మేడమ్ స్పీకర్ ః ప్రశ్న అడగమంటే ఎప్పుడూ ప్రశ్న అడగరు . మిగతా సభ్యులకు అవకాశం ఇవ్వరు .

శ్రీ డి . నాగేందర్ ః మేడమ్, మేము చెప్పాల్సిన సమాచారం ప్రజల వద్దకు వెళ్లాలి . అప్పుడు సమాధానం రావాలి . స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడుగుతాను . అక్కడ పనిచేస్తున్న కార్మికుల విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ? ఎందుకంటే ప్రభుత్వం మీద కార్మికులకు నమ్మకం పోయింది కాబట్టి మీరు వారికి నమ్మకం కలిగించే విధంగా లిడ్‌క్యాప్‌ను మూయాలంటే వేరే సంస్థకు వారిని మారుస్తారా అని తమద్వారా అడుగుతున్నాను .

డా . ఎం . తిప్పేస్వామి (పలమనేరు) ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు స్పష్టంగా లిడ్‌క్యాప్ సంస్థను మూసివేయడంలేదు అన్నారు . చాలా సంతోషం . ఇంతకుముందు లిడ్‌క్యాప్‌ను మూసివేస్తున్నారు అని, దానికి సంబంధించిన 40 ఎకరాల భూమి అమ్ముతున్నారు . అమ్మగా వచ్చిన డబ్బులతో నిధులు సేకరించడం జరుగుతుందని పత్రికలలో వచ్చింది . ఆ సందర్భంగా చాలా దళితవర్గాలు ఆందోళన చేస్తే శాసనసభ ఎస్‌సి సంక్షేమ సమితి లిడ్‌క్యాప్ అధికారులతోనూ, ఇండస్ట్రీస్ శాఖ వారితోనూ, సోషల్ వెల్ఫేర్ శాఖవారితోనూ సమావేశం జరిపినపుడు వారు క్లియర్‌గా సంస్థను అమ్మడంలేదు, దీనివలన రు 1000 కోట్లు వస్తుంది అని చెప్పడం జరిగింది . ఆ రోజు ఎండి గారు కేవలం రు 5 కోట్లు లేక 10 కోట్లు గాని ఉంటే సంస్థ లాభాలలోకి పోతుందని చెప్పడం జరిగింది . ఆ డబ్బు ఎవరు ఇస్తారు ? ఎప్పుడు ఇస్తారు ? లిడ్‌క్యాప్‌ను అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను .

శ్రీ టి . సీతారాం ః గౌరవనీయులు హరిబాబు గారు మాట్లాడుతూ ఈ లెదర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన యాక్టివిటీస్ మీద, ఫర్‌దర్ ప్రమోషన్ మీద దానిమీద వస్తున్న ఆదాయానికి సంబంధించి అడిగారు . దానికి సంబంధించి లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా చర్చలు జరిపి ఎం ఓయులో ఎంటర్ ఆయ్యారా అని అడిగారు . ఎటువంటి ఎం ఓయులోనూ ఎంటర్ కాలేదని తమద్వారా తెలియజేస్తున్నాను .
ఉ.9.30

అట్లాగే 'లిడ్‌కాప్' యాక్టివిటీని మరల మనం పునరుద్ధరించడం జరుగుతుంది. అందులో భాగంగానే హైదరాబాద్ టానరీస్ గచ్చిబౌలి, గుంతకల్ టానరీస్ గుంతకల్, వరంగల్ కామన్ ఫెసిలిటీస్ సెంటర్, బూట్ల తయారీ కేంద్రం, విజయవాడ, షూ మాన్యుఫేక్చరింగ్ యూనిట్-హైదరాబాదు, చెప్పుల తయారీ కేంద్రం-మారేడ్‌పల్లి, సికింద్రాబాదు, లెదర్ గూడ్స్ మాన్యుఫేక్చరింగ్ యూనిట్, గచ్చిబౌలి - ఈ యూనిట్ల యాక్టివిటీస్‌ను ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేస్తోంది. వీరికి గత 7, 8 నెలల నుంచి జీతాలు లేని మాట వాస్తవమే. ఎందుకంటే, ఆ సంస్థ గత కొంత కాలంగా నష్టాలలో నడుస్తోంది. నష్టాలు

ఎందుకు వచ్చాయనే చర్చను ప్రారంభిస్తే, ఈవాళ ప్రశ్నలు అడిగిన కొంతమంది సభ్యులు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది కాబట్టి నేను ఆ వివరాలలోకి పోవడంలేదు కాని, నష్టాలు ఏ కారణాలచేత వచ్చాయి అనే దానిని మేము విశ్లేషణ జరిపాము.

రు.1.72 కోట్ల మేరకు జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం ఆల్‌రెడీ శాంక్షన్స్ ఇచ్చింది. ఈ రోజు, రేపట్లో, అది కూడా రిలీజ్ చేస్తున్నాము. అలాగే హరిబాబు గారు ప్రస్తావించిన విషయానికి సంబంధించి, మన దేశంలోని మొత్తం ముడిసరుకులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి 10 శాతం ముడిసరుకును అందిస్తున్నాము. ఉత్పత్తి కేవలం 1% మాత్రమే చేస్తున్నాము. మన రాష్ట్రంలో ముడిసరుకులో కేవలం 5% మాత్రమే ఉత్పత్తులలోకి తీసుకువెళుతున్నాము. మిగిలిన 95% ఇతర రాష్ట్రాలకు వెళుతోంది. టానరీ సెంటర్స్‌లో కేవలం 30 సెంటర్స్ మన దగ్గర వున్నాయి. అదే తమిళనాడులోని రాణిపేటలో 400 సెంటర్లు వున్నాయి. ఇక్కడ నుంచి రా మెటీరియల్ అక్కడకు వెళుతోంది. ఆ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేస్తే, 95 శాతం ముడిసరుకు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఆపుచేయగలిగితే, సుమారు మన రాష్ట్రానికి పన్నుల రూపేణా రు.140.00 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం వుంది.

ఇవన్నీ క్రోనలాజికల్‌గా ఎనలైజ్ చేస్తున్నాము, ఫెయిల్యూర్స్‌కు రీజన్స్‌ను తెలుసుకుంటున్నాము. ఈ విధంగా ప్రమోట్ చేస్తే, స్త్రీలకు, బలహీనవర్గాల వారికి, అదనపు ఉపాధి కల్పించే పరిస్థితి వస్తుంది. 7.42 లక్షల మందికి ఎంప్లాయ్‌మెంట్ కూడా మనం ఇచ్చే అవకాశాలు వున్నాయి. 15 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అట్లాగే, చిత్తూరు జిల్లాలోని బొమ్మసముద్రం దగ్గర 100 ఎకరాలను ఇండస్ట్రియల్ లెదర్ పార్క్‌ను ప్రమోట్ చేయడం కోసం అక్వైర్ చేసాము. త్రస్ట్ ఏరియాలను ఐడెంటిఫై చేసి మొత్తంగా డవలప్ చేయాలని, మండల హెడ్‌క్వార్టర్స్‌లో చర్మాలను కలెక్ట్ చేసే కేంద్రాలను కూడా ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. తిప్పేస్వామిగారు ఇందుకోసం రు.10.00 కోట్లు అవసరమని అన్నారు, అంతకంటే ఎక్కువగా విజన్ డాక్యుమెంట్స్‌లో దీనికి ప్రయారిటీని ఇచ్చి ఐడెంటిఫై చేయడం జరిగింది.

దీనివల్ల వరల్డ్ ఎకానమీనే లెదర్ టెక్నాలజీ శాసిస్తుంది. ఇప్పుడు ఫాషన్ డిజైన్స్ మారాయి, తమకు కూడా తెలియంది కాదు. ఆ డైరక్షన్‌లో ప్రమోట్ చేయాలని ముఖ్యమంత్రిగారు దీని మీద ప్రత్యేకమైన కాన్‌సంట్రేషన్ పెడుతున్నారు, ఆ విధంగా ఈ సంస్థను పునరుద్ధరిస్తున్నాము. ఎట్టి పరిస్థితులలోనూ 'లిడ్‌కాప్' సంస్థను మూసివేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. దీని ద్వారా లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ చేయాలని, 'లిడ్‌క్యాప్'ను ఒక నోడల్ ఏజన్సీగా పెట్టుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

25 ఎకరాల భూమిని శేరిలింగంపల్లిలో అధికార పార్టీ సభ్యులు కబ్జా చేసారని నాగేందర్‌గారు చెప్పారు. ఈ సందర్భంగా వారికి తమద్వారా మనవి చేస్తున్నాను, నాగేందర్‌గారికి ఇందులో ఎంత నాలెడ్జ్ వుందో నాకు తెలియదు కాని, అధికార పార్టీ సభ్యులైనా, ప్రతిపక్షపార్టీ సభ్యులైనా, ఏ పార్టీ సభ్యులైనా, కబ్జా చేసి ఒక సంస్థ తాలూకు భూములను తీసుకునే పరిస్థితి వుంటే, ఎట్టి పరిస్థితులలోనూ కఠిన చర్యలను తీసుకుని వాటిని ప్రభుత్వానికి వెనుకకు రాబట్టడం జరుగుతుంది. ఉత్తుత్తి ఆరోపణలు కాకుండా ఆయన ఏదైనా రిప్రజంటేషన్‌ను తమరిద్వారా ప్రభుత్వానికి ఇవ్వగలిగితే, ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు. దయచేసి ఆయన దగ్గర ఆధారాలు వుంటే, గౌరవ సభాపతి స్థానం ద్వారా ప్రభుత్వానికి అందజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## జాతి అభివృద్ధి పథకము (బ్రాడ్ డెవలప్‌మెంట్ స్కీం)ను అమలు పరుచుట

ప్రశ్న నెం.147(2208)

సర్వశ్రీ పల్లె రఘునాధ రెడ్డి (నల్లమడ) , గద్దెబాబూరావు, సీతంసెట్టి వెంకటేశ్వర రావు (యల్లవరం) , కొండబాల కోటేశ్వర రావు (మధిర) , కాగిత వెంకట రావు (మల్లేశ్వరం) , పి.బాబుమోహన్ (ఆంధోల్) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , ఆర్.రమేష్ కుమార్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లి), డి .వి.బాలవర్ధనరావు (గన్నవరం) , శ్రీమతి బి.శోభానాగిరెడ్డిః గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాలలో పాల ఉత్పత్తిని పెంచడానికి ఒక కోటి రూపాయలతో 'బ్రీడ్ డవలప్‌మెంట్ స్కీమ్' అనే ప్రాజక్ట్‌ను చేపట్టనున్న విషయం నిజమేనా?

(ఆ) సదరు స్కీమును అమలు పరచడానికి విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి, మూడు జిల్లాలలో అంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లలో 100 గ్రామాలను ఎంపిక చేయనున్న విషయం నిజమేనా

(ఇ) అయితే ఆ స్కీము వివరాలేమిటి?

**పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ ఎస్.కిష్టప్ప)**

(అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో ఆంధ్ర ప్రదేశ్ పశుగణ అభివృద్ధి ఏజన్సీ, పశు సంవర్ధక శాఖ ద్వారా ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాలతో సహా రాష్ట్రమంతటా బ్రీడ్ డవలప్‌మెంట్ స్కీమ్‌ను చేపట్టడమవుతున్నది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ పశుగణ అభివృద్ధి ఏజన్సీ అనుబంధ సంస్థ అయిన విశాఖ పశుగణాభివృద్ధి సంఘం మూడు జిల్లాలు అంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణంలలో 1998 నుండి పనిచేస్తున్నది. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశువులను అభివృద్ధి పరచడం దీని లక్ష్యం. 158 గోపాల మిత్ర కేంద్రాలు ఈ పథకాన్ని అమలు పరుస్తున్నాయి. మరో రెండేళ్లలో 112 గోపాల మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనివల్ల, గ్రామీణ ప్రాంతాలలో విద్యావంతులైన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమవుతుంది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి ఏజన్సీ పథకం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి ః

రాబోవు సంవత్సరాలలో 1927 ప్రైవేటు కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు అంటే గోపాల మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేయడానికి గాను 3300 మంది విద్యావంతులైన నిరుద్యోగ గ్రామీణ యువతకు శిక్షణనివ్వాలని ప్రతిపాదించడమైంది. ప్రస్థుతం ఈ కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు లేనట్టి 1192 శాఖీయ కేంద్రాలలో కృత్రిమ గర్భోత్పత్తి సౌకర్యాలను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడమైంది. అంతేకాకుండా, రాష్ట్రంలో ప్రస్తుతం నిలకడగా వున్న కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలను సంచార గర్భోత్పత్తి కేంద్రాలుగా మార్పు చేయాలని ప్రతిపాదించడమైంది. రాబోవు సంవత్సరాలలో పశుగణాన్ని అభివృద్ధి పరచడానికి వీలుగా ప్రస్తుతమున్న 25 లక్షల డోసుల వీర్య ఉత్పత్తిని 75 లక్షల డోసుకు పెంచుతూ, ప్రస్తుతమున్న శీతలీకరణ వీర్య కేంద్రాలను పటిష్టపరచాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ గద్దె బాబూరావు ః మేడమ్, ఇది వెనుకబడ్డ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించిన ప్రశ్న. ఈ మూడు జిల్లాలను అభివృద్ధి చేయడం కోసం, ప్రత్యేకంగా 100 గ్రామాలను ఎంపిక చేసి, అందులో చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించడం కోసం, పాల ఉత్పత్తిని పెంచడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

బ్రీడ్ డవలప్‌మెంట్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఎంత పాల ఉత్పత్తిని అధికంగా సాధించగలిగాము? విశాఖ డైరీ వల్ల శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలోని గ్రామాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందడానికి అవకాశం వస్తోంది. ఇప్పటివరకు గోపాల

మిత్ర కేంద్రాల ద్వారా ఎన్ని పశువులకు కృత్రిమ గర్భధారణ చేయగలిగాము, ఎంతమందికి అవకాశం ఇవ్వగలిగాము? 100 గ్రామాలను ఎంపిక చేసామని అన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో 100 గ్రామాలలో ఎంతమంది యువతీ యువకులను ఎంపిక చేయడం జరిగింది, వారికి కావలసిన త్రిఫ్ట్ యూనిట్స్‌ను ఇచ్చి వారి ద్వారా మనం ఎన్ని పశువులకు ఉపయోగం కలిగించాము, ఎంత పాల ఉత్పత్తిని సాధించాము? ఈ రెండు జిల్లాలలో గోపాల మిత్ర కేంద్రాల స్కీమ్‌ను, బ్రీడ్ డవలప్‌మెంట్ స్కీమును ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి కొత్తగా ఏదో పైలట్ ప్రాజక్ట్‌ను పెట్టామని అన్నారు, అది వాస్తవమేనా?

శ్రీ ఎన్.కిష్టప్ప : అధ్యక్షా, ఆయన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల గురించే అడుగుతున్నారు కాని ఈ స్కీమ్‌ను రాష్ట్రమంతటా చేపట్టడం జరిగింది. ప్రశ్న ఈ 3 జిల్లాలకు సంబంధించి వేసారు కనుక ఆ వివరాలను చెబుతాను. శ్రీకాకుళం జిల్లాలో 33 గోపాల మిత్ర కేంద్రాలు, విజయనగరం జిల్లాలో 37 గోపాల మిత్ర కేంద్రాలు, విశాఖపట్నం జిల్లాలో 52 గోపాల మిత్ర కేంద్రాలు వున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికి 8,592 పశువులకు ఎ.ఐ. చేయడం జరిగింది, విజయనగరం జిల్లాలో 9,437 పశువులకు ఎ.ఐ. చేయడం జరిగింది, విశాఖపట్నం జిల్లాలో 16,823 పశువులకు ఎ.ఐ. ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగింది.

రు.130.00 కోట్లతో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ 3 సంవత్సరాలలోపల పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో, 97.00 లక్షల పశువులకు ఎ.ఐ. ప్రోగ్రామ్ చేయాలని, తద్వారా రెండున్నర రెట్లు పాల ఉత్పత్తిని అధికం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయడం జరుగుతోంది.

శ్రీ గద్దె బాబూరావు : 3 జిల్లాలలో 100 గ్రామాలను ఎంపిక చేసామని చెప్పారు. ఈ 100 గ్రామాలలో ఎంత మంది యువతీ యువకులను ఎంపిక చేసారు, వారి ద్వారా ఎంత ఉత్పత్తి రావడానికి అవకాశం కల్పించారు?

శ్రీ ఎన్.కిష్టప్ప : అధ్యక్షా, నా మొట్టమొదటి సమాధానంలోనే చెప్పాను, ఈ 3 జిల్లాలలో ఇప్పటివరకు 158 గోపాల మిత్ర కేంద్రాలు అమలు చేస్తున్నాము. మరో రెండేళ్లలో 112 గోపాల మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.
ఉ.9.40

శ్రీ నిమ్మల కిష్టప్ప: దీని ద్వారా రాబోయే 2011వ సంవత్సరానికి రెండున్నర రెట్ల శాతం పాలు ఉత్పత్తి చేయడం మా ఉద్ధేశ్యం .

MADAM SPEAKER: Q.No. 148(1163) is postponed at the request of the Member.

## కళాశాల సమాచార వ్యవస్థ

ప్రశ్న నెం 149(2461)

సర్వశ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ), గద్దె బాబూరావు, శ్రీమతి పి. రాజ్యలక్ష్మి (విశాఖపట్నం) , సర్వశ్రీ డి. ఉమామహేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, రమేష్ రాథోడ్: గౌరవనీయులయిన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో 134 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలో నెలకొల్పిన కంప్యూటర్ సెంటర్లను కలుపుతూ కాలేజ్ ఇన్‌ఫర్మేషన్

సిస్టం(సిఐఎస్)ను ఏర్పాటు చేయనున్న విషయం నిజమేనా?

ఆ) అవసరమయ్యే కంప్యూటరు హార్డ్‌వేర్స్, ఎస్.టి.డి, ఇంటర్నెట్ కనెక్షన్లను వెంటనే స్వయంగా సమకూర్చుకోవలసిందిగా సదరు 134 కళాశాలలన్నింటినీ కోరారా?

ఇ) ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కళాశాల విద్యకు రూ.50.00 కోట్లు అదనపు నిధులను ప్రభుత్వం కేటాయించిన విషయం నిజమేనా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ కరణం రామచంద్రారావు)**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) అవునండీ

శ్రీ బి. సత్యనారాయణమూర్తి : తమ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే సిఐఎస్ కోర్స్‌వారికి సాఫ్ట్‌వేర్ రూపొందించేందుకు ఏ సంస్థకి అప్పచెప్పారు. అదే విధంగా, 2001-02 సంవత్సరాలలో ఈ సిస్టంకి సంబంధించి ఎన్ని కళాశాలలు ప్రారంభించాలని అనుకుంటున్నారు. ఏయిడెడ్ కళాశాలల్లో ఇంతవరకూ ఎంత గ్రాంట్స్ రిలీజు చేశారు? ప్రైవేట్ ఏయిడెడ్ కళాశాల్లో అనుమతి ఇస్తే, ఏ విధంగా వారు మెయిన్‌టైన్ చేయాలి, దానికి ఏమయినా నార్మ్స్ ప్రిస్క్రైబ్ చేశారా? సిఐఎస్ కోసం ఎన్ని మాన్యూల్స్‌ని ప్రిఫర్ చేస్తున్నారు.

శ్రీ కరణం రామచంద్రారావు: మెజర్స్ కామ్ విషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకి ఇన్‌ఫర్‌మేషన్ సిస్టంని డెవలప్ చేయడానికి అప్పచెప్పడం జరిగింది. మొత్తం ప్రభుత్వ కళాశాలలు 69. ఏయిడెడ్ కళాశాలలు 96, 4 ఆర్‌జేడి ఆఫీసులకు కనెక్టివిటి పెంచడం కోసం సాఫ్ట్‌వేర్ డెవలప్ చేయడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ప్రభుత్వపరంగా కనెక్టివిటి ఇవ్వడం కోసం గత సంవత్సరం ఇచ్చిన రు.49,81,000 ఆ కమీషన్ ఆఫీస్ డెవలప్ చేసేవారికి ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఇవ్వడం జరుగుతుంది. ఆ కళాశాలవారు కంప్యూటర్స్ మిగతావి వారే కొనుక్కోవాలి. కనెక్టివిటి మాత్రం కమీషనర్ ఆఫీస్‌కి ఇచ్చారు. 169 కళాశాలలను అనుసంధానం చేస్తూ ఉన్నారు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి: ప్రభుత్వ కాలేజీలను ప్రైవేట్ చేస్తే, వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ప్రస్తుతానికి ఏమయినా అమౌంట్ రిలీజు చేశారా?

శ్రీ కరణం రామచంద్రారావు: ఈ సంవత్సరం బడ్జట్‌లో 50 కోట్ల రూపాయలు ప్రభుత్వ కళాశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం కోసం ఇవ్వడం జరిగింది. ఫర్నీచర్, కంప్యూటర్, ల్యాబొరేటరీ ఇక్విప్‌మెంట్ డెవలప్‌చేయడానికి ప్రభుత్వ కళాశాలలకు 50 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది. కాబట్టి దానిలో నుండి అన్ని కళాశాలలకు ఇవ్వడం జరిగింది. 176 ప్రభుత్వ కళాశాలలను స్ట్రెంతెన్ చేయడం జరిగింది.

## మోనార్క్ ఫైనాన్స్ కంపెనీపై చర్య

ప్రశ్న నెం . 150(1355)

సర్వశ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి, బి. వెంకటరమణారెడ్డి (మెట్‌పల్లి) : గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అమీర్‌పేట, దిల్‌షుక్‌నగర్‌లో ఏర్పాటు చేసినట్టి మోనార్క్ ఫైనాన్స్ కంపెనీ తన డిపాజిటర్లకు డబుబను తిరిగి చెల్లించలేదన్న మాట వాస్తవమేనా? అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఆ) పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ, ప్రజలను మోసగిస్తున్న ఫైనాన్స్ కంపెనీలపై చర్య తీసుకోవాలని హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను ఎంతమేరకు అమలు పరిచారు? ఈ విషయంపై ఏర్పాటు చేసిన మంత్రిమండలి ఉపసంఘం తన నివేదికను సమర్పించిందా?

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**హోంశాఖామంత్రి ( శ్రీ టి. దేవేందర్‌గౌడ్ )**

అ) అవునండీ, దిల్‌షుక్‌నగర్‌లోని మోనార్క్ ఫైనాన్స్ కంపెనీపై రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ పోలీసుస్టేషన్‌లో వరుసగా 1.3.2000, 22.5.2000 తేదీలలో నేరం నెం:106/2000, 272/2000లుగా రెండు కేసులను రిజిష్టరు చెసుకోవడం అయ్యింది. అటు పిమ్మట 30-6-2000న నేరం నెం:272/2000లోని కేసును కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడమయింది.

ఆ) గౌరవ హైకోర్ట్ అట్టి ఉత్తర్వులను జారీ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఈ విషయంలో మంత్రి మండలి ఉప సంఘాన్ని నియమింపలేదు.

ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నా నియోజక వర్గంలోని మోనార్క్ ఫైనాన్స్ కంపెనీ 800 మంది డిపాజిటర్స్‌కి రెండు కోట్ల రూపాయలపైన మోసం చేసిపోయారు. నరసింహారెడ్డిఅనే వ్యక్తి చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకొని ఆ డబ్బును ఇక్కడ డిపాజిట్ చేస్తే అతని డబ్బు వీరు ఇవ్వలేదు. చెక్స్ బౌండ్స్ అయినాయి. ఆ కంపెనీ ఇక్కడే కాకుండా బెంగుళూరులో ఇంకొకటి కొత్త కంపెనీని ఓపెన్ చేశారు. ఇక్కడ కంపెనీ ఛైర్మన్ నాగన్న దాదాపు 40, 50 లక్షలు పెట్టి నాగోల్‌లో ఇల్లు కట్టాడు. ఈ కంపెనీ కోసం ప్రత్యేకంగా ఒక సెల్ ఓపెన్ చేయాలని హైకోర్ట్ ఆర్డర్స్ ఇచ్చింది. హైకోర్ట్ ఆర్డర్స్ మా వద్ద రాలేదని వీరు అన్నారు. పెపర్‌లో చాలా స్పష్టంగా వచ్చింది. ఈ రోజు ఆ ప్రత్యేకమయిన సెల్‌ని ఏర్పాటు చేయమని చెప్పాను. అది ఏర్పాటు చేస్తున్నారా, లేదాఅనే విషయం ప్రభుత్వం చెప్పాలి. అసలు అది ఎప్పటిలోగా చేస్తారని అడుగుతున్నాను. ఈ విధమయిన కంపెనీలు ఈనాడు పుట్టగొడుగులలాగా వస్తున్నాయి. వారంతా ప్రజలను మోసం చేస్తున్నారు. ఇంతకు ముందు ఈ విషయంలో చర్చ కూడా వచ్చింది. ఇటువంటి వాటిని అరికడతామని ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు ఇటువంటి వాటిని ఏ విధంగా అరికట్టడానికి చర్యలు తీసుకుంటారు.

ఇటువంటి వారి ఆస్తులు మనం స్వాధీనం చేసుకోవచ్చునని మన దగ్గర రూల్స్ ఉన్నాయి. ఆ విధమయిన చట్టం ఉంది. ఈ కంపెనీ ఆస్తులు, వారి ప్రైవేట్ బిల్డింగ్స్ తీసుకొని, ఎవరయితే ఆ కంపెనీ ద్వారా నష్టపోయారో వారికి చెల్లించే కార్యక్రమాన్ని ఎందుకు తీసుకోలేదని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇక్కడే కాకుండా మిగతా స్థలాలలో కూడా ఈ విధంగా మోసం చేయడానికి ఇదే కంపెనీవారు ఆలోచన చేస్తున్నారు. వారు ఇచ్చిన సమాధానంలో ఇక్కడ కేసెస్ బుక్ చేసామన్నారు. ఇక్కడి నుండి కర్నూలుకి ట్రాన్స్‌ఫర్ చేసామన్నారు. అలా ట్రాన్స్‌ఫర్ చేయడానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః గౌరవ శాసనసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఈ మోనార్క్ ఫైనాన్స్ కంపెనీ గురించి అడిగారు. దాని మీద రెండు కేసులు బుక్ చేశాము. కంపెనీస్ ఆక్ట్‌లో రిజిష్టర్ అయ్యిందని మా అధికారులు చెబుతున్నారు. యంబిఎస్ఎస్ ఆక్ట్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆనాడు కంపెనీస్ ఆక్ట్‌లో ఈ పరిధిలోకి తేలేకపోయాము. వాటిని ఈ పరిధిలోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందుకుగాను ప్రభుత్వం త్వరగా డిసీషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో షుమారు రు.142 కోట్ల రూపాయల మోసం జరిగింది. వివిధ కేసులు ప్రభుత్వం రిజిష్టర్ చేసింది. చాలా ఫర్మ్స్‌కి సంబంధించి కేసులు రిజిష్టర్ చేయడం, వారి ఆస్తులను జప్తు చేయడం ఇవన్నీకూడా జరుగుతూ ఉంటే, ఈ ఆక్ట్‌లో ఉన్న లొసగులను ఆధారం చేసుకొని కంపెనీ ఆక్ట్‌లో రిజిష్టర్ చేశామని వారంతా భయటపడుతున్నారు. కొత్తగా ఫార్మ్ చేసేవారి కంపెనీలు ఈ పరిధిలోకి తీసుకురావడానికిగాను ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. త్వరలోనే దానికిగాను బిల్లు తీసుకువస్తాము.

కర్నూలులో డిపాజిట్స్ విషయంలో అక్కడ మోసం జరిగితే ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. కాబట్టి ఈ కేసును అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇంకా బెంగుళూరులో ఓపెన్ చేస్తున్నారని అన్నారు. అవన్నీ థరోగా ఇన్వెస్టిగేషన్ చేయమనీ, సంబంధితులను వెంటనే అరెస్ట్ చేయమని చెప్పాము. ఆస్తులను కూడా జప్తు చే సే చర్యలు చేపడుతున్నామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మేము అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పమనండి. మేము ఫర్‌దర్‌గా ప్రశ్నలు అడగవలసిన అవసరం లేదు. హైకోర్ట్ దీని కోసం స్పెషల్ సెల్ వేయమన్నారు. ఎస్.పి స్థాయికి తగ్గకుండా ఒక సెల్ ఏర్పాటు చేసి ఇటువంటి బోగస్ కంపెనీలను అరికట్టండి. అటువంటి వారి సమాచారం సేకరించండి. ప్రజలంతా మోసపోతున్నారు. ఆ విధంగా సెల్‌ని వేశారా? హైకోర్ట్ ఆర్డర్స్ వచ్చాయి, మాకు హైకోర్ట్ ఆర్డర్ తెలియదు అంటే ఏమి చేయాలి? ఈనాడు వారు నాగోల్‌లో బిల్డింగ్ కట్టారు, శంషాబాద్‌లో ల్యాండ్స్ కొన్నారు. వాటిని స్వాధీనపరచుకోవచ్చునని చట్టంలో ఉంది. అది ఎందుకు ఇంకా అమలు చేయలేదు. కంపెనీ చట్టం పెట్టి లొసుగులతో భయటపడుతున్నారని అన్నారు. ఇది ఆ క్యాటగిరికి వస్తుందా? ఇండివిడ్యుల్‌గా చెక్స్ బౌండ్స్ అయినాయి. మంత్రిగారికి కావాలంటే ఆ చెక్స్ పంపిస్తాను. ఆ కేసులో అయినా వారిని అరెస్ట్ చేయవచ్చు. వారి ప్రాపర్టీస్‌ని సీజ్ చేయవచ్చు. ఒకటి, రెండు కేసులలో ఈ విధంగా చేస్తే, మిగతావారు భయపడతారు. కాబట్టి మేము అడిగిన దానికి జవాబు చెప్పమనండి .

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః ఇటువంటి నేరాలు అరికట్టడానికి సిఐడిలో ఒక స్పెషల్ వింగ్‌ని ఏర్పాటు చేశాము. అది పనిచేస్తుంది కాబట్టే కొన్ని ఫలితాలు వస్తున్నాయి. ఇంకా ఎక్కువగా చేయాలి. ఎందుకంటే రోజురోజుకు సమస్యలు పెరుగుతూఉన్నాయి. వాస్తవంగా ఇంకా స్ట్రెంగ్తెన్ చేయాలని అంటున్నాము.
ఉ.9.50

అదే విధంగా ఇంద్రసేనారెడ్డి గారు ఇప్పుడే చెప్పారు. అది కంపెనీ యాక్ట్‌లో రిజిష్టర్ అయి వుంది. అయితే అందులో కొన్ని డిఫికల్టీస్ వున్నాయి. అయితే వారు చెక్స్ బౌన్స్ అయ్యాయంటున్నారు. అవి యిస్తే, దాని ప్రకారంగా కేసు రిజిష్టర్ చేసుకునే అవకాశం వుంటుంది. బహుశా చెక్స్ బౌన్స్ అయిన సంగతి వాళ్లకు అక్కడ కంప్లైంట్‌లో యివ్వలేదని నేను అనుకుంటున్నాను. అలా యిచ్చి వున్నట్లయితే వెంటనే దానిని రిజిస్ట్రేషన్ చేసి, దానిపైన యాక్షన్ తీసుకోవడానికి అవకాశం వుంటుంది. అప్పుడా విధంగా చేయక పోయినా, ఈ రోజు ఫిర్యాదు యిచ్చినా సరే వెంటనే యాక్ట్ చేయడానికి అవకాశం వుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ః- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారికి యిచ్చాను. చెక్ బౌన్స్ అయిన కాపీలు, అదే విధంగా కమీషనరు గారికి యిచ్చిన కాపీలు యివన్నీ కూడా పంపించాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః- సర్, చెక్స్ బౌన్స్ అయినట్లుగా , మీరు ముందు చెప్పినట్లు స్పెసిఫిక్ పార్టీ వారు పోలీసులకు కంప్లైంట్ యిచ్చారా? I am putting a straight question to you.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- మీకు చెక్ బౌన్సు అయిన కాపీలను ఇచ్చాను. కావాలంటే మళ్లీ పంపిస్తాను. మీరు వాటిని చూసి యాక్షను తీసుకుని, న్యాయం చేయాలని కోరుతున్నాను.

**బాపట్ల గ్రామీణ మండలంలోని నరసాయపాలెం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మంజూరు**

స్వల్ప వ్యవధి ప్రశ్న. నెం .150-ఎ.

శ్రీ ఎమ్. అనంత వర్మ (బాపట్ల)ః గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా?

అ) బాపట్ల నియోజక వర్గం, బాపట్ల రూరల్ మండలంలోని నరసాయపాలెం గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?
ఆ) అయితే సదరు ఆరోగ్య కేంద్రాన్ని ఎప్పుడు మంజూరు చేసి పూర్తి చేస్తారు?

**డా. ఎస్. అరుణః-**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం .అనంతవర్మ ః- అధ్యక్షా, బాపట్ల నియోజక వర్గంలో, బాపట్ల రూరల్ మండలంలో సుమారు 65 వేల జనాభా కలిగి వుంది. అది చాలా పెద్ద విస్తీర్ణం కలిగిన మండలం . ఇందులో అప్పికట్ల గ్రామంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వుంది. సముద్రతీర ప్రాంతాలుగా వున్న అనేక గ్రామాలకు యిది దాదాపు 20 కి.మీ . దూరంలో వుంది. అందుమూలంగా ఆ గ్రామాల వారు వైద్యం నిమిత్తం యిక్కడకు రావాలంటే 20 కి.మీ. ప్రయాణం చేయవలసి వుంటోంది. అందువలన నరసాయ పాలేన్ని కేంద్రంగా చేసుకుని మరొక ఆరోగ్య కేంద్రాన్ని యివ్వవలసిందిగా మేము ప్రభుత్వం దృష్టికి ఒక ప్రతిపాదనను తెచ్చాము. నర్సాయపాలెం గ్రామానికి చుట్టు ప్రక్కల గ ల ప్రాంతాలయిన, జమ్ములపాలెం, కంకటి పాలెం, ముదికొండపాలెం కూడా మేజర్ పంచాయతీలు. ఎక్కువ జనాభా ఇక్కడ కేంద్రీకృతమైంది. కనుక వీరికి కూడా వైద్య సదుపాయం తీసుకురావాలంటే నర్సాయపాలెంలో ఆరోగ్యకేంద్రాన్ని స్థాపించి, వైద్య సదుపాయాలు కల్పించవలసిందిగా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. అందుకు గాను అవసరమైన భవనాన్ని కాని, స్థలాన్ని కాని దానం చేయడానికి రైతులు ఎంతో దాతృత్వంతో ముందుకు వస్తున్నారు. కాబట్టి, ఈ విషయాన్ని పరిశీలించి, ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ :- గౌరవ సభ్యులు అనంతవర్మ గారు చెప్పిన విషయం వాస్తవం. ఎందుకంటే, మనకు 1124 మండలాలుంటే, మండలానికి ఒకటి చొప్పున పిహెచ్‌సి లను పెట్టవలసి వుండగా మనం 1386 పిహెచ్‌సిలు పెట్టడం జరిగింది. 30 వేల జనాభా ఉండాలన్న ప్రాతిపదికన ఒక పిహెచ్‌సిని ఏర్పాటు చేయవలసి వుంది. అలాగే ట్రైబల్ ఏరియాలలో 20 వేల మంది జనాభా గల ప్రాంతంలో ఒక పిహెచ్‌సిని పెట్టాము. ఈ విధమైన నార్మ్సు ప్రకారం ఒక్కొక్క పిహెచ్‌సిని ప్రతి సంవత్సరం డెవలప్ చేస్తున్నాము.

బాపట్ల మండలంలోని నరసాయపాలెంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని ఇబ్బందులున్నాయి. ఎందుకంటే, అప్పికట్ల గ్రామంలో ఒక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఉంది. అందువల్ల కొత్త పిహెచ్‌సి లను ఈ సంవత్సరం ప్రతిపాదించడం లేదు. ఈ 1124 మండలాల్లో ఎక్కడైతే పిహెచ్‌సిలు లేవో అక్కడ 85 పిహెచ్‌సి ప్లేసెస్‌ని గుర్తించాము. వాటిలో ఈ పిహెచ్‌సి లేదు. కాని రాబోయే కాలంలో విజన్ 2020 క్రింద ప్రతి సంవత్సరం జనాభా ప్రాతిపదికపై 80 నుంచి 100 వరకూ పిహెచ్‌సిలను కట్టడం జరుగుతుందని, వారు ప్రపోజల్సు ఇస్తే ఇది మా గుంటూరు జిల్లా కనుక దానిని కూడా అన్నిటితో సమానంగా చూసి, రాబోయే కాలంలో ఒక పిహెచ్‌సిని మంజూరు చేయడానికి పరిశీలిస్తానని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, నరసాయపాలేనికి చుట్టుప్రక్కల నాలుగు గ్రామాలున్నాయి. అక్కడ 34 వేల జనాభా వుంది. కాని కనీస వైద్య సదుపాయాలు లేవు. అది మా నేటివ్ ప్లేస్ కనుక నేను మిమ్మల్ని ప్రత్యేకించి అడుగుతున్నాను. 12 వేల జనాభా ఉన్నప్పటికీ, ఇక్కడ ఒక్క ఆర్ఎంపి డాక్టరు కూడా లేడు. మీ నార్మ్సు ప్రకారం అక్కడ పిహెచ్‌సి పెట్టడానికి అవకాశం లేదంటున్నారు, 30 వేల జనాభా ఉంటేనే పిహెచ్‌సి పెడతామంటున్నారు. కాని మీరు అప్పికట్లలో పిహెచ్‌సి పెట్టారు. ఈ ప్రాంతంలో 34వేల జనాభా ఉంది. నేను ' జన్మభూమి ' స్ఫూర్తితో మా కుటుంబం అందరి ఇష్టంతో నా యింటిని, దాని చుట్టు ప్రక్కల ఉన్న 30 సెంట్ల భూమిని పిహెచ్‌సికి దానం చేస్తాను. మీరు దానిని అక్కడ ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎస్. అరుణ :- అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారి ఆవేదన నాకు అర్థమైంది. ప్రజలకు సేవ చేయలేకపోతున్నాననే వారి ఆవేదన అర్థమైంది. అలా భూమిని ఇవ్వడానికి, భవనాలను ఇవ్వడానికి చాలా మంది ముందుకు వస్తున్నారు. ఈ విధానాన్ని మనం ట్రాన్స్‌పరెంట్‌గా, క్రమబద్ధంగా ఒక పద్ధతి ప్రకారం చేయడం జరుగుతోంది. రాబోయే కాలంలో ఖచ్చితంగా వాటిని పరిశీలించి, బుచ్చయ్య చౌదరి గారు చెప్పిన విధంగా అక్కడ పిహెచ్‌సిని ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ సమీపాన మాణికేశ్వరి నగర్ (వడ్డెర బస్తీ)లో ఆసుపత్రి నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.150 – బి

సర్వశ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) , ఎం. ధర్మారావు (హన్మకొండ) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మాణికేశ్వర నగర్ (వడ్డెర బస్తీ) వద్ద అర్బన్ హెల్త్ పోస్టును విశ్వవిద్యాలయ అధికార వర్గం నిలిపి వేసిన మాట నిజమేనా?

ఆ. అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?
ఇ. వడ్డెర బస్తీలో ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదా?
ఈ . ఆసుపత్రిని నిర్మించకపోయినట్లయితే, ఐపిపి క్రింద మంజూరైన రూ.23 లక్షల మొత్తం రద్దయిపోతుందన్న విషయం కూడా నిజమేనా?

**డా.ఎస్. అరుణ :-**

అ. అవునండీ.
ఆ. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఈ విషయమై ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికార వర్గంతో సంప్రదించడం జరుగుతున్నది.
ఇ. అర్బన్ హెల్త్ పోస్టు కొరకు స్థలము కేటాయించినచో నిర్మాణం చేపట్టగలము.
ఈ . లేదండి.

డా. కె. లక్ష్మణ్ :- మేడమ్ స్పీకర్, ఉస్మానియా యూనివర్సిటీని ఆనుకుని ఉన్న వడ్డెర బస్తీలో దాదాపు పది వేల మంది వడ్డెర కులస్థులు నివశిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఇండియా పాపులేషన్ ప్రాజెక్టు కింద దాదాపు రూ.23 లక్షలతో ఒక పది పడకల ఆసుపత్రిని పెట్టడానికి అనుమతి పొందిన తర్వాత అక్కడ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారు ఈ ఆసుపత్రిని మంజూరు చేశారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత వారు పనులు ప్రారంభిస్తే, అర్థాంతరంగా యూనివర్సిటీ అధికారులు మాణికేశ్వర్‌నగర్‌లో ఆసుపత్రి నిర్మాణానికి మేము అనుమతి ఇవ్వడం లేదని ప్రత్యేకంగా అక్కడ ఉన్న సెక్యూరిటీ ఆఫీసర్ రామకృష్ణ గారు, ఎస్టేట్ ఆఫీసర్ ఆంజనేయులు గారు బలవంతంగా మునిసిపాలిటీ అధికారులను పని ఆపు చేయించి, వారిపై ఫిర్యాదు చేసి, ఆ కాంట్రాక్టర్లను పని వారిని, పోలీసులకు అప్పగించారు.
ఉ.10.00

వాస్తవంగా రూల్సుకి అనుగుణంగానే పర్మిషన్ తీసుకొని ఈ ఆసుపత్రిని నిర్మిస్తున్నాము. ఉస్మానియా యూనవర్శిటీ అధికారులు ఎటువంటి నోటీస్ లేకుండా, రాతపూర్వకంగా సూచించకుండా ఈ స్థలం యూనవర్శిటీ పరిధిలోకి వస్తుందని తప్పుడు సమాచారంతో తప్పుడు ఆలోచనలతో పనులు ఆపు చేయడం జరిగింది. అంతేకాకుండా యూనవర్సిటీ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి అనేక వందల ఎకరాలు ప్రయివేటు వ్యక్తులు స్వాహా చేసుకొని పలు మల్టీస్టోర్డు కాంప్లెక్సులు, కమర్షియల్ కాంప్లెక్సులు యధేచ్ఛగా అక్కడ కట్టి విక్రయిస్తే దానిని అడ్డుకొన్నటువంటి ధాఖలాలు ఏ మాత్రం కూడా లేవు. ప్రజా ఉపయోగం కోసం, ఈ సమాజంలో ఉన్నటువంటి బడుగుబలహీనవర్గాలకు ఉపయోగంలోకి వచ్చేటటువంటి ఈ ఆసుపత్రిని నిర్మాణం చేస్తా వున్నారు. ప్రస్తుతం ఉన్న వైస్‌చాన్సలర్ డి.సి. రెడ్డిగారు మొండి వైఖరితోటి, ఒక నియంతగా వ్యవహరిస్తూ దాదాపు ఒక సంవత్సరంపైగా పనులు కొనసాగించకుండా అడ్డుతగులుతున్నాడు. ఈ విషయాన్ని నేను విద్యాశాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు దృష్టికి, మున్సిపల్‌శాఖ మంత్రి ఫరూక్‌గారి దృష్టికి తీసుకొనివచ్చాను. ఇది నా నియోజకవర్గంలో ఉన్నది. కేంద్ర మంత్రుల సహకారంతో నేనుఈ ప్రాజెక్టు తీసుకురావడం జరిగింది. కలెక్టర్‌గారు, కమీషనర్‌గారు ఆదేశాలు జారీచేస్తే , స్వయంగా కలెక్టర్‌గారు వైస్‌చాన్సలర్‌ను కలసి ఎందుకు ఆపుచేస్తున్నారు అంటే మాకు ప్రత్యామ్నాయంగా ల్యాండ్ ఇస్తే మేము అనుమతి ఇస్తామని వైస్ చాన్సలర్ కలెక్టర్‌గారికి చెప్పడం జరిగింది. కలెక్టరుగారు రాతపూర్వకంగా ఒప్పుకున్నారు. ప్రత్యామ్నాయంగా ల్యాండ్ కాస్టు కావాలంటే ల్యాండ్ క్యాస్టు ఇస్తాము లేదా ల్యాండ్ కావాలంటే ల్యాండ్ ఇస్తాము కాని పనులు ఆపు చేయవద్దు మేము అనుమతి ఇచ్చామని కలెక్టరు ,కమీషనర్ ప్రాధేయపడ్డారు. ఈ రోజు చెప్పడం ఏమంటే మాకు హైటక్‌సిటీ దగ్గర స్థలం ఇస్తారా? హైటక్‌సిటీ దగ్గర స్థలం ఇస్తేనే ఆయొక్క ఆసుపత్రిని కట్టడానికి మేను అనుమతి ఇస్తామని చెప్పి ఆ విధమైనటువంటి నియంతృ

త్వమైనటువంటి వైఖరిని అవలంబిస్తున్నారు. మంచి ఆసుపత్రిని రావడానికి మేము ప్రయత్నం చేస్తావుంటే మంత్రిగారు దీని మీద చొరవ తీసుకొని వైస్ చాన్సలర్ మీద ఒత్తిడి తీసుకొనివచ్చి ఆ ఆసుపత్రి నిర్మాణాన్ని కొనసాగించడానికి ప్రయత్నం చేస్తారా ? లేదా? మార్చి లోపల ఐపిపి ఫండ్సు అన్నీ కూడా సీజ్ అయ్యేటటువంటి ప్రమాదం ఉన్నది. కాబట్టి వెంటనే దానిని అమలులోకి తీసుకురావసిన అవసరం ఉన్నది. ఈ రోజు కలెక్టరుగారు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందా లేదా? ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.ఎస్.అరుణ: అధ్యక్షా, జంటనగరాలలో 811 స్లమ్స్‌కి ముఖ్యంగా శిశు సంక్షేమానికి ఫ్యామిలీవెల్‌ఫేర్ కు సేవలు అందించడం కోసం 66 ఆసుపత్రులు ఐ.పి.పి. క్రింద కనస్ట్రక్షన్ చేయడానికి ఆల్‌మోస్టు ఈ ప్రాజెక్టు కంప్లీట్ అవుతోంది. డా.లక్ష్మణ్‌గారు చెప్పినట్టుగా ఈ అర్బన్ హెల్త్ సెంటర్స్‌కి కొద్దిగా ప్రాబ్లమ్ వచ్చింది. ఈ ప్రాజెక్టు ఉన్నటువంటి మాణికేశ్వరనగర్ వడ్డెర బస్తీలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్‌కు నిర్మాణం చేపట్టినచోట యూనవర్శిటీ వారికి, కార్పొరేషన్ వారికి మధ్య స్థల వివాదం ప్రాబ్లమ్ వచ్చింది. 40 ఎకరాలు యూనవర్శిటీ స్థలాన్ని వడ్డెర బస్తీలో ఉండేటటువంటి కొందరు ఆక్యుపై చేశారు కనుక ఆసుపత్రికి స్థలం ఇవ్వమని చెప్పిన మాట వాస్తవం . నేను వైస్‌చాన్సలర్‌తో మాట్లాడాను. వారితో ఒక మీటింగ్ పెట్టుకుంటాము. ఉన్నత విద్యాశాఖ మంత్రి కరణం రామచంద్రరావుగారు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి ఫరూక్‌గారు, మేమందరం కూర్చొని దీనికి ఒక ప్రొసీజరును తీసుకొస్తాము. జూన్‌కి ఈ ప్రాజెక్టు పూర్తి అయినా కూడా ఈ యొక్క ఫండ్సుని రిజర్వులో పెట్టుకొని వరల్డు బ్యాంక్‌తో నెగోషియేషన్సు చేసి రాబోయో కాలంలో వారియొక్క కాలనీలో మంచి ఆసుపత్రి తయారు చేయడానికి మెడికల్ అండ్ హెల్తు తరుపున తమకు హామీ ఇస్తుందని తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question Hour is over. Now let us go to Zero Hour..

## జీరో అవర్

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్న మాచెర్లకు సంబందించిన దారుణమారణ కాండ చర్చ సందర్భంగా హోంమంత్రిగారు ఈ హౌస్‌లో చెప్పడం జరిగింది. ఆ ఇన్‌స్పెక్టర్ టోటల్ నెగ్లిజెన్సీ ఆఫ్ డ్యూటీవల్ల డిర్లక్షన్ ఆఫ్ ది డ్యూటీవల్ల ఇది జరిగిందని గట్టిగా చెబితే చర్చ సందర్భంగా మంత్రిగారు జవాబు చెబుతూ ఆ ఇన్‌స్పెక్టరను వేకెన్సీ రిజర్వులో పెడతానని అతని మీద చర్యకు సంబంధించి కూడా ఈ పర్టిక్యులర్ ఇన్‌సిడెంటుతో దానికి సంబంధం ఉందా లేదా అనే విషయాన్ని ఒకా చాలా హానెస్టు ఐ.జి. లెవెల్ ఆఫీసరుతో ఇన్‌వెస్టుగేషన్ చేయిస్తానని ఎంక్వైరీ చేయిస్తానని అంతవరకు పోస్టింగ్ కూడా ఇప్పించనని చాలా క్లియర్‌గా ఈ హస్‌లో చెప్పడం జరిగింది. కాని ఇవాళ గుంటూరు నుంచి ఒక రిపోర్టు ప్రకారం I am quoting from the Hindu. According to a report, the C.I., Mr. A.Venkat Rao has been transferred to Piduguralla, just neighbouring Circle. దుర్గి పార్టు ఆఫ్ ది మాచర్ల, ఇమీడియట్ తరువాత సర్కిల్‌కు పోస్టుచేస్తే అతను ఆ సర్కిల్ ఉంటూ ఇక్కడ ఇన్‌వెస్టుగేషన్ పూర్తిగా ఇన్‌ఫ్లూయన్సు చేయడానికి అవకాశం ఉంటుంది. ఇది చాలా తప్పు , మీరు నిన్న ఈ హౌస్‌లో ఇచ్చిన వాగ్దానానికి పూర్తిగా వ్యతిరేకం . దీనికి కట్టుబడి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. I would request the Hon'ble Minister for Home to respond.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పినట్టు నేను డిబేట్ సందర్భంలోపల వెంటనే వారిని షిఫ్టు చేయమని చెప్పాను. అయితే నేను కూడా మార్నింగ్ పేపర్లో చూశాను. ఏదైనా కమ్యూనికేషన్ ప్రాబ్లమ్ ఉన్నదా అని . మార్నింగ్ రాగానే పేపరు చూశాను అడిషనల్ డి.జి. ఇక్కడేనే ఉన్నారు, పోస్టింగ్ ఇచ్చినా వెంటనే కాన్సిల్ చేయండి Let him wait with the D.I.G. వెయిటింగ్‌లో పెట్టమని చెప్పాను. ఆ విధంగానే పెట్టడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఓల్డు సిటీకి సంబంధించిన రిపోర్టు విషయంలో నిన్న టైము అయిపోయింది. కాబట్టి ఈరోజు తీసుకుంటామని చెప్పారు.

మేడమ్ స్పీకర్: స్టేట్మెంటా? జీరో అవర్ తరువాత ఇస్తారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, భవిష్యత్తును తీర్చిదిద్దాలనే అటువంటి పవిత్రమైనటువంటి వృత్తి చేపట్టిన అటువంటి 5వేల మంది ఎయిడెడ్ టీచర్సు ఈ రోజు వారియొక్క మనగడకే ప్రశ్నార్థకంగా మారి కడుపు చేతపట్టుకొని వీధుల్లో ఉన్నారు. దాదాపు 3 నెలల నుంచి జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితిల్లో ఈ ప్రభుత్వం ఉన్నది. నెల నెలకు జీతం వస్తే తప్ప గడవనటువంటి జీవితాలు వాళ్లవి. బడ్జెట్ 120 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 85 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేశారు. 1996 నుంచి అమలు కావలసినటువంటి యు.జి.సి. ఎరియర్సు దాదాపు 130 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల అయినప్పటికి కేవలం 40 శాతం లెక్చరర్సుకు మాత్రమే ఈ యొక్క ఎరియర్సు ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి, 26, 2001 సంవత్సరంలో జీతాలు క్లియర్ చేసామని మంత్రిగారు ఈ సభలో అన్నారు. ఇది వాగ్దాన భంగం. ఇటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. అలాగే కెరీర్ అడ్వాన్స్‌మెంటు స్కీమ్‌కు 1999లో జి.ఓ.నెం.208 వచ్చినా దానిని ఈ రోజు వరకు ఇంప్లిమెంటు చేయడం లేదు.
ఉ.10.10

6 సంవత్సరాలు పనిచేసినవారిని స్పెషల్‌గ్రేడ్‌గాను, 11 సంవత్సరాలు పనిచేసినవారిని సెలెక్షన్ గ్రేడ్‌గాను పరిగణిస్తారు. స్క్రీనింగ్ కూడా పూర్తయినది. 1999లో విడుదలైన జి.ఓ.ను ఈరోజువరకు ఇంప్లిమెంట్ చేయలేదు. పార్ట్‌టైమ్ లెక్చరర్స్ విషయానికొస్తే 1998 నాటికి 5 సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఉద్యోగాలు ఇవ్వమని ట్రిబ్యునల్ జడ్జిమెంట్ ఇచ్చింది. 16వ తేదీ హైకోర్టు కూడా లెక్చరర్స్‌నేకాక, అన్‌ఎయిడెడ్ స్టాఫ్‌ను కూడా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని జడ్జిమెంట్ ఇచ్చింది. ఈరోజు కమిషనరేట్ ముందు వెయ్యిమంది లెక్చరర్స్ ధర్నా చేస్తున్నారు. అందులో సీనియర్ సభ్యులైన, ఎక్స్ ఎమ్.ఎల్.సి. మాణిక్యరావుగారు కూడా వారి నిరసనను తెలియచేస్తున్నారు. ఇది కేవలం నోట్ చేసుకోవలసిన విషయం కాదు. సభలోనే 26-2-2001 నాడు వారందరికీ జీతాలు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. కాని అది జరగలేదు, వాగ్దానభంగం జరిగింది. దీనిపై ఖచ్చితంగా సరైన ప్రకటన చేసి వారికి జీతాలు ఇవ్వటానికి, యు.జి.సి. ఎరియర్స్, సి.ఎ.ఎస్. వెంటనే అమలులోకి తేవటానికి, హైకోర్ట్ మరియు ట్రిబ్యునల్ జడ్జిమెంట్స్ వెంటనే అమలుచేయటానికి ప్రయత్నించాలని. దీనిపై వెంటనే మంత్రిగారు ఒక ప్రకటన చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: సమస్యలన్నీ నోట్ చేసుకోవటం జరిగింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మీరు ఇచ్చిన హామీ ఏమైందండీ?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: మీరు గతంలో హామీ ఇచ్చారు, కాని నెరవేర్చలేదు. నోట్ చేసుకోవటం కాదు, ప్రకటన ఇవ్వాలి. వెయ్యిమంది లెక్చరర్స్ అక్కడ ధర్నాచేస్తున్నారు. సుమారు 5,000 మంది రోడ్ల పాలయ్యారు.

శ్రీ కరణం రామచంద్రరావు: జీతాలు, మిగిలిన బకాయిలు వెంటనే ఇప్పించే ఏర్పాట్లుచేస్తాము.

శ్రీ ఎమ్. ధర్మారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లు మూడు మాసాలనుండి కాదు, నాలుగు మాసాలనుండి జీతాలు ఇవ్వటంలేదు. మంత్రిగారు సమాధానంలో డబ్బు ఇప్పించే ఏర్పాటుచేస్తామన్నారు. నాలుగు మాసాల బకాయిలు చెల్లించే ఏర్పాటుచేస్తామని చెప్పాలి. ఈనాడు సుమారు 2,000 మంది అధ్యాపకులు కమిషనరేట్ ముందు ధర్నాచేస్తున్నారు. సుమారు 100 కళాశాలలకు సంబంధించిన అధ్యాపకుల పరిస్థితి దారుణంగా ఉంది. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకోవాలి. ఈ విషయం మంత్రిగారు స్పష్టంచేయాలి.

శ్రీ కరణం రామచంద్రరావు: జీతాలు వెంటనే ఇప్పించే ఏర్పాటుచేస్తాను.

శ్రీ ఎమ్. ధర్మారావు: ఎప్పటిలోగా ఇప్పిస్తారో చెప్పాలి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: సి.ఎ.ఎస్., ఎరియర్స్‌గురించి కూడా చెప్పాలి.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో అంతకంటే ఎక్కువ ఆన్సర్ వస్తుందా? అక్బరుద్దీన్ ఒవైసి, మాట్లాడండి.

اکبر الدین اویسی- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ پرانے شہر میں مکمل Residential Areas میں چندرائن گٹہ چوراستہ پر، اور اسکے اطراف و اکناف میں جو آبادیاں ہیں وہاں پر آئیل ملس اور رائیس ملس چلتے ہیں اور جس کی وجہ سے کافی Pollution تمام اطراف و اکناف کے مقامات و ایریاس (Areas) میں ہو رہا ہے- میں یہ بھی آپ سے کہنا چاہتا ہوں اس مسلہء کو میں نے ایوان میں دو مرتبہ اٹھایا ہوں- لیکن آج تک بھی اس مسلہء کا حل نہیں آیا- ڈی ڈی آر سی(DDRC) کی میٹنگ میں بھی یہی مسلہء اٹھایا تھا اور آج تیسری مرتبہ بھی میں اس ایوان میں اس مسلہء کو اٹھا رہا ہوں تاکہ وہاں کہ رہنے والے، بسنے والے لوگوں کو Pollution سے آزادی مل سکے- کیونکہ پانی میں رائیس ملس کا بورا اُڑ کر آجاتا ہے تو پانی خراب ہو رہا ہے، اور میری اس بات کی گواہی منسٹر کرشنا یادو صاحب بھی دیں گے، کیونکہ وہ وہیں پر قریب میں رہتے ہیں کہ کتنی تکلیف وہاں کہ رہنے والوں کو ہو رہی ہے- تو میری حکومت سے گذارش ہے کہ فوراً ان ملس کو بند کیا جائے اور ان Residential Areas میں Pollution کا خاتمہ ہو سکے-

---

SRI K. VIJAYA RAMARAO: I have noted down the complaint, raised by the Hon'ble Member, about pollution in the Old City caused due to rice mills and oil mills. Necessary action will be taken in the matter.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు క్షవరవృత్తి చేసుకునే వారు ధర్నాచేయటం జరుగుతోంది. దీనిపై కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. క్షవరవృత్తి చేసుకుని బ్రతుకుతున్న వారి పరిస్థితి దయనీయంగా ఉన్నది. సామాజిక అవమానాలను ఎదుర్కొంటూ ఎటువంటి ప్రోత్సాహం లేక వారెంతో ఆవేదనతో ఉన్నారు. వారిపై అనేక రకాలైన ఒత్తిడి పెరిగిపోతున్నది. వారికి ఉన్న ప్రధానమైన డిమండ్స్‌ను ఈరోజు పరిశీలించవలసిన అవసరం ఉన్నది. దేవాలయాల్లో

ఉన్నటువంటి కళ్యాణకట్ట ద్వారా కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. అక్కడ క్షురవృత్తి చేసుకునేవారికి కనీసం పర్మనెంట్ అపాయింట్‌మెంట్ లేదు. కనుక వెంటనే వారిని పర్మనెంట్‌చేయాలి. రోడ్డు వైడనింగ్‌లో రోడ్డు ప్రక్కన ఉండే వారి డబ్బాలన్నింటినీ తొలగించారు. ఋణం ఇవ్వమని అడిగితే బ్యాంకర్స్ వారిని తిప్పుతున్నారు. ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోలేదు. జుట్టు కత్తిరించే వీరిపైన కూడా పన్ను వేస్తామంటే ఎట్లా? వృత్తిపన్ను పేరుతో రూ.2500 వీరిపై విధించటం సరికాదు. జుట్టు కత్తిరించేవారి జేబు కత్తిరించే పరిస్థితికి దిగజారకూడదు. సామాజిక అవమానాలు పాలౌతున్న వీరిని ఆదరించాలి. ప్రజలను సుందరంగా తీర్చిదిద్దే ఈ వృత్తివారిని ఆదుకోవటానికి ప్రభుత్వం వెంటనే తగువిధంగా స్పందించాలి. వారి బ్రతుకు కూడా వారిని బ్రతకనీయకుండా అనేక ఇబ్బందులుపెడుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు మాట్లాడినా వీరిని ఉద్ధరిస్తున్నామని చెబుతుంది. ఈనాడు నెలకొన్న పరిస్థితుల్లో వారెన్నో వ్యథలకు గురౌతున్నారు. తమ వృత్తిని వదిలేసి వేరే వృత్తికి వెళుతున్నారు. వీరందరినీ ఆదుకోవటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. వీరిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. దానిపైన చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. జైపాల్‌యాదవ్ (కల్వకుర్తి) : మేడమ్ స్పీకర్, మా మహబూబ్‌నగర్ జిల్లా గత 20 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం వర్షపాతం తగ్గుతూ కరువుబారినపడుతోంది. జిల్లానుండి ఇసుక రవాణాచేసే విషయంలో బ్యాన్ ఉన్నది. బ్యాన్ ఉన్నప్పటికీ ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోంది. జిల్లాలో ఉన్న వాగులు, వంకలు, పెద్దపెద్ద నదుల వంటివాటినుండి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా నిరంతరం భూగర్భ జలాలు తక్కువగా ఉన్నందున త్రాగునీరు, సాగునీరు తగినస్థాయిలో లభ్యంకానందున రైతాంగం కూలీలుగా ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలసపోతున్నారు. తద్వారా జిల్లాకు చాలా అన్యాయం జరుగుతోంది. ఇసుక అక్రమ రవాణాను ఎవరు నిరోధించాలనే విషయంలో జిల్లా యంత్రాంగంలో సందిగ్ధం ఏర్పడింది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్, మైనింగ్ డిపార్ట్‌మెంట్ వారెవరూ కూడా సక్రమమైన, నిర్దిష్టమైన చర్యలు తీసుకోని కారణంగా జిల్లానుండి ఇసుక భారీస్థాయిలో రవాణా జరుగుతోంది. బాలనగర్, కోయిలకుంట, సుద్దపల్లి, చింతపల్లివాగు, కొలకొండ, ఆమనగల్ మొదలగు ప్రాంతాలనుండి వందలాది లారీలలో రోజూ హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిపోతుండటంవలన జిల్లాలో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనిగురించి గతంలో డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో ప్రస్తావించటం జరిగింది. జిల్లామంత్రివర్యులు, ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు ఆదేశాలు కూడా జారీచేయటం జరిగింది. కడ్తాల్ గేటు, నారాయణసాగర్, షాద్‌నగర్ ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశాలు జారీచేసినా ఎవరూ పట్టించుకోని కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారే ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వ యంత్రాంగానికి నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చి జిల్లానుండి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని కోరుతున్నాను. బోర్లపై ఆధారపడి సుమారు 80% మంది రైతులు అక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారు. బోర్లద్వారా నీరు రాకపోవటంవల్ల వారు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. కనుక వెంటనే ఈ ఇసుక అక్రమ రవాణాను ఆపవలసినదిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10-20

శ్రీ పి.శ్రీనివా రెడ్డి: మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి అరుణ తార (జుక్కల్) : అధ్యక్షా, మా జుక్కల్ నియోజకవర్గంలో మండల కేంద్రానికి 60 కిలో మీటర్ల దూరంలో ఉండేబాబుగాం అనే గ్రామం 1997లో కౌలాస్‌నాలా ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైంది. కాని ఆ గ్రామ నిర్వాసితులకు కాంపెన్సేషన్

ఇంతవరకు చెల్లించనందున వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వారికి కాంపెన్జేషన్ ఇచ్చే విషయాన్ని పరిశీలించవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావుః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యురాలు చెప్పిన విషయాన్ని పరిశీలించి తప్పకుండా తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి, శ్రీ ఎస్.ఉదయభాను, శ్రీ శ్రీరాం భద్రయ్య (మహబూబబాద్), శ్రీ సున్నం రాజయ్య, శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి, శ్రీ జక్కంపూడి రామ మోహన రావు (కడియం) , శ్రీ ఎ.వివేకానంద రెడ్డి, శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)తదితరులు తమ తమ అర్జీలను గౌ.సభాధ్యక్షురాలికి సమర్పించడం జరిగింది.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All Papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Report of the Commission of Inquiry to enquire into the circumstances and causes leading to the opening of fire by police at S.Lingotham Village of Choutappal Mandal, Nalgonda District on 21-04-1997 together with the Memorandum of action taken thereon, in accordance with Section 3(4) of the Commission of Inquiry Act, 1952 (Central Act 60 of 1952).

2. A copy of the Report of the Commission of Inquiry to enquire into the custodial deaths of Sarvasri Banagani Srisailam Goud, Pallapu Lingaiah and Kore Devender on 11/12-10-1998 in Mahabubabad Town P.S. Warangal District together with the Memorandum of action taken thereon, as required under Section 3(4) of the Commission of Inquiry Act, 1952 (Central Act 60 of 1952).

SRI N.INDRASENA REDDY: I am on point of order.

MADAM SPEAKER: What is your point of order?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిఃమేడమ్ స్పీకర్, నల్గొండకు సంబంధించిన రిపోర్టు ఇచ్చారు. కాని దానికి సంబంధించిన యాక్షన్ టేకన్ రిపోర్టు ఇవ్వలేదు. మొన్న గవర్నమెంటు దానికి సంబంధించిన రిపోర్టు ఇచ్చినప్పుడు దానితో పాటు ఏ.టీ.ఆర్. కూడా ఇస్తామన్నారు. ఆ రోజు ఇవ్వలేదు.దాని గురించి అడుగుతున్నాను మేడమ్.

MADAM SPEAKER: Minister for Home, do you want to say any thing in this regard?

(ఈ సందర్భంలోనే సదరు రిపోర్టును అందజేయడం జరిగింది)

SRI N.INDRASENA REDDY: Now, I got it.

## ప్రభుత్వ బిల్లు

## 2001, ఆంధ్రప్రదేశ్ కారాగారాల అభివృద్ధి బిల్లు

SRI T.DEVENDER GOUD: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce The Andhra Pradesh Prisons Development Board Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce The Andhra Pradesh Prisons Development Board Bill, 2001."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## 2001 – 2002 సం .నకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **V** -- రెవెన్యూ, జిల్లా పరిపాలన

అభ్యర్థన నెం . **VI** -- స్టాంపులు, రిజిస్ట్రేషను

అభ్యర్థన నెం . **XXXVI** -- ప్రకృతివైపరీత్యాలు

అభ్యర్థన నెం . **LIII** -- ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు

అభ్యర్థన నెం . **VIII** -- వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం . **VII** -- అబ్కారీ పరిపాలన

అభ్యర్థన నెం . **XXXVII** -- మతసంబంధ దేవాదాయముల నిర్వహణ

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.365, 53,63,000/- under Demand No.V -- Revenue and District Administration. "

" That the Government be granted a sum not exceeding Rs.42, 08,01,000/- under Demand No.VI -- Stamps and Registration. "

" That the Government be granted a sum not exceeding Rs.208, 46,15,000/- under Demand No.XXXVI -- Relief on Account of Natural Calamities. "

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.318, 02,28,000/- under Demand No.LIII -- Planning, Surveys and Statistics. "

SMT.J.LAKSHMI PADMAVATHI: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.184, 14,04,000/- under Demand No.VIII -- Commercial Taxes Administration. "

SRI T.NAGESHWARA RAO: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.99, 14,55,000/- under Demand No.VII -- Excise Administration. "

SRI D.SIVARAMA RAJU: Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.16, 39,65,000/- under Demand No.XXXVII -- Administration of Religious Endowments. "

MADAM SPEAKER: The Demands are moved. The cut motion from 207 to 339 are deemed to have been moved.

ఉ 10.30

## హోంశాఖా మంత్రి స్టేట్‌మెంట్ :
## హైదరాబాదు పాత నగరంలో 9.3.2001 తేది నాడు జరిగిన సంఘటన గురించి

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌ః అధ్యక్షా, తేది 6.3.2001(బక్రీద్) నాడు, ఒక స్థానిక ఉర్దూ దిన పత్రికలో, తేది 5.3.2001 నాడు ఢిల్లీలో పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని కొందరు తగుల బెట్టినట్లుగా వచ్చిన చిత్రాన్ని ప్రచురించినారు. దాన్ని ఆధారంగా చేసుకుని, తేది 8.3.2001 నాడు పాత బస్తీలో కొన్ని ప్రాంతాలలో అదే చిత్రాన్ని ఒక వాల్ పోస్టర్ మాదిరిగా ముద్రించి, దానిలో కొన్ని రెచ్చగొట్టే ధోరణిలో వాఖ్యలు చేసి, అట్టి పోస్టర్లను కొన్ని ప్రాంతాల్లో అంటించినారు. దీనికి సంబంధించి భవానీనగర్ మరియు హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో తేది 9.3.2001(హోలీ) నాడు ఉద్రిక్తత చోటు చేసుకునే అవకాశం వున్నందున ఇంటెలిజెన్స్ మరియు స్పెషల్ బ్రాంచ్ రిపోర్టు ఆధారంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కొంత మందిని ముందు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకోవడం జరిగింది.

తేది 8.3.2001 నాడు సాయంత్రం 6 గంటల నుండి పాత నగరంలో వున్న పది ప్లటూన్లు మరియు సిబ్బంది గాక, అదనంగా 8 ప్లటూన్ల సాయుధ పోలీసులను మరియు 200 మంది సివిల్ పోలీసులనూ బందోబస్తుకై నియమించడం జరిగింది. సున్నిత ప్రాంతాలలో 95 పికెట్లు మరియు 42 పెట్రోలింగ్ పార్టీలతో అదనపు గస్తీ ఏర్పాటు చేయడం జరిగింది. మూడు టాస్క్‌ఫోర్స్ టీములను కూడా ఆ ఏరియాలో నియమించడం జరిగింది. రౌడీషీటర్లను, కమ్యూనల్ అఫెండర్స్‌ను పాబంది చేయడం జరిగింది. ఎలాంటి వదంతులను నమ్మవద్దనీ, శాంతి భద్రతల యంత్రాంగంతో సహకరించవలసినదిగా కోరుతూ ప్రజలకు నగర పోలీసు కమీషనర్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

తేది 9.3.2001 నాడు, శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు పాతనగరంలోని ప్రధాన ప్రార్థనా స్థలంలో, ప్రార్థనానంతరం, ఒక యువకుల గుంపు రెచ్చగొట్టే నినాదాలిస్తూ, పోలీసులపై, ప్రజలపై , వెళ్తున్న వాహనాలపై రాళ్ల రువ్వుతూ, బయటకు వచ్చినారు. పోలీసులు ఎంతో సహనం, సంయమనం వహించి వారిని అక్కడి నుండి వెళ్లగొట్టడం జరిగింది. అయితే ఈ అల్లరి మూకలు పోతూపోతూ చార్మినార్ బస్టాండులో వున్న బస్సులపై రాళ్ల రువ్వి అద్దాలు పగులగొట్టినారు. పోలీసులు వారిని అక్కడి నుండి చెదరగొట్టినారు. ఈ సంఘటనలను చిత్రీకరిస్తున్న ఒక తెలుగు దినపత్రిక ఫోటోగ్రాఫర్‌ను అల్లరి మూకలు కొట్టి గాయపరిచి, కెమెరాను, సెల్‌ఫోన్‌ను పగులగొట్టినారు. ఈ సంఘటనలలో ఎనిమిది ఆర్‌టిసి బస్సుల అద్దాలు పగిలినవి.

ఈ సంఘటనలను అక్కడికక్కడే అదుపుచేసి(లోకలైజ్), ఇతర ప్రాంతాలకు ప్రాకకుండా పోలీసులు సత్వరమే కట్టుదిట్టమైన చర్య తీసుకున్నారు. ఈవిషయంలో మైత్రీ సంఘ సభ్యులు, శాంతి సంఘ సభ్యులు పోలీసులకు సహకారం అందించినారు. ఈ సంఘటనలకు సంబంధించి ఇప్పటివరకు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. ఫోటోలు, వీడియో గ్రాఫ్‌ల ద్వారా మిగతా నిందితులను గుర్తించడం జరగుతుంది. ఈ సంఘటనలకు సంబంధించి 5 కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

(డా.ఎం .వి . కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు. )

**సభా కార్యక్రమము**

డా .వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . హోం మినిష్టర్ గారు ఇచ్చిన ఈ స్టేట్‌మెంట్‌పై మీరు డిస్కషన్ ఎలౌ చేస్తున్నారా? డిస్కషన్‌కు ఎలౌ చేస్తుంటే మాకు చెప్పండి, మేము మాట్లాడతాం .

ఛైర్మన్ః డిస్కషన్ కాదు కాని క్లారిఫికేషన్స్ అడగవచ్చు .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః నిన్న హౌస్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్లపై డిస్కషన్ ఎలౌ చేశారు, ఈరోజు కూడా ఈ స్టేట్‌మెంటుపై డిస్కషన్ ఎలౌ చేయాలని కోరుతున్నాం .

CHAIRMAN: Yesterday it was a special consideration. But, as per rule, when a statement is made by a Minister, no discussion will be allowed.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, నిన్న ఇచ్చిన ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్‌కు సంబంధించి ఆయా మంత్రులు స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. ఆ తర్వాత వాటిపై డిస్కషన్‌కు ఎలౌ చేశారు, ఈ రోజు కూడా అదేవిధంగా ఎలౌ చేయండి.

శ్రీ డి. నాగేందర్ః సార్, ఈ హౌస్‌లో మనం ఒక ప్రొసీజర్ పెట్టుకున్నాం . ఏదైనా ఒక విషయానికి సంబంధించి సంబంధిత మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత దానిమీద డిస్కషన్ ఉండకూడదనే పద్ధతిని ఇక్కడ పెట్టుకున్నాం . ఒకవేళ మీరు డిస్కషన్‌కు ఎలౌ చేస్తామంటే, దానికి మేము రెడీ . సార్, ఇది చాలా సెన్సిటివ్ మేటర్ .

(ఈ దశలో బిజెపి సభ్యులు లేచి నిలబడ్డారు.)

శ్రీ ఎం . ధర్మారావుః పాతబస్తీలో ఐఎస్ఐ యాక్టివిటీస్ నడుస్తున్నాయి, వాళ్లే ఇదంతా చేస్తున్నారు. మొన్న జరిగిన సంఘటనలో ఒక ప్రెస్ ఫోటోగ్రాఫర్‌ను కొట్టారు.

SRI N. INDRASENA REDDY: The Minister has already made a statement. Please allow me to speak. మమ్ములను మాట్లాడనీయండి, మాకు మైకు ఇవ్వండి. We are not going to accept.

SRI T. DEVENDER GOUD: My request to the Hon'ble Members is that please try to cooperate with the Government.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః నిన్న ఇచ్చిన స్టేట్‌మెంట్లపై డిస్కషన్ ఎలౌ చేశారు, ఈరోజు కూడా అదేవిధంగా హోం మినిష్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంటుపై మాట్లాడతాం, మాకు అవకాశం ఇవ్వండి .

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః కనీసం నా అప్పీల్ వినండి సార్, నేను చెబుతున్న విషయాన్ని వినండి .....

(నిలబడి వున్న బిజెపి సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు)

స్పీకర్ సార్, నిన్న వాళ్లు ఒక విషయానికి సంబంధించి స్టేట్‌మెంటు అడిగినపుడు నేను ఇచ్చాను. నార్మల్ ప్రొసీజర్ ఏమంటే, 74వ నిబంధన క్రింద స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత దాని మీద డిస్కషన్ వుండదు. అయితే నిన్నటి విషయానికి సంబంధించి అది ఎక్స్ట్రార్డినరీ సిట్యువేషన్, గ్రేవియస్ సిట్యువేషన్ కాబట్టి డిస్కషన్ ఎలౌ చేయడం జరిగింది.

SRI N. INDRASENA REDDY: This is the concern of the entire State.

డా .కె. లక్ష్మణ్ః జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఇక కామన్ మేన్ సంగతేమిటి?

శ్రీ ఎం . ధర్మారావుః న్యూస్ పేపర్ ఫోటోగ్రాఫర్ మీదే దాడి చేస్తే ఎలా?

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ టి .దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, నిన్న 74వ నిబంధన క్రింద స్టేట్ మెంట్ ఇచ్చిన తర్వాత, దాని మీద డిస్కషన్‌కు మీరు ఎలౌ చేసిన విషయం విదితమే . ప్రత్యేక పరిస్థితుల్లో ఆవిధంగా ఎలౌ చేయడం జరిగింది. This is what I would like to bring to the notice of the House.

మేడమ్ స్పీకర్ః దయచేసి అందరూ వినండి. వాస్తవానికైతే స్టేట్‌మెంటు మీద డిస్కషన్ కాదు కదా చివరికి క్లారిఫికేషన్స్ కూడా వుండకూడదు. కాని మనం ఒక పద్ధతి ఏమి పెట్టుకున్నామంటే, సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగినట్లయితే వాటికి సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పడం జరుగుతుంది. ఆవిధంగా మనం ఫాలో అవుతున్నాం . నిన్న అక్కడ(మాచర్ల) జరిగిన విషయంపై, పరిస్థితులపై సభ్యులందరూ కూడా మాట్లాడడం జరిగింది. ఇప్పటివరకు స్టేట్‌మెంట్లపై కేవలం క్లారిఫికేషన్స్ ఇవ్వడం జరిగింది, ప్రస్తుతం కూడా అదేవిధంగా జరుగుతోంది. ఇప్పుడు కూడా హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగారిని క్లారిఫికేషన్స్ అడగడానికి అన్ని పార్టీల వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ఇక క్లారిఫికేషన్స్ అడగండి .

శ్రీ టి .దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని ఇష్యూస్ చాలా సున్నితంగా వుంటాయి. అటువంటి సెన్సిటివ్ ఇష్యూలకు సంబంధించి అనవసరంగా మనం ఆవేశకావేశాలకు లోనై ఆ సమస్యను ఇంకా తీవ్రతరం చేయడం మంచిది కాదు. పరిస్థితి ప్రశాంతంగా వుంది. We are taking all precautionery measures and if there is any information with the Member, they are welcome. ~~ఈ~~ ఇష్యూపై ఒకరు ఒక రకంగా, మరొకరు మరో విధంగా మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నారు, అది సమంజసం కాదు. I think the statement is enough. ఇంకా ఫర్‌దర్‌గా వాళ్లు ఏమి చెప్పదలుచుకున్నారో నాకు అర్థం కావడం లేదు.

మేడమ్ స్పీకర్ః మినిస్టర్‌గారు స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత, ఒక సెన్సిటివ్ ఇష్యూ మీద మనం డిస్కస్ చేయడం శ్రేయస్కరం కాదు. అయితే క్లారిఫికేషన్స్ అడగడంలో తప్పు లేదు. ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి సభ్యులు జాగ్రత్తగా క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. పరిస్థితి ప్రశాంతంగా వుందని మినిస్టర్‌గారు చెబుతున్నారు, కాబట్టి మళ్లీ దానిపై ~~ఈ~~ హౌస్‌లో చర్చ చేస్తే అది మరొక రూపకంగా తీవ్రరూపం దాలిస్తే అనేక రకాలైన సమస్యలు ఉత్పన్నం కావడానికి అవకాశం వుంది..
ఉ.10.40

ఈ హౌస్‌లో చర్చలు ఇంకొక రకంగా వచ్చి తీవ్ర రూపం దాల్చితే అనేక రకమైన సమస్యలు ఉత్పన్నమౌతాయని మంత్రిగారు చెప్పారు. ఈజ్ ఇట్ ట్రూ? వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా. క్లారిఫికేషన్సు అడగండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః సెన్సిటివ్ ఇష్యూ డిస్కస్ చేయవద్దని అంటున్నారు. సెన్సిటివ్‌నెస్ ఉందా, లేదా అనే సంగతి మాకు తెలియదు. అనేక సందర్భాలలో ఈ హౌస్‌లో సభ్యులు మాట్లాడడానికి భయపడుతున్నారు అనే ఇష్యూ మీద, మీరు ఇన్ కెమెరా మీటింగులో మాట్లాడాలన్న దృష్టితో మాట్లాడారు. పబ్లిక్ నోస్ ఇట్ అనే దృష్టితో అప్పుడు మాట్లాడారు.

శ్రీ వై.రామకృష్ణుడుః నిన్నటి సందర్భంలో రెండు ఇష్యూల మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. రాజశేఖర్ రెడ్డిగారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పడం జరిగింది. తరువాత తమరు దానికి సంబంధించి డిస్కషన్ అలౌ చేశారు. రెండవది ఇంద్రసేనారెడ్డిగారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద స్టేట్‌మెంట్ ఇస్తానని మంత్రిగారు చెప్పారు. కాని డిస్కషన్ గురించి ఏమి చెప్పలేదు. తరువాత మీరు కూడా ........

(అంతరాయం)

I am not misleading. I am only saying the facts.

(INTERRUPTIONS)

This is not good on the part of the Member. If you want, you can speak whatever you want. But, you cannot interfere in my speech.

MADAM SPEAKER: I am sorry, I will not allow.

శ్రీ వై.రామకృష్ణుడుః అందుచేత హౌస్‌లో కొన్ని చర్చించుకునే ఇష్యూస్ ఉంటాయి. కొన్ని ఇష్యూస్ సభ్యులకు చెప్పేవి ఉంటాయి. బయట ఒక ఇష్యూ జరిగింది కాబట్టి as it is the primary responsibility of the Government to inform to the House, the Minister concerned has made a statement on the Floor of the House. కొన్ని ఇష్యూస్ డిబేట్ చేయగలిగినవి ఉంటాయి. అందుకని నిన్న ఆ ఇష్యూ మీద డిబేట్ చేయగలిగాము, డిస్కస్ చేయగలిగాము. ఇటువంటి ఇష్యూల మీద క్లారిఫికేషన్సు, డిబేట్సుకు పోతే, ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని పాడు చేసే ప్రమాదం ఉంది. This House should co-operate with the Government in maintaining peace and law and order.

మేడమ్ స్పీకర్ః నాగేందర్‌గారు మీరు దయచేసి కూర్చోండి.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు సభా సాంప్రదాయాల ప్రకారం క్లారిఫికేషన్సు ఉండవు. నిన్న దురదృష్టకరమైన సంఘటన జరగటం వల్ల స్పష్టంగా పర్మిషన్ ఇచ్చారు. రెండవది అభినందించవలసిన విషయం ఉంది. దీనిలో క్లారిఫికేషన్సు కూడా ఇవ్వవలసిన అవసరం కూడా లేదు.

శ్రీ డి.నాగేంద ర్ః అధ్యక్షా ..........

మేడమ్ స్పీకర్ః నాగేందర్‌గారు మీరు చెప్పవలసిన అవసరం లేదు. మైసూరా రెడ్డిగారు చెప్పింది విన్నారు కదా. What are you talking?

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఈ హౌస్‌లో అవసరం వచ్చినప్పుడు అందరూ శ్రీరంగనీతులు మాట్లాడుతున్నారు, చేసేది ఇంకొకటి ఉంది. కాబట్టి నిన్న పొద్దున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు రెండింటి మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. మొదటి దాని మీద ఎలాబరేట్‌గా రెండు గంటలు డిస్కషన్ అయిన తరువాత సమయం లేదు రేపు చెబుతారు. రేపు చర్చిద్దామనే ఉద్దేశ్యంతో మాట్లాడారు.

MADAM SPEAKER: No, I don't allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్సు ఇచ్చిన తరువాత రెండు సమాధానాలు వచ్చిన తరువాత, ఒక దానికి ఒక రూలు, ఇంకొక దానికి ఇంకొక రూలు ఉంటుందా?

MADAM SPEAKER: It is the discretion of the Chair.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మీరు అందరిని సమ దృష్టితో చూడాలని కోరుతున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడుః మూడ్ ఆఫ్ ది హౌస్ .

MADAM SPEAKER: I will take the opinion of the Floor Leaders.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మూడ్ ఆఫ్ ది హౌస్ అని ఈ రోజు చెబుతున్నారు. ఎమ్.ఎల్.ఎల భద్రతకు సంబంధించిన ఇష్యూ మీద ఇన్‌కెమెరా డిస్కస్ చేద్దామన్నారు. పబ్లిక్ నోన్ అని చెప్పి ఆ రోజు మనం పబ్లిక్‌గా డిస్కస్ చేశాము. ఈ రోజు ఈ విషయం చర్చకు రాలేదు. సెన్సిటివ్‌నెస్ ఉందా, లేదా? అనేది తెలియదు. సెన్సిటివ్ అనే పేరుతో ఏమి చెప్పకుండా ఎవైడ్ చేద్దామనే పద్ధతి సరైంది కాదు. దీనికి సంబంధించి కొన్ని విషయాలున్నాయి.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి.

శ్రీ వై.రామకృష్ణుడుః రూల్సు కంటే,ట్రెడిషన్సు కంటే మూడ్ ఆఫ్ ది హౌస్ చాలా ఇంపార్టెంట్. మనం అనేక సందర్భాలలో వారి అభిప్రాయం , మా అభిప్రాయం తీసుకున్నారు. ఆ విధంగా అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సెషన్‌లో నాలుగు రోజు క్రితం అందరి అభిప్రాయాలు తీసుకున్న తరువాత దానిని డిస్కషన్ చేయాలని చెప్పారు. అందులో మూడ్ ఆఫ్‌ది హౌస్ చూసుకొని, ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూస్ మీద మనం డిస్కషన్ చేయడం కాని, క్లారిఫికేషన్ చేయడం కాని మంచిది కాదని తెలియచేస్తున్నాను.

SRI Y.S. RAJASKHARA REDDYః I am totalling agreeing with the opinion of the Hon'ble Minister for Legislative Affairs. ఇప్పుడున్న పరిస్థితులలో సిట్యుయేషన్ కామ్‌గా ఉంది. కాబట్టి this being a sensitive issue, we should not be a party to it. అనవసరమైన క్లారిఫికేషన్సు ఇచ్చి మత విద్వేషాన్ని రెచ్చగొట్టే పరిస్థితి మంచిది కాదు. But, if the Government feels that it is a sensitive issue, we are for it.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఈ రోజు పేపర్లలో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్రాసి రెచ్చగొట్టే విధంగా అక్కడ ఇన్సిడెంట్సు జరుగుతున్నాయని చెప్పి , వారి దృష్టికి వచ్చినప్పుడు దానిని కవర్ చేయడానికి వెళ్లిన ఫోటో గ్రాఫర్‌ను కొట్టిన తరువాత వారు ఆసుపత్రికి వెళ్లిన తరువాత ...........

మేడమ్ స్పీకర్ః ఐవిల్ నాట్ అలౌ. మీరు డిస్కషన్‌లోకి వెళితే ఎలా? మనం మాట్లాడాలా వద్దా అనే దాని మీద చెప్పండి. మీరు ఇష్యూలోకి వెళితే ఎలా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః ఎందుకు చర్చించాలి అనే దాని మీద చెబుతున్నాను.

MADAM SPEAKER: No, it is not correct.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఏది కరెక్టు కాదు? ఇది కూడా చెప్పద్దు అంటారా?

మేడమ్ స్పీకర్ః చర్చించాలా వద్దా అనేది చెప్పండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిఃమేడమ్ స్పీకర్, అక్కడ జరిగిన ఇన్సిడెంట్సు కవర్ చేయడానికి వెళ్లిన ఫోటోగ్రాఫర్స్‌ను కొట్టారు. వారు హాస్పిటల్‌లో ఉన్న విషయాన్ని కూడా చర్చించవద్దా? ఇంతకుముందు ఫోటోగ్రాఫర్సు మీద, ప్రెస్ వారి మీద జరిగిన వాటి మీద డిస్కషన్ చేయలేదా?

మేడమ్ స్పీకర్ః నోముల నర్సింహయ్యగారు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు..............

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ఇప్పటి వరకు చెప్పింది, మీ అభిప్రాయం కాదా? మీరు మీ అభిప్రాయం చెప్పారు. What do you want to tell?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః ఫోటోగ్రాఫర్ మీద............

మేడమ్ స్పీకర్ః ఇది మీ అభిప్రాయం కాదా? No, I will not allow.

(INTERRUPTIONS)

The House is adjourned for fifteen minutes for tea break.

(The House then adjourned at 10.49 a.m. for tea break.)

------

( సభ తిరిగి 11 .10 ని. లకు ప్రారంభమైనది . గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు . )

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః మేడమ్ స్పీకర్ ...

( భారతీయ జనతాపార్టీ శాసనసభ్యులందరూ తమస్థానాల్లో నిల్చుని వున్నారు . )

శ్రీ డి . నాగేందర్ ః పాయింటు ఆఫ్ అర్డర్ ...

మేడమ్ స్పీకర్ ః ఐ విల్ నాట్ ఎలౌ లెట్ అజ్ గో టు 304 ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః స్టేటుమెంటు ఇచ్చిన తరువాత చర్చించిన విషయాలు, డిస్కస్‌చేసిన సంఘటనలు, క్లారిఫికేషన్ ఇచ్చిన సందర్భాలున్నాయి .

మేడమ్ స్పీకర్ ః ఐ షుడ్ గివ్ పర్మిషన్ ...

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి ః హిందూ, ముస్లింల కొట్లాట కాదు – టెన్షన్స్ రావడానికి .... ఈ రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన ఇష్యూస్ వచ్చినప్పుడు డిస్కస్‌చేయవలసిన అవసరం వుంది .

మేడమ్ స్పీకర్ ః ఐవిల్ నాట్ ఎలౌ ....

(ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పత్రికా విలేకరులు, ఫొటొగ్రాఫర్ల మీద జరిగిన దాడిని ఖండించండి – ఈనాడు ఫొటొగ్రాఫర్‌పై జరిగిన దాడిని ఖండించండి? జాతీయ వ్యతిరేకశక్తులను అరెస్టు చేయాలి పత్రికా స్వేచ్ఛను కాపాడాలి , మా హక్కులను కాపాడాలి అంటూ బిజెపి శాసనసభ్యులు వారి వారి స్థానాల నుండి నినాదాలు చేశారు . )

మేడమ్ స్పీకర్ ః ఐవిల్ నాట్ ఎలౌ .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః పత్రికల్లో ఎవరు ప్రింటుచేశారు – ఎందుకు ప్రింటు చేశారు . దాని బ్యాక్‌గ్రౌండు ఏమిటి? దీని విషయంలో డిస్కషన్ చేయవలసిన అవసరం వుంది .

మేడమ్ స్పీకర్ ః అయాం నాట్ గోయింగ్ టు ఎలౌ ..

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః హిందూ – ముస్లిం క్లాషెస్ వచ్చినప్పుడు కూడా డిస్కషన్‌చేశాము . ఇది కంట్రీకి, స్టేటుకు సంబంధించినటువంటిది .....
ఉ.11.20

శ్రీ కాగిత వెంకట్రావు:– అధ్యక్షా, బాల కార్మికుల నిషేధం కోసం ప్రభుత్వం ఎన్నడూ గతంలో లేని విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది.––

( బిజెపి శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:– నేను ఎలౌ చేయను అన్న తరువాత ఇంకా ఏమిటి?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– మేడమ్ స్పీకర్ ––

MADAM SPEAKER:– I will not allow. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ఈ రాష్ట్రంలో జరుగుతున్న అల్లకల్లోలాల గురించి ఈ రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. అవన్నీ వారికి తెలియచెప్పడానికి మీరు నన్ను ఎలౌ చేయాలి.

MADAM SPEAKER :– No . I will not allow.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావు:– అధ్యక్షా, బిజెపి సోదరులు కూర్చుంటే నేను మాట్లాడతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించిన వారి గురించి ఈ హౌస్‌లో డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రానికి సంబంధించిన, దేశానికి సంబంధించిన, శాంతిభద్రతలకు సంబంధించిన విషయం ఉంది. ఇది రెండు పార్టీల మధ్య ఉండే కొట్లాట కాదు. హిందూ, ముస్లింల మధ్య ఉన్న కొట్లాట కాదు.

MADAM SPEAKER: Please resume your seat. So many issues we have to discuss.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- దేశ ద్రోహుల గురించి డిస్కస్ చేయవద్దా? మేము ఈ హౌస్‌లో మాట్లాడవద్దా?

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, పేద ప్రజలకు సంబంధించిన ఇష్యూ పైన మాట్లాడాలి. బిజెపి సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న మంత్రి గారు ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు మీరు చైల్డ్ లేబర్ పైన, 304 మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. ఇది చాలా ప్రధానమైన విషయం. పేద పిల్లలకు సంబంధించిన విషయం. రెక్కాడితే కాని డొక్కాడని పేద ప్రజానీకానికి, బడుగు వర్గాలకు సంబంధించిన విషయం. వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న దానికి ఏమి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలో చర్చించే దానికి ఇచ్చిన సమయం. దానిని ఈసభలో చర్చించడానికి అవకాశం ఇవ్వాలి. అన్ని పార్టీల వారి సహకారం తీసుకోవాలి అని చెప్పి ఈ రోజున మీరు అలౌ చేసిన దాని మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చారు. అయినప్పటికి కూడా బిజెపి సోదరులు సహకరించడం లేదు. ఇది చాలా ప్రధానమైన సమస్య. పేదవారి కోసం తీసుకున్న అంశం. దయచేసి వారిని కోరుతున్నాను.

(బిజెపి శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు. There are so many issues to discuss. Minister for Home.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్, తమరు నిన్న అడిగిన తరువాత ఈరోజు ఉదయం నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. మార్నింగ్ స్టేట్‌మెంట్ పైన నార్మల్‌గా అయితే ఒకసారి 74 లో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని పైన చర్చ ఉండదు. నిన్న జరిగిన సంఘటన చాలా పెద్దది కనుక దాని మీద చర్చ చేశాము. ఈ రోజు జరిగిన సంఘటనలో కరక్టుగా ఏమేమి చర్యలు తీసుకున్నామో చాలా క్లియర్‌కట్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చాము. మీరు అందరి ఒపీనియన్ తీసుకున్నారు. ఆల్ పొలిటికల్ పార్టీస్ కూడా దాని మీద చర్చ అవసరం లేదు అని చెప్పిన తరువాత బిజెపి సభ్యులు ఇలా చేయడం చాలా అన్యాయం. ఫోటోగ్రాఫర్ పైన జరిగిన దానికి ఏదైనా సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(అంతరాయం)

ఇంకా దేని మీద చర్చ చేస్తారు? చర్చలు చేసి ఇంకా సమస్యలు తెచ్చి పెడతారు తప్ప ఇంకేమీ లేదు. మీరు కామ్‌గా ఉంటే ఈ రాష్ట్రంలో పీస్‌ఫుల్‌గా ఉంటుంది. లేనిపోని సమస్యలు తెచ్చి దీనిని ఇంక ప్రొవోక్ చేయడం కంటే ఇంకేమీ లేదు. You must co-operate with the Government. ఇక్కడ జరిగే ప్రతి డిబేట్ ప్రశాంత వాతావరణం తేవాలి కాని ఈ డిబేట్ మూలంగా లేనిపోని సమస్యలు రావడానికి మనం అవకాశం ఇవ్వకూడదు.

(అంతరాయం)

ఇంకా దేని మీద చర్చ చేస్తారు? చర్చలు చేసి ఇంకా సమస్యలు తెచ్చి పెడతారు తప్ప ఇంకేమీ లేదు. మీరు కామ్‌గా ఉంటే ఈ రాష్ట్రంలో పీస్‌ఫుల్‌గా ఉంటుంది. లేనిపోని సమస్యలు తెచ్చి దీనిని ఇంక ప్రొవోక్ చేయడం కంటే ఇంకేమీ లేదు. You must co-operate with the Government. ఇక్కడ జరిగే ప్రతి డిబేట్ ప్రశాంత వాతావరణం తేవాలి కాని ఈ డిబేట్ మూలంగా లేనిపోని సమస్యలు రావడానికి మనం అవకాశం ఇవ్వకూడదు.

ఇంకా దేని మీద చర్చ చేస్తారు? చర్చలు చేసి ఇంకా సమస్యలు తెచ్చి పెడతారు తప్ప ఇంకేమీ లేదు. మీరు కామ్‌గా ఉంటే ఈ రాష్ట్రంలో పీస్‌ఫుల్‌గా ఉంటుంది. లేనిపోని సమస్యలు తెచ్చి దీనిని ఇంక ప్రొవోక్ చేయడం కంటే ఇంకేమీ లేదు. You must co-operate with the Government. ఇక్కడ జరిగే ప్రతి డిబేట్ ప్రశాంత వాతావరణం తేవాలి కాని ఈ డిబేట్ మూలంగా లేనిపోని సమస్యలు రావడానికి మనం అవకాశం ఇవ్వకూడదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- దేశ ద్రోహుల గురించి కూడా డిస్కస్ చేయవద్దా? ఈ దేశంలో ఎవరైతే అల్లకల్లోలం సృష్టిస్తున్నారో వారి గురించి చర్చించకూడదా? ఎవరైతే శాంతిభద్రతలను కొల్లగొడుతున్నారో వారి గురించి చర్చించవద్దా?

మేడమ్ స్పీకర్:- ఐ విల్ నాట్ ఎలౌ.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఎవరైతే ఈ దేశంలో సమస్యలు సృష్టిస్తున్నారో వారి గురించి చర్చించకపోతే అసలు విషయాలు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు రాకపోతే ఈ హౌస్ దేని గురించి ఉంది? వాస్తవాలు చర్చ చేయాలి. ఎవరి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారో అవన్నీ రావాలి.

మేడమ్ స్పీకర్:- ఐ విల్ నాట్ ఎలౌ.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఐ యామ్ ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్.

శ్రీ డి. నాగేందర్:- మినిస్టర్ గారి పాయింటాఫ్ ఆర్డర్ ఎలౌ చేస్తున్నారు. నా పాయింటాఫ్ ఆర్డర్ ఎందుకు ఎలౌ చేయరు?

మేడమ్ స్పీకర్:- హి ఈజ్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్.

శ్రీ డి. నాగేందర్:- నాకు కూడా ఎప్పుడైనా రూల్స్ చదవడానికి అవకాశం ఇవ్వండి.

SRI Y. RAMAKRISHNUDU: I am referring to Articles 105 and 208 of the Constitution of India. I am also referring to the Directive Principles of State Policy and Fundamental Duties for citizens. అధ్యక్షా, మనం ఆర్టికల్ 208 క్రింద మన అసెంబ్లీ రూల్స్ మనం ఫ్రేమ్ చేసుకుంటాము. ఈ అసెంబ్లీ రూల్స్ ఫ్రేమ్ చేసుకునేటప్పుడు దానిలో చాలా స్పష్టంగా ఉంది. ఏదైతే రాజ్యాంగంలో పొందుపరచిన వాటిని వయొలేట్ చేయకుండా మనం ఇక్కడ ఫుల్ ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ ఇవ్వడం జరిగింది. అందుకని ఆర్టికల్ 208 లో రూల్స్ ఆఫ్ ప్రొసీజర్‌లో it is stated that a House of the Legislature of a State has right to make rules for regulating its procedure and conduct of its business and that these rules are subject to the provisions of the Constitution. Therefore, Madam, it is the procedure and conduct of its business. ఒకసారి మనం 51 ఆర్టికల్‌కు వెళితే డైరెక్టివ్ ఆఫ్ ప్రిన్సిపుల్స్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. Article 51 deals with promotion of International peace and security. It says that the State should endeavour to promote international peace and security; maintain just and honourable relations between Nations. అదే విధంగా ఫండమెంటల్ డ్యూటీస్‌లోకి వెళితే ఫండమెంటల్ డ్యూటీస్ లో Article 51-A sub-clause (e) says, 'to promote harmony and the spirit of common broherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women. అధ్యక్షా, దీనిలో substance మనం అర్థం చేసుకున్నట్లయితే ఏదైనా సెన్సిటివ్

ఇస్యూస్ ఉన్నప్పుడు మనం డిస్కస్ చేయకూడదు. మనం డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ చూసినట్లయితే the duty of every citizen is to protect the peace of the Country and peace of the State అన్నది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుచేతి ఇటువంటి సెన్సిటివ్ ఇస్యూస్ మనం డిస్కస్ చేయకూడదు అని ఇన్‌డైరెక్టుగా రాజ్యాంగం చెబుతున్నది. That's why, I am appealing that the issue in question should not be allowed for discussion.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారు మాట్లాడారు. మాకు చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు ఏమి చెప్పారు? I will not allow.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నాకు మైకు ఇవ్వండి.

ఉ.11.30

మేడమ్ స్పీకర్:- మినిస్టర్ గారు ఇచ్చిన ఎక్స్‌ప్లనేషన్‌తో నేను సాటిస్‌ఫై అయ్యాను. ఇంక నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారు మాట్లాడిన తరువాత మాకు ఎందుకు ఎలౌ చేయరు? మాకు మైకు ఇవ్వండి. మేము మాట్లాడేది అభ్యంతరకరంగా ఉంటే అప్పుడు తీసి వేయవచ్చు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ఇప్పుడు మంత్రి గారు మాట్లాడారు. వారు రాజ్యాంగం గురించి రిఫర్ చేశారు.

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్..

మేడమ్ స్పీకర్:- వాటీజ్ యువర్ పాయింటాఫ్ ఆర్డర్?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మనకు ఫండమెంటల్ రైట్స్ ఉన్నాయి. ఫండమెంటల్ రైట్స్ ప్రకారం మనం చేయాలి. ఈ హౌస్‌లో మనకు కొన్ని స్వేచ్ఛలు ఉన్నాయి. ఆ స్వేచ్ఛా పరిధిలోనే చేయాలని మంత్రి గారు చెప్పారు. వారు కొత్త విషయం చెప్పలేదు. మేము ఆ పరిధిలోనే ఉన్నాము. ఆ పరిధి దాటి బయటకు పోలేదు.

§ MADAM SPEAKER: Therefore, let us not discuss.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఎందుకు మేము ఈ పర్టిక్యులర్ ఇష్యూని డిస్కస్ చేయాలి అనుకుంటున్నామో అన్నది చెప్పనివ్వండి.

మేడమ్ స్పీకర్:- ఐ విల్ నాట్ ఎలౌ యు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నేను చెప్పేది ఈ రోజు వారు చెప్పిన పరిధిలోనే జరిగిన ఇన్సిడెంట్ గురించి ఇబ్బందికరంగా లేని విషయాలే మాట్లాడతాము. ఈ రోజు మేము కమ్యూనల్ ఇష్యూస్ గురించి మాట్లాడడం లేదు. కాని ఎవరైతే పీస్ డిస్టర్బ్ చేశారో ---- (మైకు కనెక్షన్ తీసి వేయబడినది)
నేను సబ్జెక్టులోకే పోలేదు. మైకు తీసి వేస్తే ఎలా?

MADAM SPEAKER: I will not allow. మీరు ఎందుకు చర్చించాలి అన్నది చెప్పారు. అయిపోయింది. ఐ విల్ నాట్ ఎలౌ.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారు మాట్లాడిన దాని మీద మాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- మీకు అవకాశం ఇచ్చాను. మీరు చెప్పవలసింది చెప్పారు. మీరు డిస్కషన్ కావాలి అన్నారు. I am not going to allow. I am not giving you opportunity further.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్:- నో పాయింటాఫ్ ఆర్డర్. ఐ విల్ నాట్ ఎలౌ యు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారి పాయింటాఫ్ ఆర్డర్ వినండి.

§ MADAM SPEAKER: What is your point of order? Under what rufle?

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- చాప్టర్ 10 రూల్ 63 చూడండి మేడమ్.
మేడమ్ స్పీకర్:- చూడండి. రూలు 63 నాకు తెలుసు.

Dr.R. RAVINDRANATH REDDY: 'Subject to the provisions of these rules a motion for an adjournment of the business of the Assembly for the purpose of discussing a definite matter of an urgent public importance may be made with the consent of the Speaker'

మేడమ్ స్పీకర్:- అదే. అదే చదవమని చెప్పాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, నిన్న రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్:– నేను ఎలా చేయడం లేదు.

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి:– నేను ఎక్కువ ఏమీ మాట్లాడలేదు.

మేడమ్ స్పీకర్:– వినండి. లెట్ మి ఎక్స్ప్లెయిన్. మీరు కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:– మేడమ్ స్పీకర్. ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.

MADAM SPEAKER: I will not allow. I will not listen. I will not allow.

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి:– నేను సబ్జెక్టు పైన మాట్లాడడం లేదు. నేను పాయి□ంటాఫ్ ఆర్డర్ మీద మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– నేను వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను మేడమ్. వినండి. నా పాయింటాఫ్ ఆర్డర్ చూడండి. అండర్ రూల్ 298 – అమ్మా ఒకసారి చూడండి. వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను. నా సజెషన్ వాల్యుబుల్ ఉంటేనే ఒప్పుకోండి. లేకపోతే లేదు. (అంతరాయం)

MADAM SPEAKER: No. I will not listen.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– నేను వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను మేడమ్. వినండి. నా పాయింటాఫ్ ఆర్డర్ చూడండి. అండర్ రూల్ 298 – అమ్మా ఒకసారి చూడండి. వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను. నా సజెషన్ వాల్యుబుల్ ఉంటేనే ఒప్పుకోండి. లేకపోతే లేదు. (అంతరాయం)

MADAM SPEAKER: No. I will not listen.

శ్రీ డి. నాగేందర్:– నేను వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను మేడమ్. వినండి. నా పాయింటాఫ్ ఆర్డర్ చూడండి. అండర్ రూల్ 298 – అమ్మా ఒకసారి చూడండి. వాల్యుబుల్ సజెషన్ ఇస్తాను. నా సజెషన్ వాల్యుబుల్ ఉంటేనే ఒప్పుకోండి. లేకపోతే లేదు. (అంతరాయం)

MADAM SPEAKER: No. I will not listen.

(అంతరాయం)

MADAM SPEAKER: No. I will not listen.

MADAM SPEAKER: No. I will not listen.

శ్రీ డి. నాగేందర్:– రూల్ చదివి కూర్చుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– వారిని మీరు ఎలా చేశారా?

(అంతరాయ)

(అంతరాయ)

మేడమ్ స్పీకర్:– బిగినింగ్ ఇట్‌సెల్ఫ్ చెప్పడం జరిగింది. స్టేట్‌మెంట్ పైన డిస్కషన్ ఉండదు. క్లారిఫికేషన్స్ ఉండవు. నేను చెప్పాను. మైసూరా రెడ్డి గారు చెప్పారు. Still why do you want to say? ఏమి చెబుతారు?

శ్రీ డి. నాగేందర్:– రూలు పొజిషన్ చెబుతున్నాను.

మేడమ్ స్పీకర్:– రూలు పొజిషన్ నాకు తెలియకపోతే మీరు చెప్పాలి. ఇటీజ్ నాట్ కరెక్ట్.

శ్రీ డి. నాగేందర్:– రూలు కోట్ చేయడానికి నేను అర్హుడిని కాదా? నేను రూలు చెప్పవద్దా?

MADAM SPEAKER: I know. Please resume your seat. It is not correct. You know the rules. Please resume your seat. Otherwise, I will have to name you if you want to do like this.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– కైండ్లీ హియర్ మి. నేను సబ్జెక్టులోకి పోను.

మేడమ్ స్పీకర్:– రవీంద్రనాథ్ రెడ్డి గారు రూలు 63 ఏమి ఉందో చూడండి.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– దటీజ్ యువర్ డిస్క్రిమినేషన్. కాని నన్ను వినండి. నిన్న మనం రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మూవ్ చేశాము. ఒకటి ఫ్యాక్షన్ మర్డర్స్. రెండు పాతబస్తీలో అల్లర్లు. రెండిటికి స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని మీద మీరు డిస్కషన్‌కి ---

MADAM SPEAKER: No. I did not say like that. I will not allow. Please listen. మీరు కూర్చోండి.

(అంతరాయం)

మీరు కూర్చోండి. నేను చెబుతాను. మీరు బిగినింగ్‌లోనే రాంగ్ చెబుతున్నారు. That is why, I would like to tell you. వినండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. I do not allow if you stand up like this. I do not allow and I do not want you to explain. I will not allow.

(అంతరాయం)

నేను ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను లోపలకు పిలిచి చెప్పాను. రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చినా కూడా నేను రిజెక్టు చేయడం జరిగింది. గవర్నమెంట్ తరఫున స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. డిస్కషన్‌కి ఎలా చేస్తాను అని నేను అనలేదు. మీరు వినాలి. నిన్న అయినా, ఈ రోజు అయినా ఎప్పుడైనా కూడా వేరు వేరు ఇస్యూస్ ఉంటాయి. సమ్‌టైమ్స్ డిస్కషన్‌కి స్పీకర్ ఎలా

చేయవచ్చు.  కొన్నిసార్లు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వవచ్చు.  ఆ విధంగా కొన్నిసార్లు స్టేట్‌మెంట్స్ పైన క్లారిఫికేషన్స్ కూడా ఉండకూడదు – మనం రూల్సు ప్రకారం మాట్లాడుకున్నట్లయితే.  అందుకని నేను ఎవరికీ కూడా ఎలౌ చేయడం లేదు.

I am not going to allow.  Now, let us go to 304.

డా. కె.లక్ష్మణ్:– ఫోటోగ్రాఫర్ పైన దాడి జరిగిన దాని గురించి అడిగాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:–  కూర్చోండి.  లెటజ్ గో టు 304.

ఉ. 11.40

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:  కనీసం క్లారిఫికేషన్స్ అడగనీయండి.

మేడమ్ స్పీకర్: నో క్లారిఫికేషన్స్.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి: మేడం స్పీకర్, మేము చెప్పేది పూర్తిగా వినండి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: చర్చకు ఎందుకు అనుమతించరు?

మేడమ్ స్పీకర్:  నేను హౌస్ ఒపీనియన్ తీసుకోవడం జరిగింది.  నేను మెజారిటీ అభిప్రాయం తీసుకున్నాను.  మీరు ఒక్కరు చర్చ కావాలన్నారు.  మిగతా ఫ్లోర్ లీడర్స్ అవసరం లేదన్నారు.  నేను ఎలౌ చేయను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఎంతసేపు అటువైపు వారిది, ఇటువైపు వారిదే నడుస్తోంది.  మాది నడవడం లేదు.  కనీసం క్లారిఫికేషన్స్ కొరకు ఎలౌ చేయండి. ఎలౌ చేయకపోతే ఎలా?

SRI Y. RAMAKRISHNUDU: I appeal to the Hon'ble Members. Since the Hon'ble Speaker has taken decision that there should not be any discussion I request the Hon'ble Members and I appeal to the Hon'ble Members not to prolong this issue and allow the House to continue with the rest of the business slated for today. Since decision has been taken with regard to the democratic principles I appeal to the Hon'ble Members to co-operate with the Chair.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:  ప్రొలాంగ్ చేయాలని మేము అనడం లేదు.

మేడమ్ స్పీకర్:  నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:  వారు మా గురించి మాట్లాడినప్పుడు, మేము కూడా మాట్లాడాలి కదా.

మేడమ్ స్పీకర్: లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్ గారు ఏమి చెప్పారండీ? He did not say anything.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: వారు మాట్లాడిన తరువాత కర్టెసీగా మాకు కూడా మైక్ యిచ్చి మాట్లాడే అవకాశం యివ్వాలి. మా అభిప్రాయం కూడా వినాలి. ఇష్యూస్‌కి సంబంధించి తమరే నిర్ణయం తీసుకోండి.

మేడమ్ స్పీకర్: ఇంద్రసేనారెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. హౌస్‌లో ఆల్ ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకోవడం జరిగింది. నా ఛాంబర్స్‌కు పిలిపించి కూడా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకున్నాను. డిస్కషన్స్, క్లారిఫికేషన్స్ అవసరంలేదని అనుకోవడం జరిగింది. అందువల్ల దయచేసి కోఆపరేట్ చేయండి. ప్లీజ్, కోఆపరేట్ విత్ ద ఛైర్. నెక్స్ట్ 304 తీసుకుందాము.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మా అభిప్రాయం కూడా చెప్పనీయండి. తమరు తమ ఛాంబర్స్‌కు ఆల్ పార్టీ లీడర్స్‌ను పిలిచారు. ఇక్కడ ఏ రకం అభిప్రాయం చెప్పారో, అక్కడ కూడా అదే అభిప్రాయాన్ని వారు వ్యక్తపరచారు. మేము మా అభిప్రాయం స్పష్టంగా చెప్పాము. మీరు చెప్పినదాన్ని బట్టి బయటి వారికి యింప్రెషన్ ఎలా వస్తుందంటే, మేము లోపల ఎగ్రీ అయి, ఇక్కడ మాట్లాడాలని అడుగుతున్నామనే అభిప్రాయం వస్తుంది. లోపల కూడా మేము ఈ విషయంలో చర్చ జరగాలనే అడిగాము. తాము ఎలౌ చేయాలని కోరాము. అనేక సందర్భాల్లో యిలా మాట్లాడడం జరిగింది. ఇది మొదటిసారేమీ కాదు. ఇంత కంటే పెద్ద విషయాలే మనం మాట్లాడాము. పత్రికలకు, ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన విషయాలు చాలాసార్లు చర్చించాము.

( మైక్ కనెక్షన్‌ను తొలగించడం జరిగింది)

మేడం మైక్ యివ్వండి. మమ్మల్ని ఎలౌ చేయాలని మేము అడగడం జరిగింది. నేను ఒకటే అంటున్నాను.

( మైక్ కనెక్షన్‌ను యివ్వడం జరిగింది)

మంత్రిగారు తమ కన్వీనియెన్స్‌ను బట్టి రిక్వెస్ట్ చేస్తూ వుంటారు. మేడం స్పీకర్, చాలా సందర్భాల్లో తాము చెప్పిన తరువాత కూడా వయొలేట్ చేస్తూ వారి వారి విషయాలు చెప్పిన సందర్భాలు వున్నాయి. మీరు కొన్ని సందర్భాల్లో చర్చకు అనుమతించారు. మమ్మల్ని ఎలౌ చేయను అని అంటున్నారు. కనీసం క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం యివ్వండి.

మేడమ్ స్పీకర్: అందరు ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. గవర్నమెంట్ తరఫున స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది కాబట్టి దానిపైన చర్చ, క్లారిఫికేషన్స్ అవసరం లేదని మెజారిటీ అభిప్రాయ పడడం జరిగింది. మెజారిటీ ఒపీనియన్ నేను గౌరవించవలసిన అవసరం వుంది. అందువల్ల దీన్ని ఇంతటితో ఆపు చేద్దాము.

డా. ఆర్ . రవీంద్రనాథ రెడ్డి: తమరు విక్రమాదిత్యుని సింహాసనం మీద కూర్చున్నందున నిష్పక్షపాతంగా వుండ వలసిన అవసరం వుంది.

MADAM SPEAKER: I will not allow. No. That is why, I do not want to allow. What do you want to say? It is already over. Now, let us go to 304..మీ అభిప్రాయం చెప్పారు కదా. అది ఆల్‌రెడీ అయిపోయింది. గవర్నమెంట్ తరఫున స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. ఇప్పుడు తరువాతి 304 తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మేడం స్పీకర్, మేము ప్రొటెస్ట్ చేస్తాము. రెండు నిముషాలు మాట్లాడనివ్వండి. దయచేసి మధ్యలో మైక్ తొలగించకండి. మేడం స్పీకర్, అనేక సందర్భాల్లో యిక్కడ ఇండివిడ్యువల్ కేసెస్‌కు సంబంధించి, అన్ఇంపార్టెంట్ కేసులకు సంబంధించి చాలా ప్రాధాన్యత యిచ్చి చాలా సందర్భాల్లో డిస్కస్ చేయడానికి అనుమతించడం జరిగింది. కొన్ని సార్లు పర్సనల్‌గా చేసిన చిన్న కామెంట్‌కు సంబంధించి గంటల తరబడి డిస్కస్ చేస్తూ వుంటాము. కానీ ఈనాడు ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి సంబంధించిన యిస్యూస్‌కు సంబంధించి, భద్రతకు సంబంధించిన యిస్యూస్‌కు సంబంధించి డిస్కస్ చేయడానికి అనుమతించడం లేదు. ఇక్కడున్న వారు యిన్‌వాల్వ్ అవుతున్నారని మేము అనలేదు. విదేశాలనుండి వచ్చిన వారు .......

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేయడం లేదు. మరలా సుదీర్ఘ ఉపన్యాసం యిస్తే ఎలా?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పవద్దా? విదేశాలనుండి వచ్చినవారు యిక్కడ అరాచకాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. పేపర్లలో అన్‌వాంటెడ్ యిస్యూస్ పబ్లిష్ చేస్తున్నారు. ఇదే పేపర్లను ఇంతకుముందు చాలా సార్లు పబ్లిష్ చేసింది.ఈ ప్రభుత్వం వారి మీద ఏమి చర్యలు తీసుకుంది? ఏ రకమైన చర్యలు తీసుకుంది? పీస్ డిస్టర్బ్ చేసే వారిపై చర్యలు తీసుకున్నారా అని అడగాలనుకున్నాము. దీని వెనుక వున్న వారు ఎవరో ప్రజలకు తెలియాలనుకున్నాము. దీన్ని కవర్ చేయడానికి పోయిన ప్రెస్ వారిపైన చేయి చేసుకోవడం జరిగింది. ప్రెస్ ఫోటోగ్రాఫర్ అయిన కేశవులు గారి కొడుకును రాయి తీసుకొని కొడితే హాస్పిటల్‌లో వున్నారు. ప్రెస్ పైన ఎటాక్ జరిగినా చర్చించవద్దని అంటున్నారు. ఫోటోగ్రాఫర్ హాస్పిటల్ పాలయినా చర్చించవద్దని అంటున్నారు. విదేశాల నుండి వచ్చి అరాచకాలు సృష్టిస్తున్నారని అంటే, డిస్కషన్ వద్దంటున్నారు. నెలల తరబడి కొన్ని సంస్థలు పీస్‌ను డిస్టర్బ్ చేయాలని ప్రయత్నం చేస్తూ వుంటే, డిస్టర్బ్ చేస్తూ వుంటే , అటువంటి వారిని గురించి డిస్కస్ చేయవద్దని అంటున్నారు. విదేశీ శక్తుల పేరు తెస్తేనే ......

MADAM SPEAKER: That is all. How much time do you want to take to protest? Do you want to give a big speech to protest? What do you want to say?

(మైక్ కనెక్షన్‌ను తొలగించడం జరిగింది)

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: నేను ప్రొవొకేటివ్‌గా మాట్లాడానా? ఎవరి గురించి మాట్లాడాను? మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఇది కరెక్ట్ కాదు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఈనాడు వీటన్నింటిని గురించి చర్చించడానికి అనుమతి యివ్వనందుకు నిరసనగా, అదేరకంగా ఈయొక్క ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా, వారిలో బాధ్యులైన వారిని అరెస్ట్ చేయనందుకు నిరసనగా, ఫోటోగ్రాఫర్‌కు ఎక్స్‌గ్రేషియా చెల్లించనందుకు నిరసనగా, మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతాపార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

MADAM SPEAKER: Now, let us go to 304. 'To raise the matter regarding child labour in the State and the preventive steps taken by the Government.'

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మేడం స్పీకర్, ఒక చిన్న మెన్షన్ .We are not going to raise that issue.

మేడ మ్ స్పీకర్: నేను ఎలౌ చేయడం లేదు. You cannot speak as you like. స్పెషల్ మెన్షన్ వుంటే ముందు యిన్‌ఫార్మ్ చేయాలి. Without informing me before hand how can you raise anything as you like?

శ్రీ కాగిత వెంకట్రావు: అధ్యక్షా, బాల కార్మికుల వ్యవస్థకు సంబంధించి .....

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మనకు సభా సాంప్రదాయాలు వున్నాయి. ఏదయినా చర్చ వచ్చినప్పుడు వెనక్కి పోతే ఎలా?

శ్రీ డి. నాగేందర్: యిస్యూ అసంపూర్తిగా వుంది. మీరు ఎలౌ చేయకపోతే ఎలా మేడం? ఇది సపరేట్ యిస్యూ.

MADAM SPEAKER: I do not allow.

SRI K.R. SURESH REDDY: Because it is 304 we are trying to raise an appropriate issue.

MADAM SPEAKER: Appropriate issue?

SRI K.R. SURESH REDDY: We would like to bring the facts to the august House because the discussion on that day was inconclusive.

MADAM SPEAKER: No. I do not allow.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: వన్ వీక్ హౌస్ అడ్జర్న్ కాకముందు కోనసీమ గ్యాస్ ఎలకేషన్‌కు సంబంధించి కాంగ్రెస్ వారు 304 నిబంధన క్రింద నోటీసు యిచ్చారు. ఆ రోజు జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిసాయి. That is why, we want to raise it now.

MADAM SPEAKER: It is already over. I do not allow it now. Please resume your seat.

(ఇంటరప్షన్స్)

సురేష్‌రెడ్డిగారూ, కూర్చోండి. నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. నేను చర్చకు అవకాశం యివ్వడం జరిగింది. మీరంతా చర్చించడం జరిగింది. చర్చకు చాలా సేపు అవకాశం యిచ్చాను. యంఐయం పార్టీ తరఫున ఓవైసీ గారు ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోయారు. అలాగే నర్సింహయ్యగారు ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోవడం జరిగింది. నేను పదేపదే అవకాశం యిచ్చాను. మీరు ఏమీ చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

It is not correct.
ఉ.11.50

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నో ఇట్ ఈజ్ నాట్ కరెక్టు. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు డిస్కస్ చేస్తారా? మీకు నచ్చిన ఇష్యూస్నే టేకప్ చేయాలా? మీరు ఎట్లా నడపాలనుకొంటే, అట్లాగే నడపాలా? ఎలాగవుతుందండీ? ..

శ్రీ కె.ఆర్.సురేష్రెడ్డి: 304 మీద డిస్కషన్ ఇన్కన్క్లూజివ్గా జరిగింది మేడమ్..

మేడమ్ స్పీకర్ : నో ఇట్ ఈజ్ నాట్ కరెక్టు.

శ్రీ డి.నాగేందర్ : బి.ఎ.సి.లో చాల క్లియర్కట్గా మాట్లాడుకున్నాం . ఎప్పుడయితే 304 మీద చర్చ కన్క్లూడ్ కాలేదో, ఆ సబ్జెక్టు నెక్స్ట్ డే ఆటోమేటిక్గా డిస్కషన్కు వస్తుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అసంపూర్తిగా ఆగిపోయిన చర్చను ఈ రోజు కంటిన్యూ చేయాలి...

మేడమ్ స్పీకర్ : అసంపూర్తిగా జరగలేదు. నేను పూర్తి చేయడం జరిగింది. 304 ఓవర్ అని కూడ చెప్పడం జరిగింది.

శ్రీ డి.నాగేందర్ : బి.ఎ.సి.లో ఏమి నిర్ణయం తీసుకున్నామో చెప్పండీ మేడమ్.

మేడమ్ స్పీకర్ : 304 అయిపోయిదండీ.

శ్రీ డి.నాగేందర్: మేము ప్రొటెస్టు చేయలేదు.

మేడమ్ స్పీకర్ : నేను మీకు అవకాశం ఇచ్చాను. ఆ రోజు మీరు ప్రొటెస్టు చేయకపోతే అది నా తప్పా? నేను ఏమి చేయాలి చెప్పండి. ఎం .ఐ.ఎం .పార్టీ తరఫున ఓవైసీగారు, కమ్యూనిస్టు పార్టీ తరఫున నరసింహయ్యగారు ప్రొటెస్టు చేస్తూ వెళ్లిపోయారు. మీకూ అవకాశం ఇచ్చినా మీరేమి చేయలేదు. వాట్ కెన్ ఐ డూ?

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్: ఆరోజు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతుండగా, మైక్ కట్ అయింది.

మేడమ్ స్పీకర్ : నేను ఆ రోజు స్పష్టంగా చెప్పాను 304 అయిపోయింది అని చెప్పి హౌజ్ను అడ్జర్న్ చేయడం జరిగింది.

డా.వై.ఎస్.రాజశేఖర్రెడ్డి : స్పీకర్గారు, ఆ రోజున జరిగిన 304 విషయం అందరికీ తెలుసు. రెండవ రోజు కూడ చర్చ జరిగింది. అయితే చర్చ అసంపూర్తిగా ముగిసింది అనే విషయంలో ఏ మాత్రం అనుమానం లేదు. సభ దృష్టికి తీసుకొని రావలసిన ఫ్యాక్ట్స్ ఇంకా చాలా ఉన్నాయి. ఉదాహరణకు ....

మేడమ్ స్పీకర్ : – ఐ విల్ నాట్ అలౌ..

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి:- ఉదాహరణకు సెంట్రల్ గవర్నమెంట్ కొన్ని స్పెసిఫిక్ క్వొరీస్‌ను రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. అసలు, గ్యాస్ అలొకేట్ చేయడం కొరకు రికమెండ్ చేయడమే చాల తప్పు అని చెప్పడం జరిగింది. అవన్నీ సభ దృష్టికి తీసుకొని రావాలనుకొన్నప్పటికీ, చర్చను అసంపూర్తిగా ముగింపచేశారు....

మేడమ్ స్పీకర్ : – ఐ విల్ నాట్ అలౌ...

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: ఇది మామూలు వ్యవహారం కాదు. 400 కోట్ల రూపాయల నష్టం ఇప్పటికే ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఈ సంవత్సరం వచ్చింది. మరో 400 కోట్ల రూపాయల నష్టం ఈ సంవత్సరం రాబోతున్నది.....

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర్‌రెడ్డిగారు కూర్చోండి .నేను చెపుతాను. ఆరోజున 304 చర్చ ముగిసిందని చెప్పడం జరిగింది. చర్చ పూర్తయిన తరువాతనే ఓవైసీగారు కాని, నరసింహయ్యగారు గాని ప్రొటెస్టు చేసి వెళ్లడం జరిగింది. తరువాత మీరు మాట్లాడారు. నేను క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇచ్చిన తరువాత చాలసేపు మీరు మాట్లాడటం జరిగింది...

శ్రీ డి.నాగేందర్ : వారు ప్రొటెస్టు చేయడానికి ప్రయత్నిస్తుండగానే మీరు హౌజ్ అడ్జర్న్ చేసారు.

మేడమ్ స్పీకర్ :- దటీజ్ నాట్ కరెక్టు. మీరు అట్లా మాట్లాడితే ఎట్లాగండీ? మీరు ప్రొటెస్టు చేశారా లేదా కాదండీ. 304 పూర్తి అయిందని చెప్పాను.

SRI N.RAGHUVEERA REDDY: It is against the principles of natural justice. ఇది ధర్మం కాదు.

మేడమ్ స్పీకర్ : ఇట్ ఈజ్ నాట్ కరెక్టు......

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అజెండాలో ఈ రోజు వస్తుందనుకొన్నాం మేడమ్.

మేడమ్ స్పీకర్ :-నిన్న అజెండాను చూసుకోలేదా? నిన్న ఎందుకు రేయిజ్ చేయలేదు?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: నిన్న అవకాశం రాలేదు.

మేడమ్ స్పీకర్ : దటీజ్ నాట్ కరెక్టు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, నిన్న ....

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: వందల, వేల కోట్ల రూపాయాల్ని భోంచేస్తూ ఉంటే, చూస్తూ కూర్చోవాలా?

శ్రీ వై.రామకృష్ణుడు: – నేను ప్రధాన ప్రతిపక్షాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. ముఖ్యంగా ఒకసారి చూసినట్లయితే, రెండు, మూడు తేదీల్లో 304 క్రింద ఇష్యూని డిస్కస్ చేయడం జరిగింది. అంచేత చర్చ అసంపూర్తిగా జరగలేదు, పూర్తిగానే జరిగింది. డిస్కషన్ పూర్తిగా జరగడమే కాకుండా, గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు మూడు, నాలుగుసార్లు గవర్నమెంట్‌ను స్పష్టంగా

డిమాండ్ చేస్తూ రికార్డుల్లోకి వెళ్లడం జరిగింది. ఆ డిమాండ్‌కు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. తమరు చెప్పినట్లుగా, రెండు, మూడు పార్టీల నాయకులు కూడ వాకౌట్ చేయడం జరిగింది. అయితే అప్పుడు ప్రతిపక్షనాయకులు వాకౌట్ గాని, ఇంకొకటి గాని చేయకుండా డిమాండ్ చేసి కూర్చొన్నారు. మిగతా సభ్యులు కూడ అట్లాగే కూర్చొండిపోయారు. అంచేత ఆ రోజున మీరు చాల టైమ్ ఇవ్వడం జరిగింది ఆ సబ్జెక్టు మీద. కాబట్టి చర్చ అసంపూర్తిగా జరగలేదు. పూర్తిగా చర్చ జరిగినే తరువాతనే , పూర్తి సమయం ఇచ్చిన తరువాతనే తమరు హౌజ్‌ను అడ్జర్న్ చేయడం జరిగింది. కాబట్టి వాళ్ల ప్రొటెస్టు చేయకపోవడం వాళ్ల తప్పు. రెండవది, ఏ సబ్జెక్టు మీద అయినా చర్చ ఇన్‌కన్‌క్లూజివ్‌గా జరిగింది అనుకొంటే, మరుసటి వర్కింగ్ డే నాడు ఆ ఇష్యూని రేయిజ్ చేయాలి. నిన్న వేరే సబ్జెక్టు మీద పొద్దుటి నుండి సాయంత్రం వరకు మాట్లాడి, ఈ రోజు వచ్చి ఈ ఇష్యూని తిరిగి రేయిజ్ చేస్తున్నారు. ఎప్పుడో పది రోజుల క్రిందట ముగిసిన చర్చను తిరిగి హౌజ్‌లో డిస్‌కస్ చేయడం ఏ విధంగా భావ్యం అని అడుగుతున్నాను. ఈ ఇష్యూకి సంబంధించి ప్రభుత్వం పూర్తిగా సమాధానం చెప్పింది. కాబట్టి, I once again request the Hon'ble Members to cooperate with the House and with the Chair. Let us go to the next item on agenda.

(అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- నిన్నటి రోజునే మేము రేయిజ్ చేయాలనుకొన్నాం .అయితే 304 ఇష్యూ రాలేదు...

మేడమ్ స్పీకర్ :-దటీజ్ నాట్ కరెక్టు. అది మంచి పద్ధతి కాదండీ.

మ.12.00

It is not correct. What are you talking? No, I will not allow. డిమాండ్సు మీద అడిగేరు. ముఖ్యమంత్రి గారు చెప్పారు. ‘Government is not agreeing' అని చెప్పాను. రికార్డ్సు చూసుకోండి మీకే తెలుస్తుంది. No, no, it is not correct.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- చాలా విషయాలున్నాయి మేడమ్.

మేడమ్ స్పీకర్ :- అనేక రకాల విషయాలున్నాయి. డిమాండ్సు మీద మాట్లాడండి. 304 is over.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ప్రజల సొమ్ము తింటూ వుంటే ఊరుకోవాలా అమ్మా?

MADAM SPEAKER: It is not correct. You have discussed already. That is already over. I will not allow anybody now. ఆ రోజే చెప్పడం జరిగింది. You see the record. రికార్డ్సు చూస్తే తెలుస్తుంది. No, I will not allow. కూర్చోండి. Let us go to next 304.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- లీడరాఫ్‌ద అపోజిషన్‌ని మాట్లాడనివ్వరా? గవర్నమెంటుని ఒప్పుకుంటే ఒప్పుకోమనండి లేకపోతే లేదు. ముందు చెప్పనివ్వండి.

మేడమ్ స్పీకర్ :- డిమాండ్సు కొన్ని పెట్టడం జరిగింది. గవర్నమెంటు తరపున రిప్లయి వచ్చింది. మళ్లీ అడిగేరు. మళ్లీ వాళ్లు చెప్పారు. రికార్డ్సు చూస్తే తెలుస్తుంది. నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. No, it is not correct.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః– కనీసం ప్రొటెస్టు చేయడానికి అవకాశం ఇవ్వలేదు.

MADAM SPEAKER: No, it is not correct. రికార్డులు చూడండి. వారడిగితే గవర్నమెంటు తరపున చెప్పడం జరిగింది. Please cooperate with the Chair. I will not allow anybody now. Let us go to next 304.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః– విషయం చెబుతూవుంటే అర్థాంతరంగా ఆపేశారు.

MADAM SPEAKER: You are having some demands. మీరు అడగటం జరిగింది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః– స్పీకర్ గారూ, I am thankful to you for giving me an opportunity at least to register our protest. కనీసం ప్రొటెస్టు చేయడానికి అవకాశం ఇచ్చినందుకు సంతోషం. ఆ రోజు మనవి చేసినట్లు, చాలా విషయాలు ఇన్‌కన్‌క్లూజివ్ గా ముగిశాయి. రెండు విషయాలు చెప్పి ..

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, ఒక ఇష్యూ మీద డిస్‌కస్ చేశాక కాన్‌సీక్వెంట్‌గా 10 రోజుల తర్వాత ఓపెన్ చేస్తామని, మళ్లీ మేము అదే డిస్‌కస్ చేస్తామని చెప్పడం సాంప్రదాయం కాదు. ఇటువంటి విషయాలు క్లియర్‌కట్‌గా ఛైర్ నుంచి ఒక రూలింగ్ రావలసిన అవసరం ఉంది. హౌస్ నడుపుకునే రోజులు చాలా ఉన్నాయి. ప్రస్తుతం 304 ఛైల్డ్ లేబరు గురించి చాలా ఇంపార్టెంటుది ఉంది. అట్లాగే అగ్రికల్చర్ మీద ఇంపార్టెంటు డిమాండు ఉంది. ఫార్మర్సు ప్రాబ్లెమ్సు మాట్లాడవచ్చు.

ప్రొటెస్టు చేయాలనుకుంటే ఆ రోజు సమయం ఉంది. అట్లా కాకుండా పదిరోజుల తర్వాతనో, నెల రోజుల తర్వాతనో ప్రొటెస్టు చేయడానికి టైము ఇవ్వమని అడగటం మంచిది కాదు. గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డి గారు ఇటువంటి సాంప్రదాయానికి నడుము కట్టుకోవడం మంచిది కాదు. గౌరవ సభ్యులు సాంప్రదాయాలు పాటిస్తే బాగుంటుంది. ఛైల్డ్ లేబరు ప్రధానమైన ఇష్యూ. అగ్రికల్చర్ ప్రధానమైన ఇష్యూ. These two are public issues. You discuss public issues, not issues relating to particular individuals.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– మేము ప్రొటెస్టు చేస్తాము.

మేడమ్ స్పీకర్ ః– ప్రొటెస్టు దేనికి? ఆల్‌రెడీ 304 ఐపోయింది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission to you. To my mind there is no such thing as point of protest. There is only a point of order. Now the point of order also is very clear and that is why it has to be used very very sparingly. A point of order is raised as the effect of suspending the proceedings of the House. It can be raised only in relation to the business before the House at the moment. The term 'Business before the House' means business included in the list of business for the day, but the point of order cannot be raised in respect of an item of business after that item has been disposed of. This is on page 936 of Kaul and Shakdher, Madam. Now, a point of protest is being sought to be brought before this august House. In Parlimamentary practice, there is no such thing as a point of protest.

SRI K.R.SURESH REDDY: Nobody mentioned that.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Your Leader has been repeatedly saying 'I want to protest", 'I want to protest'. From the saying of Suresh Reddy Garu, I understand that they want to continue their ptotest on 304 after three working days and after a gap of ten days.

SRI K.R.SURESH REDDY: Madam, 304 has come up now after thirteen days. That is why we want to conclude it.

SRI P.ASHOK GAJAPATHI RAJU: There is no rule which allows that type of a thing. If you allow it, we will not be working as Parliamentarians. కాబట్టి దయచేసి ఇది పార్లమెంటరీ సాంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః- మేడమ్ స్పీకర్, 304 కింద డిస్కషన్ జరిగింది. మా అభిప్రాయం మిమ్మల్ని ధిక్కరించాలని కాదు. 304 క్లోజ్ అయిపోయిందని మీరంటున్నారు. క్లోజ్ కాలేదని మాకు అవకాశం ఉందని మేము అనుకున్నాము. ఏది ఏమయినప్పటికీ మీరు రాజశేఖరరెడ్డి గారికి ఫ్లోర్‌లీడర్‌గా పర్మిషను ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ ః- దేనికిచ్చాను? Not for protest. 304 గురించి చెబుతామంటే నేను చెప్పాను. లెజిస్లేచర్ మినిస్టరు గారు మాట్లాడేరు. Then he wants to speak. సబ్జెక్టు లోకి వెళ్లి ప్రొటెస్టు చేయాలంటే కాదు. ఆ రోజు క్లియర్‌గా చెప్పాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః- 318 కింద పర్మిషను ఇవ్వవచ్చును మేడమ్.

MADAM SPEAKER: If it is like this, I will do one thing. I will give a ruling in this regard.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః- 318 కింద పర్మిషను ఇవ్వండి.

MADAM SPEAKER: No, I will not give permission. That is why I will give a ruling. పర్మిషను ఇచ్చేటట్లయితే రూలింగ్ ఎందుకు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః- ఇది పబ్లిక్ ఇష్యూ. ప్రజలందరికీ సంబంధించింది. రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ ః- రికార్డు చూడండి. వెరిఫై చేస్తే నాకు అభ్యంతరం లేదు. మనం క్లియర్‌గా డిస్కస్ చేసుకోవడం జరిగింది.

మ 12 . 10

డా . ఎం . వి మైసూరారెడ్డి ః ఇంకొక ఫాంలో నోటీసు ఇస్తాము .

మేడమ్ స్పీకర్ ః ఇంకావేరే ఫాం ఏమిటండీ ? నేను ఆల్‌రడి ఎలౌ చేయడం జరిగింది . Now, I will not allow.

డా . ఎం . వి మైసూరా రెడ్డి ః ఇది చాలా ముఖ్యమైనది . ఆంధ్రప్రదేశ్ చరిత్రకు సంబంధించి ప్రజలకు అందరికీ సంబంధించిన విషయం . కేవలం ఒక్కరితో పోవడంలేదు . మిమ్ములను స్పెషల్‌గా రిక్వెస్ట్ చేస్తున్నాము . రూల్ 318 క్రింద ఎగ్జంపన్ ఇవ్వండి . చాలా ప్రాధాన్యత కలిగిన విషయం .

మేడమ్ స్పీకర్ ః మైసూరా రెడ్డిగారూ, దయచేసి వినండి . నేను ఆల్‌రడీ 304 కు ఎలౌ చేయడం జరిగింది . డిస్కస్ చేశారు . కొన్ని డిమాండ్స్ కోరడం కూడా జరిగింది . ప్రభుత్వం వారు ఇవ్వాల్సిన రిప్లయి వారు ఇచ్చారు . ఆ 304 జరిగినప్పుడు కూడా నేనే వున్నాను . ఆ తరువాత కొన్ని ఇతరపార్టీలు కూడా ప్రొటెస్ట్ చేయడం జరిగింది . వారికి అవకాశం ఇచ్చాను . 304 అయిందని నేను చెప్పి క్లోజ్‌చేసి హౌస్ ఎడ్జర్న్ చేయడం జరిగింది .

శ్రీ కె . ఆర్ సురేష్ రెడ్డి ః 304 జరుగుతున్నప్పుడు మీరు హౌస్ ఎడ్జర్న్ చేయడం జరిగింది .

MADAM SPEAKER: No, it is not correct, Suresh Reddy Garu. Don't say like that.

శ్రీ కె . ఆర్ సురేష్ రెడ్డి ః మీరు అన్ కన్‌క్లూడ్ అయ్యారు కాబట్టి చెబుతున్నాను . మీరు రికార్డులు చూస్తే తెలుస్తుంది . We were presuming that the 304 is continuing and we were trying to draw the attention of the Chair.

మేడమ్ స్పీకర్ ః మీరు ఆ రోజు రికార్డులు చూడండి . I had given you opportunity.

శ్రీ డి నాగేందర్ ః హౌస్ ఎడ్జర్న్ చేసి రికార్డులు చూడండి .

MADAM SPEAKER: I got it. నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది . 304 పూర్తయింది .

శ్రీ కె ఆర్ సురేష్ పెడ్డి ః మీరు ఎడ్జర్న్ చేసేప్పుడు we were trying to draw your attention.

శ్రీ డి . నాగేందర్ ః మీరు ఎందుకు భయపడుతున్నారు ? గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః స్పీకర్‌గారూ, మొత్తంమీద ప్రభుత్వ వైఖరికి నిరసనగా, 800 కోట్ల రూపాయల ప్రజాధనం పోయినా కూడా ప్రభుత్వం లెక్క చేయని దానికి నిరసనగా, మేము ఇన్‌కన్‌క్లూజివ్ అన్నా కూడా మీరు కాదు కూడదు కన్‌క్లూడెడ్ అని అన్నారు కాబట్టి మీ వైఖరికి కూడా నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము .

( కాంగ్రెస్‌పార్టీ కి చెందిన గౌరవ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

SRI T.SITARAM: It is shame on the part of Leader of the Opposition.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am on a point of order.

SRI D.NAGENDER: What is your point of order when we are leaving the House?

SRI P.ASHOK GAJAPATHI RAJU: I was interrupted by a gentleman who was not so gentle.

(Interruptions from Sri D.Nagender)

ధైర్యం లేకకాదు అధ్యక్షా, ఏమిటో బాధ నాకయితే అర్థం కాదు . 12 రోజుల తరువాత 13వ రోజు ట్యూబ్‌లైటు వెలిగినట్లు నిద్రనుండి లేచి ఈ ప్రశ్న వేస్తాను అంటే My point of order is very simple. My point of order is that reflections have been cast on the Chair, which is a clear breach of privilege of this House. I request the Chair to refer it to the Privileges Committee, straight away, suo motu. The reflections on the character, impartiability of the Speaker in the discharge of the duties is a clear case of breach of privilege. Please, let us uphold our rights, let us uphold the dignity, doesn't matter, if a person as high as the Leader of the Opposition tries solo to make reflection on the Chair. Please refer the matter to the Privileges Committee,s motu.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో బాల కార్మికులను గురించి, ప్రభుత్వం తీసికొన్న నివారణ చర్యలను గురించి

మేడమ్ స్పీకర్ : అది వారి విజ్ఞతకే వదిలిపెట్టదలచుకున్నాను నేను . Let us go to the 304.

శ్రీ పి .అశోక గజపతి రాజు : వుంటే కదా అధ్యక్షా, తెలుస్తుంది .

శ్రీ కాగిత వెంకట రావు : మేడమ్, ఇప్పుడయినా మాట్లాడడానికి అవకాశం కలిగించారు చైల్డ్ లేబర్ మీద .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, ఈ మధ్యకాలంలో ఒక 304 మీద రెండు రోజులు చర్చించిన సందర్భాలు చాలా తక్కువ . మనం బిఏసి లో మాట్లాడుకున్నప్పుడు 304 ను అరగంటలో క్లోజ్ చేయాలని చెప్పారు . మేము దానికి ఒప్పుకున్నాము . అలాంటిది ఒక్క సబ్జక్టుపైన రెండురోజులు చర్చించిన తరువాత 13 రోజులు జరిగింది . నిన్న 74 క్రింద గోపీచంద్ వ్యవహారం మాట్లాడాము మీరు డిబేట్‌కు ఎలౌ చేశారు . అప్పుడేమీ మాట్లాడకుండా ఈరోజు వచ్చి అందులో సగం బిజినెస్ అయిన తరువాత 12 గంటలకు ఇప్పుడు లేచి 13 రోజుల క్రితం ఏదో మర్చిపోయామని ఈవిధంగా మాట్లాడడం అన్యాయం . అందులో మీరు అవకాశం ఇవ్వలేదని మీమీద, అదేవిధంగా ఇదేదో పెద్ద భయంకరమైన సమస్యగా వాళ్లు తయారుచేసి మాట్లాడడం, కోట్లు, కోట్లు అని చెబితే అదేదో పెద్ద సమస్య అవుతుందని వాళ్లు ఆ విధంగా చెబితే భావ్యంగా లేదు . తప్పనిసరిగా క్లియర్‌కట్‌గా 304 కు ఇంత సమయం అనుకుంటే ఆవిధంగా ఫిక్స్‌చేసినట్లయితే బిజినెస్‌కు ఈజీగా వుంటుందని తెలియజేస్తున్నాను .

MADAM SPEAKER: O. K, I will give a ruling.

శ్రీ కాగిత వెంకట రావు : మేడమ్, సంతోషం, ఇప్పుడయినా ఈ బాల కార్మికుల గురించి మాట్లాడేదానికి నాకు అవకాశం ఇచ్చారు . ఎందుకంటే ..

మేడమ్ స్పీకర్ : మళ్లీ నాగేందర్ వస్తున్నారు కదా

శ్రీ కాగిత వెంకట రావు : నాగేందర్‌ను చూస్తుంటే మైక్‌కూడా ఆగిపోతుంది మేడమ్,

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ : స్పీకర్‌ను గౌరవించడం తెలియదు .

శ్రీ కాగిత వెంకట రావు : బాల కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారు . పెరుగుతున్న జనాభా, పేదరికం కూడా దీనికి కారణం అవుతోంది .

( డా. ఎం వి కృష్ణారావు అధ్యక్షస్థానంలో వున్నారు )

కాబట్టి ఈనాడు స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలయినా కూడా పేదలు మరింత పేదలుగానే వున్నారు, వున్న వాళ్లు పైకి పెరుగుతున్నారు . పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో ఎవరయితే బాల కార్మికులు వున్నారో, రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో చాలా కుటుంబాలు వున్నాయి . అందువలన పేదరిక నిర్మూలన కార్యక్రమం పెట్టడం జరిగింది . కానీ ఇది కేవలం పేపర్లకే పరిమితం అయి పేదవర్గాలను ఆదుకునేదానికి ఉపయోగపడని పరిస్థితి వుంది . ఆవిధంగా కాకుండా ఆ వర్గాలను ఆదుకోవాలనే నిర్దిష్టమైన కార్యక్రమం పెట్టుకొని సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదవర్గాలను ఆదుకోడానికి ఈ ప్రభుత్వం అనేకచర్యలు తీసుకుంటున్నది . జనాభా పెరుగుదల నియంత్రణ కోసం కుటుంబ నియంత్రణను క్రమబద్ధీకరించుతూ, పెరుగుతున్న బాల కార్మికులకు చదువు నేర్పించాలనే దానిని ప్రధానంగా తీసుకుని , విజ్ఞానం ఉంటే బ్రతుకుతెరువు కూడా ఉంటుందని ఆలోచించి మళ్లీ చదువుకోసం ' తెలుగు బడి ' అని చెప్పి మళ్లీ బడికి అనే ఒక కార్యక్రమం పెట్టడం జరిగింది .
మ.12.20

ఆ విధంగా ఈనాడు బాల కార్మికులు హోటళ్లలో కాని, ఇండస్ట్రీస్‌లో కాని, ప్రైవేటు యాజమాన్యాల దగ్గర కాని, కిళ్లీ బడ్డీలలో కాని జీతాలకు పనిచేస్తున్నారు. ఉన్నత కుటుంబీకుల ఇళ్లలో కూడా వారు తలదాచుకునే పరిస్థితి వారికి కలుగుతోంది. అటువంటి వారందరినీ కూడా ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా ముందుకు తీసుకురావాలనేది ఈ ప్రభుత్వ ధ్యేయం. అందుకే ఈనాడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కట్టుదిట్టమైన చర్యలను తీసుకుని, బాల కార్మికులు ఎక్కడ వున్నా సరే, వారిని తీసుకొచ్చి నిర్బంధ విద్యను కల్పించాలి, వారి ఆర్థిక వనరులను పెంపొందించాలి అని ఆలోచిస్తున్నారు. ఆ అంశాలకు ఈ రోజున పెద్దపీటను వేయడం జరిగింది.

ఇటీవలి కాలంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బాల కార్మికులు తయారు చేసిన తివాసీలను ఇంటర్నేషనల్ మార్కెట్‌కు పంపిస్తే, వాటిని బాల కార్మికులు తయారు చేసిన కారణంగా రిజక్ట్ చేయడం జరిగింది. అందుచేత ఈనాడు బాల కార్మికుల కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించి, వారికి చదువును నేర్పించి, వారి కుటుంబాలను ఆదుకోవడానికి, తద్వారా పేద వర్గాల వారిని మరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలను తీసుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇంకా ముందుకు పోవలసిన అవసరం వుంది. అందుకే ఈ రోజున బాల కార్మిక వ్యవస్థను గురించి ఇక్కడ వున్న శాసన సభ్యులు కాని, ప్రజా ప్రతినిధులు కాని, అందరూ ఆలోచించవలసిన అవసరం వుంది.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వంలోని సంక్షేమ శాఖ కాని, విద్యా శాఖ కాని, ఇంకా అనేక ఇతర శాఖలు చర్యలు తీసుకుని, వారికి న్యాయం ఏ విధంగా చేకూర్చాలి అనే విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజలు కూడా

చైతన్యవంతులై ముందుకు రావలసిన అవసరం వుంది. ఆ విధంగా చేస్తే తప్ప, ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలకు మనం కూడా మన వంతు చేయూతను ఇస్తే తప్ప మనం ముందుకు పోలేము. బాల కార్మికులు పేద, బడుగు, బలహీన వర్గాల వారిలోనే వున్నారు. వారికి తినడానికి తిండి లేక, అనేక రకాలుగా ఇబ్బంది పడి, తమ పిల్లలను కల్లు గీత కార్మికులుగా, చేనేత కార్మికులుగా, రిక్షా పుల్లర్స్‌గా, ఫాక్టరీలలో పని చేసే కార్మికులుగా తయారు చేస్తున్నారు. తమ పిల్లలు పని చేస్తేనే తప్ప, ఆ తల్లితండ్రులకు రోజు గడవని పరిస్థితి వుంది. అటువంటి వారికి ఆర్థిక పరిపుష్టిని కల్పించాలి.

అంతే కాకుండా వారు కుటుంబ నియంత్రణను ఖచ్చితంగా పాటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వారి అభివృద్ధికి విద్య ఒక ప్రధాన పాత్రను వహించే దిశలో ముందుకు పోవలసిన అవసరం వుంది. బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక స్కూళ్లను ప్రవేశపెట్టడం జరిగింది. ఆ స్కూళ్ల ద్వారా ఈ రోజున కొంతమందికి విద్యావకాశాలను కల్పిస్తున్నాము.

ఛైర్మన్ ః వెంకట్రావు గారూ, ఒక్క నిమిషం..

డా. జి.కుతూహలమ్మ (వెపంజరి) ః సార్, మాకు అవకాశం ఇవ్వలేదు

SRI KADIAM SRIHARI: I am not giving any reply. It is a small suggestion. ఈ రోజు బాల కార్మిక వ్యవస్థపైన 304 వచ్చింది. ఈ విషయం పైన రాజకీయాలకు అతీతంగా, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా తీసివేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో, వారి అనుభవాలతో కూడిన సజెషన్స్ ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో వుంది. అన్ని సజెషన్స్ యాక్సెప్ట్ చేస్తాము. We are committed for this particular subject. దయచేసి అందరూ కూడా తమ సలహాలూ, సూచనలూ ఇవ్వవలసిందిగానూ, ప్రభుత్వానికి సహకరించవలసిందిగానూ గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి ః శాసన సభ్యుల ఇళ్లలోనే బాల కార్మికులున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావు ః అధ్యక్షా, శాసన సభ్యుల ఇళ్లలోనే బాల కార్మికులున్నారని రామకృష్ణా రెడ్డిగారు అంటున్నారు, అందుకు మనమందరమూ కూడా సిగ్గు పడవలసిన అవసరం వుంది. ఎందుకంటే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేదరిక నిర్మూలన కోసం అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకున్నప్పటికీ కూడా అవి సరిగా అమలు జరగకపోవడం వల్ల ఆ స్వాతంత్ర్య ఫలితాలు పేద వారికి చేరకపోవడం వల్ల పేదవారు పేదవారుగానే వుండిపోవడం జరిగింది. ఆ విధంగా కాకుండా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం మన రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో చేపడుతున్న అనేక కార్యక్రమాలను జయప్రదం చేయడానికి కంకణం కట్టుకోవాలి. ఇందాక మంత్రిగారు చెప్పినట్లుగా మనమందరమూ మన సలహాలూ, సూచనలూ ఇవ్వాలి. బాల కార్మిక వ్యవస్థను ఏ విధంగా రూపుమాపాలి, పేదవారిని ఏ విధంగా ఆర్థికంగా పరిపుష్టం చేయాలి అనే ఆలోచనా విధానాన్ని అందరూ తీసుకోవాలి.

ఆ విధంగా ఈ రోజున బాల కార్మిక వ్యవస్థను రూపు మాపకపోతే అది మానవాళికే మాయని మచ్చ అవుతుంది. ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలో కూడా పేదరికాన్ని నిర్మూలిస్తే తప్ప, కుటుంబ నియంత్రణను అమలు చేసే తప్ప, వారికి చదువు కల్పిస్తే తప్ప మనం ముందుకు పోలేమని మనవి చేసుకుంటూ, ఈ విషయంలో తీసుకున్న నిర్ణయాలకు, ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని, ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.కుతూహలమ్మ ః అధ్యక్షా, ఈ రోజున బాల కార్మిక వ్యవస్థను ఏ విధంగా రూపు మాపాలి అనే విషయంపై చర్చ జరుగుతున్నది. బాల కార్మిక వ్యవస్థ అంటే, ఒక రకంగా వెట్టి చాకిరీ వ్యవస్థ. ప్రభుత్వ పాలనలో వున్న వారు, 50 సంవత్సరాలైంది స్వాతంత్ర్యం వచ్చి, పరిపాలించిన గత ప్రభుత్వాలదే బాధ్యత అని వారిపై నెపం నెట్టి చేతులు దులుపుకోవాలనే పద్ధతిలో కాకుండా బాలలను ఏ విధంగా సంస్కరించాలి, వారిని భావి భారత పౌరులుగా ఏ విధంగా తీర్చి దిద్దాలి అనే దృక్పథంతో, ఈ వెట్టి చాకిరీ నుంచి వారిని విముక్తులను చేసి, వారి సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే రెండు విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు ఈ చర్చ జరుగుతున్న సందర్భంలో నేను కొన్ని సలహాలూ, సూచనలూ ఇవ్వాలని అనుకుంటున్నాను.

హైదరాబాదు సిటీని 'హైటెక్ సిటీ' అని, 'సైబరాబాదు' అని చెప్పుకుంటున్నాము. రాష్ట్రం అనేక రంగాలలో ప్రథమంగా వుందని చెప్పుకుంటున్నాము. కొన్నిటిలో రెండవ స్థానంలో వుంది, కొన్నిటిలో మూడవ స్థానంలో వుందని, కొన్నిటిలో 5వ స్థానంలో వున్నదని చెప్పుకుంటున్నాము. నిన్న ఎయిడ్స్ మీద మాట్లాడుకుంటూ, దేశం మొత్తం మీద ఎయిడ్స్ విషయంలో మన ఆంధ్ర రాష్ట్రం రెండవ స్థానంలో వుందని చెప్పుకున్నాము. ఈరోజున ఆంధ్ర రాష్ట్రంలో 16.00 లక్షల మంది బాల కార్మికులున్నారు. ఈ విషయంలో మన ఆంధ్ర రాష్ట్రం ప్రథమ స్థానంలో వుంది. నిన్న రెండవ స్థానంలో వున్నదని చెప్పుకున్నందుకు ఆనందించాలో, ఈ రోజు ప్రథమ స్థానంలో వున్నందుకు అభినందించాలో తెలియని పరిస్థితి కనపడుతోంది.

ప్రభుత్వం దీనిని గుర్తించాలి. బాల కార్మికులు ఏ రకంగా తయారవుతున్నారంటే, సమాజంలో వుండే ఆర్థిక పరిస్థితులు, సామాజిక కుల వ్యవస్థ దీనికి ముఖ్య కారణంగా వున్నాయి. అదే విధంగా విద్య లేకుండా వెనుకబడి వుండడం వల్ల కూడా వారిలో చైతన్యం రాకపోవడం, కుటుంబంలో వుండే తల్లితండ్రులకు వారిని పైకి చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంవల్ల బాల కార్మికులు తయారవుతున్నారు.

మ.12.30

ఇది అందరూ అంగీకరించారు. ఈనాడు ఎక్కడ చూసినా బాల కార్మికులు ఉన్నారు. వ్యవసాయంలో, పరిశ్రమలలో, సారా తయారీ కేంద్రాలలో, బ్రాందీ షాపులలో, ప్రమాదకరమయిన మందుల సామాను, ప్రేలుడు పదార్థాల తయారీలో, కుటీర పరిశ్రమలలో, హోటళ్లలో ఈ బాల కార్మికులు ఉన్నారు. ఇందాక కొంత మంది సభ్యులు చెప్పారు. యం .ఎల్.ఏల ఇళ్లలో, మంత్రుల ఇళ్లల్లో అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఉన్న ప్రతిఒక్కరి ఇళ్లలో, అధికారంలో ఉన్న అధికారుల ఇళ్లల్లో ప్రతి ఒక్కరి ఇళ్లలో, ఐఏఎస్ అధికారుల ఇళ్లలోనూ ఈ బాల కార్మికులు ఉన్నారు. దానిని ఏ విధంగా నిర్మూలిస్తారు? మనమే ఆత్మ విమర్శ చేసుకోవాలి. మనం చెప్పుకోవడం గుర్తించడం కాకుండా, ఆచరణలో చూపి వ్యవస్థ నుండి తప్పించే విధానం ఆలోచించాలి. ఇటీవల మన గౌరవ విద్యాశాఖామంత్రి మన అసెంబ్లీ క్యాంటిన్‌లోబాలకార్మికులు ఉన్నారని గుర్తించి యాజమాన్యంతో మాట్లాడి బడికి పంపించే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని పేపర్లో చదివాము. ప్రేలుడు పదార్థాల ఫ్యాక్టరీలలో ప్రేలుడు సంభవించి అనేక మంది పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్రం మొత్తం మీద అదే విధంగా ఉంది.

హైదరాబాద్ హైటెక్ సిటి అంటారు. ఎక్కడ చూసినా గడ్డిపోచలలాగా ఈ వ్యవస్థ పెరుగుతోంది. ఈ విషయంలో ఎంత స్థాయికి దిగజారామో, అందుకుగాను సిగ్గుపడాలి, ఏ విధంగా స్వీకరించాలో ఆలోచించమనండి పేపర్లో ఇటీవలే చూసాము. పిల్లలను బడికి పంపించి రెసిడెన్షియల్ హాస్టల్‌లో చదివిస్తుంటే, 7వ తరగతి చదివే గిరిజన బాలిక ప్రసవించింది. దీనికి సభ్య సమాజం సిగ్గుపడాలి. ఇటువంటి పరిస్థితి ఉంది. బాల కార్మికులు తయారవ్వడానికి కుటుంబ ఆర్థిక వ్యవస్థే కారణం కాదు. కుటుంబ వ్యవస్థ కొంతవరకూ కారణం . కుటుంబంలో దీర్ఘరోగపీడితులు పెద్దవారు ఉన్నట్లయితే, వారు తమ పిల్లలను పనికి

పంపించడం కొన్ని కుటుంబాలలో జరుగుతోంది. ఇటువంటి సంధర్భాల్లో ఆ కుటుంబ వ్యవస్థను ఏ విధంగా బాగు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. వారి కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలి.

ఈ విషయంలొ కొన్ని సూచనలు ఇవ్వదలచాను. ఎస్‌సి,ఎస్‌టి, బలహీనవర్గాలు, ముఖ్యంగా మహిళలు కూడా ఒక విధంగా బలహీనవర్గాల వారి జాబితాలోకే వస్తారు. భర్త చనిపోతే ఆ మహిళ అనాథ అవుతుంది. అప్పుడు పిల్లలు పెద్ద దిక్కు అవుతారు. ఆర్థిక స్థోమత లేక చదివించలేని పరిస్థితి వస్తుంది. అటువంటి కుటుంబాలలో ఉన్న ఆడవారికి ఎటువంటి సహాయం చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది. కొన్ని చోట్ల ప్రమాదాలకు గురయి పిల్లలు చనిపోతున్నారు. అటువంటప్పుడు, ఆ కుటుంబం నిరాశ్రయం అవుతుంది. ఇంతకుముందు చెప్పినట్లు ప్రేలుళ్లు ప్రమాదాలు సంభవించి కుటుంబాన్ని పోషించే ఆ పిల్లలు చనిపోతే వారి కుటుంబం యావత్తూ తల్లితండ్రి, తోబుట్టువులు అంతా నిరాశ్రయులవుతారు. అటువంటి కుటుంబంలో ఇటువంటి మరణాలు సంభవిస్తే, ఏ విధంగా ఎక్స్‌గ్రేషియా ఇస్తారు, ఆర్థిక సహాయం చేస్తారుఅనేది ఆలోచించాలి. నేను సూచనలు ఇస్తున్నాను.

బాల కార్మికులు బాగుపడడానికి, మనతో సమానంగా సమాజంలో గుర్తింపు పొందడానికి ప్రభుత్వం ఏ ఆలోచన చేస్తుంది? ముఖ్యమంత్రి అనుకున్నట్లుగా విషన్ 2020లో బాల కార్మికుల నిర్మూలనకు ఎటువంటి ప్రణాళికలు, ప్రతిపాదనలు చేశారు. ఏదయినా టైమ్ బౌండ్ చెప్పాలి. ఆర్థిక కేటాయింపులు ఎంత చేశారు? ఈ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికిగాను ఏ కొలబద్దను తీసుకున్నారో చెప్పమనండి విషన్ 2020లో ఈవిషయానికి సంబంధించి పూర్తిగా నిర్మూలన చేయగలరాఅనేది మంత్రిగారిని చెప్పమనండి. బాల కార్మిక వ్యవస్థ ఎరాడికేషన్‌ను చెప్పమని కోరుతున్నాను. ఈవ్యవస్థకు సంబంధించి ముఖ్యమంత్రిగారి ఆలోచనలో ఏముందో తెలపాలి. ఈ బాలకార్మికుల వయస్సునుబట్టి వెలుగు, మళ్లీ బడికి, చదువుకుందాంరా, అక్షం సంక్రాంతి ఇలా మళ్లి ఉగాదికి మారిపోయింది. ఈ విధంగా చదువుకోడానికి ప్రభుత్వం పథకాలు పెడుతుంది. అనేక కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతోంది. కాని ఫలితాలు మాత్రం సక్రమంగా ఉన్నట్లు ఎక్కడా కనబడడం లేదు. వారంతా ఇటు చేతి వృత్తులలో ఎక్కువ నైపుణ్యం సంపాదించలేకపోతున్నారు. అటు విద్యను అభ్యసించలేకపోతున్నారు. పెద్ద పెద్ద చదువులు చదువుకోలేకపోతున్నారు. అందువల్ల ఉపాధి కోల్పోతున్నారు. సంఘవ్యతిరేక శక్తులుగా మారే అవకాశమూ ఉంది. దొంగలు, దోపిడీదార్లుగా మారుతున్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు మొదలగువారి ఇళ్లల్లో పని చేస్తున్న బాల కార్మిక వ్యవస్థను మొట్టమొదటగా అంటే ఇక్కడి నుండే అటువంటి ఆలోచన రాకుండా ఉండేటట్లు చేయాలి. ఆచరణలోకి రావాలి. దీనిని మనందరం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలోకి తీసుకురావాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇటీవల ముఖ్యమంత్రిగారు బాలలతో ముఖాముఖి జరిపారు. అందులో వారేమి అన్నారంటే, నేను మీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నాను. మీరు పెద్దయ్యేలోగా రాష్ట్రంలో పేదరికం పోయి ఉపాధి అవకాశాలు గణనీయంగా అధికమై మీకు ఉజ్వల భవిష్యత్తు కల్పించే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసమే నేను రేయింబవళ్లూ శ్రమిస్తున్నాను. మీరు కష్టించే మనస్థత్వంతో కలసికట్టుగా పని చేయడాన్ని అలవాటుప చేసుకోవాలనీ, మీకు శుభం జరగాలని భవిష్యత్తు ఆనందమయం కావాలని కోరుకుంటున్నాను అని చంద్రబాబునాయుడుగారు చెప్పింది పేపర్లో ఉంది. అది అభినందించదగ్గ విషయం . కానీ ఈ బాలల భవిష్యత్తుకుగాను ఎటువంటి ప్రణాళికలు, ఎటువంటి కేటాయింపులు, ఎటువంటి నిర్దిష్టమయిన కార్యాచరణ పథకం తీసుకున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఈ బాలలచేత పని చేయించి వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారో వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. ఎంత పెద్ద వారయినా వారిని వదలము. జైలులో పెడతాము. శిక్షిస్తాముఅని గంభీర ఉపన్యాసాలు చేయడం కాదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కొంతవరకూ ఆ స్టేజ్ మీద గంభీర ఉపన్యాసాలు చేయడం మళ్లీ స్టేజ్ దిగినాక ఆ మాటలను ఆచరణలోకి పెట్టకపోవడం జరుగుతోంది.

ముఖ్యంగా పేద పిల్లలు చదువులేక ఆర్థిక స్థోమత లేక బాల కార్మికులుగా తయారవుతున్నారు. వీరికి ఉచితంగా చదువు చెప్పించాలి. ఉపకార వేతనాలు ఇవ్వాలి. ఈ 16 లక్షల మంది కుటుంబాలను ఆదుకోవడానికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ని పెట్టి నిర్ధిష్టమయిన నిధులు దీనికి కేటాయించి ఎప్పటిలోగా ఆచరణలోపెడతారనేది తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. బాల కార్మికులున్న కుటుంబంలో విడో ఉన్నట్లయితే వారికి పెన్షన్ ఎక్కువ చేసినట్లయితే, వారు తమ పిల్లలను చదివించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.40

నేటి బాలలే రేపటి పౌరులని చెప్పుకుంటున్నాము. ముఖ్యమంత్రి గారు కోరుతున్నట్లు స్వర్ణాంధ్రప్రదేశ్ రావాలి అంటే ఈ బాలల భవిష్యత్తు కొరకు బాలల దినోత్సవాలు చేసుకుంటున్నాము. దాని ప్రక్కనసే బాల కార్మికుల నిర్మూలనా దినోత్సవాలను జరుపుకుంటునాము. మరి స్వర్ణాంధ్రప్రదేశ్ వచ్చి ఈ బాలలకు బంగారు భవిష్యత్తు ఉండాలి అంటే దానికి మా పార్టీ తరపున మీకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తాము. అందుకు గాను ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా, దానికి మేము సహకరిస్తాము. అలాగే బాల కార్మికులను నిర్మూలన చేయాలని మీరు తీసుకున్న ప్రతి చర్యలోను మేము సహకరిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇంతకు ముందు ఈ హౌసులో చర్చించినపుడు సెన్సిటివ్ ఇష్యూలను - అంటే రాష్ట్రానికి, దేశానికి నష్టపరిచేవిగా వుంటే ఆ ఇష్యూలను చర్చించకూడదని మనం అనుకున్నాము. కాని వాస్తవంగా బాల కార్మికుల నిర్మూలన అనే సబ్జెక్టును గురించి పబ్లిక్‌గా చర్చించడం అన్నది, నష్టపరచేది, సెన్సిటివ్ అయినది అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, బాల కార్మికులు మా వద్ద లేరు, కాబట్టి మా వస్తువులను మీరు బ్యాన్ చేయవద్దని విదేశాల వారికి చెప్పి, మనం దగ్గర ఉండి వారితో ప్రొడ్యూస్ చేయిస్తున్నాము. డైరెక్టుగా అమ్ముదామంటే అక్కడ వారు కొనడం లేదు. మనం ప్రొడ్యూస్ చేసిన గార్మెంట్స్ ఏవైతే ఉన్నాయో అవి విదేశాలలో అమ్ముదామంటే మీ వద్ద బాల కార్మికులు ఉన్నారు కాబట్టి, మా దేశంలో అమ్మడానికి వీలు లేదంటున్నారు. మనం ఇపుడు బాల కార్మికులు ఉన్నారు, వారిని ఏ రకంగా చేయాలని ఆలోచిస్తున్నాము. దీనిని ఇంటర్నల్‌గా మాట్లాడితే బాగుంటుంది. అందరికీ సంబంధించిన సమస్య ఇది. దీనిని సాల్వ్ చేయాల్సిన నైతిక బాధ్యత అందరి మీద, సమాజం మీద ఉంది. కేవలం రాజకీయ పార్టీలు, ఈ హౌసులోనూ కాదు. ఈ సమాజంలో ఉండే ఎలైట్ పీపుల్ ఎవరైతే ఉన్నారో వారంతా కూడా నైతిక బాధ్యత వహించి, వాళ్లకు వాళ్లే బాల కార్మికులను పెట్టుకోకుండా ఉండాలని, ఇతరుల వద్ద ఉండే బాల కార్మికులను గుర్తించి, వాళ్లను దూరం చేసే పద్ధతిని కనుగొని అవసరమైతే ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారో వారికి సంబంధించిన అధికారులకు తెలియజేసి, వారిని తొలగించవలసిన అవసరం ఉందని, వారిని సభ్య సమాజంలోకి తీసుకువెళ్లాలి. గిల్లితే పాలు కారే చిన్న పిల్లలను ఈ సమాజంలో చదువుకుని, ఆడుకునే విధంగా చూసి, వారిని తీర్చిదిద్ద వలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లెక్కలు చూసినట్లయితే మన రాష్ట్రంలో 17 లక్షల బాల కార్మికులు వున్నారు. ఇది లెక్కలోకి వచ్చిన వారివి. లెక్కలోకి దొరకని వారు యింకా చాలా మంది వున్నారు. ఈ విషయాలను మనం పేపర్లలో చూశాము. పిల్లలను అమ్ముకుంటున్నారు. పిల్లలను అమ్ముకునే పరిస్థితి ఎందుకు వచ్చింది. అసలు ఈ బాల కార్మికులు అనే వారు పేదరికంలో వున్న వారు. తినడానికి తిండి, వుండటానికి ఇల్లు, కట్టుకోవడానికి గుడ్డా లేని వారు మాత్రమే ఈ బాల కార్మికులుగా మారుతున్నారు. ఆ విధంగా వారి తల్లితండ్రులు వారిని బాల కార్మికులుగా పంపించడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే కనీసం నేను తిండి పెట్టలేను, నాకు లేకపోయినా, నా పిల్లలు ఎక్కడో ఒక చోట యింత తిండి తినాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు బాల కార్మికులను వారి పేద తల్లితండ్రులు పనులకు పంపిస్తున్నారు. ఈ రోజు పెద్ద పెద్ద వారి ఇళ్లలోను, ఆఫీసరుల ఇళ్లలోనూ, ఐఎఎస్, ఐపిఎస్ , ఎమ్ఎల్ఏల , రాజకీయ నాయకుల ఇళ్లలోనూ అనేక మంది పేద వారు పని చేస్తూ, అందుబాటులో దొరికే వారుగా వున్నారు. నిజానికి వీరు ఎవరినీ ఎదిరించలేని వారు. తిట్టినా, కొట్టినా పడి వుండే వారు.

వారి చేతగాని తనాన్ని, ఎదిరించలేని తత్త్వాన్ని అవతలి వారు ఎన్ క్యాష్ చేసుకుంటున్నారు. ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారు. పిల్లలయితే ఈ రోజు చౌకగా వస్తారన్న పద్ధతిలో వున్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వారు బాలకార్మికుల కోసం చట్టం తేవడ ం జరిగింది. రాజ్యాంగంలోనే బాల కార్మికులను నిషేధించాలని వుంది. ముఖ్యంగా ఎక్కడయితే ప్రమాద భరితమైన పరిశ్రమలు 52 వున్నాయో, వాటిలో బాల కార్మికులు పనిచేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కొన్ని పరిశ్రమలలో పనిచేస్తున్న వారిని తొలిగిస్తే, వారికి ఆల్టర్నేట్ ప్రొవిజన్స్ కల్పించాలని చట్టం చేయబడి వుంది. దానిని అమలు చేయవలసిన అధికారులు, రాజకీయ నాయకులే నేడు ఈ బాల కార్మికులను వినియోగిస్తున్నారు. ఆ విధంగా వారిని ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు రాజ్యాంగం లోని 45 వ ఆర్టికల్ ప్రకారం 10 ఏళ్ల లోపు బాలలను అందరినీ ఖచ్చితంగా పాఠశాలలకు పంపాలి. పరిశ్రమలకు పంపకూడదని స్పష్టంగా వుంది. అదేవిధంగా ఆర్టికల్ 39-సి, 39-ఎఫ్, 41, 45, 47 యివన్నీ కూడా బాల కార్మికుల యొక్క విముక్తికి , వారిని బడికి పంపడం ఎలా అని , ఎలా ఎడ్యుకేట్ చేయాలనే విషయాలపై రాయబడి వున్నాయనీ, వాటిని అక్షరాలా పాటించాల్సిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు ఆర్టికల్స్లో వున్న లొసుగుల ఆధారంగా చాలా మంది దానిని అడ్వాంటేజ్గా తీసుకుంటున్నారు.

ఈ రోజు మనం చూసినట్లయితే బార్ అండ్ రెస్టారెంట్స్లో చిన్న పిల్లలు పని చేస్తున్నారు. ప్లేట్స్ కడగడానికి, టేబుల్స్ తుడవడానికి వారిని ఉపయోగిస్తున్నారు. హొటల్స్లోనూ ఉపయోగించుకుంటున్నారు. అలాగే హోటల్స్లో లిఫ్ట్ బాయిస్గా 80 శాతం మంది బాల కార్మికులే కనిపిస్తున్నారు. నిర్మాణ రంగంలోనూ బాల కార్మికులే వున్నారు. బీడీ కార్మికులు కూడా 80 శాతం వీరే వుంటారు. హొటల్స్లోనూ అక్కడా వారిని ఎందుకు పెట్టుకుంటున్నారంటే, వారికి సరైన ప్లేస్ యివ్వనక్కరలేదు. తిండి కూడా ఎక్కువ అక్కరలేదు. పెద్దలయినట్లయితే ఎక్కువ తిండి తింటారు. ఎక్కువ జీతం యివ్వవలసి వుంటుంది.

ఇప్పుడు బాల కార్మికులను ఎక్కడ వినియోగిస్తున్నారో అక్కడ దానిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుందని నేను మనవి చేస్తున్నాను. బాల కార్మికులను ఎందుకు వుంచుకుంటున్నారంటే వారిని కొట్టినా పడతారు, తిండి పెట్టక పోయినా ఏమీ అనరు. ఇంకో అరాచకమైన విషయం ఏమంటే ఇళ్లలో పనిచేసే వారిని అనేక సందర్భాలలో కొట్టినా, తిట్టినా వారు పడతారని , వారు ఎదిరించలేరని. తెలిసిన పరిస్థితులలో యజమానులు వారిని రూములలో పెట్టి , బయట గదికి తాళం పెట్టి తాము బయటకు వెళ్లడం కూడా జరుగుతూ వుంటుంది. ఈ విషయాలను మనం అనేక సార్లు న్యూస్ పేపర్లలో చూశాము. కొన్ని సందర్భాలలో ఆ పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్న విషయాలు కూడా మనం పేపర్లలో చూశాము.

ఫ్యాక్టరీలలో ఖచ్చితంగా బాల కార్మికులు పనిచేస్తున్నారని మనకు తెలుసు. ఆ విధంగా ఫిర్యాదులు వచ్చినప్పుడు చాలా సార్లు అధికారులు అక్కడికి వెళ్లినప్పటికీ , వారితో కుమ్మక్కైన పరిస్థితులూ కొన్ని వున్నాయి. అలాగే కొన్ని సందర్భాలలో అధికారులు అక్కడికి వెళ్లడం జరిగినప్పుడు, అధికారులు ఫ్యాక్టరీకి వస్తున్నారని తెలియగానే, వారు గేటు బయట వుండగానే , ఈ పిల్లలను రూములలో ఉంచి బయటకు రానీయకుండా చేయడమూ, ఆ రూములకు కూడా తాళాలు వేసి వాటిని స్టోర్ రూమ్స్గా ప్రకటించిన సందర్భాలు కూడా వున్నాయి. చెకింగ్కు వెళ్లిన అధికారులు అక్కడ 12 గంటలు, 24 గంటలు వున్నప్పటికీ ఆ బాల కార్మికులను బయటకు రానీయకుండా తాళం వేసిన సందర్భాలు అనేకం వున్నాయి. పర్టిక్యులర్గా స్పిన్నింగ్ మిల్స్లో చూసినట్లయితే బాల కార్మికులను చాలా బాగా ఉపయోగించు కుంటున్నారు. వారివి చిన్న చేతులనీ, చిన్న వేళ్లనీ , వారు బాగా పని చేస్తారనీ, దారం బాగా పట్టు కుంటారని చెపుతూ, దుర్మార్గమైన ఆలోచన వారు చేస్తున్నారు. ఈనాడు అలాంటి పరిస్థితులు అక్కడ వున్నాయి.

మ.12.50

కాబట్టి నీటిని అరికట్టవలసిన అవసరం ఉందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. శ్రీ వాజ్‌పాయి ప్రభుత్వం వచ్చిన తరువాత 85 జిల్లాలో 2418 సెంటర్సు లో వృత్తి విద్యాసంస్థలను నెలకొల్పి ఈ బాల కార్మిక వ్యవస్థను మార్చడానికి మొదటిసారిగా ఈ ప్రోగ్రామ్ తీసుకున్నారు. వాళ్లను ఎడ్యుకేట్ చేయాలి, వాళ్ల కాళ్ల మీద వాళ్లు బ్రతికేటటువంటి పరిస్థితి తీసుకురావాలని చెప్పి లక్షా 50 వేల మందికి ప్రతి సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చే అటువంటి పద్ధతిలో తీసుకొచ్చారని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. బాల కార్మికులకు ప్రముఖంగా కావలసింది ఆరోగ్యం, విద్యా, విశ్రాంతి కాని ఇవి దొరకక అనేక సందర్భాలలో గ్రామాల నుంచి పరిగెత్తుకొచ్చినటువంటి పిల్లలు ఉన్నారు. మనయొక్క అసెంబ్లీకి 100 గజాల దూరంలో పబ్లిక్‌గార్డెన్ అవతలి గేటు దగ్గరకు వెళ్లినట్లయితే అక్కడ కాలు పెడితే చాలు 100 మంది వరకు చుట్టూ మూగుతారు. ఎందుకు మూగినారో మనకు అర్థం కాదు. ఎందుకు మూగినారు అంటే అయ్యా ఏమైనా చెప్పండి, ఏమి చెప్పమంటావు అంటే మీరు ఏమి చెబితే అది చేస్తాము అంటారు. ఈ రోజు ఇళ్ల నుంచి వచ్చినటువంటి వాళ్ల అడ్డ అది. మామూలుగా మనం పని చేయించుకోడానికి కార్పెంటర్ కావాలన్నా, సున్నం వేసే వాళ్లు కావాలన్నా వాళ్లు ఉండేటటువంటి కొన్ని ప్లేసెస్ ఉన్నాయి. అదే రకంగా వీళ్లు ఉండేటటువంటి ప్లేస్ మనకు 100 గజాల దూరంలో ఉన్నది . దానిని మాత్రం మనం ఏమి చేయడం లేదు. అటువంటి వాళ్లను ఐడింటిఫై చేసి వాళ్లకి సరైనటువంటి సెంటర్స్‌ను క్రియేట్ చేసినట్లయితే ఈ యొక్క వ్యవస్థని అరికట్టగల్గుతామని ఈ సందర్భంగా మీ ద్వారా మనవిచేస్తున్నాను. బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలంటే ఈ సమాజంలో ఉండేటటువంటి ఎన్‌జిఒ ఆర్గనైజేషన్సు, సామాజిక సంస్థలు ముందుకు రావాలి. కేవలం ప్రభుత్వం ఒక్కటే కాదు, అందరం కూడా నైతిక బాధ్యత తీసుకోవాలి. మనందరికి తెలుసు చిన్నప్పటి రోజులు మనకు మంచిగా అని పిస్తాయి, చిన్నప్పటి ఫ్రండ్సు మనకు కలసినప్పుడు ఆయొక్క ప్రేమ అనురాగం వేరే ఉంటుంది. చిన్నప్పుడు మనం ఏరకంగా ఎంజాయి చేశామో వాళ్లను కూడా అదే రకమ్మైన పరిస్థితిని తీసుకురావలని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తు న్నాను. కేవలం చర్చ మాత్రమే కాదు మంత్రిగారు ఆల్ పార్టీస్‌ను పిలవండి ఈ వ్యవస్థను అరికట్టడానికి ఏమి చేయాలని అలోచించండి. రాజకీయలతో దీనిని ముడిపెట్టకుండా అందరం కూడా యునానిమస్‌గా ఈ యొక్క బాల కార్మిక వ్యవస్థని అరికట్టడం కోసం సరైనటువంటి చర్యలు తీసుకోవాలని అటువంటి చట్టాలను సక్రమంగా అమలు చేసే విధంగా చూడాలని చెప్పి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, 2005 సంవత్సరం నాటికి బాల కార్మిక వ్యవస్థను ఖచ్చితంగా లేకుండా చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మాటలు చెప్పారు. అనేక విషయాలను మనం పరిశీ లించాల్సిన అవసరం ఉంది. అన్నం తిన్నది అరగకనో, బలిసో కాదు కదా బాల కార్మికుడు అయ్యేది. అనేక రకాలైన కారణాలు ఉన్నాయి , వాటిని విశ్లేషించి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతలలో ఎక్కువ మంది బాల కార్మికులు ఉంటున్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని చోట్ల బాల కార్మికులు ఉంటున్నారు దీనిని పరిశీలించాల్సిన అవసరం ఉంది. అసలు సాంఘిక వ్యవస్థ ధనికుల గుప్పిట్లో ఉండడంవల్ల ఇది అడ్డుగోడలుగా తయారు అయి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అన్నీ రకాల ఆటంకాలను ఏర్పరుస్తున్నది. దీనికి తగిన విధంగా మనం పరిశీలించవసిన అవసరం వున్నది. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించిన వర్గాలలో ఎక్కువ మంది బాల కార్మికులుగా మారిపోతున్నారు. దీనికి కారణం ప్రత్యేకించి వాళ్లలో ఉన్నటువంటి దారిద్ర్యం వాళ్లు తినడానికి తిండి లేకపోవడంవల్ల అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబందించి అక్కడ పాలేరు వ్యవస్థ బాగా పటిష్టంగా ఉన్నది. ఇది అన్నీ రకాలుగా నిర్మూలించాలన్నా నిర్మూలించబడడం లేదు. దీనికి రాజకీయ ఒత్తుడులు ఉన్నాయి అని ఒక స్వచ్ఛంధ సంస్థ విశ్లేషించి చెప్పినటువంటి మాట. ఇది వాస్తవం కూడా. ఇది పరిశీలించాల్సిన అవసరం ఉన్నది. గిరిజన అభివృద్ధి సంస్థ, డిఆర్‌డిఎలలో ఇతరత్రా ఫైనాన్సింగ్ చేస్తున్నాము. బిలో పావర్టీ లైన్ నుంచి ఎబౌవ్ పావర్టీలైన్‌కు రావాలని చెప్పి ఈ యొక్క ఫైనాన్సింగ్ ఉద్దేశ్యం . అయినా సరే ఈ కుటుంబాలకు ఫైనాన్సింగ్ చేసిన తరువాత బిలో పావర్టీ

లైన్ నుంచే బాల కార్మికులు వస్తున్నారు. దీనికి ప్రత్యేకించి కారణాలు ఏమి అయి ఉంటాయి? అసలు ఇచ్చిన డబ్బు ముట్టలేదా? అది ఇప్పించిన వాళ్లకి ఇచ్చిన వాళ్లకే తెలియాలి అందుకని ఇది ఎందుకు జరుగుతుందో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. కొంతమంది స్వచ్ఛంద సేవా సంఘాల వాళ్లు ప్రశ్నించనప్పుడు తెలిసినటువంటిది. అసలు నీవు ఎందుకు ఈ పని చేస్తున్నావు అంటే నేను పని చేయకపోతే నా కుటుంబంయొక్క ఆదాయం తగ్గుతుంది. నా ఆదాయం తగ్గడంవల్ల నాకు ఏరకమైన సౌకర్యాలు లేకుండా పోతున్నాయి అని చెబుతున్నాడు . ఒక బాల కార్మికుడు ' మానాన్న జబ్బుతో బాధపడుతున్నాడు మందులు కావాలి, ఈ కుటుంబ భారం అంతా నా మీదే పడింది అంటున్నాడు' ఇవి అన్నీ కూడా సామాజికంగా ఉన్నటువంటి కారణాలు ముడిపడి ఉన్నాయి. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే అసలు రోగం ఒకరి దగ్గర ఉంటే ఔషధం మరొకటి ఇచ్చినట్లు దీనికి కారణం పేదరికం . ఈ పేదరికాన్ని నిర్మూలించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది . నూటికి 70 మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. అందుకని ఎక్కువ భూములకు సాగు నీరు ఇవ్వడానికి వనరులు ఉన్నాయి . దానికోసం అటువైపు డ్రైవ్ చేస్తే ఖచ్చితంగా దీనికి శాశ్వతమైన పరిష్కారం వస్తుంది ఆలోచించ వలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం ఒక విషయం గమనించాలి మినిమమ్ వేజెస్ అమలు చేస్తున్నారు. ప్రభుత్వమే 66 రూపాయలని ఒక వైపు చెబుతున్నది . అసలు ప్రభుత్వం ఇచ్చే దగ్గర కూడా అందులో సగం కూడా ఇచ్చే పరిస్థితి లేదు. దాని కోసం ఆర్థిక ఇబ్బందులతో బా ల కార్మికులు చేత పనిచేయించుకోడానికి వీలు లేదు అందుకని ఈ విషయాలు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఇంతకు ముందు అమెరికా ప్రెసిడెంట్ క్లింటన్ ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చినప్పుడు బిక్షగాళ్లు కనబడితే తీసుకుపోయి ఎక్కడో ఒక దగ్గర వదిలిపెట్టారు ఎందుకంటే స్వర్ణాంధ్రప్రదేశ్ అనిపించుకోవాలని ,ఈ రోజు రైల్వే స్టేషన్సు , కొన్ని కూడళ్లు చూసిన బాల కార్మికులు ఉన్నారు. తప్పిపోయి వచ్చే బాల కార్మికులు కొద్ది మంది మాత్రమే. ఎక్కువ మంది పని లేక పని దొరుకుతుంది ఏమో అని చూస్తున్నారు. వీళ్ల అందరునూ సక్రమైన దారిలో పెట్టి వాళ్ల మానసిక స్థితి ఎదగడం కోసం వాళ్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చడం కోసం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అందరిని రమ్మంటున్నారు చాలా మంచిది ఏదైనా కాని ప్రభుత్వం చేస్తున్నటువంటి పరిస్థితిలు చూసినప్పుడు మినిమమ్ వేజస్ ఎందుకు అప్లయి చేయడం లేదు మీరు ఇస్తునటువంటి కొద్దోగొప్పో ప్రభుత్వ జీతగాళ్లకు కూడా 3,4 నెలలు దాకా జీతాలు ఇవ్వకపోతే వాడు పూస, పోగు అమ్ముకొని తినే బ్రతికే పరిస్థితి ఉంది కదా? అందుకని ఆర్థిక ఇబ్బందులు ప్రధానమైన కారణాలు వదిలివేసి బాల కార్మిక వ్యవసను నిర్మూలించడం లేకపోతే బాల కార్మికులను నిర్మూలించాలంటే అది సాధ్యపడేది కాదు. అందుకని ఈ వైపు నుంచి ఆలోచించుకోండి , కొద్దిమంది చర్చిండంవల్ల ప్రయోజనం జరుగుతుందని కాదు. ప్రభుత్వం పేదరికం నిర్మూలించడం కోసం ఉత్పత్తి పెరగడం కోసం, ఉపాధి దొరకడం కోసం ఖర్చు పెడితే మాత్రం ఈ వ్యవస్థ నిర్మూలించబడుతుంది . ఇట్ఈజ్ ఇంటర్ రిలెటెడ్. తండ్రికి దరిద్రం ఉంటే వాడి పిల్లలను జీతానికి పెట్టక ఏమి చేస్తాడు అండీ? అందుకోసం అసలు విషయాన్ని మర్చిపోయి గంబీరమైనటువంటి ఉపన్యాసాలతో మారదు. అందుకని ప్రభుత్వం చిత్తశుద్దితో పేదరికం నిర్మూలనకు తోడ్పడితే మాత్రం ఈ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం అవుతుంది తప్ప మరొకటి కాదు. ఇందు కోసం ప్రభుత్వం చిత్తశుద్దితో వ్యవహరిస్తుందని అనుకుంటున్నాము కాని అందుకు వ్యవహరించకపోవడమే దరిద్రం పెరుగుతుంది,ఎంప్లాయిమెంటు పెరిగిపోతుంది. గత సంవత్సరం 30 లక్షల మంది నిరుద్యోగులుగా నమోదు అయిన వాళ్లు వుంటే ఈ సంవత్సరం 31 లక్షల 50 వేల మంది ఉన్నారు. అందుకని పోయినసారి కంటే బిపిఎల్ సర్వే ప్రకారం కొన్ని లక్షల కుటుంబాలు బిలో పావర్టీ లైన్‌లోకి వెళ్లిపోయారు.

మ.1.00

ఇదెట్లా ఉందంటే ''నూరగా నూరగా రోకలి క్రింద రోలు అరిగిపోయినట్లు''గా ఉంది. దారిద్ర్యం ఈరకంగా తాండవిస్తోంది. దారిద్ర్యంతో బాలకార్మిక వ్యవస్థ ముడిపడి ఉంది. ఇవి రెండూ ఇంటర్ రిలేటెడ్. ఆవిధంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: బాల కార్మిక వ్యవస్థపై ఈరోజు బిజినెస్‌లో ఉన్న 304లో గౌరవసభ్యులు కాగిత వెంకట్రావుగారు, కుతూహలమ్మగారు, ఇంద్రసేనారెడ్డిగారు, నరసింహయ్యగారు మాట్లాడటం జరిగింది. దేశవ్యాప్తంగా ఇప్పటికీ బాలకార్మిక వ్యవస్థ ప్రబలంగా ఉన్నది. అందులోనూ ఆంధ్రప్రదేశ్‌లో ఈ బాలకార్మిక వ్యవస్థ మరీ ఎక్కువగా ఉందనే విషయం ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. "child" అనే పదానికి డెఫినిషన్ సుప్రీంకోర్ట్ ఒక జడ్జిమెంట్‌లో చెప్పటం జరిగింది. మన రాజ్యాంగంలో కూడా "child" అనే పదానికి డెఫినిషన్ ఇవ్వటం జరిగింది. 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరినీ 'ఛిజిజీజాఢీ'గా డిఫైన్ చేయటం జరిగింది. 5 నుండి 14 సంవత్సరాల వయసు మధ్య ఉన్న బాలబాలికలు ఎవరైతే కార్మికులుగా పనిచేస్తున్నారో వారందరినీ బాలకార్మికులు గుర్తించాలని పేర్కొనటం జరిగింది. 1991 సెన్సెస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 16 లక్షలమంది బాలకార్మికులు ఉన్నారని అంచనా వేశారు. ఈ సంఖ్య భారతదేశంలోనే అతి పెద్ద సంఖ్య అని తెలియచేస్తున్నాను. ఈనాడు బాలకార్మిక వ్యవస్థ మన దేశంలో, మన రాష్ట్రంలో ఉండటానికి ప్రధానమైన కారణాలు గౌరవసభ్యులు చెప్పారు, రాజకీయ వ్యవస్థ కావచ్చు, సామాజిక వ్యవస్థ కావచ్చు, పేదరికం కూడా కావచ్చును. ఈ మూడు ప్రధాన కారణాలవల్ల బాలకార్మిక వ్యవస్థ ఇప్పటికి కూడా ఉందని చెప్పటంలో నాకెలాంటి సందేహం లేదు. ప్రజాప్రతినిథుల ఇళ్లల్లో, అధికారుల ఇళ్లల్లో, ఇంకా కొంతమంది పెద్ద మనుష్యుల ఇళ్లల్లో , వేదికలెక్కి ఉపన్యాసాలు చెప్పేవారి ఇళ్లల్లో బాలకార్మికులు ఉన్నారని తెలియచేస్తున్నాను. ఇది ఒక సామాజికపరమైన సమస్య. అందరూ రాజకీయాలకు అతీతంగా సహృదయంతో ఆలోచించవలసిన సమస్య ఇది. పిల్లలకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయి, మన రాజ్యాంగంలో వారికి కొన్ని హక్కులు ఇచ్చారు. కాని ఈ హక్కులను రక్షించే విషయంలో సరైన చర్యలు తీసుకోవటంలేదు. వారి హక్కులను కాలరాసే హక్కు చివరకు తల్లిదండ్రులకు కూడా లేదనే విషయాన్ని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. పిల్లల ఈ హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపైన, సమాజంపైన, తల్లితండ్రులపైన ఉన్నది. ఈనాడు నెలకొని ఉన్న ఈ పరిస్థితి ఎవరో కారణం, ఎవరో బాధ్యులని నేను చెప్పదలచుకోలేదు, అందరం బాధ్యులమే. అందరూ ఈనాటి ఈ పరిస్థితులకు సిగ్గుతో తలదించుకోవాలి. ఎవరినో ఒకరిని నిందించి తప్పు వారిపై తోసివేయటానికి నేను ప్రయత్నించటంలేదు. అయితే ఈ పరిస్థితి అధిగమించవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. పిల్లలయొక్క బాల్యాన్ని కాపాడాలి, వారి హక్కులను కాపాడే బాధ్యత మనపైన ఉన్నది. మన రాష్ట్రంలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఈ సమస్యను ఏరకంగా అధిగమించాలని అందరూ ఆలోచించాలి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికలందరూ బడికి వెళ్లేవిధంగా universalisation of elementary education A¯óþ strategy paper పెట్టుకున్నాము. 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికలందరూ ఉండవలసిన స్థలం పాఠశాల, the right place for every chiled is school. పుట్టిన ప్రతి బిడ్డ ఉండవలసిన స్థలం పాఠశాల అనే ఒక కాన్‌సెప్ట్ వ్యాప్తిచేయగలిగితే, అందరూ ఆ కాన్‌సెప్ట్‌కు అనుగుణంగా వ్యవహరించగలిగితే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించటానికి వీలవుతుంది. 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికలందరూ పాఠశాలలకు వెళ్లేందుకు అనువైన ఒక వాతావరణాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నది.

ఇప్పటివరకు ప్రభుత్వపరంగా అనేక కార్యక్రమాలు తీసుకున్నాము. ప్రభుత్వపరంగా తీసుకున్న ఈ కార్యక్రమాలు బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించటానికి సరిపోవటంలేదనేది వాస్తవం. అందుకనే ఈమధ్యన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకున్నారు. బాలకార్మిక వ్యవస్థ సబ్జెక్ట్ స్కూల్ ఎడ్యుకేషన్‌తో ఉంటే బాగుంటుందనే నిర్ణయం చేయటం జరిగింది. పిల్లలు ఉండవలసినది పాఠశాలలో అనే ఆలోచనతో ఈ సబ్జెక్టును స్కూల్ ఎడ్యుకేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయటం జరిగింది. 15 రోజుల క్రితమే ఈ సబ్జెక్ట్ మాకు ట్రాన్స్‌ఫర్ అయినది. దీనిపై గౌరవసభ్యులందరి సలహాలు తీసుకుని ఒక అప్రోచ్ పేపర్ తయారుచేయాలని అనుకుంటున్నాము. అన్ని రాజకీయ పార్టీలతో ఒక సమావేశం ఏర్పాటుచేయమని ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు, తప్పనిసరిగా ఏర్పాటుచేస్తాము, వారి సలహాలు తీసుకుంటాము. ఫ్లోర్ లీడర్స్ అందరితో సమావేశం ఏర్పాటుచేయాలని అనుకుంటున్నాము, వారందరి సలహాలు తీసుకుంటాము. ఎవరైతే స్టేట్ లెవెల్లో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో అటువంటి సంస్థలు, వ్యక్తులు, గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ మొదలైన వారందరితో స్టేట్ లెవెల్లో ఒక వర్క్‌షాప్ ఏర్పాటుచేసి,

వారందరినీ ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేసి, వారి యొక్క సలహాలు మరియు సూచనలు తీసుకుని ఒక అప్రోచ్ పేపర్ తయారుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దాని ఆధారంగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి 2001 నాటికి ఈ రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈవిధంగా చేయాలంటే **universalisation of elementary education** చాలా ముఖ్యమైనది. అందుకొరకు వేరియస్ కాంపొనెంట్స్ ఐడెంటిఫై చేశాము. 100% ఎన్‌రోల్‌మెంట్ సాధించాలని, 100% రిటెన్షన్ సాధించాలని, పాఠశాలలకు యాక్సెసబిలిటి పెంచాలని, బ్రిడ్జ్ స్కూల్స్ మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేయాలని, ప్రత్యేకంగా గ్రామాల్లో ఉండే బాలబాలికలపై దృష్టి కేంద్రీకరించి ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

సమస్య అతి దయనీయంగా, దారుణంగా ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టటమేకాకుండా, నిధులను పెంచటమేకాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆలోచిస్తోంది. అందుకు అన్ని రాజకీయపార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరుతున్నాను. ఇక్కడ చాలామంది శాసనసభ్యులం ఉన్నాము. గతంలో లోక్‌సభలో, రాజ్యసభలో కూడా సభ్యులుగా పనిచేసినవారు ఉన్నారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ ఉన్నారు. ప్రధానంగా ఈరోజు అందరకు నేను చేసే విజ్ఞప్తి ఏమంటే ఇప్పటివరకు మీమీ ఇళ్లలో పనిచేసే బాలకార్మికులను పట్టించుకోకపోయి ఉండవచ్చు, కాని ఇప్పుడైనా ఆ బాలకార్మికులకు మీరు సహకరించి వారిని పాఠశాలల్లో చేర్పించే విషయంలో, వారిని విద్యావంతులుగా చేసే విషయంలో దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను. అటువంటి పిల్లలందరూ బాలకార్మికులుగా కొనసాగే పరిస్థితులను ప్రోత్సహించవద్దని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరి సలహాలు తీసుకుంటాము. మాకు చిత్తశుద్ధి, దృఢ నిశ్చయం, దృఢ సంకల్పం ఉంది. 2005 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపటానికి చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో యాక్షన్ ప్లాన్ తయారుచేస్తామని గౌరవసభ్యులకు తమరిద్వారా తెలియచేస్తున్నాను.
మ.1-10

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా, మంత్రి గారుచాలా విషయాలు చాల చక్కగా చెప్పారు. నేను ఈ సందర్భంగా మంత్రి గారిని అడగేదేమంటే బాల కార్మికులుగా పనిచేయించుకుంటున్న వారిపై ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు, ఆ విధంగా వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న వారిని ఎంత మందిని గుర్తించారు, చదువు మధ్యలో ఆపేసిన బాల బాలికలుమళ్లీ చదువుకోడానికి వీలుగా బ్రిడ్జిస్కూళ్లుఎన్నింటిని ప్రారంభించారు, ఈ సంవత్సరంలో ఇంకా ఎన్ని స్కూళ్లను ఏర్పాటు చేయబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ బాల కార్మికులను రాజకీయ పార్టీల వాళ్లే కాకుండా ఐయ్యేయస్, ఐపీయస్ లాంటి ఉన్నతోద్యోగుల ఇళ్లల్లో కూడా ఉపయోగించుకుంటున్న విషయాన్ని మంత్రివర్యులు అంగీకరించారు కాబట్టి బాల కార్మిక వ్యవస్థను ఉపయోగించుకుంటున్న వారు ఎంతటి పెద్ద వాళ్లైనా వారి మీద తప్పకుండా చర్య తీసుకునే విధంగా చట్టాన్ని అమలు చేసినప్పుడే దీనికి విలువ వుంటుంది కాబట్టి దీనిని పకడ్బందీగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంతకుముందు గౌ.సభ్యులు శ్రీ నరసింహయ్య గారు చెప్పిన విధంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల తల్లిదండ్రులు చిన్న పిల్లల బాల్యాన్ని, వారి హక్కులను కాలరాస్తున్నారు. కాబట్టి బాలల హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత అందరి మీదా ఉందని మనవి చేస్తున్నాను. తల్లిదండ్రులు తమ ఆర్థిక ఇబ్బందుల కోసం చిన్న పిల్లల బాల్యాన్ని, హక్కులను హరించని విధంగా ప్రభుత్వం వారికి ఏమైనా స్కీమును ప్రవేశపెట్టి సహాయం చేసే అవకాశమున్నదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు: అధ్యక్షా, ఈ బాల కార్మికుల సంక్షేమం ఇంతకు మునుపు లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉండేది ఇప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి వచ్చింది. గతంలో ఈ బాల కార్మికులు ఫ్యాక్టరీలలోనూ, హోటళ్లలోనూ పనిచేసే సందర్భాలలో లేబర్ డిపార్ట్‌మెంట్ వారు తనిఖీలు చేసి కేసులు పెట్టేవారు. కాని ఇప్పుడు అటువంటి తనిఖీలు ఎవరు

చేస్తారు, ఎవరు కేసులు పెడతారు?పెద్ద  పెద్ద ఉద్యోగస్తుల ఇళ్లల్లోనూ, వ్యాపారస్తుల ఇళ్లల్లోనూ బాల కార్మికులు పని చేస్తున్నారనేది వాస్తవం. మరి ఆయా ఇళ్లల్లో  పనిచేసే బాల కార్మికుల గురించి తనిఖీలు  చేసి, కేసులు పెట్టే అవకాశం  చట్టంలో కల్పించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్  (ఇందుర్తి): అధ్యక్షా, మంత్రి గారు చాలా చక్కగా వివరించారు.వారు చాలా సమర్థులు. వారి కెపాసిటీ , సమర్థత మీద ఏమాత్రం డౌట్ లేదు. వారికి ఆ అకడమిక్ బ్యాక్‌గ్రౌండ్ ఉంది.  కాని వారి సమాధానంలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి లోపించిందని చెప్పకతప్పదు.బాల కార్మిక వ్యవస్థ అనేది  ఆర్థిక, సామాజిక పరిస్థితులను బట్టి ఏర్పడుతున్నది. బాలలకు ఉన్న హక్కులను అనుభవించకుండా ఆపే హక్కు ఎవరికీ లేదన్న విషయం అందరికీ తెలుసు. కాని వారితో పని చేయించకుండా వారి బాల్యాన్ని హరించకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పించలేని తల్లిదండ్రులు ఎంతోమంది ఉన్నారు.మరి తలిదండ్రులు తమ బాధ్యతను నిర్వహించలేని స్థితిలో ఉన్నప్పుడు ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుందన్న విషయం గమనించవలసిన అవసరముంది.కాని దానికి తగిన చిత్తశుద్ధి ప్రభుత్వం దగ్గర లేదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.5 నుండి 14 ఏళ్ల లోపు వయసు గల బాల కార్మికుల సంఖ్యను1991 సెన్సస్ ప్రకారం తయారు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విజన్ 2020 ప్రకారం చేస్తామని సెలవిచ్చారు. విజన్ 2020 అంటే 20 ఏళ్లకు సంబంధించినది. మీరు 1991 సెన్సస్ ఆధారంగా నిర్ధారించిన బాల కార్మికులు అప్పటికి మేజర్లవుతారు, తండ్రులు, తాతలు కూడా కావచ్చు. కాబట్టి మీ కాన్సెప్ట్‌లోనే చిత్తశుద్ధి లోపించిందని గమనించవలసిన అవసరముంది. The practice of child labour is  prevalent in the State in various occupations such as Agriculture, Shops and Establishments and also in the hazardous occupations.......అన్నారు. కాని ఈ బాల కార్మికులు ఎక్కువగా ఇళ్లల్లో,హోటళ్లలో పని చేస్తున్నారు. మీరిచ్చిన స్టేట్‌మెంట్లోని ఫస్ట్ పేరాలో ఈ మధ్యనే డ్రాస్టిక్ స్టెప్స్ తీసుకున్నామని  చెప్పారు. ఆ డ్రాస్టిక్ స్టెప్స్ ఏమిటో I will read out sir,  Based on the concept that  "the right place for a child is the school" and in order to ensure effectrive coordination between the Labour and Education  Departments, Government have recently taken a major step  of transferring the subject of Child labour fromthe Department of Women and Child Welfare to the Department of Education........అన్నారు. అంటే ఒక డిపార్ట్‌మెంటుకు ఇంకొక డిపార్ట్‌మెంటుకు కోఆర్డినేషన్ లేదని మీరే ఒప్పుకున్నారు. అంటే ఒకరికొకరికి కోఆర్డినేషన్, జాయింట్, సెవరల్ రెస్పాన్సిబిలిటీ లోపించిందని  ఒప్పుకున్నందుకు సంతోషం .బ్యాక్ టు స్కూల్ ప్రోగ్రామ్ అన్నారు.చదువుకుందాము, అన్నారు,Child Labour Centres under DPEP, Integrated Girl Child Labour Project అన్నారు,   Inter Governmental Committee on Child Labour అన్నారుఆంధ్రప్రదేశ్, కర్నాటక బోర్డర్ ప్రాంతాలు అన్నారు.  ఇవన్నీ వీటికి సంబంధం లేని విషయాలు. ఐఏయస్, ఐపీయస్ అధికార్ల ఇళ్లల్లోనూ, రాజకీయ నాయకుల ఇళ్లల్లోనూ ఎంతోమంది బాల కార్మికులు పనిచేస్తున్నారు.అటువంటి చోట్లలో చట్టం పనిచేయదు. అయితే కేంద్రప్రభుత్వం నుండి ఈ నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం క్రింద  ఎంతోడబ్బు వస్తున్నది. ఆ డబ్బును ఏ విధంగా యుటిలెజేషన్ చేస్తున్నారో సరిగా చెప్పడం లేదు.

శ్రీ జి.అప్పల సూర్య నారాయణ అధ్యక్షా ఈ చైల్డ్ లేబర్ వ్యవస్థ అనేది రాజ్యాంగ విరుద్ధమైనది, అమానుషమైనదని అంతర్జాతీయంగా కూడా అనేకమంది చెబుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు క్రిందభారత ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తున్న  ప్రోగ్రామ్ మా జిల్లాలో కూడా అమలు జరుగుతున్నది.
మ 1.20

మా జిల్లా కలెక్టర్ ఈ నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు,  డిస్ట్రిక్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్  చైల్డ్ లేబర్ ప్రాజెక్టులకు సంబంధించి కలిసికట్టుగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరిగింది.      బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడమన్నది ఒక్క లేబర్ డిపార్టుమెంట్ వల్ల కాదు.   కాబట్టి ఆల్ డిపార్టుమెంట్స్ కలసి ఒక ఆర్గనైజ్డ్  యాక్షన్ ప్లాన్

తయారుచేయవలసిన అవసరం వుంది. పావర్టీ వల్లే పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారు కాబట్టి ఆల్ డిపార్టుమెంట్స్ కోఆర్డినేట్ చేసుకుని ఒక ఆర్గనైజ్డ్ యాక్షన్ ప్లాన్‌ను తయారుచేయాలి. డిపెండెంట్స్, పేరెంట్స్ కు కూడా కొన్ని కన్‌సెషన్స్ ఇవ్వాలి, ఈవిధంగా చేయడానికి డిపెప్ నుంచి, సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్స్ నుంచి ఫండ్స్ తీసుకోవచ్చు . మా జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఈవిధంగా ఒక రెసిడెన్షియల్ కాన్సెప్ట్‌ను ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ కాన్సెప్ట్ వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయి కాబట్టి దాన్ని అంతటా ఇంప్లిమెంట్ చేయాలి. రెహాబిలిటేషన్ తర్వాత చూసుకోవచ్చు . బాలకార్మిక వ్యవస్థ అన్నది అన్‌కానిస్టిట్యూషనల్, ఇన్‌హ్యూమన్ కావడమే కాకుండా ఇంటర్నేషనల్‌గా మనకు దీని వల్ల స్టిగ్మా ఏర్పడే అవకాశం వుంది కాబట్టి, దీన్ని నిర్మూలన కొరకు తగు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతంలో, గిరిజన ప్రాంతాల్లో వున్న బాలకార్మికులను ఈ ప్రభుత్వం వారు గుర్తించారా? పిల్లలు బాల కార్మికులుగా మారడానికి అనేక కారణాలున్నాయి. పట్టణాల్లో వుండే హోటల్స్‌లో గిరిజన పిల్లలు జీతాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో వుండే భూస్వాములు వీరిచే వెట్టి చేయించుకుంటున్నారు. గిరిజనులకు ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల ఈవిధంగా జరుగుతోంది. కాబట్టి బాల కార్మికులుగా పనిచేస్తున్న గిరిజన పిల్లలను గుర్తించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గోగినేని ఉమ (తెనాలి) : అధ్యక్షా, ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాలు చాలా బాగా వున్నప్పటికీ, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే కాకుండా ఒక సామాజిక బాధ్యతగా తీసుకుంటే బాగుంటుంది కాబట్టి ఇంకా ఎక్కువగా మీడియా ద్వారా గాని, చర్చా వేదికల ద్వారా గాని మన ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొస్తే ప్రయోజనకరంగా వుంటుంది. అలాగే కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రస్తుతం వున్న చట్టాల్లో మార్పులు తీసుకొచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. మరియా కుమారి (నిడుమోలు) : అధ్యక్షా, ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు కేవలం స్టేట్ లెవెల్‌లోనే వర్క్‌షాప్స్ కండక్ట్ చేయడమే కాకుండా, జిల్లా స్థాయిలో, మండల స్థాయిల్లో కూడా ఈ వర్క్ షాప్స్ కండక్ట్ చేసి ప్రజల్లో అవేర్‌నెస్‌ను క్రియేట్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆ డైరెక్షన్‌లో ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి . రాములు: అధ్యక్షా, ఈ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించవలసిన బాధ్యత సమాజంలోని అందరిపైనా వుంది. ముఖ్యంగా మా పాలమూరు జిల్లాలో బాల కార్మికులు అధిక సంఖ్యలో వున్నారు. పంట పొలాల్లో, పశువుల కాపరులుగా, ఇంకా అనేక రకాలుగా చాలామంది బాల కార్మికులుగా పని చేస్తున్నారు. ఈ మధ్యన ప్రభుత్వం బాల కార్మికుల కోసం కొన్ని పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వపరంగా ఎన్ని పాఠశాలలు పని చేస్తున్నాయి? అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎన్ని పాఠశాలలు పని చేస్తున్నాయి? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. తల్లిదండ్రుల పేదరికమే పిల్లలు బాల కార్మికులు కావడానికి ముఖ్య కారణం . కాబట్టి ఈ బాల కార్మికుల తల్లిదండ్రులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆ దిశలో ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో బాల కార్మికులు అధికంగా వున్నారు కాబట్టి అక్కడ వారికి ఎక్కువ పాఠశాలలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. మంత్రిగారు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మహబూబ్‌నగర్ జిల్లాకు అదనంగా ఈ బాల కార్మిక పాఠశాలలను మంజూరు చేయించి, అక్కడ బాల కార్మిక వ్యవస్థను తొలగించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

డా .పి .శంకర్‌రావు: అధ్యక్షా, మా నియోజకవర్గం అంతా ఇండస్ట్రియల్ ఏరియా . అక్కడ చాలా కంపెనీల్లో ఛైల్డ్ లేబర్‌ను ఎంప్లాయ్ చేస్తున్నారు. ఛైల్డ్ లేబర్ సబ్జెక్ట్‌ను రీసెంటుగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఇంతకుముందే చెప్పారు. ఈ బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి గ్రీవెన్సెస్ వున్నపుడు, లేబర్ డిపార్టుమెంటుకు కాంప్లెయింట్ ఇవ్వాలా, లేకపోతే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు ఇవ్వాలా? అన్న విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఇంతకుముందు దయాకర్‌రావుగారు మాట్లాడుతూ, ఎంఎల్‌ఏ ల దగ్గర కూడా ఛైల్డ్ లేబర్ వున్నట్లు చెబుతున్నారు, అయితే మాజిల్లాకు పొలిటికల్ పార్టీ లీడర్స్, మినిష్టర్స్, ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు కూడా ఛైల్డ్ లేబర్‌ను తీసుకొచ్చి పనులు చేయించారు, దానికి సంబంధించి ఎవరికి ఫిర్యాదు చేయాలో కొంచెం క్లియర్ చేస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) : అధ్యక్షా, ఈ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి . ఎందుకంటే అనేక ప్రాంతాల్లో మనం ఈనాడు ప్రత్యక్షంగా ఎంతోమంది బాలకార్మికులను చూస్తున్నాం. ఈ బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మెదక్ జిల్లాలో ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా విషయాన్ని చూసే అధికారులు రూ. 5 లక్షలను దుర్వినియోగం చేశారని మొన్ననే ఒక దినపత్రికలో స్పష్టంగా వచ్చింది. బాల కార్మికులకు సంబంధించి పేరుకే స్కూల్స్‌ను నడుపుతున్నారు కాని అవి ఎక్కడా కనబడవు . ఈవిషయాన్ని ఖండిస్తూ ప్రభుత్వం రుజువు చేసుకోలేకపోయిందని పత్రికల్లో స్పష్టంగా వచ్చింది. మంత్రిగారు దీనిమీద ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ఎన్ని స్కూల్స్, సెంటర్స్ ఏర్పాటు చేశారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై.జి. శివరామిరెడ్డి (ఉరవకొండ) : అధ్యక్షా, ఈ బాల కార్మిక వ్యవస్థ గురించి అందరూ కూడా బాగానే ఉపన్యాసాలు చేశారు. 2005 సంవత్సరం నాటికి ఈ బాల కార్మిక వ్యవస్థ లేకుండా చేస్తామని మినిష్టర్‌గారు చెప్పడం జరిగింది. రోజురోజుకీ ఈ బాల కార్మికుల సంఖ్య పెరుగుతూనే వుంది. దీని నివారించడానికి, వారికి ఫైనాన్షియల్‌గా సహాయం చేయడానికి ప్రభుత్వ తరపున ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. రోడ్డున పడి, ఇబ్బందులు పడుతున్న బాల కార్మికులను ఏవిధంగా ఆదుకుంటారో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, చాలా కష్టంగా నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు, అందుకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. బాలకార్మికులు అంటేనే దాని వెనక వున్న నిగూఢ అర్థం ఏమంటే – పేదరికం . ఏ తల్లిదండ్రులకు కూడా తమ పిల్లవాన్ని బాల కార్మికునిగా చేయాలనే ఆలోచన వుండదు. ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల, పట్టెడు అన్నం పెట్టలేని పరిస్థితుల్లో రూ.400 లేకపోతే రూ.500 లో నెలకు వస్తాయనే ఆలోచనతోటే ఆవిధంగా పిల్లలను పనిలో పెడుతున్నారు తప్ప మరొకటి కాదు. పాలుగారే పసి వయసులో, చదువుకోవలసిన వయసులో చదువుకోకపోవడానికి కారణం పేదరికం . కాబట్టి ప్రభుత్వం ఈ సందర్భంగా రెండు విషయాలను ఆలోచించవలసిన అవసరం వుంది. ఒకటి – పిల్లలలను చదివిస్తూ వారికి మెస్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. బాల కార్మికులను గుర్తించి, వారికోసం రెసిడెన్షియల్ స్కూల్స్ లేదా ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసి వారిని అందులో చేర్పించవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం బాల కార్మికుల కొరకు ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ లేదా ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పబోతున్నారు? అందులో ఎంతమందిని చేర్చుకోబోతున్నారు? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. రెండవది – పేదరికం అనుభవిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు కనీసం తినడానికి ఏదైనా సదుపాయం కలిగే విధంగా ఒక ప్యాకేజీ తీసుకోండి. ఏవిధంగానైతే అంత్యోదయ పథకాన్ని ప్రవేశపెట్టి మూడు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారో, అదేవిధంగా ఈ బాల కార్మికుల తల్లిదండ్రులను గుర్తించి కనీసం రెండు పూటల అన్నం తినడానికైనా బియ్యం కొనుక్కోవడానికి అవకాశం కల్పించే కార్యక్రమాన్ని తీసుకోండి. (కం)

ఎస్‌సి, ఎస్‌టి క్యాండిడేట్స్ ఎక్కువ శాతం ఉంటారు కాబట్టి వారికి ఆర్థిక స్థోమత ప్రభుత్వం నుంచి స్పష్టతతో కూడిన ఆర్థిక సహాయం కల్పించాలని కోరుతున్నాను. వారికి ఆ విధంగా జీవనోపాధి కల్పించినట్లయితే బాగుంటుంది. మన రాష్ట్రంలో ఎన్నో ప్రయివేటు స్కూల్స్, కాన్వెంట్సు ఉన్నాయి. చాలా స్కూల్స్‌కు పర్మిషన్సు ఇస్తున్నారు. వారి యాజమాన్యంతో మాట్లాడి కనీసం పదిమంది పిల్లలను స్పాన్సర్ చేసుకొని చదువు కల్పించే విధంగా ఒక కమిట్‌మెంట్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా పదవ తరగతి వరకు చదువుకునే విధంగా ఒక కార్యక్రమం తీసుకోండి. ఎన్నో ప్రయివేటు స్కూల్స్‌కు అనుమతినిస్తున్నారు. రిజర్వేషన్ లేకుండా పోతుంది. వారు లక్షలు, కోట్లు గడిస్తున్నారు. వారు కోట్లకు కోట్లు ఆర్జిస్తున్నప్పుడు కనీసం ఇటువంటి కార్యక్రమం కొరకైనా వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎమ్.మారప్ప (ఆలూరు) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి చాలా విలువైన సమాచారాన్ని తెస్తున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 52 సంవత్సరాలు అయింది. పేద, బడుగు వర్గాలలో ఇంకా పేదరికం పోలేదు. దీనిలో ఎక్కువ శాతం దళితులు బాల కార్మిక వ్యవస్థకు దగ్గరవుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి వారు హోటల్సులో, దాబాలలో, వ్యవసాయ రంగంలో , ఘనులలో ఎక్కువ శాతం ఉన్నారు. దానికి కారణం అంటరానితనం, పేదరికం . పేదరికమే అంటరానితనం . ఇది పోవాలంటే ప్రత్యేకమైన ప్యాకేజీలు చేయవలసిన అవసరం ఉంది. చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలి. బాలకార్మికుల వ్యవస్థ పోవాలంటే, వారి తల్లిదండ్రులకు బాగా పుష్షింగ్ ఇవ్వాలి. దీనికి ప్రత్యేకమైన ఫైనాన్సు ఏర్పాటు చేయాలి. గ్రామీణ వ్యవస్థలో సర్వే చేసి ఒక ప్రత్యేకమైన అవేర్‌నెస్‌తో వాలెంటరీ ఆర్గనైజేషన్సుతో వారిలో చైతన్యం తేవాలి. ప్రభుత్వం ఒక ప్రత్యేక దృష్టిని సారించి, నక్సలైట్లకు ఆర్థిక సహాయం, పారితోషికం ఇచ్చినట్లుగా, గ్రామాలలోని బాల కార్మికులకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజిని ఏర్పాటు చేసి వారి తల్లిదండ్రులకు ఇస్తే తప్ప ఈ వ్యవస్థ బాగుపడదు. ఆ విధంగా ప్యాకేజెస్ ఏర్పాటు చేసి ప్రభుత్వం బాల కార్మికుల గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, బలవంతంగా స్కూల్ పిల్లలతో పూలు చల్లించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇంతకుముందు ఇంగ్లీషు వారు, వారి కోసం చేయించుకునేవారు. విద్యాశాఖామాత్యులు ఇక్కడే ఉన్నారు. ఆ కార్యక్రమాన్ని కొనసాగించకుండా చూస్తే బాగుంటుంది. నిర్బంధ ప్రాదమిక విద్యను ప్రవేశపెడితే తప్ప బాల కార్మిక వ్యవస్థ పోదని చెబుతున్నాను. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడంలో ఎవరికీ ఎటువంటి అభిప్రాయ బేధాలు లేవు. అందరికి చాలా ప్రధానమైనటువంటి సమస్య. దీని విషయంలో ఒక రెజల్యూషన్ మూవ్ చేయండి. ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరు కాని బాల కార్మికులను ఎంకరేజ్ చేయడానికి వీలు లేదనే మెసేజ్ ఇక్కడ నుంచి వెళ్లవలసిన అవసరం ఉంది. రెజల్యూషన్ మూవ్ చేసినట్లయితే దానిని యునానిమస్‌గా ఒప్పుకుంటాము. పాజిటివ్‌గా పోతే బాగుంటుంది. అందరికీ ఆ విధంగా చేయమని అడుగుతున్నాను. కాంగ్రెసు పార్టీ తరపున బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియచేస్తున్నాను. లెటజ్ మేక్ యాన్ అప్పీల్. ఒక రెజల్యూషన్ చేయండి.

శ్రీ కడియం శ్రీ హరి: అధ్యక్షా, గౌరవసభ్యులు తెలిపిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. బాల కార్మిక వ్యవస్థ చాలా చోట్ల అమానుషంగా ఉంది. ఈ విషయంలో అందరం కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరముంది. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ కావాలని స్టేట్ లెవెల్ వర్క్ షాప్ కండక్ట్ చేస్తాము. దానిలో రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకుల అందరి అభిప్రాయాలు తీసుకొని ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్ చేయాలనే ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలియచేస్తున్నాను. పేదరిక నిర్మూలనా

కార్యక్రమంలో కూడా చైల్డ్ లేబర్ ముడిపడి ఉంది. కాబట్టి పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు కూడా కొన్ని తీసుకున్నాము. చైల్డ్ లేబర్‌ను, బాల కార్మిక వ్యవస్థను రద్దు చేయడానికి అనేక సంస్థలున్నాయి. అవి యునిసెఫ్, డిపెప్, డిపిఐపి లాంటి మొదలైన స్వచ్ఛంద సంస్థలున్నాయి. ఆ విధంగా అనేక సంస్థలు పనిచేస్తున్నాయి. వీరందరితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి , ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ తీసుకోవలసిన అవసరం ఉంది. శాఖల మధ్య సమన్వయంతో పని చేయవలసిన అవసరముంది. వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, స్కూల్ ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్ మూడు కలిసి పనిచేయవలసి ఉంది. కాంప్రిహెన్సివ్‌గా ఒక అప్రోచ్ చేయవలసి ఉందని తెలియచేస్తున్నాను. అందరి ఆలోచనలను, సలహాలను పరిగణనలోనికి తీసుకొని ఒక యాక్షన్‌ప్లాన్ తయారు చేస్తాము. 1991 సెన్సెస్ ఫిగర్సు ఇచ్చారని అన్నారు. ఎన్ఎస్ఎస్ శాంపుల్ సర్వే–2001 వివరాలున్నాయి. 5–14 సంవత్సరాల మధ్య ఒక కోటి 59 లక్షల మంది పిల్లలున్నారు. ఒకకోటి ఇరవై నాలుగు లక్షలమంది పిల్లలు స్కూలుకు వెళుతున్నారు. మిగిలినవారు 34లక్షల మంది బడికి దూరంగా ఉన్నారు. వీరిలో బాల కార్మికులు, మధ్యలో బడి మానివేసిన వారున్నారు. ఎన్‌రోల్ కాని వారు కూడా ఉన్నారు. దీని యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ యాక్షన్ ప్లాన్‌లో తీసుకురాబోతున్నాము. 2005 నాటికి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపి వారిని బడిలో చేర్చే విధంగా చేస్తున్నామని తెలియచేస్తున్నాను.

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that the Sports and Cultural Meet of Lelgislators of Andhra Pradesh Lelgislative Assembly will be conducted from 19-3-2001 to 28-3-2001.

I am also to announce to the House that the Hon'ble Chief Minister will inaugurate the Sports' Meet,2001, at L.B.Stadium at 3.30 p.m. on 19-3-2001.

All the Members are requested to make it convenient to attend this inaugural function and also to participate in the sports and games.

Entry forms will be kept on Secretary's Table from 16th March,2001 onwards.

The House is adjourned to meet again at 4.30 a.m. today

(The House then adjourned at 1.38 p.m. to meet again at 4-30 p.m. )

—

**THE HOUSE REASSEMBLED AT 4.30 P.M.**
**(HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)**

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2000, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 37/2000)

**SRI P.ASHOK GAJAPATHI RAJU: (Deputising the Chief Minister)** Sir, I beg to move:

" That the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2000 (L.A. Bill No.37 of 2000) be taken into consideration. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The Minister may explain the salient features of the Bill.

**SRI P.ASHOK GAJAPATHI RAJU:** It is a very simple Bill. The Article 219 of the Constitution reads like this. " Every person appointed to a Judge of a High Court shall before he enters upon his office make and subscribe before the Governor of the State or some person appointed in that behalf by him on oath or affirmation according to the forms set up for the purpose in the third schedule. "

Unfortunately, when we enacted this piece of legislation " or some person appointed in that behalf by him " was missing. So the Governor had to swear-in the Upa-Lokayukta. By this correction, the Governor or a person appointed by him, it could be the Lokayukta himself who could administer the oath. So in order to clear that position the amendment is being brought.

**శ్రీ కె . ఆర్ సురేష్ రెడ్డి :** అధ్యక్షా, మినిష్టరుగారు ఏమో ఇది చిన్న బిల్లు అంటున్నారు . దీనిని మేము మాత్రం పెద్ద నిర్ణయంగా, పెద్ద బిల్లుగా భావిస్తున్నాము . ఇది గవర్నరుగారు స్వేరింగు చేస్తున్న ఈ లోకాయుక్త వ్యవిస్థను ఈరోజు ఏదో ఆనరబుల్ పోస్టు అనేది అర్థం అవుతోంది . But what I would like to know from the Government is also ప్రైమరీలీ ఒక ఎరేంజ్మెంటు క్రియేట్ చేయడానికి ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తున్నాని చెప్పుతున్నారు . The Lokayukta itself has been created to look into the various issues, primarily probing into the corruption and other related issues. We were told that the Government of India is also contemplating to bring in Lokpal Bill with adequate powers, wherein the Prime Minister also would be a party for enquiry under the Lokpal. Here in Andhra Pradesh the Government talks that it is a smart Government, a Government that is transparent, a Government that is clean, a Government which claims to weed out corruption. ఎన్ని మాటలు చెప్పినప్పటికి, దీనిని అమలులోకి తీసుకురావాలంటె, చెప్పేవారు దీనికి బాధ్యులుగా వుండాలి . అప్పుడు వారు చెప్పేమాటలకు విలువ వుంటుందని ప్రజలు అర్థం చేసుకుంటారు . మనం కూడా అర్థం చేసుకుంటాము . కాబట్టి, At the Lokpal when the Prime Minister wants him to be included for any enquiry, if need be why not the

same facility is extended where the Chief Minister could also be a part of this Lokayukta. There is also an apprehension about the uniformity of the Lokayuktas in the country.

**SRI P.CHANDRASEKHAR**: I am on a point of order. The scope of the Bill is very simple. This Bill is different and the Act is different. The Hon'ble Member can discuss about the Act in the demands.

(Interruptions)

You cannot discuss it. My point is very clear, you cannot waste the time of the House. My request to all the Members is that the discussion may be confined to the scope of the Bill.

**SRI K.R.SURESH REDDY:** I am talking well within the scope of the Bill. These are the suggestions, because the Government always calls for suggestions, more so valuable suggestions pertaining to weeding out of corruption, setting up of high standards in the public life. It is one of those suggestions, where the Chief Minister should be included as being done by the Prime Minister under Lokpal. ఈ లోకాయుక్తకు సంబంధించి గతంలో అనేకమైన అధికారులపై, రాజకీయ నాయకులపై రీసెంటుగా 1999లో అధ్యక్షా, ముగ్గురు ఎంఎల్ఏల గురించి ప్రోబ్‌చేయడం జరిగింది . ఇవన్నీ పత్రికల ద్వారా మేము తెలుసుకునే అవకాశం కలిగింది . ఎంక్వయిరి అయిన తరువాత దాని ఫలితాలు ఏమిటో ప్రజలకు తెలియడం లేదు . This Government also talks of e-Governance. సెంట్రల్ విజిలెన్సు కమిషన్ వెబ్‌సైట్ పెట్టారు . అలాగే లోకాయుక్తకు సంబంధించి వెబ్‌సైట్ క్రియేట్ చేయాలి .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు చెప్పేది దీనికి సంబంధం లేదు .

**SRI K.R.SURESH REDDY**: It may not be directly related to the Bill. What we are trying to suggest to the Government is what they could think.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :** ముందు బిల్లు గురించి మాట్లాడిన తరువాత ఒకటి రెండు సజెషన్స్ చేయవచ్చు .

**SRI K.R.SURESH REDDY**: When the Bill is to be discussed, so many issues will come up. It is for the Government to accept them or not. చీఫ్ మినిస్టరుగారిని లోకాయుక్తలో పెట్టమంటె బాధ ఎందుకు? There is nothing wrong, when the Prime Minister can be included, why not the Chief Minister? It is not a subject for discussion but it is an immediate concern for the people.

**MR.DEPUTY SPEAKER**: That is not the point.

SRI K.R.SURESH REDDY: It is a point, which they can accept. It is a suggestion for the Government. It is upto them. More so, ఇప్పుడు నేను చెప్పినట్లు, ఈరోజు వెబ్‌సైట్ క్రియేట్ చేయండి? మాటిమాటికి ఇంటర్‌నెట్ అంటున్నారు – లోకాయుక్తకు సంబంధించి వెబ్‌సైట్‌ను క్రియేట్‌చేసి వాటిలో వారు ఇచ్చిన రిపోర్ట్సును, గవర్నరుకు ఇచ్చిన రిపోర్ట్సును ముఖ్యంగా The report can be made public. Will the Government make public after they are the report of the Lokayukta submitted to the Governor? **He re**ally goes into very wide aspects of the issues. I would like him to react on whatever I have suggested.
సా. 4.40

శ్రీఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, బిల్లు గురించి, అమెండ్‌మెంట్స్ గురించి మాట్లాడేటప్పుడు ఒరిజినల్ బిల్లు ఏది ఉంటుందో, ఆ బిల్లు ఏ పర్పస్‌తో మూవ్ చేసి తీసుకువచ్చామో, దీనిని డిస్కస్ చేసేటప్పుడు, ఆ ఒరిజినల్ బిల్లు శాంక్టిటీ, మంచి చెడ్డలు డిస్కస్ చెయ్యడానికి స్కోప్ ఉంటుంది. కాబట్టి ఇప్పుడయినా సరే, . . . ..

(ఈ దశలో శ్రీ పి. చంద్రశేఖర్ ''సెల్‌ఫోన్'' మ్రోగగా, మార్షల్ దానిని సీజ్ చెయ్యడం జరిగింది.)

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులకు మాట్లాడడానికి హక్కు ఉంది. అయితే వారు వారు చెప్పేది కరెక్ట్ కాదు. ఒరిజినల్ బిల్లు కూడా ఇదే శాసన సభలో పాస్ అవుతుంది. ఒరిజినల్ బిల్లును, లోకాయుక్త బిల్లును ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగి, దాని మీద డిస్కషన్ జరిగింది. దాని ప్రాముఖ్యత అనేకసార్లు డిస్కస్ చేశాము. ఉన్న సిస్టమ్, రూల్స్ ప్రకారం, ఏ పార్టీకు అమెండ్‌మెంట్ పెడుతున్నామో, దాని సబ్‌సెక్షన్, దాని ఇంపార్టెన్స్‌కు సంబంధించి మాత్రమే మాట్లాడడం ఇప్పుడు సమంజసం అవుతుంది. టైం కూడా సేవ్ అవుతుంది. ఇంకా అగ్రికల్చర్ డిమాండ్ ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బిల్లు మొత్తానికి చర్చ చెయ్యాలని కాదు అనేది. ఆ బిల్లును డిస్కస్ చేసినప్పుడు కొన్ని సజెషన్స్ వచ్చి ఉంటాయి. ఆ రకంగా వచ్చినప్పుడు, రూల్స్ క్రింద ఇంప్లిమెంట్ చేస్తాము, బిల్లులో అక్కర లేదు, ప్రతిదీ వ్రాసుకోనక్కరలేదు అని చెప్పి ఉంటారు. బేసిక్‌గా లోకాయుక్త అనేది అఫిషియల్స్ కాకుండా మిగతా వారికి కూడా ఉంటుంది. అఫిషియల్స్‌లో కొందరి మీద కంప్లయింట్స్ వస్తే, వాటి మీద ఎంక్వయిరీ చెయ్యడానికి ఎ.సి.బి, మిగతవి కాకుండా లోకాయుక్త బిల్లు కూడా తెచ్చాము. బేసిక్‌గా కరప్షన్ తగ్గించాలి అన్నారు దీనిలో. అటువంటప్పుడు యాక్ట్‌ను ప్రాపర్‌గా చెయ్యాలి. వారు చేసే పనులను పబ్లిక్ స్క్రూటినీకి పెట్టవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు అనేకసార్లు మాట్లాడినప్పుడు కరప్ట్ ఆఫీసర్స్‌ను ఇంటర్‌నెట్‌లో పెట్టాలని వచ్చింది. కనీసం వారి పేర్లను ఇంటర్‌నెట్‌లో పెట్టండి. లోకాయుక్త కానీ ఎ.సి.బి కానీ కరప్ట్ కేసులను ఫైనలైజ్ చేస్తే, చర్యకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వడం లేదు. యాక్షన్ తీసుకోవడం లేదు. దాని వల్ల ఇటువంటి చట్టాలు చేసి, ఆర్గనైజేషన్ పెట్టుకోవడం వల్ల డబ్బు వృధా అవుతుంది. యుటిలిటీ ఉండదు. గవర్నమెంట్‌లో ఉండే వారు, ముఖ్యమంత్రికానీ మంత్రులు కానీ ఎవరయినా సరే, చట్ట పరిధిలోకి రావాలి. ఇండివిడ్యువల్‌గా ఎవరికీ అన్వయించుకోరాదు. ఇక్కడ ఇన్‌స్టిట్యూషన్ ప్రధానం. ఇన్‌స్టిట్యూషన్‌ను స్ట్రెంగ్తెన్ చెయ్యాలి. లోకాయుక్త డెసిషన్స్‌ను పబ్లిసైజ్ చేస్తే, పబ్లిక్ ఇష్యూస్ ఉంటే, వాటి మీద ప్రజల నుంచి స్పందన కోరినట్లు అవుతుంది. కొన్ని సార్లు ప్రభుత్వానికి సంబంధించిన ఓపెన్ ప్లేస్‌లు ఉంటాయి. తెలియక, ప్రయివేట్ ఇండివిడ్యువల్స్ వచ్చి ఆక్యుపై చేసుకుంటారు. కోట్లాది రూపాయల విలువ గల భూములు ఆక్రమిస్తున్నారు. ఇటువంటివి పబ్లిక్ డాక్యుమెంట్స్ క్రింద ఇంటర్నెట్‌లో పెడితే బాగుంటుంది. దీని పైన మంత్రిగారు పాజిటివ్‌గా స్పందిస్తారని ఆశిస్తున్నాను.

**SRI ASADUDDIN OWAISI (Charminar) :** Deputy Speaker sir, I concur with what my good friend Mr.Suresh Reddy just now said. Though, it will be out of context, it is the need of the hour and it is the right time to bring it to the notice of this august House. Section 2 of the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta Act, 1983 defines or gives the list of public servants, wherein the M.L.As, Ministers, Chairmen of Zilla Parishads were mentioned. We have to include the Chief Minister also in that list. A national level debate is also going on and the Prime Minister also gone on record and said that Lokpal Bill will also include Prime Minister. The Lokayukta and Upa-Lokayukta are basically Ombudsmen. They are there to control the mal-administration and corruption. I would like to know from the Minister from Revenue that can he give any explanatory memorandum which the Lokayukta and Upa-Lokayukta has submitted to the Governor? As far as non-compliance of his report is concerned, can the Minister table that explanatory memorandum in this august House?

Secondly, as far as the working of Lokpal and Lokayukta are concerned, the Acts prescribed that the Lokayukta and Upa-Lokayukta need not disclose the identity of the complainant or need not disclose the proceedings also. There needs to be more transparency. I feel that this present Act needs to be amended. If the Government stands for transparency let a suitable amendment be brought in to include the Chief Minister also under the purview of Lokayukta and Upa-Lokayukta. Let that explanatory memorandum which the Lokayukta and Upa-Lokayukta has sent to the Governor be tabled in this august House so that the people will come to know regarding the controlling of mal-administration and corruption. This body functions like a watchdog and is a safety organization. These issues have to be incorporated, let a suitable amendment

be brought in.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, లోకాయుక్తకు, ఉపలోకాయుక్తకు సంబంధించి ఈ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేసినప్పుడు అనేక మంది అనేక రకాలుగా ఆందోళన చెందారు. కానీ లోకాయుక్త, ఉపలోకాయుక్త ఏర్పడిన తరువాత వచ్చిన ఫిర్యాదులను కానీ ఇతర అంశాలలో కానీ పరిశీలించడం కోసం ఏ రకమైన సదపాయాలను కల్పించాము? స్పీడీ డిస్పోజల్ కోసం ఎంత వరకూ వాటికి మనం సహకరించాము? ఈ విషయంలో నిగ్గు తేల్చాలి. జరిగినటువంటి కోట్లాది రూపాయల కుంభకోణాల విషయంలో కానీ ఆశ్రిత పక్షపాతం విషయంలో కానీ, అడ్మినిస్ట్రేటివ్ ఇర్రెగ్యులారిటీస్ విషయంలో కానీ అన్నిటినీ కర్బ్ చెయ్యడానికి పెట్టిన ఈ వ్యవస్థకు హంగులు సమకూర్చకుండా, తగిన ఏర్పాట్లు చెయ్యకుండా, ప్రమాణాలు, ప్రతిజ్ఞల విషయంలో బిల్లు పెట్టడం అంటే యూనిఫామిటీ విషయంలో మాకు అభ్యంతరం లేదు కానీ లోకాయుక్త పరిధి వరకూ ఎంతయితే డిస్పోజ్ చెయ్యాలో అంత జరుగుతోందా, దానికి కావలసిన సదుపాయాలు కల్పించారా అంటే ఈ విషయంలో ప్రభుత్వం చెయ్యలేకపోతోందనేది వాస్తవం. మాకు అర్థమయినంత వరకూ ఉత్సవ విగ్రహాలుగా ఉండడం జరుగుతోందనేది మా ఆవేదన. ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఇంత మంచి బిల్లు చేస్తున్నాము. యూనిఫామిటీ కోసం చేస్తున్నారు. ఒక నిమిషంలో అయిపోయేదయినా, బిల్లు చేస్తున్నారు కదా? సరైన పద్ధతిలో ఫంక్షన్ చెయ్య డానికి, దానిని స్ట్రెంగ్తెన్ చెయ్యడానికి, సంస్థను నడపడానికి ఏం చేశాము? లోకాయుక్త యొక్క ఇబ్బందులను పరిశీలించారా? సరైన పద్ధతిలో పని చెయ్యకపోవడానికి కారణాలు విశ్లేషించారా? ప్రతిజ్ఞాపాలనలోఇబ్బందులు వచ్చాయా? ఇదొకటే వారికి కనిపించిందా? నా సబ్మిషన్ ఏమంటే, లోకాయుక్త, ఉపలోకాయుక్తలను ప్రాపర్‌గా ఫంక్షన్ చెయ్యడానికి కావలసిన అన్ని హంగులను సమకూర్చే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీని పరిధిలోకి ఎవరినయినా తేవచ్చు. కాదనము. ప్రతి రోజు పారదర్శకతతో ఉన్న వారం, మన మీద వచ్చే అభియోగాలను తుడిచివేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీని మీద మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.
సా 4.50

శ్రీ జి. అప్పలసూర్యనారాయణః:- అధ్యక్షా, ఈ ఎమెండ్‌మెంట్ చూసినప్పుడు దీనికి మనం అభ్యంతరం చెప్పవలసిన అవసరం లేదు. ప్రొసీజర్ అంతా every person appointed has Lokayukta shall before entering

( అంతరాయం)

As far as the concept is concerned మన లెర్డ్న్ ఫ్రెండ్స్ అనేక విషయాలు చెప్పారు. ఓమ్‌బడ్స్‌మ్యాన్ అన్నది ఫ్రెంచ్ ఆరోజులలో ఉండేది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కాని, అదే విధంగా పొలిటికల్ పర్సన్స్ అడ్మినిస్ట్రేషన్‌లో కాని కొంతవరకు కరప్టెడ్ ప్రాక్టీసెస్‌కు అలవాటు పడి ఉండవచ్చు. అటువంటి సందర్భంలో వారిమీద యాక్షన్ తీసుకోవాలి అన్నటువంటి ఈ కాన్సెప్ట్ 1983 లో ఒక చట్టం పట్టుకు వచ్చి మనం లోకాయుక్త రూపంలో తీసుకు రావడం చాలా సంతోషం. The scope of the enactment చాలా ఎక్కువగా ఉంది. ఎందుకంటే సూమోటో తీసుకోవచ్చు. లూజ్ పేపర్ పైన తీసుకోవచ్చు. ఎవరైనా కంప్లయింట్ ఇచ్చినా తీసుకోవచ్చు. లేకపోతే ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే కూడా తీసుకోవచ్చు. ఈ లోకాయుక్త అన్నది మనకు అందరికీ తెలిసిన విషయమే. At the same time perception of the people about the politicians and administrators కాస్త తక్కువగా ఉంది అన్న దానికి నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే నేను గతంలో ఎథిక్స్ కమిటీలో మెంబరుగా ఉన్నప్పుడు అనేక యూనివర్శిటీలు అవన్నీ వెళ్లినప్పుడు పర్‌సెప్షన్స్ గురించి ఆలోచన చేసేటప్పుడు కాస్త మనం స్ట్రెంగ్తెన్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి సందర్భంలో అయితే ఒకరి మీద ఒకరు ఎలిగేషన్స్ పెట్టుకునేటప్పుడు perception of the people చాలా వరకు పడిపోతుంది. అందుచేత అడ్మినిస్ట్రేటర్స్ కాని, పొలిటీషియన్స్ కాని సూమోటో తీసుకున్నప్పుడు ప్రైమాఫసీ కేసు ఉన్న తరువాత టేకప్ చేద్దాము అన్నది ఉంది. అదే సందర్భంలో ఎక్కడైనా కావాలి అనుకునేటప్పుడు దానికి ఒక మెషినరీ ఉంది.

ఎక్కడైనా సరే ఏదైనా ఎలిగేషన్ వచ్చినప్పుడు దాని మీద ఎంక్వయిరీ చేసుకోవచ్చు. దాని మీద చర్యలు తీసుకోవచ్చు అన్నది మనకు తెలుసు అన్నది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకోసం ఈ ఎనాక్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేసుకుందాము. పబ్లిక్ సర్వెంట్స్ మీన్స్ ఎమ్ఎల్ఏలు, జడ్పి చైర్మన్లు అందరమూ వస్తాము. అందుకోసం అని దీనికి భయపడవలసిన అవసరం లేదు. అందుకోసమని నేను కోరుతున్నాను. Secrecy should be maintained until prima facie case is established against any individual అని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా అధికారుల జీతం రు.18,000 లు దాటి ఉంటే వారి మీద కూడా యాక్షన్ తీసుకోవచ్చు. ఇంతకు ముందు పెద్దలు చెప్పారు. మీరు చెప్పింది కరక్టు. దాని మీద అవేర్‌నెస్ కల్పించవలసిన అవసరం ఉంది. ప్రజలకు యాక్షన్ తీసుకోవచ్చు అని తెలిసినప్పుడు కంప్లయింట్స్ వస్తాయి. ఇప్పటికే 41,000 కంప్లయింట్స్ వచ్చాయి. డౌరీ విషయానికి వచ్చినప్పుడు డౌరీ యాక్సెప్టబుల్ కాదు. కాకపోయినప్పటికీ కూడా డౌరీ తీసుకున్నప్పటికీ కూడా యాక్షన్ లేకపోవడానికి కారణం people are not coming forward to give evidence అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకోసం ఈ యొక్క ప్రేమాఫసీ ఎస్టాబ్లిష్ అయిన తరువాత ఆ యొక్క విషయం మీద ఖచ్చితంగా పీపుల్ ఫార్వార్డ్ గా ముందుకు వచ్చి ఎవిడెన్సు చెప్పేటప్పుడు డెఫినెట్‌గా మనం వారి మీద యాక్షన్ తీసుకోవచ్చు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లోకాయుక్త చాలా ఉపయోగం. అదే సందర్భంలో ఉపలోకాయుక్తను ఎక్కువ చేద్దాము. ఎందుకంటే ఇంకా వైడెన్ చేసి ఖచ్చితంగా అడ్మినిస్ట్రేషన్ పోస్టులో డెప్యూట్ ఆఫ్ పవర్ కాని, పూర్తిగా ఉన్న కరప్షన్‌ను కాని లేకపోతే ఏదైనా చర్యలు ఉండేటప్పుడు డెఫినెట్‌గా మనం తెలియజేద్దాము అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పర్‌సెప్షన్ ఆఫ్ ది పీపుల్ చాలా డౌన్ అవుతుంది కాబట్టి నేను పొలిటీషియన్ హోదాలో చెబుతున్నాను. ప్రతి దానికి మేము చేస్తున్నాము, మేము చేస్తున్నాము అని పర్‌సెప్షన్ ఇవ్వడం వల్ల the very concept of Democracy will get strengthened. ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకోసం మనం యాక్షన్ తీసుకోవాలి. విగరస్‌గా ఉండాలి. పర్‌సెప్షన్ ఆఫ్ ది పీపుల్ డౌన్ కాకుండా డిబేట్‌లో పార్టిసిపేట్ చేసేటప్పుడు ఎమ్ఎల్ఏలు – కమాన్ నేను చెబుతున్నానండి – ఇక్కడ ఆనెస్ట్‌గా ఉన్న ఎమ్ఎల్ఏలు ఎంతోమంది ఉన్నారు. అందుకోసం ఆనెస్ట్‌గా ఉన్న ఎమ్ఎల్ఏలను ఆ డైరెక్షన్‌లో ఇంకా ముందుకు తీసుకు వెళ్లాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అడ్మినిస్ట్రేషన్‌లో కూడా కొంతమంది తప్పులు చేసే వారు ఉన్నారు. అదే విధంగా పొలిటీషియన్స్ ఉన్నారు. అదే విధంగా నేను చెబుతున్నాను. సపరేషన్ ఆఫ్ పవర్స్ లెక్క వేసుకున్నప్పుడు ఇంకా అదర్ డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్నారు. ఎక్కడైనా నల్ల గొర్రెలు ఉంటే ఉండవచ్చు. అంత మాత్రాన ఏ మాత్రం కూడా అందరి మీద చెప్పడం సక్రమమైనది కాదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లోకాయుక్త మంచి ఎనాక్ట్‌మెంట్. పర్‌సెప్షన్ డౌన్ కాకుండా రెయిజ్ చేయడానికి ప్రయత్నం చేద్దాము అని తెలియజేసుకుంటున్నాను. ఎవరిమీద అయినా యాక్షన్ తీసుకోవచ్చు. లోకాయుక్తలో ఏవైనా రిపోర్టు చేసేటప్పుడు, ఆ రిపోర్టు చేసిన దాని మీద గవర్నమెంటు ఇంప్లిమెంట్ చేయకపోతే గవర్నర్ గారి టేబుల్ మీద పెట్టే అవకాశం ఉంది. అందుచేత లోకాయుక్త అంటే ఫుల్‌ప్లెడ్జ్‌డ్ అని మనవి చేసుకుంటున్నాను. ఈ డైరెక్షన్‌లో మన తాలూకా ఇమేజ్ కూడా ఎస్టాబ్లిష్ చేసుకుందాము అని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అధ్యక్షా, నేను బ్రీఫ్‌గా చెబుతాను. First of all I want to thank all the Members for not opposing this piece of legislation and for understanding it in its right spirit. తరువాత వారు కొన్ని సలహాలు ఇచ్చారు. ఈ సలహాలు చాలా ఇంటరెస్టింగ్‌గా ఉన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య:– నాట్ యాక్సెప్టబుల్.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అంటే యాక్సెప్టబుల్ కొన్నిటికి ఉంటాయి. కొన్నిటికి ఉండవు స్ట్రెయిట్ అవే. ప్రత్యేకంగా కొందరు ముఖ్యమంత్రి గారు దీనిలో రావాలి అని సలహా ఇచ్చారు. It is a point to be well-taken and to be thought of. ఈరోజులలో ముఖ్యమంత్రుల పైన సుప్రీం కోరు, హైకోర్టు, మళ్లీ హైకోర్టు మళ్లీ ఇక్కడ అన్ని చోట్లా తిప్పడం ఎట్లా ఉంటుందో కాస్త ఆలోచించవలసిన విషయాలు. మేక్ ది పబ్లిక్ రిపోర్ట్స్ అన్నారు. అయితే ఇప్పుడు ప్రొసీజర్ ఏమిటి అంటే Lok Ayukta can

suo moto take any news paper తీసుకోవచ్చు అది మన లెజిస్లేషన్. They can go and take anything. తీసుకున్న తరువాత they conduct an enquiry. Their reports are also placed on the table of the House. అంతే కాదు If the Government dis-agrees with any of their recommendations, they can be brought to the Legislature through the Governor. Now, the question is how do you keep the people informed. ఇక్కడ ట్రాన్స్పరన్సీ గురించి వారు మాట్లాడారు.

(అంతరాయం)

సా. 5. 00

ట్రాన్స్పరెన్సీ గురించి వారు మాట్లాడారు. Some thought should be given to it as it is also important. దాని గురించి సలహాలు యిచ్చారు. వెబ్సైట్, యూనిఫార్మిటీ బిట్వీన్ ది స్టేట్స్ వరకు డిస్కషన్ వెళ్లిపోయింది. కొందరు పబ్లిక్ స్క్రూటినీ కూడా వుండాలని అన్నారు. I think, information is a good scrutiny. It might not be correct to think that we are dealing with the levels of judiciary. They are brought in here. అయితే యివన్నీ బిల్కు సంబంధం లేని విషయాలు. అందువల్ల ఈ బిల్కు ఎవరూ వ్యతిరేకంగా లేరు కనుక, ఈ బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు స్క్రూటినీ అనే పదం వాడారు. మాకు తెలిసినంతవరకు స్క్రూటినీ అనే పదం వాడలేదు. ఫలానా ఓపెన్ ప్లేస్ ఫలానా చోట వుందనే విషయం పబ్లిక్కు తెలిసినట్లయితే , ఆ ఓపెన్ ప్లేస్ను ఎవరూ కబ్జా చేయకుండా చూసుకుంటారు. ఇది బస్ స్టాండ్ అనే విషయం తెలుస్తే దాని రేకులు ఎవరూ విప్పుకు పోకుండా పబ్లిక్ చూసుకుంబారు. ఎవరయినా విప్పుతూ వుంటే పబ్లిక్ ప్రాపర్టీ కదా ఎందుకు విప్పుతున్నారని అడుగుతారు, లేదా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ యిస్తారు. పబ్లిక్ వాచ్ కొరకు పెట్టండని అన్నాము. స్కూట్రినీ అనేది ఎలా వస్తుందంటే ఫలానా వారు చేస్తున్నది తప్పు లేదా ఒప్పు అనేది పబ్లిక్ దగ్గర పెట్టమని అడిగినట్లు అవుతుంది. మేము అలా అడగలేదు. మీ నిర్ణయాలను, సమాచారాన్ని పబ్లిక్కు చెబితే , ప్రభుత్వానికి పబ్లిక్ సపోర్ట్ వుంటుందని చెప్పాము. స్క్రూటినీ అనే పదం ఎందుకు వచ్చిందో తెలియదు.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి: మంత్రిగారు మాకు ధన్యవాదాలు చెప్పినట్లుగానే మేము కూడా మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటాము అధ్యక్షా. ముఖ్యమంత్రిగారిని లోకాయుక్త పరిధిలో పెట్టడం అనేది మంచి సలహాగా వారు భావించినందుకు ధన్యవాదాలు. దీన్ని సలహాగా మాత్రమే వుంచకుండా చట్ట రూపంలోకి ఎప్పటికల్లా తీసుకువస్తారు? ఈ సెషన్లోనా, లేక వచ్చే సెషన్లో తీసుకువస్తారా? హౌస్లో వచ్చిన సజెషన్కు గవర్నమెంట్ పాజిటివ్గా రియాక్ట్ అయింది కాబట్టి ఒక టైమ్ ఫ్రేమ్ పెట్టి ఆ లోపల చేసే అవకాశం వుందా? ఎందుకంటే ఈరోజు పబ్లిక్ లైఫ్లో , పబ్లిక్ రిప్రజెంటేటివ్స్కు సంబంధించి అనేక మార్పులు తెస్తున్నారు. గత సెషన్లో ఎథిక్స్ కమిటీని తెచ్చారు. In spite of having so many parameters and other various avenues we came up with Ethics Committee. పబ్లిక్ లైఫ్లో బిహేవియర్ ఎలా వుండాలనే దానికి సంబంధించి తెచ్చారు. ఈరోజు ముఖ్యమంత్రిగారిని లోకాయుక్త పరిధిలోకి తెచ్చి మంచి హై స్టాండర్డ్స్ క్రియేట్ చేయడానికి , ప్రజల్లో నోబడీ ఈజ్ ఎబవ్ లా అనే అభిప్రాయం తేవడానికి ఇది మంచి అవకాశంగా బిల్ ప్రెజెంటేషన్ సమయంలో ప్రభుత్వం వాడుకొని ఎప్పటి వరకు ఆ రకంగా తీసుకువస్తారు? యిన్ఫర్మేషన్ విషయంలో తమకు ఏమీ యిబ్బంది లేదని వారు చెప్పారు. ఇబ్బంది లేదనే మాట చెప్పారు కానీ వెబ్ పేజ్ విషయం ఏమిటి? నిన్న బిల్ యింట్రడ్యూస్ చేస్తూ నిందితుడిని డిజిటల్గా , వీడియో కెమెరా ద్వారా ట్రాన్స్ఫర్ చేస్తామని చెప్పారు. న్యూ టెక్నాలజీని ఎవైల్ చేసుకోవాలనే మాట చెప్పారు. న్యూ టెక్నాలజీద్వారా ట్రాన్స్పరెన్సీని పెంచడానికిగాను లోకాయుక్త వెబ్సైట్ను ఏర్పాటు చేసే ఆలోచన వుంటే ఎంత సమయంలో ఏర్పాటు చేస్తారు? I don't see

any amendment in the rule. If need be, they can always bring in. ఈ రెండు అంశాలకు సంబంధించి రియాక్ట్ కావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, our sentiments we can convey to the Lok Ayukta. Because in procedures it has a larger scene. It is an independent and statutory Body. మనమే క్రియేట్ చేశాము. అంతకుముందు వున్న ప్రభుత్వాలు క్రియేట్ చేయలేని మాట వాస్తవం . మేము కాదనడం లేదు. ఆరవ శాసనసభలో నేను మెంబర్‌ను. ఏడవ శాసనసభలో ఈ అంశం వచ్చింది. అప్పుడు కూడా నేను మెంబర్‌ను. యన్. టి. రామారావుగారు ఇదే హౌస్‌లో అన్నారు '' సియం షుడ్ బీ యిన్‌క్లూడెడ్ '' అని. ఎందుకు రాలేదో నాకైతే తెలియదు, కనుక్కోవాలి. I understand, Sri Jeeven Reddy can enlighten me because he was a Minister in the Government at that time. ఏది ఏమయినప్పటికీ అది గుడ్ సజషన్. Let us think about it and arrive at some conclusion.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఇప్పుడు ఇది పెట్టడానికి ఏమైనా సాఫ్ట్‌వేర్ డెవలప్ చేయాలా?

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి: అధ్యక్షా, I really sympathise with the Hon'ble Minister. నేను క్యాటగారికల్‌గా అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారిని లోకాయుక్త పరిధిలో పార్టీ చేయండి. దాన్ని కన్సిడర్ చేయడం కాదు, చట్టంలో మార్పు తేవలసిన అవసరం వుంది. అది తీసుకువస్తామని చెప్పే ధైర్యం ఎందుకు లేదు? Why they are so apprehensive to bring the Chief Minister under the purview of Lok Ayukta.

MR. DEPUTY SPEAKER: They said, the Government will definitely consider the matter.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, ఇది ఆలోచించవలసిన విషయం . ఆనాడు నందమూరి తారక రామారావు గారు ఆఫర్ చేశారు. హౌస్ ఒప్పుకోలేదో, క్యాబినెట్ ఒప్పుకోలేదో, ఎందువల్ల కాలేదో మరి . ఆనాటి నుండి ఈనాటి వరకు చాలామంది, చాలా రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను కోర్టులకు లాగారు. మన వుద్దేశం లంచగొండితనం పూర్తిగా నశించాలనేది. దానికోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలనేది నాభావన. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, 1983లో Lok Ayukta Act was made. Sri Ashok Gajapathi Raju was not there in the Cabinet. Had he been there, he would have brought the Chief Minister under the purview of Lok Ayukta. Now, he is in the Cabinet. He can agree fot it. The Prime Minister himself has come forward to bring him within the purview of Lok Pal. Let this Government include the CM within the purview of Lok Ayukta. Let the CM prove that he is one amongst others. He is not above the law.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కరప్టెడ్ అఫిషియల్స్ లోకాయుక్త పర్వ్యూలోకి వచ్చే విషయంలో ఇంటర్‌నెట్‌లో వెబ్‌సైట్ పెట్టే విషయం ఆలోచిస్తామని అన్నారు. సాఫ్ట్ వేర్ లేకపోవడం వల్ల యిప్పుడు పెట్టడం లేదా? లేకపోతే దాన్ని పెట్టాలా లేదా అనే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదా? లేక పోతే ఆ యిన్‌టెన్షన్ లేదా? వారు క్లారిఫై చేస్తే మేము ఫర్‌దర్‌గా అడగకుండా సరిపోతుంది.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, వారు రెండు విషయాలు చెప్పారు. ఇంటర్ నెట్‌లో పెట్టాలని సలహా యిచ్చారు. అది మంచిదే. సాఫ్ట్ వేర్ లేకపోయినా ఎవరయినా తయారు చేయగలుగుతారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ వుంటారు, అదేమీ సమస్య కాదు. ఏది వచ్చినా ముఖ్యమంత్రి పేరు తేవడం ఈనాడు ఫ్యాషన్ అయింది. నేను ఏమి చెబుతున్నానంటే, ఆనాడు యన్. టి. రామారావుగారు చెప్పారు, మేము హౌస్‌లో కూర్చొని విన్నాము. ఆనాడు శాసన రూపంలో రాలేదు. కారణాలు ఏవో వుండే

వుండాలి. అవేమిటో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాము, అది ఒకటి. రెండు, lot of water has already flown from all the rivers into the sea. పబ్లిక్ ఇంటరెస్ట్ అండ్ పబ్లిసిటీ యింటరెస్ట్ రెండూ వుండవలసి వుంది అధ్యక్షా. అందువల్ల ఆరెండు పరిగణనలోనికి తీసుకొనవలసి వుంటుంది. మన ఆలోచన ఏమిటి? నీతినిజాయితీని పాటించడం, ఈ దురలవాటును పూర్తిగా తీసివేయడం . ప్రజా జీవితం నుండి, ప్రభుత్వయంత్రాంగం నుండి పూర్తిగా తీసివేయాలనేది వుద్దేశం . అందుకోసం ఆ వుద్దేశం అమలయ్యేటట్లు మా కృషి వుంటుంది అంతవరకు చెప్పగలము.

సా.5.10

శ్రీ డి.నాగేందర్ :– ఇప్పుడు ఇంద్రసేనారెడ్డిగారు చాల క్లియర్‌గా చెప్పారు. అయితే ఆయన చెప్పింది ఒకటి, మంత్రిగారు సమాధానం చెప్పింది ఒకటి. మంత్రిగారు ఇంగ్లీష్‌లో సమాధానం చెపితే బాగుంటుంది. ట్రాన్సలేటర్స్ ఉన్నారు కాబట్టి ప్రాబ్లమ్ ఉండదు. He is not speaking correctly in Telugu.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– సబ్జెక్టులోకి రండి. You must appreciate him for speaking in Telugu.

శ్రీ డి.నాగేందర్ :– మంత్రిగారు మాట్లాడుతూ, ఎన్.టి.రామారావుగారి గురించి చెప్పారు. వారు నందమూరి, Not Nonemoori for ever. ఆనాడు ఎన్.టి.రామారావుగారు చాల దూరదృష్టితో ఆలోచించే, తనకు ఉత్పన్నం అయ్యే ప్రమాదం గురించి ముందుగానే ఆలోచించి, ముఖ్యమంత్రిని కూడ లోకాయుక్త పరిధిలోకి తీసుకొనిరావాలని ఆలోచించారు. అందుకే వారు ఈ పాయింట్ గురించి ఆనాడే రేయిజ్ చేశారు.We too agree. మా రిక్వెస్టు ఏమిటంటే, అపోజిషన్ ఎంత చెప్పినా కూడ మీకు ఒక రెగ్యులర్ ప్రాక్టీస్ అయిపోయింది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– మీ పాయింట్ ఏమిటో చెప్పండి.

SRI D. NAGENDER: I am coming to the point. మేము ఏ సజేషన్ చేసినా, వారు రాంగ్ సెన్స్‌లో తీసుకొంటున్నారు. ఆ విధంగా తీసుకోవద్దని we have told you number of times. If we make any concrete suggestions ఏదైన నిర్మాణాత్మకమైన సజేషన్స్ ఇచ్చినప్పుడు, వాటిని మీరు వెల్‌కమ్ చేసేందుకు ప్రయత్నం చేయండి. సర్‌కాస్ట్‌గా మాట్లాడవద్దు. ఎప్పుడు చూసినా సర్‌కాస్ట్‌గా మాట్లాడుతాడు.

MR. DEPUTY SPEAKER: He never spoke sarcastically. ü

SRI D. NAGENDER: He always speaks sarcastically. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ మంత్రిగారి వెబ్‌సైట్‌లో పెట్టమని చెప్పారు. Earlier he used to carry his lap top along with him. Now-a-days he is not bringing it. I do not know the reason why he is unable to carry it.

MR. DEPUTY SPEAKER: Please resume your seat.

SRI D. NAGENDER: I am coming to the point. నా రిక్వెస్ట్ ఏమిటంటే let everybody know it. ఈ సభలోని 294 మంది శాసనసభ్యులను లోకాయుక్త, ఉపలోకాయుక్త పరిధిలోకి తీసుకొని వస్తున్నప్పుడు, ముఖ్యమంత్రిగారిని ఎందుకు ఇన్‌క్లూడ్ చేయరు? ఎందుకు సి.ఎం. గారిని సైడ్‌ట్రాక్ చేస్తున్నారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, 1983లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లోకాయుక్త చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. అయితే ఆనాడు ముఖ్యమంత్రిని కూడ లోకాయుక్త చట్ట పరిధిలోకి ఎందుకు తీసుకొనిరాలేదో తెలియదు కాని ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యమంత్రిని కూడ లోకాయుక్త పరిధిలోకి తీసుకొని రావలసిన

అవసరం ఉంది. ఎందుకంటే ఎన్. టి.రామారావు ప్రవేశపెట్టిన చట్టాల్ని చాల వరకు మార్పులు చేస్తున్న విషయం మీకు తెలియంది కాదు. వారు సంపూర్ణ మద్యపాన నిషేధ చట్టాన్ని తీసుకొని వస్తే, ప్రస్తుత ప్రభుత్వం దానికి మార్పు చేస్తూ, పాక్షికంగా సడలింపులు తెచ్చారు. దాని వల్ల ఈనాడు మద్యం ఏరులై ప్రవహిస్తున్నది. ఎప్పుడయితే ఎన్.టి.రామారావు తాను అబౌవ్ ది లా కాదని అనుకొన్నారో, Whether this Chief Minister is feeling that he is above corruption? ఎన్.టి.రామారావుగారి మీద ఆరోపణలు ఎప్పుడూ రాలేదు. అయితే ఈ ముఖ్యమంత్రిగారిపైన ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి, ఈ ఛీఫ్ మినిస్టర్ కూడ చట్టానికి అతీతులు కాదు అనే విషయాన్ని ఋజువు చేసుకోవడానికి గాను మేము లోకాయుక్త పరిధిలోకి ముఖ్యమంత్రిని కూడ తీసుకొని రావలసిందిగా ప్రపోజ్ చేస్తున్నాం .వాల్యూబుల్ సజేషన్ ఇస్తున్నాం . Let the Government respond positively.

MR. DEPUTY SPEAKER: Please resume your seat.

(Interruptions)

ఇమ్మిడియట్‌గా ఎట్లా చెపుతారండీ? మీరు చెప్పింది మంచి సలహా, ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు. What more do you want?

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- వారేమి సదుద్దేశ్యంతో జవాబు చెప్పడం లేదు. Why he is not allowing the Chief Minister to prove that he is above corruption and that he is honest and clean?

MR. DEPUTY SPEAKER: He has welcomed your suggestion. He also said that he will think of this issue. He requires some time. How can you expect the Minister to say immediately, now and here, itself? Please resume your seat.

SRI P. ASHOK GAJAPATHI RAJU: As far as the Bill goes it is sufficient. Otherwise, మాకు ఎక్కడ ప్రాబ్లమ్ వస్తుందంటే, అభాండాలు వేస్తూ పోవడం .

(శ్రీ డి.నాగేందర్ నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాగేందర్‌గారు, అశోక్‌గజపతిరాజుగారి మీద మీకు ప్రేమ ఉంటే , You have so much of affection.ఇది కాదు. వారు మాట్లాడటానికి లేవగానే మీరు మాట్లాడటం మంచిది కాదు.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:- నా ప్రత్యేకత ఏమిటంటే, They have tremendous affection to me as an individual. `But, whenever I stand to speak they tear me apart and as soon as I enter the lobbies we the best of friends. Here, the issue is totally different and it has to be looked into separately. The House is one and we agree with the sentiment and we will work in that direction.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2000 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2**

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**CLAUSE 1**

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That in Clause 1 for the words '2000' substitute the words '2001'."

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

"That in Clause 1 for the words '2000' substitute the words '2001'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amendment was added to the Bill.

**ENACTING FORMULA**

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That in Enacting Formula for the words 'Fifty-first year' substitute the words 'Fifty-second year'."

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

"That in Enacting Formula for the words 'Fifty-first year' substitute the words 'Fifty-second year'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula, as amended, was added to the Bill.

**LONG TITLE**

MR. DEPUTY SPEAKER: The question is:

"That Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Long Title was added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU:(DEPUTISING THE CHIEF MINISTER ) Sir, I beg to move:

"That the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2000 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2000 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2001, ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగు మిల్లుల (క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 9/2001)

SRI P. BHUMANNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 2001 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. I request the Minister for Handlooms and Textiles to explain the salient features of the Bill.

శ్రీ పి. భూమన్న :– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్(రెగ్యులేషన్) యాక్ట్, 1983 లోని సెక్షన్ 4, సబ్ సెక్షన్ 2 ప్రకారం, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ యొక్క వ్యవహారాల్ని మేనేజ్ చేసేందుకు గాను ఒక స్పెషల్ ఆఫీసర్‌ను కాని, ఒక కమిటీని కాని నియమించేందుకు అధికారం ఉంది. అయితే ఈ చట్టం యొక్క షెడ్యూల్‌లో ,అంటే చట్టం 1983వ సం .లో వచ్చేనాటికి 18 కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ మాత్రమే ఉన్నాయి. వాటికి మాత్రమే ఈ చట్టం వర్తిస్తుంది. అయితే గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట కాటన్ గ్రోవర్స్ స్పిన్నింగ్ మిల్ 1988వ సం .లో రిజిస్టర్ కాబడింది. దానికి ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం వర్తించదు. కాబట్టి ఈ చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్‌ను కూడ చట్ట పరిధిలోకి తీసుకొని వచ్చి, షెడ్యూల్‌లోని 18 సొసైటీలకు

బదులుగా 19 స్పిన్నింగ్ మిల్స్‌ను సమోదు చేసేందుకు గాను, మరియు అవసరమయితే ఈ స్పిన్నింగ్ మిల్‌లో కూడ ప్రభుత్వం స్పెషలాఫీసర్‌ను గాని, కమిటీని గాని వేయడానికి గాను వీలు కల్పిస్తూ ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొని రావడం జరిగింది.
సా.5.20

అధ్యక్షా, మా శాఖ బడుగు బలహీన వర్గాల శాఖ. తక్కువగా చర్చకు వస్తుంది. ఇది చాలా చిన్న ఎమెండుమెంటు. పాస్ చేయాల్సిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, డిస్‌కషన్‌కి పోయే ముందు చెప్పమనండి, ఇప్పుడున్న స్పిన్నింగ్ మిల్లుకి గవర్నమెంటు తరఫున నామినేట్ చేయడానికి ఇబ్బంది ఏదైనా ఉంటే చట్టంలో ఎమెండుమెంట్ తెస్తున్నామా? లేకపోతే, యధాతథంగా నడిపించడానికి ఇబ్బందులు ఏమిటి? వారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, చిలకలూరిపేట కాటన్ గ్రోయర్స్ స్పిన్నింగ్ మిల్లును ఎ.పి. కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ రెగ్యులేషన్ యాక్టు, 1983 కిందకు తీసుకురావడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కాని ఒక మాటన్నారు. In order to maintain uniformity in regulation of the working of all the mills మంత్రి గారు ఏదో ఒక మాటకు కన్‌ఫైన్ అయితే ఫరవాలేదు. అసలు మేము మాట్లాడకూడదనుకున్నాం, కాని మంత్రి గారు వివరించేక మాట్లాడాలనిపించింది. ఎసెట్స్, లయబిలిటీస్ అమ్మేటప్పుడు అడ్డం వస్తుందని ఇలా చేస్తున్నారు. అందుకోసమే ఇన్‌క్లూడ్ చేస్తున్నామన్న మాట. నిన్నటి రోజు ఒక సవరణ చేసుకున్నాం ఒక బిల్లుకు. బలం ఉందని పాస్ చేసుకున్నారనుకోండి, అది వేరే విషయం. కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సును ఎవరికైనా, ఎప్పుడెనా, ఎట్లాగైనా అమ్ముకోవచ్చునని నిన్న ఒక బ్లాంక్ చెక్ తీసుకున్నారు. జనం మనల్ని పరిశీలిస్తున్నారు ఏ పద్ధతిలో చేస్తున్నారనేది. 6 నెలలు సమయం తీసుకుని, ఎవడూ క్వశ్చన్ చేయకూడదని, చెక్ ఉండకూడదని తీసుకున్నారు. నిన్న బిల్లు పాస్ అయింది. రాష్ట్రంలో ఉన్న అన్ని కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సును అమ్ముకోడానికి వీలుంది. ఇదొక్కటే మిగిలిపోయింది. దీనిని కూడా ఆ పర్వ్యూలోకి తెస్తున్నామని మంత్రి గారి మాటల సారాంశం. దేనికింత మోసం? మంత్రి గారిని అడుగుతున్నాను, స్ట్రెయిట్‌గా చెప్పమనండి. లేదా " అమ్మాలనుకున్నాం, అందువల్ల చేస్తున్నాం" అని చెప్పమనండి. He went on record also. అని చెప్పారు. ఇది లిక్విడేట్ చేయడానికి, అమ్మడానికి ఇబ్బంది వస్తోందని చెప్పండి. Let the people know. బయట చెప్పేది ఒకటి, లోపల మీ ఉద్దేశాలు ఒకటి. ఏది ఏమయినప్పటికీ, ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులు తెగనమ్మడానికి ప్రజలు ఓట్లు ఎట్లా వేశారో అట్లా వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటిది మంచిది కాదు. దీనిని అమ్మడానికి ఈ విధంగా తీసుకురావడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. ఒక వేళ స్మూత్ ఫంక్షనింగ్ కొరకైతే మీరు చెప్పండి. నిజంగా మీరు ఎన్ని అడ్మినిస్ట్రేట్ చేస్తున్నారు? బాగు చేయాలనే ఉద్దేశ్యం అయితే దీని కోసం నిధులు కేటాయించారా? హెల్దీగా తీసుకురావడానికి ప్రయత్నం చేశారా? స్టడీ చేశారా? కమిటీ వేశారా? In the name of privatisation and in the name of liquidation మొత్తం అమ్మే పనిగా పెట్టుకున్నారు. ఆ బ్యాక్‌గ్రౌండుతో చేయడం పెయిన్‌ఫుల్. ఇది ప్రజలకు చాలా నష్టం కలిగిస్తుంది. మంచిది కాదు. ఆ ఉద్దేశ్యం లేకపోతే కేటగారికల్‌గా మంత్రి గారిని అడుగుతున్నాను, ఎష్యూరెన్స్ ఇవ్వండి. చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్ వంద సంవత్సరాలుండాలని 1988లో దీనిని తెచ్చారు. హార్డ్లీ 13 సంవత్సరాలైంది, ఇప్పుడే అమ్మవలసిన పరిస్థితి ఏమిటి? ఒక ఎష్యూరెన్సు ఇస్తారా దానిని అమ్మబోమని. చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్లును అమ్మబోమని ఎష్యూరెన్సు ఇస్తారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈ చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్ ఏదైతే ఉందో దాని పాటికి అది ఉంది. దానిని చట్టం పరిధిలోకి తెస్తున్నారు. ఇంతకు ముందు 18 ఇటువంటివి వున్నాయి, 19వ దానిగా దీనిని చేర్చాలంటున్నారు. ఇది యధాతథంగా ప్రస్తుతం లాభంలో ఉందా? నష్టాల్లో ఉందా? నష్టాల్లో ఉంటే లాభాల్లోకి తేవడానికి చూస్తున్నారా? కంట్రోల్ పెంచడానికి చూస్తున్నారా? ఓవరాల్‌గా ఈ రోజున్న పరిస్థితులలో Government business is not to do business. అనే

పద్ధతిలో అటువైపు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఇప్పుడున్న పరిస్థితుల్లో యధాతథంగా ఉంచడంలో సమస్య ఏమిటి? కొత్తగా దీనిని ఈ చట్టం పరిధిలోకి చేర్చడం వల్ల లాభం ఏమిటి? వారు చెబితే మా అభిప్రాయం తర్వాత చెబుతాము.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, ఈ సహకార స్పిన్నింగ్ మిల్సును లాభాలలో నడిపించడానికి, అభివృద్ధి చేయడానికి చట్టం ద్వారా ఒక అధికారిని గాని, కమిటీని గాని వేయడానికి 1983లో చట్టం చేయడం జరిగింది. అధ్యక్షా, దాని తర్వాత కొన్ని మిల్సు వచ్చాయి. వాటిలో ఈ చిలకలూరిపేట ప్రత్తి ఉత్పత్తిదారుల స్పిన్నింగ్ మిల్లు ఒకటి. అధ్యక్షా, ఈ మిల్లుకు కూడా ఒక మంచి అధికారిని వేసి, లేదా ఒక మంచి కమిటీని వేసి, దీనిని మేనేజ్ చేయడానికి, మంచి బాటలోకి తేవడానికి చట్టం పరిధిలోకి దీనిని తీసుకురావడం జరుగుతోంది. ఇది లాభాలలో ఉందా అంటున్నారు. లాభాలలో ఉండటానికి, లేదా మంచిగా నడిపించడానికి ఈ విధంగా చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. లాభాలలో ఉందా, నష్టాలలో ఉందా అంటే గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, వీటిని సక్రమమైన దారిలో పెట్టడానికి, ఈ మిల్లును కూడా దానిలో చేర్చడానికి చట్టం తెస్తున్నారు. దీనిని గమనించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, చిలకలూరిపేట కాటన్ గ్రోయర్సు స్పిన్నింగ్ మిల్లు గురించి,Before the commencement of this act it was established.ఇప్పుడు ప్రత్యేకించి సహకార రంగం అవసరం లేదని నిన్న చాలా స్పష్టంగా పెద్దలు మాట్లాడేరు. ఈరోజు ఈ మిల్లు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ రెగ్యులేషన్ యాక్టు క్రిందకు రావడం లేదని, యూనిఫార్మిటీ కోసం చేస్తున్నామంటే, ఏ రోటి కింద పదం, ఆ రోటి కిందనే అన్నట్టు, ఎక్కడి మాట అక్కడే అని ఉండకూడదు. నిన్న ఏం చెప్పారు? ఈరోజేం చెబుతున్నారు? మంత్రి భూమన్న గారు చిన్న చిన్న వాళ్లకు, చిన్న వృత్తులు చేసుకునే వాళ్లకు సహకరిస్తే అభినందిస్తాను. కాని ఈ మిల్లులో చెయ్యి పెట్టడానికి కుదరడం లేదని బిల్లు తెస్తున్నారా? లేదా ఇంకా రాయితీలు ఇద్దామనే ప్రయత్నమా? ఈ రెండు విషయాలూ క్లియర్‌కట్‌గా లేకుండా ఎందుకు తెస్తున్నట్లు? నిన్న ఒక మాట ఈరోజు ఒక మాట. పేద వారికి, చేతి వృత్తుల వారికి ఉపకరిస్తే అభినందిస్తాము. కాని ఇది మిల్లర్లకు సంబంధించింది.

సా 5 . 30

శ్రీ పి . భూమన్న : అధ్యక్షా, ఈ చిలకలూరిపేట మిల్లు 1991-92 లో ప్రారంభం అయింది . అప్పుడు కేంద్రంలోగానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్‌పార్టీకి స్వర్ణయుగంగా ఉంది . కేంద్రంలో హర్షద్ మెహతా సూట్‌కేసుల గురించి ప్రతిసారీ పేపర్లో వస్తుండేది . రాష్ట్రంలో కూడా ఒక పదిమంది క్యాబినెట్ మంత్రులుగా ఉండగా, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి ఈవిధంగా నడుస్తుందని ఢిల్లీ వెళ్లి కొంతమంది ధర్నా చేశారు . భారతదేశ చరిత్రలో ఎప్పుడూ కని విని ఎరుగని విధంగా కేంద్రంలో ఎవరయితే ప్రధానమంత్రి ఉన్నారో వారికి వ్యతిరేకంగా ఒక కోటి రూపాయలు సూట్‌కేసులో లంచం ఇచ్చినట్లు పేపర్లో వచ్చింది . అదే సమయంలో చిలకలూరి పేట మిల్లు ప్రారంభించబడింది . అదే సంవత్సరం 6 కోట్ల 25 లక్షలు లాస్, ఆ సంవత్సరం నుండి 91-92 లో 625 లక్షలు ఆ తరువాత 149 లక్షలు, తరువాత సంవత్సరం 134 లక్షలు అదేవిధంగా 93 లక్షలు, 185 లక్షలు మొత్తం 20 కోట్ల రూపాయల లాస్‌లో ఉంది . ఎందుకంటే 91-92 లో నేను ఆదిలాబాద్ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్‌కు ఆడిట్ చేశాను . అప్పుడు నేను ఆడిటర్‌గా పనిచేస్తున్నాను . ఆడిట్ రిపోర్టులో ఆ సంవత్సరం నుండి ఏవిధంగా అవినీతి నడిచిందో అదే లాస్‌లు రావడానికి ముఖ్యకారణం . 40 ఎంఎం స్టేపుల్ లెంగ్త్ కాటన్ 'స్పిన్‌ఫెడ్ ' ద్వారా సెంట్రల్ పర్చేజ్ సిస్టం ఉంది . 31 ఎంఎం స్టేపుల్‌లెంగ్త్ 40 కౌంట్ స్యూటబుల్ కాగా దానిని రు 9,300 లకు కొనాలి . కాగా రు 11,700 తీసుకోగా, ఈ విధంగా ప్రతి క్యాండీకి రు 2,400 తేడాతో కొన్నారు . ఆదిలాబాద్‌లో దాదాపు 4 లక్షల క్యాండీ ఉత్పత్తి అవుతుంది . అక్కడ ఉన్న కాటన్ ఎంత తక్కువధర ఉందో అది తెచ్చి మొత్తం మిల్స్‌కు సప్లయి చేస్తే ఒక్కొక్క మిల్లుకు సంవత్సరానికి 1000 క్యాండీలకు దాదాపు 24 లక్షల లాభం వచ్చేది . ఆ సంవత్సరం నుండి ఏ మిల్లు చూచినా నష్టాలలోనే ఉండడం

జరిగింది . ఆంధ్ర కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో 91-92 లో 63 లక్షల 63 వేలు నష్టం . అంతకంటే ముందు సంవత్సరం 51 లక్ష నష్టం వచ్చింది . ఎందుకంటే కాటన్ పర్చేజ్‌లో యారన్ సేల్స్‌లో పూర్తి అవినీతి నిండిపోయింది . రఘువీరా రెడ్డిగారు ఇవి దృష్టిలో పెట్టుకుని అడిగారు కాబట్టి ఇంతకుముందు కాంగ్రెస్ సభ్యులు చెప్పారు . బడ్జెట్ మీద చర్చ జరిగినప్పుడు కరప్షన్ మీద చర్చ జరిగింది . ఆనాడు ముఖ్యమంత్రిని లోకాయుక్త క్రిందకు తేవాలని అనలేదు . ఇప్పుడు ఎందుకంటున్నారంటే గిద్దలూరు ఉప ఎన్నికల్లో గెలవలేదు కాబట్టి అధికారంలోకి అసలు రాలేరు కాబట్టి ఈవిధంగా ఉండాలని అంటున్నారు తప్ప అంతకంటే లేదు . స్పిన్నింగ్ మిల్స్ ప్రతి సంవత్సరం వరుసగా లాస్ వచ్చినదానికి ప్రధాన కారణం అవినీతి . ఈ ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేయాలని ఎందుకు అంటుందంటే ప్రొడక్టివిటీ పెంచాలనీ, ఆపరేషన్ ఎపిషియెన్సీ పెంచి, ప్రాఫిటబిలిటీ, ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్ తద్వారా ఎంప్లాయిమెంట్‌ను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రైవేటైజేషన్ చేయడం జరిగింది . ఇదివరకు మనం ప్రైవేటైజేషన్ చేస్తే ఆ స్పిన్నింగ్‌మిల్లుల వర్కర్లు ధర్నా చేయడం , దానికి లెఫ్ట్‌పార్టీలు సపోర్ట్ చేయడం జరిగేది . ఇప్పుడు ఈ పరిస్థితి ఏమిటంటే స్పిన్నింగ్ మిల్ వర్కర్లు వచ్చి ప్రైవేటైజ్ చేయండి ప్రైవేటులో ఉంటే జీతాల ఇబ్బంది తప్పుతుంది కాబట్టి ఆవిధంగా చేస్తే బాగుంటుందని ఈరోజు కార్మికులలో ఒక అభిప్రాయం కలిగింది . మంచి ఉద్దేశ్యంతో ఆపరేషన్ ఎఫిషియెన్సీ పెంచాలనీ, ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్ రాబట్టాలనీ, ఎంప్లాయిమెంట్ ఎక్కువగా క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో చేశాము తప్ప వేరే ఉద్దేశ్యం కాదు . వర్కర్లను తీసివేస్తున్నామంటే మంచి రిఫాంస్, ఎంప్లాయిమెంట్ చేస్తున్నాము కాబట్టి ఈ బిల్లును కన్సిడరేషన్‌కు తీసుకోవాలని నేను కోరుతున్నాను .

శ్రీ ఆర్ సాపారావు : అధ్యక్షా, మంత్రిగారు సహకార శాఖ మత్రిగారు ఒక బిల్లు ప్రవేశపెడితే, ఈరోజు జౌళి శాఖమంత్రిగారు ఈ బిల్లు ప్రవేశపెట్టారు . బిల్లు ఉద్దేశ్యం మంచిదే అని చెప్పారు . ప్రభుత్వ పరంగా కోపరేటివ్‌లో గానీ ఇతరత్రా ప్రభుత్వ పరంగా గాని పరిశ్రమలు ఖాయిలా పడ్డాయి . వీటిని ప్రైవేటైజేషన్ చేస్తే ఎంప్లాయిమెంట్‌తో పాటు మంచి లాభాల బాటలోకి తీసుకొని పోవచ్చు ననే మంచి ఉద్దేశ్యంతో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని వారు చెప్పినదానికి కూడా వారిని అభినందిస్తున్నాను . వారు మాట్లాడుతూ, అవినీతి వలన నష్టాలలో కూరుకుని పోయిందని అన్నారు . అవినీతి అధికారుల వలన జరిగిందా, అనధికారుల వలన జరిగిందా స్పష్టంగా చెప్పాలి . ముఖ్యంగా సిరిసిల్ల స్పిన్నింగ్‌మిల్ పరిస్థితి నిన్ననే చెప్పాను . ప్రైవేటైజేషన్ చేసి నడిపించి కార్మికులకు పని కల్పిస్తే సంతోషమే . కాని విడి భాగాలుగా వాటిని అమ్మే ఉద్దేశ్యం ఉందా ? వారు ఈ సభలో ఈ మిల్లు విడిభాగాలు అమ్మకుండా ప్రైవేటైజేషన్ చేస్తామని హామీ ఇస్తే బాగుంటుందని మీద్వారా వారిని కోరుతున్నాను . అదేవిధంగా మిల్లులు షిఫ్ట్ చేయకుండా ఉండేవిధంగా కూడా హామీ ఇవ్వాలని కోరుతున్నాను .

సా.5.40

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారికి బహుశ ఫస్ట్ టైమ్ ఆపర్ట్యునిటీ వచ్చినట్లుంది, మైకు దొరికింది, మాట్లాడడానికి అవకాశం వచ్చింది, చాలా దూరం పోయారు. ఈ రోజు హోమ్ మినిస్టర్‌గారు డెఫినెట్‌గా ముఖ్యమంత్రిగారికి చెప్పాలి, మంత్రిగారికి ఫుల్ మార్క్స్ ఇవ్వాలి. మంత్రిగారు చూస్తే చాలా పెద్ద మనిషిలాగ వున్నారు, మేము ఇంటర్‌ఫియర్ కాకూడదని కూర్చున్నాము. ఆయన ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. కాంగ్రెస్ హయాంలో నష్టం వచ్చింది కేవలం ఆ ఒక్క స్పిన్నింగ్ మిల్ మాత్రమే కనిపించింది. Okay. It is a very small institute. ఎ.పి.ఎస్.ఇ.బి.ను, ఇప్పుడు మీరు ఎ.పి.జెన్‌కో అని, ఎ.పి.ట్రాన్స్‌కో అని అంటున్నారు, రు.83.00 కోట్ల లాభంతో వున్న దానిని ...

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

మినిస్టర్‌గారు మాట్లాడుతుంటే మేము ఓపిగ్గా విన్నాము. నేను చెప్పేది కూడా పూర్తిగా వినండి.

MR. DEPUTY SPEAKER: In what way it is connected?

SRI N. RAGHUVEERA REDDY: I am coming to the point. I am citing an example. రు.83.00 కోట్ల లాభంతో వున్న విద్యుత్ సంస్థను మీకు అప్పగిస్తే, ఈ రోజు రు.2,700.00 కోట్ల నష్టాలలోకి తీసుకొచ్చారు మహానుభావులు. ఇప్పటికి రు.2,700.00 కోట్ల నష్టాలలోకి తీసుకొస్తే, దానికి ఎవరు కారణం? ఒక్క సంవత్సరానికే రు.1,600.00 నష్టం తీసుకొచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు ట్రాన్స్‌కో గురించి మాట్లాడుతున్నారు. ఇంద్రసేనారెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I am coming to the point.

లాభాలలో నడిచే ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సంస్థను ఈ రోజు వందల కోట్ల రూపాయల నష్టాలలోకి తీసుకొచ్చారు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

MR. DEPUTY SPEAKER: This is not the way. If you go on talking about AP TRANSCO, A.P GENCO and others how can I allow? This is a specific issue pertaining to Chilakaluripet Spinning Mill. ఈ బిల్లును మీరు చూస్తే, స్పెసిఫిక్‌గా చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్ గురించి వున్నది తప్ప మొత్తం స్పిన్నింగ్ మిల్స్ కూడా ఈ బిల్ పరిధిలో లేవు. మీరు ట్రాన్స్‌కో గురించి, జెన్‌కో గురించి మాట్లాడితే ఎట్లా? I cannot allow.

SRI N. RAGHUVEERA REDDY: I am coming to the point. Let me conclude.

MR. DEPUTY SPEAKER: You have told what you wanted to tell. I have given opportunity to you. మీరు ఈ విషయానికి కన్‌ఫైన్ అయి మాట్లాడితే ఇస్తాను. మీరు మళ్లీ ఎక్కడికో వెళ్లిపోతే కష్టం.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ఎక్కడెక్కడికో వెళ్లిపోయి మాట్లాడితే మీరూ అబ్జెక్ట్ చేయలేదు, మేమూ అబ్జెక్ట్ చేయలేదు. ఆయనంటే మాకు సింపతీ. నేను చెప్పేది ఒక్కటే. మంత్రిగారు అంటున్నారు, గతంలో ప్రత్తి కొనుగోలులో చాలా అక్రమాలు జరిగాయి, అందువల్ల ఆ మిల్లు నష్టాలలోకి వచ్చింది, అందువల్ల ఈ రోజు అమ్మవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ రోజు గవర్నమెంట్ మీ చేతిలో వుంది. మంత్రిగారూ, నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు 1994 నుంచీ గవర్నమెంట్‌లో వున్నారు. ఎందుకు దాని మీద ఎంక్వైరీ చేయలేదు? ఇప్పటికైనా దాని మీద ఎంక్వైరీ చేయిస్తారా? ఎందుకంటే మీ చేతులలో అధికారం వుంది. ఆ రోజు వున్న సెక్రటరీల మీద కాని, ఆఫీసర్ల మీద కాని, మంత్రుల మీద కాని మీరు చర్య తీసుకోండి. ఇన్ని రోజులు ఎందుకు నిద్ర పోయారు? ఇందులో మీకు కూడా భాగస్వామ్యం వుందా? మేము ఆ విధంగా అర్థం చేసుకోవాలా? ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం విషయాన్ని రాజకీయాలకోసం మాట్లాడాలనుకుంటే, ఎవరిదో మెప్పు పొందాలని మాట్లాడాలనుకుంటే, అది సరి కాదు. You are a Minister. మీరు అపోజిషన్‌లో వున్నట్లు మాట్లాడడానికి వీలు లేదు. మీరు చాలా పెద్ద మనిషిగా వున్నారు. కాని మీరు ఏ విధంగా మాట్లాడాలో, ఏది మాట్లాడాలో అది గమనిస్తే బాగుంటుంది.

( మైక్ కట్ చేయబడింది)

Sir, I have not completed.

MR. DEPUTY SPEAKER: You have completed. I have given opportunity to you. If you go on directing the Minister it is not good. I cannot allow. Indrasena Reddy garu, please speak.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లు గురించి మాట్లాడుతూ, చిలకలూరిపేట స్పిన్నింగ్ మిల్ నష్టాలలో వుంది, దానిని ప్రైవేటు పరం చేస్తే తప్ప అక్కడ వుండే ఉద్యోగులకు ఉద్యోగాలు స్థిరంగా వుండవు, జీతాలు రావు అని చెప్పారు. కాబట్టి అల్టిమేట్‌గా మేము ఇంతకు ముందే చెప్పినట్లుగా ప్రభుత్వం నష్టాలలో వుండే కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌ను కాని, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను కాని, ప్రైవేటు వారికి అమ్మేయాలనే ఆలోచనలో వుంది. నేను ఇంతకు ముందే చెప్పాను. Government business is not to do business. కాని అది ఓపెన్‌గా చెప్పి, దానికోసం ఈ దిశలో పోతున్నామంటే అందులో రెండవ అభిప్రాయం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆయన చెప్పారు కదా.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అప్పుడు చెప్పలేదు, ఇప్పుడు చెప్పారు. నేను మంత్రిగారిని ఒకటే హామీ అడుగుతున్నాను. ఇప్పుడు ఈ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌లో వుండే ఎంప్లాయిస్‌కు, షేర్ హోల్డర్స్‌కు నష్టం కలుగకుండా, ఉన్న ఎంప్లాయిస్‌ను తీసివెయ్యకుండా ఏమైనా గ్యారంటీని ప్రభుత్వం ఇస్తుందా? వారిని ప్రభుత్వం ప్రొటెక్ట్ చేయగలుగుతుందా? లేకపోతే, వున్న ఉద్యోగస్తులను తీసివేసి, ఎప్రిసియేషన్ అయి వచ్చిన ల్యాండ్‌ను అమ్మేస్తారా? ప్రైవేటు వారికి ఇచ్చి, వారు తినడానికే అయితే, డైరక్ట్‌గా ఆక్షన్ పెట్టెయ్యండి. కనీసం ఆ డబ్బు గవర్నమెంటుకైనా దక్కుతుంది, ప్రైవేటు వారికి చెందే బదులు. మంత్రిగారు ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి.భూమన్న : స్పిన్నింగ్ మిల్‌ను ప్రైవెటైజ్ చేయడం కారణంగా డిస్‌ప్లేస్ అయిన వర్కర్లకు వి.ఆర్.ఎస్.క్రింద అమౌంట్ ఇవ్వడం జరిగింది. అదే కాకుండా, వారికి ట్రైనింగ్ ఇచ్చి, కొందరికి సి.ఎం.ఇ.వై. పథకం క్రింద, ఆదరణ పథకం క్రింద, ఆల్టర్‌నేటివ్‌గా ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

(శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి చే అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Indrasena Reddy garu, let him complete please. మీకు కావాలంటే మళ్లీ ఇస్తాను.

శ్రీ పి.భూమన్న : వర్కర్లను స్పిన్నింగ్ మిల్ నుంచి తీసివేయడం ప్రభుత్వానికి సంతోషకరమైన విషయం కాదు. ఎందుకంటే ఒకసారి ఉద్యోగంలో చేరిన తరువాత ఎన్నో ఆశలతో వుంటారు. అదే క్వాలిఫికేషన్స్ వున్న ప్రక్కవారు ప్రమోషన్స్ పొందుతుంటే, ఇతనికి ఉద్యోగం పోవడం చాలా విచారకరం. ఎందుకంటే నేను కూడా గతంలో ఉద్యోగంలో వున్నవాడినే. ఉద్యోగంలో చేరిన వ్యక్తి 58 సంవత్సరాలకు సూపర్‌యాన్యుయేషన్ క్రింద రిటైర్ అవుతాడు. అలా రిటైర్ అయ్యే వ్యక్తి కంట తడి పెట్టుకుంటాడు. అటువంటిది ప్రమోషన్స్ లేకపోగా, ఉన్న ఉద్యోగంలోంచి తొలగిస్తున్నారు కాబట్టి, అతనికి నష్టం కలుగుతోంది కాబట్టి వి.ఆర్.ఎస్. క్రింద బెనిఫిట్స్ ఇచ్చి, అదే కాకుండా తీసివేసిన తరువాత వారు వేరే ఉద్యోగం చేయలేరు కనుక వారికి ఏ సబ్జక్ట్‌లో స్కిల్ వుందో, వారి ఇంటరెస్ట్‌నుబట్టి, అర్హతలనుబట్టి ట్రైనింగ్ ఇచ్చి, మిగతా సౌకర్యాలను కూడా కల్పిస్తామని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మేము వారిని ప్రొటెక్ట్ చేయమంటే, వారిని తీసివేసిన తరువాత సి.ఎం.ఇ.వై., ఆదరణ పథకాలను ఇచ్చి ఆదుకుంటామని చెప్పడం సరికాదు. ఈ రోజు ప్రైవేటు ఇండస్ట్రీలో ఉద్యోగులకు ఏ బెనిఫిట్స్ వస్తున్నాయో, అవన్నీ కూడా వీరికి వచ్చేటట్లుగా గవర్నమెంట్ హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Indrasena Reddy garu, the Minister was very clear. వి.ఆర్.ఎస్.తీసుకున్న తరువాత కూడా ఒకవేళ వారు ఇష్టపడితే, వారికి ఈ పథకాల ద్వారా ఉపాధి కల్పిస్తామని చెప్పారు.

SRI N. INDRASENA REDDY: In addition to VRS are they giving loans?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ క్రింద ఇస్తున్నారు.

SRI N. RAGHUVEERA REDDY: Sir,

MR. DEPUTY SPEAKER: I have given you ample time.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : సర్, నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. స్పెసిఫిక్‌గా రెండు విషయాలు అడిగాను. ఇదివరకు చాలా పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి, లక్షల, కోట్ల రూపాయల మేరకు అక్రమాలు జరిగాయని అన్నారు. దాని మీద ఎంక్వైరీ గురించి ఏమీ చెప్పలేదు. 1995 తరువాత ఆ లెక్కలను చెప్పలేదు. 1994 వరకు మాత్రమే చెప్పి ఆపివేసారు. 1995 తరువాత లాభాలలో నడిపారా? ఎంక్వైరీ గురించి మీరు ఏమి చెబుతారు?
సా.5.50

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది ప్రైవేట్ సెక్టార్‌లో ఉంది. మనకు సంబంధించికానీ, కోఆపరేటివ్‌కి సంబంధించికాని ఏమీ సంబంధం లేకుండా ఉంది. నష్టాలువచ్చాయని మొత్తం చిట్టా చెప్పారు. ఏదయినా ఒక పాలసీతో ఉండాలి. ఒకవైపు ప్రైవేట్‌గా ఉన్న వాటిలో లాభాలు వస్తున్నాయి. ప్రభుత్వానివి నష్టం వస్తున్నాయి. రెండు వైపులా నష్టాలువస్తున్నాయి. కాబట్టి డ్యూయల్ పాలసీ ప్రభుత్వానికి ఉండడం న్యాయం కాదు. మన ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా, మన సూపర్‌విజన్ లేకుండా ఎంతో నష్టం జరిగింది. కోఆపరేటివ్ రంగం చాలా గొప్పది. దీనినిబట్టి ఆలోచిస్తే, ఈ విషయంలో మంత్రిగారు సమాధానం ఏ విధంగా ఇస్తారని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పి. భూమన్న: నష్టాలకు కారణాలు అనేకం . (1) అవినీతి (2) వర్కర్స్‌లో కమిట్‌మెంట్ లేదు. ఎఫీషియన్సీ లేదు. ఇందాక రఘువీరారెడ్డిగారు అన్నట్లుగా, 1994 తరువాత కూడా నష్టా లు వచ్చాయి. వరుసగా ప్రతిసారి లక్షల, కోట్లాదిరూపాయల నష్టాలు వస్తున్నాయి. 1994 తరువాత కూడా ఇది ప్రత్యేకంగా ఎందుకని అంటే చిలకలూరిపేట 91-92లో ప్రారంభమయ్యింది. మొదటి నుండే వెనకకు పోయింది. మళ్లీ ప్రైవేట్‌కి వచ్చే అవకాశం పూర్తిగా సన్నగిల్లింది. ఆ సంస్కృతి నుండే వచ్చింది. కాబట్టి అదే నష్టాల్లో నడిచింది. కాబట్టి వరుసగా నష్టాలు వాచ్చాయి. ఇది ప్రైవెటైజేషన్ చేయడం జరిగింది. అందుకోసం అందులో ఆడ్ చేస్తున్నాము. ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఎంక్వయిరీ చేస్తారాఅని అడిగారు.

శ్రీ పి. భూమన్నః ఇదివరకు ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్ మీద ఎంక్వయిరీ జరిగింది. మొట్టమొదటిసారి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ చరిత్రలో ఒక మేనేజింగ్ డైరెక్టర్‌ని, స్పిన్నింగ్ మాస్టర్‌ని ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. వారు కోర్ట్ స్టే తీసుకొని నడిపిస్తున్నారు. ఈ విధంగా కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌లో ఆడిట్ రిపోర్ట్ ప్రకారంగా ప్రాసిక్యూషన్ జరిగి ఆ టెక్నికల్ పర్సన్స్‌ని ఈ విధంగా చేయడం జరిగింది. ఆదిలాబాద్ గురించి చెబుతున్నాను. మిగతావి ఎందుకు నష్టాల్లో ఉన్నాయనేది సదరు ఆడిట్ రిపోర్ట్స్ రాగానే, తప్పకుండా సంబంధించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Cooperative Spinning Mills (Regulation) (Amendment) Bill,2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill.'

(Pause)

The motion was adopted and Clauses 2 and 1, Enacting Formula and LongTitle were added to the Bill.

SRI P.BHUMANNA,: Sir, I beg to move:

"That the Andhra Pradesh Cooperative Spinning Mills (Regulation) (Amendment) Bill,2001 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Cooperative Spinning Mills (Regulation) (Amendment) Bill,2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ప్రకటన

## బిల్లులకు సవరణలు ప్రతిపాదించుట గురించి

MR.DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up for consideration in the evening sitting on 14-3-2001 and the amendments to the said Bills will be received up to 1.00 p.m. tomorrow, the 14th March,2001.

1) Hyderabad Municipal Corporation (Amendment) Bill,2001,
2) Andhra Pradesh Municipal Laws (Amendment) Bill,2001 and
3) Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill,2001.

Now we will take up discussion on agriculture group of demands.

## 2001-2002 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన
## వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలకై చర్చ (కొనసాగింపు)

శ్రీ జి. రామకృష్ణారెడ్డిః ఈనాడు మన రాష్ట్రంలో ప్రజలకు ప్రధానజీవనాధారం వ్యవసాయ రంగం . అనేక సమస్యలతో ఈనాడు రైతులు సంక్షోభానికి గురవుతున్నారు. ఇది మనందరికి తెలుసు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా ఉంది. నకిలీ విత్తనాలు, నకి లీ పురుగుల మందులు, నకిలీ ఎరువులు మొదలయినవి కారణం . రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక అస్తవ్యస్త పరిస్థితిలోరైతాంగం ఉంది. మనం అనేక సంధర్భాలలో ఇటువంటి సమస్యలను చూస్తున్నాము. దీనికితోడు, విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ అనేక సమస్యలు ఈ వ్యవసాయ రంగం దివాలా తీయడానికి తోడవుతున్నాయి. వాటన్నింటిని సరయిన పద్ధతిలో నడపడానకి ఈనాడు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉన్నప్పటికీ సరయిన పద్ధతిలో స్పందిచకపోవడంవల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేకమయిన అవస్థలు ఈనాడు రైతాంగం ఎదుర్కొంటోంది. గత సీజన్‌లో చూసినట్లయితే, రైతులు పండించిన పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోతే, ధాన్యాన్ని

కొనేవారు లేక అయోమయ పరిస్థితిలో ఉన్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేయించి కొంత ఊరట కల్పించింది. ఎంతో అభినందించదగ్గ విషయం అయినప్పటికీ, ఈ రోజు మన రాష్ట్రంలో చూస్తే, వ్యవసాయోత్పత్తులన్నింటిని ఎవరు కొనాలనే విషయంలో పేచీలు వస్తున్నాయి. మనం చూస్తున్నాము. రోజూ పేపర్లోచూస్తే కేంద్రం కొనాలా, రాష్ట్ర ప్రభుత్వం కొనాలా, ఎఫ్‌సిఐ కొనాలా లేక సివిల్ సప్లయిస్ కొనాలా, ఇంకెవరు కొనాలనే ఆలోచనతో రైతులంతా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయం మనమంతా గమనించాము. ఈ విషయాలన్నింటిని కేవలం ఎవరి మీదనో నెట్టెయ్యకుండా రాష్ట్రంలో పండించిన పంటనంతా మన ప్రభుత్వం కొనేలా చేయాలి. రైతులకు సరయిన రీతిలో గిట్టుబాటు ధర అందించేలా చూడాలి.

రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందని అంటే, వారు పండించిన పంటను మార్కెట్‌లోకి తీసుకువస్తే, ఆ ధాన్యాన్ని మార్క్‌ఫెడ్‌వారు తీసుకోవాలాఅంటే అటు గోదాములలో స్టాక్ లేదనీ, గన్నీసంచులు లేవనీ, ఎఫ్‌సిఐవారు కొనాలని ఇటువంటి ఆలోచనలతో రైతాంగం అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. వెనకటికి ఎవరో అబ్బాయి అంగట్లోకి వెళ్లి అమ్మాఅని పిలిస్తే, నువ్వు ఎవరికి పుట్టినావని అడిగారట. ఇప్పటి పరిస్థితి ఆ విధంగా ఉంది. ఈనాడు రైతులు తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఒక్కసారి ఆలోచించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాదు, తెగుళ్ల నివారణ, తగిన మందులు సరఫరా విషయంలో కూడా గత రెండు సంవత్సరాలలో పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో పూర్తిగా చేయూతనివ్వడంలోగానీ, 9 గంటల విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఇస్తామన్నారు. వీటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించి నిర్మాణాత్మకమయిన కార్యక్రమాలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.
సా. 6.00

అంతేకాదు, ఈ రాష్ట్రంలో మనం చూస్తున్నది, ప్రపంచీ కరణతో మనం ఏవిధంగా ఈ వ్యవసాయ రంగంలో సవాళ్లను ఎదుర్కొంటున్నదీ అందరికీ తెలుసు. కనుక దానికి దీటుగా మనం పోటీగా నిలువ వలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయాలను మనం గమనించాలి. మన రైతాంగం ఏవిధమైన వ్యవసాయ రంగానికి అలవాటు పడినప్పటికీ , మన రాష్ట్ర రైతాంగాన్ని అనేక రకాలుగా ముందుకు తీసుకు పోయి, కొత్త రకమైన పంటలను పండించడానికి గాను, ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మూడు విధాలుగా విభజించవలసిన అవసరం ఎంతైనా వుందన్న విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

అవి, ఒకటి ఆయకట్టు ప్రాంతాలు, రెండు నాన్ ఆయకట్టు ప్రాంతాలు, మూడు కరువు ప్రాంతాలుగా విభజించాలి. అలాగే ఏ ప్రాంతంలో ఏవిధమైన పంటలు పండిస్తే , ఎక్కడ ఎక్కువ దిగుబడులు వస్తాయో గమనించి , ఆ పంటకు గిట్టు బాటు ధర యిప్పించాలని, పండించిన పంటలను మార్కెట్‌లో అమ్మించడానికిగాను కనీసం అవకాశాలను కల్పించాలన్న విషయాలను మనం ఆలోచించవలసి వుందని నేను తెలియజేస్తున్నాను.

ఆయకట్టు ప్రాంతాలను చూస్తే అక్కడ వరి పండించినా, మిగతా ఏదైనా వుంటే దానిని వాటర్‌తో పండించుకునేలా , లాభాలను పొందే విధమైన వరేతర పంటలు కూడా పండించాల్సిన అవసరం వుంది. ఎక్కడ చూసినా వరి వేయడం, లేకపోతే ఒకే రకమైన పంటలు వేయడం వంటి వాటి మూలంగా రైతాంగానికి చాలా యిబ్బందులు వున్నాయి .

నాన్ ఆయకట్టు ప్రాంతాలలో కమర్షియల్ క్రాప్ తీసుకోవాలి. వాటిని పండించడానికి అనేక రకాలైన , నూతన వరి వంగడాలను తీసుకుని, వారికి ఉత్పత్తిని అధికం చేయడానికి తగు విధమైన పద్ధతులలో శిక్షణ యివ్వవలసిన అవసరం వుంది.

ఈ రోజు కరువు ప్రాంతాలలో రాయలసీమలోగాని, మిగతా కరువు ప్రాంతాలైన తెలంగాణా జిల్లాలో వున్న ప్రాంతాలలో హార్టీ కల్చర్‌ను ప్రోత్సహించాలి. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మంచి పంటలు తీసుకోవడానికి, మంచి ఉత్పత్తులు చేసుకోవడానికి వారికి అనేక విధాలుగా సబ్సిడీలు యివ్వాలని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ హార్టీ కల్చర్ గానీ, కాయగూరలు పండించడానికి గానీ లిఫ్ట్ ఇరిగేషన్ విధానాన్ని గత 2 సంవత్సరాలుగా 90 శాతం సబ్సిడీ వున్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్‌ను మళ్లీ తీసుకు రావాలి. ఈ కరువు ప్రాంతాలలో ఏపద్ధతి ద్వారా రైతులు మంచి పంటలు పండించుకోవడానికి అవకాశాలు వున్నాయో వాటిని కల్పించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అంతేకాదు , మన దగ్గర వున్న వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేయాలంటే తక్కువగా రసాయనాల వాడకం చేయాల్సి వుంది. ఎందుకంటే మనం ఎక్కువగా రసాయనాలు వాడటం వల్ల ఎగుమతులకు అవరోధం ఏర్పడుతున్నది. ఈ రసాయనాలను ఎలా వాడాలి? వాడటం వల్ల జరిగే నష్టం ఏమిటన్న వాటిని మనం గుర్తించవలసి వుంది .

అందుకు ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. ఎగుమతులలో మిర్చిపంటను చూసినట్లయితే , ఇతర దేశాలతో పోల్చుకున్నట్లయితే మన ఎగుమతుల శాతం కేవలం 0.2 శాతం మాత్రమే వుంది . మిర్చి పంటలను పండించే యితర దేశాలతో పోల్చినట్లయితే వారు పంట కాలంలో 3 లేక 4 సార్లు మాత్రమే రసాయనాలను స్ప్రే చేయడం జరుగుతుందని తెలుస్తున్నది. మనం యిక్కడ 11 నుంచి 20 సార్ల వరకు స్ప్రే చేస్తున్నాము. అందువల్ల యిది ఎగుమతికి ఒక ఆటంకమని తెలియజేస్తున్నాను. కనుక ఈవిధంగా రసాయనాల వాడకం ఎగుమతికి ఆటంకం కాబట్టి రైతులు సహజ ఎరువులను వాడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు గాను ప్రభుత్వం ఏవైనా కార్యక్రమాలను రూపొందించారా? అందుకు గాను ప్రణాళికలు వున్నాయా? రైతులకు ఈ విధమైన విషయాలలో ఏదైనా మెసేజ్ పంపిస్తున్నారా అన్న విషయాలను మీరు స్పష్టం చేయాలి.

అంతేకాకుండా రైతులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారా? అలా శిక్షణ యిచ్చినట్లయితే మార్కెట్ యార్డ్‌లలో శిక్షణాతరగతులను రెండు, మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేస్తున్నారు. అది కూడా సంవత్సరంలో మార్కెట్ యార్డ్‌లలో రైతుల క్రాప్‌ను తీసుకుని వారికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నారు. అయితే వాటిని ఏర్పాటు చేసినప్పుడు అక్కడ శిక్షణ గరపే శాస్త్రజ్ఞుల భాష రైతులకు అర్థం కావడంలేదు, రైతుల భాష శాస్త్రజ్ఞులకు అర్థం కావడం లేదు . ఈ పరిస్థితులలో శిక్షణాతరగతులు కొనసాగుతున్నాయి. అది ప్రాక్టికల్‌గా లేని పరిస్థితిలో వుంది. మన వ్యవసాయ విధానం అలా వుంది.

అసలు పంటల విషయంలో ఏవిధమైన శిక్షణ యివ్వాలి? మేలు రకమైన పంటలు ఏవిధంగా పండించాలన్న దానిలో అక్కడున్న నిపుణులైన అగ్రికల్చర్ అధికారులను గానీ, లేకపోతే అక్కడున్నటువంటి ఎ.ఓ.లకు గానీ ముందుగా శిక్షణలో తర్ఫీదును యివ్వాలి. అన్ని విధాలుగా అన్ని రంగాలలో శిక్షణ తరగతులు యిచ్చేందుకుగాను, రైతులను మార్కెట్ యార్డ్‌లకు పిలవకుండా, ఊరూరా, గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి రైతులను సమావేశపరచి , లాభసాటిగా పంటలను పండించడానికి, కమర్షియల్ క్రాప్స్ పండించుకోవడానికి, ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశం వుందన్న విషయాలపై రైతులకు అవసరమైన ట్రైనింగ్ యిప్పించవలసి వుంది. అందుకు ఏవిధంగా చేయాలన్నది చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉదాహరణగా, అంకాపురం, నిజామాబాద్ జిల్లాలో వుంది. ఆ గ్రామానికి వెళ్లి చూస్తే, రైతులు ఏవిధంగా పంటలు పండిస్తున్నారో, ఎక్స్‌పోర్ట్ పంటలు పండిస్తున్నారో, సంవత్సరానికి మూడు పంటలు ఎలా పండిస్తున్నారో, లాభం ఏవిధంగా పొందారో, దాని మూలంగా సమాజంలో ఎంత గౌరవం పొందారన్న విషయాలు తెలుస్తాయి. దీనిని చూసినట్లయితే వ్యవసాయ శాఖ మొత్తం ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది. సరైన పద్ధతిలో వ్యవసాయాధికారులకు ట్రైనింగ్‌నిచ్చి రైతులు మంచి పంటలు పండించడానికి వీలుగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. ఎక్కడ, ఏవిధంగా చూసినా యిది తప్పనిసరి పరిస్థితి.

రాయలసీమలో చూసినట్లయితే పల్లీల పంట అక్కడి వారి జీవనాధారం . ఆ పంట వేసినా వర్షాలు లేని కారణంగా అక్కడి పరిస్థితులు ఎలా వున్నాయో మనం గమనిస్తూనే వున్నాము. గతంలో ప్రభుత్వం ఈ విషయమ్మై రైతులకు వర్షాలు పడనప్పుడు కృత్రిమ వర్షాలను కురిపించడం జరుపుతామని హామీని యివ్వడం జరిగింది. ఆ పద్ధతిలో వేరుశనగ బోర్డును ఒకదానిని ఏర్పాటు చేయడం జరిగింది. మరి కృత్రిమ వర్షాలను కురిపించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రాయల సీమ ఎడారిగా మారకుండా వుండేందుకు గాను ఏమి చర్యలు తీసుకుంటున్నారు. అసలు ఆ అవకాశాలు వున్నాయాన్నది చెప్పాలి. అది కనుక ఎడారి ప్రాంతంగా మారినట్లయితే మీరు ఎన్ని వేల కోట్ల రూపాయలను యిచ్చినా దానిని సద్వినియోగం చేసుకోలేము. అందువల్ల గోదావరి, కృష్ణా నదుల నుండి 200 టి.ఎమ్.సిల నీటిని రాయలసీమకు మరలించి, రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే వ్యవసాయం లాభసాటిగా లేదని అంటున్నారు. ఈనాడు క్రాప్ హాలిడే యిచ్చామంటున్నారు. ఇంకా అనేక పంటలకు ఈ క్రాప్ హాలిడేను యిచ్చే అవకాశాలు వున్నాయాని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే ప్రత్యామ్నాయంగా రైతాంగం ఏరకమైన పంటలను పండించడానికి, ఏవిధమైన ఉత్పత్తులను కొనసాగించాలన్న ఆలోచన ప్రభుత్వానికి వుందో కూడా స్పష్టంగా తెలియజేయాలి. అలాటి ఆలోచన వున్నప్పుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

హార్టీకల్చర్‌గానీ, మందులకు (మెడిసెన్స్‌కు )సంబంధించినటువంటి కొన్ని ప్లాంట్స్‌కు ప్రపంచంలో చాలా డిమాండ్ వుంది. వాటిని ఈ రోజు చైనాలో, ఉత్తర భారతదేశంలో ఎక్కువగా పెంచుతున్నారు. ఇలాంటి పద్ధతిలో యిక్కడి రైతాంగానికి కూడా మంచి శిక్షణ యిచ్చి , మెడిసెన్ ప్లాంట్స్‌ను పెంచే విధంగాను, లాభసాటిగా వుండేందుకు అవసరమైన విషయాలను చెప్పడానికి చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. ఇకపోతే గోడౌన్స్ విషయానికి వచ్చినట్లయితే రైతులు తాము పండించిన పంటను మార్కెట్ యార్డ్‌కు తీసుకుని వచ్చి నిలువ చేసుకునేందుకు వీలుగా అక్కడ గోడౌన్స్ వుండటం లేదు. అది మనం చూస్తూనే వున్నాము. నా చిన్నతనం నుంచి నేను దీనిని గమనిస్తూనే వున్నాను. 8 సంవత్సరాల క్రితం నేను మార్కెట్ యార్డ్‌కు వెళ్లినప్పుడు యార్డ్‌లు కళకళలాడుతూ వుండేవి. ఇప్పుడు అక్కడ ఒక క్వింటాల్ బస్తా కూడా వచ్చే పరిస్థితిలేదు. అలాగే ఒక్క గోడౌన్ కూడా మార్కెట్‌లో నిర్మాణం చేయబడటం లేదు. ప్రతి మార్కెట్ యార్డ్ కూడా కనీసం 10 నుంచి 20 ఎకరాల భూమిని కలిగి వుంది. కోట్లాది రూపాయల విలువ కలిగిన ధాన్యం నిల్వ చేసుకునే విధంగా ఆ మార్కెట్ యార్డ్‌లలో గోడౌన్స్ కట్టించి రైతులు స్టాక్ చేసుకునే విధంగాను, అలాగే రైతులకు లోన్స్ యివ్వడానికి గాను, రైతు బంధు పథకాన్ని తిరిగి పటిష్టం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, గౌరవ మంత్రిగారికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వానికీ తెలియజేస్తున్నాను. ఆ పద్ధతిలో మనం ముందుకు పోవాల్సి వుందని కూడా నేను తెలియజేస్తున్నాను.

అలాగే రైతులు తాము పండించిన ధాన్యాన్ని లాభసాటిగా వున్నప్పుడు ఎక్కడికయినా తీసుకుని అమ్ముకునేందుకు గాను రవాణాలపై యిప్పుడు వున్న ఆంక్షలను తొలగించాలనీ, అందుకు తగు విధమైన చర్యలను తీసుకోవాలనీ కూడా ఈ సందర్భంగాతెలియజేస్తున్నాను.

సా.6.10

రైతులు పంటలు పండిచే కాలంలో మార్కెట్‌లోకి వెళితే వాటికి ధరలు ఉండవు మధ్య దళారీల చేతులోకి పోయిన తరువాత ఆ పంటలకు విపరీతంగా ధరలు పెరుగుతాయి. ఈ రోజుల్లో మధ్య దళారీలు లాభం పొందే అవకాశం బాగా ఉన్నది. కల్తీ సీడ్సుకు సంబంధించి 1964 సంవత్సరంలో ఒక చట్టం తీసుకొచ్చారు అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చట్టం

తీసుకొనిరాలేదు. వాటిమీద నియంత్రణ కోసం చట్టం తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. 1980 తరువాత అనేక హైబ్రీడ్ రకాల విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చాయి. వాటి అన్నింటిని కూడా నియంత్రించడానికి ఒక చట్టం తీసుకురావలసిన అవసరం ఉన్నది. వాటి మీద ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేని పరిస్థితిలో మనం ఉన్నాము. వాటిని ప్రభుత్వ పరిధిలోకి తీసుకొనివచ్చి రైతులు మోస పోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. ఉదాహరణకు పోయిన సంవత్సరం ఎక్స్ఎల్ 35, కార్గిల్ మొక్కజొన్న వాడటంతో రైతాంగం ఎంతో నష్టపోయింది. ఈ రోజు వరంగల్, కరీంనగర్ జిల్లాలోని రైతులు నష్టపోతే నష్టపరిహారం ఇప్పించడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతో బాధకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. కొబ్బరి పండించే రైతాంగానికి కూడా కొబ్బరి ధరలు పడిపోయాయి. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు పడిపోయి వ్యవసాయం చేయకుండా ఏమి చేయాలనే ఆలోచనతో రైతాంగం అంతా ఉన్నది. భారత దేశం జనాభా 70 కోట్లు అందులో 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఇంత పెద్ద పరిశ్రమ ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వం ఈ యొక్క వ్యవసాయ రంగాన్ని దివాలాతీయించి రైతాంగాన్ని అంతా కూడా బజారులో వేసేటటువంటి పరిస్థితులలో ఉన్నది. ఈ రోజు రైతుల పరిస్థితుల గురించి మాట్లాడుతు వుంటే ఈ హౌస్‌లోఎవరు కూడా వినే పరిస్థితి లేదు. ఇవాళ రైతాంగం గురించి ఎక్కడ ఎమి చేసే పరిస్థితి లేదు. జన్మభూమి సందర్భంగా నేను ఒకసారి ఊళ్లో కి వెళితే ఒక పెద్దమనిషికి 10,15 ఎకరాల భూమి ఉన్నది. ' ఆ పెద్దమనిషి వచ్చి ఎంఎల్ఏగారు మీతో మాట్లాడాలండీ అని అంటే చెప్పండి, దాపరికం లేదు అన్నాను, మీతో ఒంటరిగా మాట్లాడుతాను అన్నారు అండీ, ఏమిటని ప్రక్కకు తీసుకొని పోయి అడిగాను, నా కొడుకు ఎవరు పిల్లను ఇవ్వడంలేదు , నా కొడుకుకు పెళ్లి అయ్యేవరకు ఎంత ఇబ్బంది అయినసరే పెద్దపల్లి జండా చౌరాస్తాలో పాన్‌టేలా పెట్టుకోడానికి స్థలం ఇప్పించండి పెళ్లి అయిన తరువాత పాన్‌టేలా తీసివేస్తాను అని అన్నారు' నిజంగా ఇది ఎంత బాధకరమైన విషయమో, అలాంటి పరిస్థితులలో రైతాంగం ఉన్నది. ఈ విషయాలు అన్నీ గమనించవలసిన అవసరం ఉన్నదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఇవాళ రైతులను ఆదుకోవలసిన వ్యవసాయ పరపతి సంఘాలు గ్రామ గ్రామాలో ఉన్నాయి. ఈరోజు వ్యవసాయ పరపతి సంఘాలు రైతులకు అప్పులు ఇచ్చే పరిస్థితిలో లేవు. కొన్ని జిల్లాలో ఉన్నటువంటి బ్యాంకులు సెక్షన్ 11ఎలో ఉండి తిరిగి రైతులకు రుణాలు ఇవ్వలేనటువంటి పరిస్థితులలో సహకార రంగం నడుస్తుంది. మనం ఆదర్శంగా తీసుకొన్నటువంటి దేశాలు జర్మనీ, జపాన్, ఇజ్రేయల్‌లలో సహకార రంగంతోటి ముమ్మరంగా నడుస్తూవుంటే దేశంలో ఉన్న సహకార రంగం అంతా కుప్పకూలీ పోయింది. వాటి అన్నిటిని మనం నూతనమైనటువంటి పద్ధతిలో నడిపించే దానికి చర్యలు తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో మంత్రివర్యులు పెద్దరెడ్డిగారి నియోజకవర్గంలో ముల్కనూరులో స్వతంత్రగా 100 కోట్ల రూపాయలతో ఆ కోపరేటివ్ బ్యాంక్ నడుస్తుంది. రైతాంగానికి డబ్బులు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆదుకొని రైతుల పండించిన పంటను కొని ఒక మంచి శక్తితోటి, లాభాలతోటి ఆ బ్యాంకు నడుస్తుంది. ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి కోపరేటివ్ బ్యాంక్‌లు కుప్పకూలీ పోయాయి. చిన్నచిన్న సహకార సంఘాలను రద్దు చేసి మండలానికి ఒక కోపరేటివ్ బ్యాంక్ ఏర్పాటు చేసి నిర్వహణా భారాన్ని తగ్గించుకొని కోపరేటివ్ సొసైటీస్ అన్ని కూడా పటిష్టంగా నడిపించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు వ్యవసాయ పరపతి సంఘాలలో రాజకీయాల చొరపడ్డాయి, ఇవాళ రైతులకు రుణాలు ఇచ్చే దాంట్లో కూడా రాజకీయాలు వచ్చాయి. రైతు జన్మభూమి సందర్భంగా ఒక ఊరికి వెళ్లి రైతులను మాట్లాడమంటే, ' ఏమి చెప్పమంటారు చదువు, సంధ్య రాని వారు చదువు బడులు సంఘాలకు అధ్యక్షులు అయినారు. ఉద్దేశ్యం లేని వాడు వ్యవసాయ పరపతి సంఘాలకు అధ్యక్షులు అయినారు ఇంతకన్నా మా దుస్థితి ఏమి ఉన్నది' అని చెప్పారు. బోగస్ మెంబర్సే కోపరేటివ్ సొసైటీస్‌కు ప్రెసిడెంట్సుగా ఉన్నారు, పాలకవర్గాలలోను ఉన్నారు. వ్యవసాయ దారులకు రుణాలు ఇవ్వాలంటే కోప రేటివ్ సొసైటిస్ నడపలేని , ఆలోచన లేని పద్ధతుల్లో హీనస్థితిలోకి వచ్చాయి. వీటి అన్నిటిని పటిష్టం చేయవలసిన అవసరం ఉన్నది. వ్యవసాయదారునికి సభ్యత్వం ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు పోవలసిన అవసరం ఉన్నదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ ఆహార సరఫరా నిర్వహణ చూస్తే దీనిలో రేషన్ కార్డ్సు ప్రధాన మైన సమస్య. రేషన్‌కార్డ్సు లేవు, ప్రభుత్వం లెక్కకు మించిన రేషన్ కార్డ్సు ఉన్నాయని అంటున్నారు. అది వాస్తవం, మా జిల్లాలో 34 లక్షల మంది జనాభా ఉంటే 54 లక్షల రేషన్‌కార్డ్సు ఉన్నాయి. ఇంకా రేషన్ కార్డ్సు కావలసిన వాళ్లు వేల సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వ

యంత్రాంగం అంతా కూడా బోగస్ కార్డ్సు ఏరివేసే పేరుతోటి, రేషన్ కార్డ్సు ఇస్తామని నినాదంతోటి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు మనం బోగస్ కార్డ్సు ఏరివేయలేకపోతున్నాము, వాస్తవంగా కార్డ్సు లేక రేషన్ షాప్పు తిరుగుతున్నటువంటి నిరుపేదలకు కార్డ్సు ఇవ్వలేకపోతున్నాము. అసలు ఈ సమస్య ఎప్పటివరకు పరిష్కారం చేయగల్గుతాము. అసలు ప్రభుత్వ యంత్రాంగం ఈ సమస్యను పరిష్కారం చేయగల్గుతుందా అనే విషయాలను పరిశీలించవసిన అవసరం ఉన్నదని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

బియ్యం మీద 1200 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. దీనిలో 600 కోట్ల రూపాయలు ట్రాన్సుపోర్టుకు ఖర్చు అవుతుందని ప్రభుత్వం వారు చెబుతున్నారు. పేద వారికి రైస్ డిపోస్ ఎలాట్ చేసి వాళ్లకి పంపిణీ చేసే బియ్యం ఖర్చు 600 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆదాచేయవచ్చు. పేద వారు రేషన్ కార్డ్సులేక, బియ్యం లేక దరిద్రంతో ఉన్న వారికి కూపన్సు ఇచ్చి వారు లాభం పొందే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

సా.6.20

ఈరోజు మనం ఎన్నో విషయాలు గమనిస్తున్నాము. పాడిపరిశ్రమ విషయం కూడా గమనించవలసిన అవసరం ఉన్నది. రైతుకు వడ్లు పండించే పరిస్థితి, మొక్కలు పెంచే పరిస్థితి ఎటూ లేదు. పండించినా గిట్టుబాటు ధర ఇచ్చి కొనేవారు లేరు. కనుక రైతుకు సపోర్ట్‌గా పాడిపరిశ్రమను, పౌల్ట్రీని తీసుకురావాలి. ఇవన్నీ తీసుకురావటానికి మనం ఏరకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము? ఆసియాలోనే అతిపెద్దదైన పాడిపరిశ్రమ మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది. ఆ పరిశ్రమకు మనం ఏరకమైన సహాయం అందిస్తున్నాము? ఏరకంగా దానిని ఆదుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము? డెయిరీ డెవలప్‌మెంట్‌పైన దృష్టిపెట్టి గ్రామాల్లో ఎవరైనా ఆవులను, బర్రెలను పెంచుకుందామనుకున్నప్పటికీ వాటికి రోగంవస్తే చూసేందుకు అక్కడ డాక్టర్లు లేరు. గ్రామీణ ప్రాంతంలో ఈ పరిశ్రమను ప్రోత్సహించేందుకు కనీసం డాక్టర్లు కూడా లేరు. మొత్తం రాష్ట్రంలోనే ఈ వెటర్నరీ ఎంత హీనంగా ఉందంటే వెటర్నరీ హాస్పటల్స్‌లో ఎక్కడా కూడా డాక్టర్స్ లేరు, కాంపౌండర్స్ లేరు. రోగం వచ్చి ఒక బర్రె చనిపోతే వెనుకటి కాలంలో వంద, రెండు వందలు లేదంటే వెయ్యి రూపాయల వరకు బర్రె ధర ఉండేది. కాని నేడు పరిస్థితి ఆవిధంగా లేదు. రూ.15,000 నుండి రూ.20,000 పెడితేగాని ఈనాడు బర్రె రావటంలేదు. వాటిని రోగాల బారినుండి కాపాడటానికి నేడు వెటర్నరీ హాస్పటల్స్‌లో డాక్టర్లు లేరు.

రాష్ట్రంలో మూడు వెటర్నరీ హాస్పటల్స్ ఉన్నాయి. ఆ హాస్పటల్స్‌లో ఎక్కడ చూసినా డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మనం ఈ విషయంలో ఆలోచన చేయాలి. టెక్నాలజీతో, హైటెక్‌తో మనం నేడు ఎంతో ముందుకుపోతున్నాము. విజన్ 2020 దృష్టిలో పెట్టుకుని అనేకరంగాల్లో ముందుకుపోతున్నాము. ఇంత ముందుకుపోతున్నప్పటికీ ఎందుకు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజెస్ మీరు ఏర్పాటుచేయరు? చిత్తూరు జిల్లాలో ఒక్కచోట మాత్రం దీనిని ఏర్పాటుచేశారు. ప్రతి జిల్లాలో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ఒకటి ఏర్పాటుచేయాలి. ఐ.టి.ఐ.లు నడిచే పరిస్థితులు లేవు. గతంలో ఉన్న ట్రేడ్స్‌కు నేడు ఆదరణ లేదు. ఐ.టి.ఐ.లలో కోట్లాది రూపాయలు విలువచేసే ఆస్తులన్నీ ఒట్టిగా పడి ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోండి. వెటర్నరీకి మంచి ఆదరణ ఉన్నది. కనుక వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటుచేయండి. వీటిద్వారా మంచి ఆవులను, దూడలను ఉత్పత్తిచేయటంద్వారా పాల ఉత్పత్తి పెంచటానికి ప్రయత్నించవచ్చు. ఈ విషయమై అనేకమార్లు చర్చలు జరిగాయి. కాని నోరులేని ఈ మూగజీవులు గ్రామాల్లో చనిపోతుంటే, రైతు తల్లడిల్లిపోతుంటే ఆదుకునే డాక్టర్లే కరువయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను ఒక్కసారి గమనించాలి. గత 7, 8 సంవత్సరాలనుండి ఒక్క పశువుల ఆసుపత్రి కూడా క్రొత్తగా మంజూరుచేయలేదు. మనం ఎంతో ముందుకుపోతున్నాము. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే పద్ధతిలో ఆలోచించి ఈ వెటర్నరీ హాస్పటల్స్ కూడా ఏర్పాటుచేయాలి. ఈ హాస్పటల్స్‌లో డాక్టర్స్‌నే కాకుండా పాలిటెక్నిక్ చదివి టెక్నికల్‌గా నాలెడ్జ్ ఉన్న విద్యార్థులకు కూడా శిక్షణ

ఇచ్చినట్లయితే ఈ రంగానికి మేలు జరగటమేకాకుండా విద్యార్థులు వారి కాళ్లమీద వారే నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. పౌల్ట్రీ విషయానికొస్తే పౌల్ట్రీ ఫీడ్‌పైన సేల్స్‌టాక్స్ వేస్తున్నారు. సేల్స్‌టాక్స్ ఎగ్జంషన్ ఇచ్చి ఈ పౌల్ట్రీ రంగాన్ని ఆదుకోవాలి.

( డా. ఎం . వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మత్స్య పరిశ్రమ విషయానికొస్తే మన రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 30 లక్షలమంది దీనిపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఆలోచనచేసి రైతాంగాన్ని కూడా ఒక ప్రత్యేకమైన మార్గంలో ఈ మత్స్య పరిశ్రమవైపు మరలించవలసిన అవసరం ఉన్నది. అయితే ఇక్కడ ఆలోచించవలసిన విషయం ఏమంటే మత్స్య కార్మికులకు ఈరోజు ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వటంలేదు. సొసైటీలు ఏమిచేస్తున్నాయి? అవి రన్‌చేయటానికి కనీస ప్రయత్నం చేస్తున్నామా? మత్స్య పరిశ్రమను ప్రోత్సహించాలి. దీనిపై ఆధారపడి జీవిస్తున్నవారికి సబ్సిడీలు ఇచ్చి చేపలు పెంచుకోవటానికి, మంచి రకమైన ఫీడ్ తయారుచేసుకోవటానికి చేయూత ఇవ్వాలి. మంచినీటి రొయ్య (స్కాంపీ రొయ్య), ఉప్పునీటి రొయ్య అనే కొన్ని రకాల రొయ్యలు లభ్యమౌతున్నాయి. మంచినీటి రొయ్యకు ప్రపంచంలో మంచి డిమాండ్ ఉన్నది. కమండ్ ఏరియాలో ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ మరికొన్ని ఇతర ప్రాంతాల్లో ఈ రొయ్య పెంపకం చేపట్టి లాభాలు ఆర్జించటానికి రైతులకు మంచి అవకాశాలు ఉన్నాయి.

ఛైర్మన్: ముగించండి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: మంచి విషయాలు చెబుతున్నాను, సూచనలు ఇస్తున్నాము. ఈ రకంగా రొయ్యల పెంపకం సాగించి రైతులను ఆదుకోవాలి. కేంద్రం అధీనంలో ఉన్నటువంటి మెరైన్ ప్రొడక్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటి సహకారం తీసుకుని ఈ రొయ్య పెంపకాన్ని అభివృద్ధిపరచాలి. మనం ఊహిస్తున్న విజన్ 2020 చేరాలంటే క్రొత్త టెక్నాలజీని ఉపయోగించుకుని ఈ రంగాన్ని కూడా అభివృద్ధిచేయవలసిన అవసరం ఉన్నది. అడవుల పెంపకం విషయానికొస్తే ఈనాడు …………

ఛైర్మన్: ముగించండి. నరసింహయ్యగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: కొందరు గంటన్నర మాట్లాడారు. రైతునైన నేను మాట్లాడుతుంటే వెంటనే ముగించమంటే ఎట్లా? ఈ రోజు రాష్ట్రంలో అడవులను చూస్తున్నాము, అటవీశాఖ వారిని చూస్తున్నాము. అటవీశాఖ వారు అడవులను ఏవిధంగా పెంపొందించాలి? నానాటికి అంతరించిపోతున్న అడవులను ఏవిధంగా కాపాడాలనే ఆలోచన చేయాలి. 4, 5 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ లేదా మాధేపూర్ వైపు వెళితే పెద్దపెద్ద అడవులు కనిపించేవి. ఈరోజు అక్కడ ప్లేగ్రౌండ్స్‌లాగా గ్రౌండ్స్ కన్పిస్తున్నాయి. ఈ ముప్పునుండి అడవులను కాపాడాలి. అంతరించిపోతున్న అడవులను ఆదుకోండి లేకుంటే మనకు భవిష్యత్తులో ఎంతో ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. అడవులలో నివాసం ఉండే పేద గిరిజనుల సహాయం తీసుకుని మామిడి చెట్లు, టేకు చెట్లు మొదలైనవి అడవులలో పెంచండి. ప్రైవేటు వ్యక్తుల సహాయంతో అడవులను పెంచుతామని మీరు బుక్‌లోకూడా చెప్పారు. అయితే ఏవిధంగా అటవీ యాజమాన్యాన్ని ప్రైవేటు వ్యక్తుల ఇవ్వబోతున్నారో స్పష్టంగా పేర్కొనలేదు. అడవులలో నివాసం ఉండేవారితో మామిడి చెట్లు, టేకు చెట్లు పెంచేట్లు చేయండి. ఈరోజు అటవీశాఖకు సంబంధించిన డిమాండ్స్‌పైన మాట్లాడుతున్నప్పటికీ మంత్రిగారు సభలో లేరు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఈవిధంగా ఉన్నది. కనీసం 20 మామిడి చెట్లు పెట్టి మిగిలినవి టేకు చెట్లు పెట్టుకోమని చెప్పండి. ఈవిధంగా చేయటంవలన కనీసం నెలకు ఒక వెయ్యి రూపాయలైనా

వారికి వస్తుంది. తద్వారా వారి జీవనం గడుస్తుంది. ఈ రకమైన పద్ధతిలో పేదలకు అవకాశం ఇచ్చినట్లయితే అడవులను పెంపొందించటానికి అవకాశం ఉంటుంది.

ఈరోజు అటవీ సంపదనంతటినీ దొంగతనంగా కొల్లగొట్టుకుపోతున్నారు. అక్కడ పెరిగిన చెట్టు, మనం పెంచిన చెట్టు రెండవసారి వెళ్లి చూస్తే కన్పించటంలేదు. ఈ అటవీ పెంపకం బాధ్యత అక్కడ ఉన్న పేదలకు అప్పగించినట్లయితే వీటి రక్షణ బాధ్యత కూడా వారే తీసుకుంటారు. అటవీ పెంపకం ఒక్క సంపద కొరకే కాదు, దేశాన్ని కాలుష్యం బారినుండి రక్షించాలన్నా అడవుల పెంపకం అవసరం.

సా 6.30

ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వానికి మీద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. అడవుల పెంపకం విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటుతున్నారు. గతంలో రోడ్లకు ఇరువైపులా యాప చెట్లో, మామిడి చెట్లో, మర్రి చెట్లో లేకపోతే ర్యాల చెట్లో నాటేవారు. అవి ఫలాలు, నీడను ఇచ్చేవి, అవసరం అనుకున్నపుడు వాటిని కొట్టేసి అమ్ముకుంటే డబ్బు వచ్చేది. కాని ఇపుడు వేస్తున్న కొత్తకొత్త రోడ్లు, హైవేస్ వేసిన చోట్ల రోడ్లకు ఇరువైపులా ఎందుకూ అక్కరకు రాని చెట్లను, నీడను ఇవ్వని చెట్లను నాటుతున్నారు, అటువంటి చెట్లను ఏరకంగా మరి సెంటిస్టులు ఉత్పత్తి చేస్తున్నారో అర్థం కావడం లేదు. కావున ఈ పరిస్థితిని ఒకసారి గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీలైనంత వరకు అడవులను పెంచవలసిన అవసరం వుంది, ఆ రకమైన పద్ధతులను మనం ప్రోత్సహించవలసిన అవసరం వుంది. రైతులకు సంబంధించి వారికి సైడ్ ఇన్‌కమ్ రావడానికి చేల గట్లమీద టేకు చెట్లు, ఫలాలు ఇచ్చే చెట్లను నాటుకోవడానికి అవకాశం కల్పించండి. ఆవిధంగా చేస్తే, అడవులు అభివృద్ధి కావడమే కాకుండా రైతులు కూడా లాభపడతారు. ఈరోజు కృత్రిమ ఎరువుల వల్ల, అనేక రకాలైన క్రిమిసంహారక మందులను విచక్షణారహితంగా వాడడం వల్ల వాతావరణం కాలుష్యం కావడమే కాకుండా చివరికి సముద్రం నీరు కూడా కలుషితమై యావత్ మానవాళికి తీవ్ర నష్టం కలిగే అవకాశం వుంది. ఈ విషయం గురించి డా .లకీ గారు తన పరిశోధనల్లో తెలిపారు. కావున ఈ విషయాలన్నింటినీ ఆలోచించి, రైతాంగాన్ని కాపాడవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, చివరగా ఒక విషయం చెబుతాను. రైతు జన్మభూమిలో పాల్గొనడానికి మేము వెళ్లినపుడు మాకు అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఆ సందర్భంగా ఒక ఊరిలోవుండే రైతు ఒక విషయం చెప్పడం జరిగింది. భూములు దున్నేవాడికి బువ్వే కరువాయరా, భూములను నమ్ముకుని పంటలు పండిస్తే తినడానికి తిండిలేని పరిస్థితులున్నాయి, అమ్ముక తినేవాడికి కొమ్ములు వాడి తిరిగెనురా, అంటే ఎవడైతే రైతుల దగ్గర నుంచి కొనుక్కొని అమ్ముకుంటాడో వాడికి కొమ్ములు వాడి తిరిగాయి, పట్నం బేరగాడు మేడ మీద మేడ కట్టెరా, ఈ భూములను దున్నుకుని బ్రతికే వారిని కాపాడే వాళ్లు ఎవరని చెబుతూ, ఇంతకంటె ఎక్కువ ఉపన్యాసం అవసరం లేదని ఆ రైతు కూర్చున్నాడు . పరిస్థితులు ఈవిధంగా వున్నాయి కాబట్టి రైతులను కాపాడవలసిన అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్ అన్నీ కూడా ఒకసారి పరిశీలన చేస్తే, డిమాండ్ నెం .38, అనుబంధం 1, 2 లలో కొన్ని వివరాలు ఇచ్చారు, కాని నేను మేథ్స్ స్టూడెంటును కాదు, ఆర్ట్స్ స్టూడెంటును, అర్థం చేసుకోవడం ఇబ్బందిగా వుంది. ఈ వివరాలను చూస్తే విస్తీర్ణం లక్షల ఎకరాలు అంటున్నారు, 4114 లక్షల హెక్టార్లని అంటున్నారు. అలాగే అనుబంధం-2లో 99-2000 సంవత్సరంలో వరి ధాన్యం 10638 లక్షల టన్నులు వచ్చిందని అంటున్నారు,

ముతక ధాన్యం 2249 లక్షల టన్నులని అంటున్నారు, లక్షల్లో అయితే ప్రపంచ దేశాల్లో మనమే గొప్పవాళ్లం అవుతాం . ఈ లక్షలు ఏమిటో అర్థం కావడం లేదు, వ్యవసాయశాఖా మాత్యులు చెప్పవలసిన అవసరం వుంది.

వ్యవసాయానికి సంబంధించి శ్వేతపత్రాలు విడుదల చేశారు. వ్యవసాయ ప్రణాళిక పేరుతో 1997లో విడుదల చేశారు, విధాన పత్రం పేరుతో 1998 లో విడుదల చేశారు. 2000 సంవత్సరంలో వర్కింగ్ పేపర్, అదేవిధంగా 2001లో వ్యూహ పత్రం విడుదల చేశారు. ఏ పేరుతో పేపర్లు విడుదల చేసినా, వ్యవసాయానికి సంబంధించి పండించిన పంటకు సరైన ధరలు లేక, పెట్టుబడి కూడక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నది మాత్రం ఆగలేదు. ఏటేటా ఆత్మహత్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. మరి ఇవి ఏరకమైన వ్యూహ పత్రాలో వ్యవసాయ శాఖామాత్యులు తెలియజేయవలసిన అవసరం వుంది. వ్యవసాయ శాఖలో చాలా ఎక్కువ సిబ్బంది వుందని సెలవిచ్చారు. 1997 సంవత్సరం వచ్చేసరికి మోడల్ వ్యవసాయం చేయాలని, చిల్లర మల్లర , అశాస్త్రీయమైన వ్యవసాయం బాగాలేదని చెప్పి, మండలానికి పది గ్రామాలు ఎంపిక చేసి, గ్రామానికి పది ఎకరాలు ఎంపిక చేసి, అందులో పంటలు పండిస్తామని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, తర్వాత అది ఏమైందో తెలియదు. ఇప్పుడు మళ్లీ చిల్లర మల్లర గట్టు వుండకూడదు అని చెబుతూ కార్పోరేట్ వ్యవసాయం వరకు తీసుకొచ్చారు. వీటన్నింటినీ ఒకసారి పరిశీలన చేస్తే, ఈనాడు రైతు పూర్తిగా అయోమయంలో పడిపోతున్నాడు. గతంలో మేము, మాతాత, నాన్న అందరమూ కలసి రైతు గురించి సగర్వంగా చెప్పుకునే వాళ్లం . కాని ఈనాడు రైతు మహిళలకు శిక్షణ ఇస్తాడట, ఎ .ఓ .లను ఎపాయింట్ చేసే పరిస్థితి లేదు, వ్యవసాయానికి సంబంధించి ప్రైవేటు ఆసుపత్రుల్లా ప్రైవేటు క్లినిక్‌లు పెడుతున్నారు, అందులో చూసి మనం అన్నీ నేర్చుకోవాలని చెబుతున్నారు. భూసార పరీక్షలు కూడా పెట్టారు. అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రిగారు అన్నీ తెలిసిన వారు. విషయాన్ని ఏ రకంగానైనా తిప్పి చెప్పగలరు. ఎవరైనా వ్యవసాయం చేస్తామంటే గతంలో అది సగర్వంగా వుండేది. ఎవరైనా ప్రైవేటు ఉద్యోగం ఇస్తామంటే, నీ దగ్గర గులాంగిరి నాకెందుకు అనేవారు. గతంలో వ్యవసాయ పరిస్థితి ఏవిధంగా వుందనే విషయం చెప్పడానికి సుమతి శతకంలో ఒక చక్కని పద్యం వుంది. '' అడిగిన జీతంబివ్వని మిడిమేలపు దొరను గొల్చి మిడుకుట కంటెన్, ఒడిగల రెండెద్దుల కట్టుక మడి దున్నుకు బ్రతకవచ్చు మహిలో సుమతీ'' అని చెప్పడం జరిగింది. రెండు నెలలకు ఒకసారి జీతం వచ్చే నౌకరి, రూ.390 లు వచ్చే జీతాలు వద్దని, మడి దున్నుకొని బ్రతుకమని చెప్పిన రోజులవి . కాని ఈనాటి వ్యవసాయం యొక్క పరిస్థితి ఎలా వుందంటే, ఇంతకు ముందే మిత్రుడు చెప్పాడు, ఏదైనా చెప్రాస్ నౌకరి ఇయ్యవయ్యా, పది ఎకరాలు అమ్ముకుని వస్తాను, పోరగానికి మంచి కట్నం వస్తుందని చెప్పే పరిస్థితులు వచ్చాయి. అప్పటికీ, ఇప్పటికీ ఎంత తేడా వచ్చిందో గమనించ వలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక ధాన్యం ఉత్పత్తి విషయానికి వస్తే, 1995-96 సంవత్సరంలో 116.64 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. 96-97లో 136.81 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. అయితే 97-98లో తగ్గిపోయింది, 108.22 లక్షల టన్నులు వచ్చింది, కారణమేమంటే కరువు వచ్చిందని చెబుతున్నారు. 98-99లో 149.05 లక్షల టన్నులు, 99-2000 లో 136.97 లక్షల టన్నులు, 2000-2001 సంవత్సరానికి వచ్చేసరికి 140.27 లక్షల టన్నులు వచ్చింది. 2001-2002 సంవత్సరానికి సంబంధించి అంచనా ఎంతంటే 169.18 లక్షల టన్నులు. ఇదంతా ఎలా వుందంటే, ఒక వేటగాడు వేటకు పోయి విస్తరాకులు కుట్టేసి, ఒక పక్షిని చేతిలో పట్టుకున్న తర్వాత, పోయేది ఒకటి దొరికితే సరిపోతుందని చెప్పి చప్పట్లు కొడితే, చేతిలో వున్న పక్షి చేతులు కొరికి పోయిందట. కరువు వచ్చినపుడు మాత్రం మనకు సంబంధం లేదు, కాలం అయి పంటలు పండితే మాత్రం అది మనది అని అంటున్నారు. ఏవిధంగా ఈ 169.18 లక్షల టన్నులను ఎస్టిమేషన్ వేశారో చెప్పాలి. ఇప్పటివరకు రావలసిన ధాన్యం ఇప్పటికే వస్తే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పది లక్షల టన్నులు ఖరీదు చేశామని చెబుతున్నారు. నా ప్రక్కన వున్న మంత్రిగారు అన్ని మార్కెట్లలలో తిరిగారు, అదేవిధంగా ముఖ్యమంత్రిగారు ,నేను కూడా తిరిగాం . కాని ఖరీదు చేసింది ఎంతంటే, దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ. 125 కోట్లు ఇచ్చిందని పార్లమెంటులో తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు తగవు పడుతున్నారు.

సా. 6.40

కేంద్రప్రభుత్వం యిచ్చింది రు. 125 కోట్లు . పరిస్థితి ఏమంటే, కొన్న మొత్తం బియ్యం లెక్క చూస్తే 97 వేల టన్నులు మాత్రమే నండీ, లక్ష టన్నులు కూడా నిండా కొనలేదు. ఇంకా చిల్లర మిగిలే వుంది. రైతు వాడి మానాన వాడు పోయాడు. నాలుగు రోజులు నీకేమీ ఫరవాలేదని వాడిని లాలించి, జోలపాడి వినిపించారు. రైతు పరిస్థితి అలా వుంది. కానీ రైతులకు ఆత్మహత్యలు తప్పడం లేదు. రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్న విషయాన్ని ఆలకించవలసిన ప్రభువులు ఆలకిస్తున్నారా అంటే అదీ లేదు. కానీ ఏమి చేయగలం మనం? మనం పైన వ్రేలాడబడి వున్నాము. డబ్ల్యుటివో ఒప్పందం వల్ల మునిగిపోయామని మంత్రిగారు చెబుతున్నారు. దాని మీద గతంలో చాలా చర్చ చేశాము. ఏమన్నా అంటే నాకు అటు వైపు, ఇటువైపు వున్న సోదరులకు కోపాలు వస్తాయి. కానీ వారు ఒక మాట మీద నిలబడి రైతుకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఒక ఉదాహరణ చెబుతాను. ఒక సామాన్యుడు హైదరాబాదులో ఒక దుకాణానికి వెళ్లి కొబ్బరికాయ కావాలని అడిగితే రు. 5 అని చెప్పాడట దుకాణదారుడు.

చైర్మన్: సబ్జెక్ట్‌కు రండి. మీ టైమ్ అంతా కథలకు సరిపోయేలా వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: తమరు వినను అంటే చెప్పను.

చైర్మన్: మీకిచ్చిన టైమ్‌లో ఇది మైనస్ అవుతుంది, ఇక మీ యిష్టం .

శ్రీ నోముల నర్సింహయ్య: ఆ వ్యక్తి రెండు రూపాయలకు అడుగుతే, ఇక్కడ రాదు , విజయవాడలో వస్తుందంటే ఆ వ్యక్తి విజయవాడ వెళ్లి ఒక్క రూపాయకు కొబ్బరికాయ కావాలని అడిగాడు. ఇక్కడ రాదు, సముద్రం దగ్గర అవుతే ఒక్క రూపాయకు వస్తుందని దుకాణదారుడు చెబితే ఈ వ్యక్తి సముద్రం దగ్గరకు వెళ్లి అర్ధరూపాయకు కొబ్బరికాయ కావాలని అడిగాడట. సముద్రం పక్కనే వున్న కొబ్బరి చెట్టు ఎక్కగలుగుతే ఫ్రీగా కాయ తెంపుకోవచ్చునని దుకాణదారుడు సలహా యిస్తే ఈ వ్యక్తి అట్లాగే కొబ్బరి చెట్టు ఎక్కి గెలను పట్టుకొని వ్రేలాడుతున్నాడట . అటువైపు ఏనుగునెక్కి ఒక వ్యక్తి వస్తూ వుంటే, ' అయ్యా నాకు దిగడం రాదు. క్రింద పడితే తలపగిలి చస్తాను. కావాలంటే నా ఆస్థి మొత్తం యిస్తాను. నన్ను క్రిందికి దింపండి' అని అడిగాడట. ఆ వ్యక్తి ఇతడిని దింపడానికి చెట్టు క్రిందకు వచ్చి చెయ్యి అందించే సమయంలో ఏనుగు మేత కోసం పక్కకు పోయింది. గెలను పట్టుకున్న వ్యక్తిని పట్టుకొని రక్షించవలసిన వ్యక్తి కూడా వ్రేలాడుతున్నాడట. మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పరిస్థితి ఇలాగే వుంది. మన రాష్ట్ర ప్రభుత్వం సపోర్ట్‌తో కేంద్రప్రభుత్వం వుంది. అది అనివార్యమైన నిజం . మనం నష్టపోతున్నాము. మన రైతాంగం నాశనమవుతోంది. గెలను పట్టుకున్న పై వ్యక్తిని క్రింది వ్యక్తి గట్టిగా పట్టుకోండి, లేనట్లయితే నేను కూడా పడిపోతాను అని అన్నట్లుగా పరిస్థితి వుంది. రైతాంగం బాధ వర్ణనాతీతంగా వుంది. కథ చెప్పాలని కాదు. అంచనాలను తయారు చేసిన శాస్త్రవేత్తలకు తెలుసోలేదో గాని, నూనె గింజల తయారీ 1999-2000 సంవత్సరంలో 13. 61 లక్షల టన్నులు కాగా ఈ సంవత్సరం అంచనా ఎంతంటే 29. 61 లక్షల టన్నులు. 13. 61 లక్షల టన్నులకే గిట్టుబాటు ధర లేకుండా వుంది. అనంతపురం జిల్లాలో వేరుశనగ దెబ్బతినిపోయింది. గిట్టుబాటు ధర లేక రైతులు తలలు బాదుకుంటున్నారు. మరొక మాట కూడా చెప్పారు. పామోలిన్ ఆయిల్ ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులు దిగుమతి చేసుకునే బదులు , సస్తాగా వస్తోందని 41 లక్షల టన్నుల పామోలిన్ దిగుమతి చేసుకున్నారు. దిగుమతులను ఫ్రీగా వొదిలివేశాము గనుక ధరలను అదుపు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇది ఏ రకమైన అంచనానో అర్థం చేసుకోవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, తమ ద్వారా కొన్ని విషయాలు తెలియజేయదలచుకున్నాను.

నకిలీ విత్తనాల సమస్య వుంది. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల కారణంగా రైతులు నష్టపోతున్నట్లుగా విశ్లేషించి మరీ చెప్పారు. 2000- 2001 సంవత్సరంలో 10,460 శాంపుల్స్ సేకరించగా, అందులో 926 నాశిరకం అని తేలింది. తమరు యిచ్చిన సర్వే లెక్కలే చెబుతున్నాను. అటువంటి వారి మీద చర్య తీసుకున్నారా అంటే అదీ లేదు. మన ఛీఫ్ విప్ దయాకరరావు గారి నియోజకవర్గంలో కార్గిల్ రకం మొక్కజొన్న 5000 ఎకరాల్లో వేశారు. దానికి పూత లేదు, కాత లేదు, రైతుకు పైస లేదు . ఈ పరిస్థితి యిలా వుండగా, మైకో రకం మొక్కజొన్న కంకులు తెచ్చి మంత్రిగారికి ఛాంబర్‌లో యిచ్చాను. మైకో రకం మొక్కజొన్నకు కాత లేదు, పూత లేదు, పిలకలు మాత్రం వచ్చాయి. మంత్రిగారిని అడుగుతే కంజూమర్స్ ఫోరం మాత్రమే శరణ్యమని చెప్పారు . గతంలో వరంగల్ జిల్లాలో పత్తికి సంబంధించి వైట్ గోల్డ్, నవరంగ్, అజిత్ వెరైటీలను 77 వేల ఎకరాల్లో వేస్తే , పంట నష్టపోతే ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీని వేశారు. అది రిపోర్టు కూడా యిచ్చింది. పెద్దలు కోటగిరి విద్యాధరరావుగారు చెప్పారు ' నిజమే, మీరు చెప్పినవన్నీ వాస్తవాలే. మీకు మాత్రం ఒకటే మార్గం వుంది. కంజూమర్ ఫోరంకి వెళ్లండి ' అని చెప్పారు. అధ్యక్షా, కంజూమర్ ఫోరం విషయం తమకు తెలియంది కాదు, అక్కడకు పోతే ఎంత డిలే జరుగుతుందో తమకు తెలుసు. రైతుకు వచ్చిందేమీ లేదు. '' లొట్టిపిట్ట పెదాలు వేలాడుతూ వుంటే అవి రాలిపడితే తినాలని కాచుకు కూర్చుందట నక్క '' అలా వుంది పరిస్థితి. కంజూమర్ ఫోరంల చుట్టూ తిరగలేక రైతాంగం అల్లాడుతోంది. కల్తీ విత్తనాల విషయం గౌరవమంత్రిగారికి నేను వ్యక్తిగతంగా కూడా చెప్పాను. సభలో అందరం కూడా చెప్పాము. నిజమాబాద్, రంగారెడ్డి, హైదరాబాదు, వరంగల్, గుంటూరు జిల్లాలలో ఈ కల్తీ విత్తనాల రాకెట్స్ వున్నాయి అధ్యక్షా. మాఫియా గ్యాంగ్ లాగా ఈ గ్యాంగ్ తయారయింది. రైతాంగాన్ని నాశనం చేస్తోంది. అటువైపు మీ దృష్టిని సారించారా? మీ ఓర చూపును అటువైపు సారిస్తే అది రైతాంగానికి ఉపయోగపడుతుంది. కానీ అది జరగడం లేదు.

రైతాంగానికి సంబంధించినంతవరకు విద్యుత్ లేక అనేక వెతలు పడుతున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలీని పరిస్థితి వుంది. మంత్రిగారికి కోపం వస్తే నాకు షాక్ కొడుతుంది. కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియక రైతులు బావి కాడనే పడుకుంటున్నారు. మోటర్లు కాలిపోతున్నాయి. పరిశ్రమలకు సంబంధించి నాలుగు రోజులు విద్యుత్ సరఫరా లేకపోతే ఆ మేరకు మాత్రమే నష్టం కలుగుతుంది. కానీ వ్యవసాయానికి సంబంధించి ఒక్కరోజు కరెంట్ రాకపోయినా రైతుకు సంబంధించి అసలు, లాతు అంతా పోయి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతోంది. వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్తుకు ఇంతటి గ్రావిటీ వుంటుంది. ప్రభుత్వం యిదంతా ఆలోచించడం లేదు. రోజుకు 9 గంటలు విద్యుత్తు యిస్తామని అంటున్నారే తప్ప ఎక్కడ యిస్తున్నారు? జన్మభూమి కార్యక్రమం సందర్భంగా రెండు లక్షల పైచిలుకు విద్యుత్ కనెక్షన్స్ కావాలని అప్లికేషన్స్ రాగా, వాటిని సేకరించారు. కానీ ఎంతమందికి యిచ్చారు? ఎవరికీ యివ్వలేదు. రైతాంగం వెతలతో యిబ్బందులకు గురి అవుతూ వుంటే , వీటన్నింటినీ గమనించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను.

(బెల్)

అడవుల విషయానికి వస్తే, ప్రభుత్వ లెక్కల గురించి తమ ద్వారా తెలియజేస్తాను. వారి లెక్కల ప్రకారమే ఆంధ్ర దేశానికి సంబంధించి 62 లక్షల హెక్టార్ల అడవులు వున్నాయి. సేద్యపు భూమి 107 లక్షల హెక్టార్లు. కానీ ఒక్కసారి వెనక్కు తిరిగి చూస్తే ఎన్ని అడవులు వున్నాయో గమనించండి. 10 లక్షల హెక్టార్ల అటవీ భూమి కూడా లేదు. అన్నీ మేకలు తిన్నాయా? ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్లు , చట్టం ద్వారా మేకలను తొలగించబోతున్నారు. 62 లక్షల హెక్టార్ల అడవులను నాశనం చేశారు. ఏమి కేసులు పెట్టారు? ఎంతమంది స్మగ్లర్స్‌ను పట్టుకున్నారు? నీరంతా ఒలికి పోయాక సరవ తేలిక అయిందన్నట్లుగా , అంతా అయిపోయాక వనసంరక్షణ సమితులను పెట్టారు. ఉన్నదంతా పోగొట్టి వనసంరక్షణ సమితులను పెట్టారు. అడవులను కాపాడడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. అడవి దొంగలకు, స్మగ్లర్స్‌కు పరోక్షంగా కొమ్ము కాయకపోతే ఇన్ని లక్షల

ఎకరాల అటవీ భూమి ఎక్కడికి పోయినట్లు? అడవులకు సంబంధించి యాక్ట్ 1/70 ని సవరించి మల్టీ మిలియనీర్స్‌కు, బయటి దేశస్థులకు అప్పచెబితే గిరిజనుల పరిస్థితి ఏమిటి? అల్లూరి సీతారామరాజు బ్రిటిషర్స్‌కు వ్యతిరేకంగా ఎంతో పోరాడి గిరిజనులకు రాజ్యాంగపరంగా కొన్ని హక్కులను సంపాదించడం జరిగింది. ఈనాడు అడవుల్లో మృగాలుగా బ్రతుకుతున్న గిరిజనులకు సంబంధించిన దీనావస్థనుగురించి ఒక్కసారి ఆలోచిస్తే అర్థం అవుతుంది. ఒక పులిని చంపుతే ఎంతో బాధపడతాము. పులిని కాపాడాలనేది కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్. గిరిజనులు కూడా అడవుల్లో పులుల్లా బ్రతుకుతున్నారు. వారికి ఏ రకమైన వ్యాధులు వచ్చినా మందులు లేవు. అటవీ సంపదకు కనీస మద్దతు ధర లేదు. వారిగురించి ఆలోచించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు.

ఉద్యానవనాల విషయం తీసుకుందాము. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉద్యానవన శాఖ మాత్రమే వుంది. నేను స్వయంగా గత 20 సంవత్సరాలుగా హార్టీకల్చర్ ద్వారా సేద్యం చేస్తున్నాను. పొద్దున 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల దాకా నా భార్య కూలీలతో సమానంగా పొలంలో వుండి పని చేస్తుంది. హార్టీకల్చర్ అధికారులు ఒక్కరోజు కూడా తోటకు వచ్చి ఫలానా మందు వేయాలని చెప్పిన పాపాన పోలేదు. హార్టీకల్చర్ తీరు ఈవిధంగా వుంది. అధ్యక్షా, తమ ద్వారా ఒక విషయం మనవిచేయదల్చుకున్నాను. పామోలిన్ ఆయిల్ 30 వేల హెక్టార్ల భూమిలో సేద్యం చేస్తున్నట్లుగా చెప్పారు, ఎగ్రికల్చర్ డిమాండ్ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రిగారు. పామోలిన్ ఆయిల్ దిగుమతులు బాగా పెరగడం వల్ల 70 వేల ఎకరాల్లోని పామోలిన్ చెట్లను రైతులు నరికివేశారు. అది నిజమా, కాదా? మరి ఎక్కడి నుండి తోటలు వేస్తారో మంత్రిగారు సెలవీయాలి.
సా. 6.50

కొబ్బరి తోటల సంగతి చెప్పడానికి వీలే లేదు. గతంలో కొబ్బరికాయ ధర పది రూపాయలు కాగా, యిప్పుడు దాన్ని తీసుకునే వాడే లేడు. ఆ రైతుల పరిస్థితి అరణ్యరోదనగా వుంది. కాయ ధర కంటే కూలీ ఎక్కువగా వున్నందువల్ల కాయలను కోయకుండా వదలిపెడుతున్న పరిస్థితి కూడా వుంది. కోకోనట్ బోర్డ్ ద్వారా వారిని ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం ఏరకంగా చేస్తున్నదనేది ఆలోచించవలసిన అవసరం వుంది. చిన్న రైతులు, దళితులు కొబ్బరికాయల మీద బ్రతుకుతున్నవారు వున్నారు. వారి బ్రతుకులు సాగనిస్తారా? లేదా? వారిని ఏమి చేస్తారు? నేను గొప్పలు చెప్పడం లేదు. అక్షరాశ్యతలో ముందున్న కేరళలో ఈనాడు కోకోనట్ గ్రోయర్స్‌కు అనేక రకాల సబ్సిడీలు యిచ్చి వారిని కాపాడడం జరుగుతోంది. ఈ విషయం మన ప్రభుత్వం కూడా ఆలోచించవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

కూరగాయల విషయం తీసుకుందాము. కూరగాయలకు సంబంధించి చిత్తూరు జిల్లా లోని మదనపల్లిలో టమేటా రేటు కిలో 30 పైసలు కాగా వాటిని రోడ్ల మీద పోసినట్లుగా నిన్న, మొన్న పేపర్లలో చూశాము. అలాగే మా దగ్గర బీరకాయలను నేషనల్ హైవే మీద పోశాము. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం కుప్పం వుంది. అక్కడ కార్పొరేట్ వ్యవసాయ విధానం అమల్లో వుంది. అది రైతులను వుద్ధరించే విధానం . అక్కడ కూడా యిదే పరిస్థితి వచ్చినట్లు నాకు అనుమానంగా వుంది. కార్పొరేట్ వ్యవసాయం బాగుంటుందనుకుంటే అక్కడా అదే పరిస్థితి. వీటన్నింటినీ ఆలోచించి మీరు ఏరకంగా వారిని ఆదుకుంటారు? చెప్పవలసిన అవసరం మీ పైన వుంది.

(బెల్)

కోల్డ్ స్టోరేజ్ విషయం తీసుకుందాము. కోల్డ్ స్టోరేజికి సంబంధించి ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. గత సంవత్సరం మిర్చి పండించి కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టాము. అప్పుడు కిలో మిర్చి ధర రు. 32 వుంటే, ఇప్పుడది రు. 18కి పోయింది. ఆఖరికి కోల్డ్ స్టోరేజ్ బాడుగ కట్టలేక మిర్చి వొదులుకునే పరిస్థితి రైతుకు ఏర్పడింది.

నిమ్మ, మామిడి, బత్తాయి తోటలకు  మనం యిచ్చింది ఏమీ లేదు.  రైతులు తంటాలు పడి సాగుచేసుకుంటున్నారు. నిమ్మకాయ రేటు గత సంవత్సరం సంచికి రు. 10 వుంటే , అందులో సంచి రేటు రు. 2 అవుతే , లాభం లేక వొదిలిపెట్టుకునే పరిస్థితి వచ్చింది.  ఉద్యానవనాలకు ప్రభుత్వం ఎంత చేయూత యిచ్చిందో గమనించవలసిందిగా కోరుతున్నాను.  లారీ లోడ్ బత్తాయిలను హైదరాబాదు మార్కెట్‌కు తీసుకువస్తే  జిల్లా నుండి వచ్చిన లోడ్ ధర రు. 10 వేలు కాగా , రైతుకు లాభం రు. 2,000 వరకు వుంటుంది.  మధ్యదళారీలకు  ఇంకా రెండు, మూడు వేల రూపాయల లాభం ఎక్కువే వస్తుంది.  ఇది ఎలా వుందంటే రొట్టెల వాని కంటే తుంపల వాని పనే బాగుందన్నట్లు వుంది.  ఆ రకంగా మధ్యదళారీలు బ్రతుకుతున్నారు.  రైతు విషయంలో జరిగే అన్యాయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

పూల ఉత్పత్తికి సంబంధించి , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు యిచ్చారు.  బయటదేశాలకు ఎగుమతి చేస్తామంటున్నారు. భద్రాచలంలో పూలు అమ్ముడుపోని పరిస్థితి వుంది.  వ్యవసాయానికి సంబంధించి ఎంత గొప్పలు చెబుతున్నా, ప్రభుత్వం చెబుతున్న గొప్పలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.  అవి రైతు దాకా పోవడం లేదు.  గ్రామీణ వ్యవస్థ మనకు పట్టుగొమ్మ. మనం యిక్కడ కూర్చొని యివన్నీ  నడిపించుకోవడానికి ప్రధాన కారణం గ్రామీణ వ్యవస్థ, వ్యవసాయ కార్మికులు, దళితులు అనేది మర్చిపోతున్నాము.  అటువంటి వారికి లాభం కలిగించే ప్రయత్నం చేయడం లేదు.

పౌరసరఫరాలకు సంబంధించి  కిలో బియ్యం రు. 11.50 అంటున్నారు.  మనం ఖరీదు చేస్తున్న బియ్యం 10 లక్షల టన్నులు .  రు. 6.50   కిలో బియ్యం చొప్పున ఖరీదు చేశారు.  రు. 875 కోట్లు నాగం జనార్ధనరెడ్డిగారు బియ్యం కోసం యిస్తున్నారు.  తమ ద్వారా మనవి చేసేది ఏమంటే కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త మాట లంకించుకుంది.   రు. 6.75 పైసలకు బియ్యం బయటకు పంపుతామని అంటోంది.  ఆ బియ్యాన్ని మీరే ఖరీదు చేయండి .  మీరే ఖరీదు చేస్తే రు. 875 కోట్ల సబ్సిడీతో రు. 3.50 కి బియ్యం యిచ్చి పేదలను ఆదుకోవచ్చు.  ఆ విషయం ఆలోచించారా మీరు?

( బెల్)

అధ్యక్షా, ఐదారు నిముషాల్లో ముగిస్తాను.  అధ్యక్షా, రేషన్ కార్డులకు సంబంధించి బోగస్ కార్డుల పేరుతో 6 లక్షల కార్డులను ఏరివేశారు.  జన్మభూమి పేరుతో ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముందుకు పోయినప్పుడు పేదలు తమకు రేషన్ కార్డులు కావాలని 16 లక్షల కార్డుల కోసం అప్లయ్ చేసుకోవడం జరిగింది.  అందులో ఒక్కరికి కూడా కొత్త కార్డు యివ్వలేదు. నేను అడిగేది ఒకటే.  కార్డులు యివ్వకపోగా కూపన్స్ యిస్తున్నారు.  కూపన్స్ అంటే ఐదుగురు ఫ్యామిలీ యూనిట్‌గా వుంటే ఒకటి, ఎనిమిది మంది ఫ్యామిలీ యూనిట్‌గా వుంటే ఒక కూపన్ ఆ రకంగా యిస్తున్నారు.  ఫ్యామిలీలో ఐదుగురి బదులు ఆరుమంది వుంటే ఆ ఒక్కరిని డిలీట్ చేస్తున్నారు.  అతనికి కూపన్ యివ్వడం లేదు.  మా యంఆర్‌వోను యిదేమిటమ్మా అని అడుగుతే ఒక్క మనిషి కూపన్స్ రాలేదు, వస్తే యిస్తాము అని ఆమె చెబుతున్నారు.  ఏదో ఒక పేరుతో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ విధానాన్ని నాశనం చేయాలని మీరనుకుంటే లాభం లేదు.  పేదవారికి సబ్సిడీ యివ్వడం వల్ల ఆంధ్రదేశం నాశనం అవుతుంది. సబ్సిడీకి కోత పెడితే మంచిదని చెప్పి, చెప్పక చేయక ' క్రింద నుండి తొడపాశం పెడుతూ పైక మాత్రం నవ్వు, నవ్వు అని చెప్పినట్లు' ఈ రకంగా చేయడం మంచిది కాదు.

చైర్మన్: కంక్లూడ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, సహకార రంగం వుంది.  సహకార రంగానికి సంబంధించి నిన్న మనం చూశాము. దాదాపు ఆ విధానాన్ని పోగొడుతున్నారు.   ఆ విధానం వుండడం మంచిదే.  ఎప్పటికప్పుడు సహకార రంగసంస్థలను

అమ్మివేయాలని చూస్తున్నారు. ఈ సహకార రంగం నష్టపోవడానికి కారణం మీరు పెట్టిన అధికారులే. మీ అధికారుల వల్లనే నష్టం వస్తోంది. మిస్‌మేనేజ్‌మెంట్ వల్ల కూడా నష్టం వస్తోంది. దాన్ని రెవ్యూ చేయాలి. సహకార రంగాన్ని బలి చేసి ప్రైవేటు వారికి అప్పచెబుతామని అంటున్నారు. దీనికి సంబంధించి స్పష్టమైన విధానం లేదు. స్వాతంత్ర్యం రాగానే సహకార రంగం చాలా గొప్పదని, ప్రజల పార్టిసిపేషన్ అవసరమని చెప్పి, సహకార వ్యవస్థను ఏర్పాటు చేశారు. దాన్ని పూర్తిగా ఎత్తివేసే విధానంలో యిప్పుడు మనం వున్నాము. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అనే మాట అంటున్నాము. ఇంగ్లీషులో ఆ రకంగా కమ్మగా చెప్పినా అది కూడా సహకార రంగమే. ఇవన్నీ ఆలోచించకుండా సహకార రంగాన్ని నాశనం చేస్తున్న పరిస్థితి వుంది.

అధ్యక్షా, పశుసంవర్థక శాఖ విషయం తీసుకుందాము. నా నియోజకవర్గంలోని భీమవరంలో వున్న పశు వైద్య సహాయక సెంటర్లకు తాళాలు వేసి వుంచారు. అక్కడ సిబ్బంది లేరు. మేము వెంటపడి అడిగితే ఏమి చేయాలి, పైన మీరే వున్నారు కదా, చేయించండని మమ్ములనే అంటారు.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇప్పటివరకు మీరు ఏమి చేశారు? ఇంతకుముందు గొర్రెలకు సపరేట్‌గా మందులు యిచ్చేవారు. ఇప్పుడు వాటికి మందు యిచ్చే దిక్కు లేదు. అధ్యక్షా, డబ్ల్యుటివో ఒప్పందం ఒకసారి చూడండి. ఎనిమిది రూపాయలకు లీటర్ పాలు మనకు బయటి నుండి వస్తున్నాయి. ఆ రకంగా వస్తున్నప్పుడు మన పాడి పరిశ్రమ బ్రతుకుతుందా? లీటర్ నీరు రు. 12 కాగా లీటర్ పాలు మాత్రం పది రూపాయలే. ఆ రకంగా అవుతే రైతు బ్రతుకుతాడా? ఆ రకంగా పాడి పరిశ్రమ వృత్తి చేయగలడా? ఇదంతా ప్రచారానికి తప్ప మరొకటి కాదు.

మత్స్య శాఖ తీసుకుందాము. మత్స్య శాఖకు సంబంధించిన స్టాల్ హుసేన్ సాగర్ దగ్గర ఒకటి వుంది. అక్కడ కౌజు వాసన, నీచు వాసన వస్తోందట. అక్కడున్న టూరిజం శాఖ వారికి యిబ్బందిగా వున్నందున వూడబెరికి వెళ్లగొడతారట. రాష్ట్ర వ్యాప్తంగా సీడ్ యిస్తున్న ఫోరంను పంపిస్తామని అంటున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడిపోయింది అన్న చందంగా వుంది యిదంతా. వారి బ్రతుకులను వారిని బ్రతకనీయండి.

రా.7.00

మీకు ఎక్కడో నీసు వాసన వస్తున్నది అన్న పేరుతో వాటిని ఊడబీకకండి. అందుకని ఇది ఆలోచించమని కోరుతున్నాను. మీరు ఇప్పటికైనా మత్స్య కార్మికులకు సంబంధించి తగిన విధంగా ప్రాధాన్యతను ఇవ్వండి. మీరు ఆ సొసైటీ ద్వారా గుర్తించి వారికి లాభం చేకూర్చండి. అందుకని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారు, ఇతర మంత్రి వర్యులు ఈ డిమాండ్స్ మీద నేను చెప్పిన సూచనలు కనీసం వినండి. మీ నియోజక వర్గాలలో ఈ సమస్యలు ఉన్నాయి. ఎన్నికలలో ఒక మాట చెప్పారు. నదిని దాటేంత వరకు ఓడ మల్లన్న నదిని దాటిన తరువాత బోడి మల్లన్న అంటున్నట్లుగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు అగ్రికల్చర్ డిమాండ్స్ పైన నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు భారత దేశంలో వ్యవసాయ రంగం మీద, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అగ్రికల్చర్ సెక్టార్ మీద మనం క్షుణ్ణంగా దేశవ్యాప్తంగా కూడా డిబేట్ చేయవలసిన అవసరం ఉంది. కేవలం ఈ ఆంధ్ర రాష్ట్రానికే సంబంధించినది కాకుండా, దేశానికి సంబంధించినటువంటి దాదాపుగా 75 శాతం ప్రజానీకం వ్యవసాయ రంగం మీద ఆధారపడి బ్రతుకును సాగిస్తున్నారు. ఈ 75 శాతమే కాకుండా మామూలుగా వ్యవసాయానికి సంబంధంగా ఉన్నటువంటి అగ్రికల్చర్ బేస్డ్

ఇండస్ట్రీస్ కాని లేకపోతే వ్యవసాయానికి సంబంధంగా ఉన్నటువంటి అనేక రకాలైన సర్వీసులలో కూడా లక్షలాదిమంది జీవనాన్ని కొనసాగిస్తున్న దేశం ఇది. మనం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడిన ప్రాంతాలను చూసినప్పుడు అక్కడ జరుగుతున్న యాక్టివిటీస్‌ని ఒకసారి అర్థం చేసుకున్నప్పుడు పంజాబు కావచ్చు గుజరాత్ లో ఉన్న సూరత్ కావచ్చు లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కొంత అభివృద్ధిలో వ్యవసాయ రంగంలో ముందుకు పోయిన మిర్యాలగూడ ప్రాంతం కాని లేకపోతే తూర్పు, పశ్చిమ గోదావరి ప్రాంతాలలో ఆయకట్ భూమి క్రింద ఉన్న ప్రజానీకం అక్కడ ఉన్న జీవన విధానాన్ని ఒకసారి చూసుకున్నప్పుడు ఎంతమంది ఈ వ్యవసాయం మీద బ్రతుకుతున్నారో మనం ప్రశ్నించుకోవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ఈ భారత దేశంలో ఉన్నటువంటి ఆర్థిక విధానాన్ని మనం ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. గతంలో కూడా నేను అగ్రికల్చర్ డిమాండ్ మీద మాట్లాడినప్పుడు చెప్పడం జరిగింది. లెక్కలలో చూపిస్తున్న ప్రకారం కేవలం 75 శాతం రూరల్ ఏరియాస్‌లో జీవనాన్ని సాగిస్తున్నారు. 25 శాతం అర్బనైజ్డ్ పాప్యులేషన్ అని లెక్కలు చూపించారు. కాని ఈ దేశంలో ఇక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ దేశంలో ఉన్నటువంటి పరిస్థితులలో అనాదిగా ఒక్క జైన్ కమ్యూనిటీ తప్ప మిగతా వారు వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు ఉన్నాయి. ప్రజాప్రతినిధులలో మనకు అందరికీ వ్యవసాయం ఉంది. మీకూ ఉంది. ఉద్యోగస్థులుగా ఉన్న చాలామంది ఒకవైపు వ్యవసాయం ఇంకో వైపు ఉద్యోగం చేస్తున్నారు. వ్యాపారం చేసుకుంటున్న కుటుంబాలు కూడా వ్యవసాయం సాగిస్తున్న వారు ఉన్నారు. నా ఉద్దేశ్యంలో వ్యవసాయంతో అర్బన్ లింకేజ్ ఏదైతే ఉన్నదో ఈ అర్బన్ లింకేజ్‌తో ఉన్న కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. వారిని కూడా వ్యవసాయ రంగం మీద బ్రతుకుతున్న కుటుంబాలుగా మనం గుర్తించినప్పుడు 95 శాతం జనాభా ఈ దేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నారు అని చెప్పి సవినయంగా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా నేను అగ్రికల్చర్ డిమాండ్ ఏదైతే ఈ రాష్ట్రానికి సంబంధించి ఉన్నదో ఆ డిమాండ్స్ మీద మాట్లాడవలసిన అవసరం ఉన్నప్పటికీ కూడా ఒక విపత్తు ముంచుకు వస్తున్న ఈ సందర్భంలో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉంది. 95 శాతం కుటుంబాలు ఈ వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అనాదిగా కూడా మనం అంతా కూడా అలవాటు పడ్డాము. రైతుకు ఆత్మస్థైర్యం ఉంది. ముఖ్యంగా కరువు వచ్చినప్పుడు, క్షామం వచ్చినప్పుడు అది ఒట్టి కరువైనా, పచ్చి కరువైనా, పండినా, ఎండినా ఖచ్చితంగా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం అయినా పండుతుంది, మన కర్మ ఇలా రాసి ఉంది అని కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకుని బ్రతుకు తెరువును సాగిస్తున్నారు. ఇంతమందికిఅన్ని రకాలైన సమస్యలను తీసుకున్నాము కాని ఈనాడు ఒక కొత్త రకమైన సమస్య అమాయకులైన, మంచికి మారు పేరు అయిన రైతుకు అర్థం కాని ఒక విపత్తు ఈనాడు వచ్చి పడినదానిని ఈ సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వంతైనా ఉంది అని నేను భావిస్తున్నాను.

ముఖ్యంగా వ్యవసాయ రంగం రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్టు. రాష్ట్రానికి సంబంధించిన ఈ సబ్జెక్టును దాదాపుగా రాజ్యాంగంలో రాసుకున్నాము. వ్యవసాయ రంగాన్ని రాజ్యాంగజాబితాలో చేర్చినప్పుడు నేను వాస్తవంగా చాలా బాధపడ్డాను. ఈ సందర్భంగా తెలియజేసేది ఏమంటే డబ్ల్యుటిఒ గురించి. మీరు నాకు ఇచ్చే సమయం కేవలం 30 నిముషాలో, 35 నిముషాలో. అందుచేత ఈ రాష్ట్ర బడ్జెటు గురించి, డిమాండ్స్ గురించి మాట్లాడి చాలిస్తే న్యాయం జరగదు. ఈనాడు వ్యవసాయ రంగానికి గ్రామీణ వ్యవస్థకు వచ్చి పడుతున్న ముప్పు గురించి మాట్లాడాలి అనే ఉద్దేశ్యంతో WTO, GAT International Trade గురించి ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు, ఎక్జిమ్ పాలసీ గురించి టచ్ చేసి మాట్లాడితే దాని ప్రభావం ఈ రైతు మీద ఉంటుంది. అమాయకంగా బ్రతుకుతూ భవిష్యత్తు ఉంది అని చెప్పి ఆశతో ఎదురు చూస్తున్న రైతుకు కలిగించే నష్టాన్ని గురించి నేను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా 1947 నుంచి కూడా మనం భారత దేశంలో ఈ గాట్‌లో ఒక మెంబరుగా ఉన్నాము. ఈ గాట్‌లో మనం ఉండగా దాదాపు ఒక 8 రౌండ్స్ ఈ యొక్క గాట్‌లో చేరిన తరువాత చర్చలు జరిగాయి. అనేక రకాలుగ వాణిజ్యానికి సంబంధించినంత మటుకు చర్చలలో అజెండాగా తీసుకున్న విషయం – ఇంపోర్టు చేయాలా, ఎక్స్‌పోర్టు చేయాలా, డ్యూటీస్ ఏ

రకంగా ఉండాలి అన్న విషయాలు వాణిజ్యానికి సంబంధించినంతవరకు అక్కడ చర్చలు జరపడం జరిగింది. ఈ గాట్‌లో మనం కూడా భాగస్వాములుగా ఉంటూ, మెంబర్సుగా ఉంటూ, దాదాపు 1994 వరకు కూడా ఈ వాణిజ్యాన్ని గురించి మాత్రమే దృష్టిని కేంద్రీకరించి వాణిజ్యాన్ని గురించి మాత్రమే చర్చలలో భాగంగా ఉంచుకోవడం మనం చేశాము. కాని 1994 వరకు దీని మీద ఎంత నష్టం జరుగుతున్నది అంటే 1992 నుంచి 1994 వరకు బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్ డెఫిసిట్స్ తరువాత బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్ లో ఉన్నటువంటి లోటు ఎంతవరకు తయారయిందీ అంటే వాస్తవంగా ఇంపోర్ట్స్ ఎక్కువఅయ్యి మనం చేసేటువంటి ఎగుమతులు తక్కువ అయ్యి చివరకు పరిస్థితి పూర్తి అధ్వాన్నమైన పరిస్థితికి దారి తీసింది.
రా.7.10

ఫారెన్ కంట్రీస్‌లో రాయబార కార్యాలయాలలో పని చేస్తున్నటువంటి ఎంప్లాయీస్‌కు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి దిగజారినప్పుడు వీరు వరల్డ్ బ్యాంకు మెప్పు కోసం లేకపోతే ఫారిన్ ఎయిడ్ కోసం 1994 లో రాష్ట్రాలను సంప్రదించకుండా అప్పుడు అధికారంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ రాష్ట్రంలోని రైతులను అడగకుండా చర్చ చేయకుండా పూర్తిగా వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వాణిజ్యానికి పరిమితం అయ్యి ఈ గాట్‌లో ఉన్నటువంటి దానిని డబ్ల్యుటిఓ గా మార్చుకుని దీనిలో అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్‌గా దానికి సంతకం చేసినప్పుడు పార్లమెంటులో డిబేట్ జరగలేదు. ఏ రాష్ట్ర శాసన సభలో డిబేట్ జరగలేదు. ఆ అగ్రిమెంట్‌లో ఎన్ని భాగాలు ఉన్నాయి, ఏ రకమైన కండిషన్స్ ఉన్నాయి అన్న దానిని క్షుణ్ణంగా ఈ దేశ ప్రజలకు చెప్పాలి. కాని ఆ వివరాలను చెప్పకుండా, డిబేట్ చేయకుండా ఏ చిన్న విషయం మనం మార్పు తీసుకు రావాలి అన్నా, గతంలో ఉన్నటువంటి పరిస్థితులకు ప్రతి కూలంగా వ్యవహరించాలి అన్నా ప్రజామోదం లేనిదే చేయలేనటువంటి పరిస్థితి ఉన్నటువంటి ఈ దేశంలో, గ్రామీణ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి డబ్ల్యుటిఓ లో 1994 లో సంతకాలు చేయడం జరిగింది. ఇంకా దురదృష్టకరమైన విషయం ఏమంటే డబ్ల్యుటిఓ లో సంతకాలు చేసిన తరువాత రైతుకు నష్టం వస్తున్నా వ్యవసాయ రంగం ఏ రకంగా దుర్భరమైన పరిస్థితులు వస్తున్నా, గ్రామీణ వ్యవస్థ 90 శాతం వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకు తెరువు సాగిస్తున్న కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయి అన్న విషయాన్ని కూడా మర్చిపోయి దాదాపుగా 7 సంవత్సరాలు అయినా కూడా డిబేట్ జరగకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం.

ఇప్పుడిప్పుడే మొదలయింది చర్చ. ఇంతవరకూ కూడా గుట్టుగా అసలు ఏదీ కూడా ప్రజానీకానికి తెలియకుండా పాపం వారు ఏమీ చేయలేరు అనే పంథాలో ఉన్నారు. చరిత్రలో చాలాసార్లు చూశాము. ఎవరు రూల్ చేస్తున్నారో, ఎవరు అధికారంలో ఉన్నారో వారు గ్రామీణ వ్యవస్థను గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. వ్యవసాయం అన్నది మన వే ఆఫ్ లైఫ్. ఇటీజ్ అవర్ పార్టాఫ్ రెలీజియన్. ఈ వ్యవసాయం మిగతా దేశాలతో పోల్చినప్పుడు మన పరిస్థితులు వేరు. ఆ దేశాల పరిస్థితులు వేరు. ఈ నాడు మనం వ్యవసాయం మీద ఆధారపడుతున్న ప్రజానీకం ఎంతమంది ఉన్నారు అన్న విషయం చూస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఆఫ్రికా, ఏసియాలో ఎక్కువగా ఉన్నారు. అదే జీవనం. చచ్చినా, బ్రతికినా, గంజి నీళ్లు తాగినా బ్రతకడానికి వ్యవసాయాన్నే ఎన్నుకున్న కుటుంబాలు మన దేశంలో ఆఫ్రికాలో చాలా ఎక్కువగా ఉన్నాయి. దాదాపుగా అర్బనైజ్డ్ పాప్యులేషన్ అదే రకంగా రూరల్ పాప్యులేషన్ చూసినప్పుడు ఆఫ్రికాలో 65 శాతం రూరల్ పాప్యులేషన్, 35 శాతం అర్బన్ పాప్యులేషన్. ఇండియాలో అయితే ప్రభుత్వం ప్రచురించిన లెక్కల ప్రకారం 75 శాతం రూరల్ పాప్యులేషన్, 25 శాతం అర్బన్ పాప్యులేషన్ ఉన్నారు.

అదే రకంగా ఆస్ట్రేలియా బాగా డెవలప్ అయిన దేశాలు చూసినప్పుడు 18 శాతం రూరల్ పాప్యులేషన్, 82 శాతం అర్బన్ పాప్యులేషన్ ఉంది. యూరప్‌లో చూస్తే 12 శాతం రూరల్ పాప్యులేషన్ 88 శాతం అర్బన్ పాప్యులేషన్ ఉంది. అదే రకంగా యునైటెడ్ స్టేట్స్ కెనడా చూస్తే 3 శాతం మాత్రమే వ్యవసాయ రంగాన్ని ఆధారంగా చేసుకుని జీవనాన్ని సాగిస్తున్నారు. 97 శాతం ఈనాడు అర్బన్ పాప్యులేషన్ సిటీలలో టౌన్లలో జీవనాన్ని సాగిస్తున్న పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అక్కడ వ్యవసాయం చేసినా

చేయకపోయినా రైతు ఆ యొక్క వ్యవసాయ కమతాలు ఏవైతే ఉన్నాయో ఆ వ్యవసాయాన్ని కాపాడడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. మనం ఏ రకంగా గుళ్లు, గోపురాలు, పవిత్ర స్థలాలు ఆర్కియాలాజికల్ మాన్యుమెంట్స్‌గా ఏ రకంగా కాపాడుకుంటామో ఆ రకంగా ఎకనామిక్ కంట్రిబ్యూట్ చేయకపోయినా, జీడిపి కి దానిని ఒక మాన్యుమెంట్‌గా కాపాడుకోగలుగుతున్నారు కాబట్టి ఆ దేశంలొ సబ్సిడీలు, రాయితీలు ఇచ్చి వ్యవసాయాన్ని ఒక మాన్యుమెంట్‌గా కాపాడుకోగలుగుతున్నారు తప్ప వారి జీవితంలో అది ఒక భాగం కాదు.

దాదాపుగా 200 దేశాలలో ఈ ప్రపంచంలో ఉండే 139 దేశాలు డబ్ల్యుటిఒ లో సంతకాలు చేయడం జరిగింది. 139 దేశాలలో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి అన్నది మనం చూసుకుంటే భారత దేశంలో ఉన్నటువంటి పరిస్థితి చాలా పూర్తిగా భిన్నంగా ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ భారత దేశంలో ఉన్నటువంటి దాదాపు 90 శాతం జనం అసలు సంప్రదాయం ప్రకారం వ్యవసాయం చేయడం లేకపోతే పండితే పండుతుంది, ఎండితే ఎండుతుంది అని ఎదురు చూపులు చూస్తూ, బ్రతకడం బాగా అల వాటు అయిపోయిన దేశం ఇది. ఇప్పటికి కూడా మనం విదేశాలతో పోల్చుకున్నప్పుడు ఇక్కడ కొయ్య నాగలితో వ్యవసాయం చేస్తున్నారు. ఎద్దుల బండిలో ట్రాన్స్‌పోర్టు చేస్తున్నాము. ఇంకా ఇప్పటికి కూడా సాయిల్ టెస్ట్ చేసుకోలేని భూములు, సర్వే నెంబర్లు లేని భూములు చాలా ఉన్నాయి. అంతే కాకుండా వర్షాల మీద ఆధారపడి వర్షం కోసం ఎదురు చూసి వర్షం పడితే పంటలు పండిస్తున్నారు . ఈ దేశంలో బక్కచిక్కి పోయి కేవలం శక్తి హీనులుగా ఉన్న మనను ఇంటర్నేషనల్ కాంపిటీషన్‌లో, అంతర్జాతీయ మార్కెట్‌లో పోయి నీవు వారిని ఎదుర్కో, వారితో నీవు పోటీ పడు నాణ్యమైన పంటను పండించు అంటున్నారు. పర్ హెక్టార్ వారు పండించిన ప్రొడక్షన్ కంటే ఎక్కువగా పండించి నీవు అంతర్జాతీయ కాంపిటీషన్‌లో నిలబడమని అక్కడకు పోయి నీవు అమ్ముకోమని చెప్పి డబ్ల్యుటిఒ లో సంతకాలు చేశారు.
రా.7.20

అక్కడ ఏమి ప్రొడక్ట్సు అమ్ముకోవాలన్నా డబ్లుటివొ ద్వారా అమ్ముకోవాలి . డబ్లుటివొలో ఆనాడు 1994లో యూనియన్ గవర్నమెంటు సంతకం చేసి ంది . డబ్లుటివొ కాదు – రైతు యొక్క మరణ శాసనం పై సంతకర చేశారు . రాజకీయాలు అవసరం లేదు . మనం ప్రిపేరి కాలేదు . మనకు శక్తి లేదు . మనకు ఫిట్‌నెస్ లేదు . అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోవడానికి వాస్తవంగా మార్కెట్ లేదు . వాస్తవంగా మార్కెట్‌లో వున్న సబ్సిడీలు ఎంత? అక్కడ వ్యవసాయం అంటె మిటి? అక్కడ వ్యవసాయ రంగానికి ఎంత కంట్రిబ్యూట్ చేస్తున్నారు? ఎంతమరది నిరుద్యోగులు వ్యవసాయం మీద బ్రతుకుతున్నారు . ఎంతమంది ఎగ్రికల్చరు మీద బ్రతుకుతెరువు సాగిస్తూ, దేశానికి, ఈ ఆర్థిక వ్యవస్థకు ఎంత కంట్రిబ్యూట్ చేస్తున్నారనేది ఎప్పుడూ ఆలోచన చేయడం లేదు . ఇది పూర్తిగా ఎట్లా వుందంటె, ఈ కాంపిటిషన్ మార్కెట్‌లో ఉన్నటువంటిది ఇది ఎక్కడా విడదీయరాదు . నా నియోజకవర్గంలో మార్కెట్‌యార్డు లేదు . మీ అందరి నియోజకవర్గాలలో వున్నా, హెడ్‌క్వార్టర్సు ఏదో మార్కెట్ యార్డు వుంది . ఆమార్కెట్‌యార్డుకు తీసుకుపోయి మనం పండించిన పంటను అమ్మే పరిస్థితి వున్నా, అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకునే పరిస్థితి లేదు . మనం పండించిన ఎగ్రికల్చరు ప్రొడక్టును నిర్దాక్షిణ్యంగా ఎడబ్లుటివోలో చేర్చడం దారుణంగా వుంది . ఈనాడు మనం దాదాపుగా 4 సంవత్సరాల నుంచి లెక్కలు చూస్తే, రైసు చాలా ముఖ్యమైన పంట మన భారతదేశంలో వుంది . తరువాత పల్సెస్ లాంటి అతి ముఖ్యమైన పంటలను కూడా మనం పండించుకుంటున్నాము . 1998లో రు . 968 క్వింటాల్‌కు వుంటె, ఈనాడు సెప్టెంబరు 2000 నాటికి రు . 805 అయింది . రైసు ఢిల్లీ మార్కెట్‌లో తేలాల్సిన పరిస్థితి వుంది . ఏది అయితే నమోదు అయిందో దాని విషయం చెప్పుతున్నాను . రైసు విషయంలోగాని, పల్సెస్ విషయంలోగాని, ధరలు తగ్గిపోతన్నాయి . రైసుగాని, ఇతర కల్టివెబుల్ ప్రొడక్ట్సు 1998లో రు . 759 క్వింటాల్‌కు వుంటె, సెప్టెంబరు 2000 కు అది రు . 605 కు వచ్చింది . పల్సెస్ అయితే 2,500 నుంచి రు . 1331 కి 2001 సంవత్సరంలో దిగజారింది . ఇలా ధరలు పడిపోతున్నాయి . ఇంకోవైపున ప్రొడక్టివిటి తగ్గిపోతున్నది .

ఇంకోవైపున భారతదేశంలో పట్టిపీడిస్తున్న సమస్య ఏమిటి అంటె, ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయాన్ని వదిలిపెడుతున్న కుటుంబాలు సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతున్నది. వారి భూములను అమ్ముకోవడం జరుగుతున్నది. 1956 – 57లో దాదాపుగా అండర్ క్రాప్ ఏరియా తీసుకున్నప్పుడు 113 .74 లక్షల హెక్టార్లు వుండగా, 1999– 2000 నాటికి అంటె, దాదాపు ఈ 50 సంవత్సరాల కాలంలో ఇది తగ్గిపోయి 106 .10 లక్షల హెక్టార్లకు దిగజారిపోయింది. ఇట్లా, లాండు దిగజారిపోతున్నది. కల్టివెబుల్ లాండు తగ్గిపోతూ, ప్రొడక్టివిటి తగ్గిపోతూ, ఇంకోవైపున నాణ్యత లేనటువంటి పంట – కల్తీ సీడ్స్ గాని చూస్తే, అంతర్జాతీయ మార్కెట్‌లో మనం ఎదుర్కోలేకపోతున్నాము. దాని వల్ల ఈనాడు ధరలు తగ్గిపోయి, పూర్తిగా మన వ్యవస్థ చిన్నాభిన్నం అయిన పరిస్థితి వుంది. ఇంత దురదృష్టకరంగా వుంది. దీన్ని బాగుచేయకపోతే మాత్రం ఈ దేశ పరిస్థితుల్లో దాదాపు 90 శాతం జనాభా పూర్తిగా నష్టపోయే పరిస్థితి వస్తుంది. ఇక డబ్లుటివొలో వున్న విషయాలు మీకు తెలియాల్సిన అవసరం ఏంతైనా వుంది. ఎగ్రికల్చరు మినిష్టరుగారు మొన్న చెప్పారు. ఆయనకు చాలా విషయాలు తెలుసు. బ్లూబాక్సు, గ్రీన్ బాక్సు అని రకరకాలైన మెకానిజంతో ఈ డెవలప్‌మెంటు కంట్రీస్ అన్ని కూడా డబ్లుటివొ ద్వారా ఎక్సుప్లాయిట్ చేసి దాని నుంచి ఖచ్చితంగా బెనిఫిట్ రావాలని, ఈనాడు వారు చేస్తున్నారు. అనేక ప్రొడక్ట్సు వాటి మీద ఎక్సుపోర్టు టారిఫ్ గాని, సబ్సిడీలుగాని, వున్నవాటిని ఐడెంటిఫై చేసిన ప్రొడక్ట్సును గ్రీన్ బాక్సులో చేర్చారు. అదే రకంగా, బ్లూ బాక్సులో పంటలు ఏవి పండించాలి, ఏ మార్కెట్‌కు అనుగుణంగా వుండే పంటలు పండించుకోవాలి, పండించాలా వద్దా అని నిర్ణయాలు తీసుకుని బ్లూబాక్సులో చేర్చారు. సబ్సిడీలు వున్నాయో, వాటిని పండించవద్దు.. ఎన్నో లక్షలాది ఎకరాలు పండించవచ్చు – ఫ్రీగా సబ్సిడీలు ఇస్తామని బ్లూ బాక్సులో మెకానిజం చేర్చడం జరిగింది. కాని, 1994లో సంతకం చేసినప్పుడు మనం మాత్రం మనకు కూడా ఒక బాక్సు వండాలి. మన లైవ్‌లీహుడ్‌కు ఒక బాక్సు వుండాలి.ఆ లైవ్‌లిహుడ్ బాక్సు వుండాలని ఆనాడు డిమాండు చేయలేదు. దాని వల్ల చాలా నష్టపోతున్నాము. ఒక వైపున వారు దాదాపుగా చెప్పినదాంట్లో అయితే 2000 పర్సెంటు టారిఫ్ వేస్తున్నారు రైతు మీద. మార్కెట్‌లో కొన్ని ప్రొడక్ట్సు మీద 350 పర్సెంటు ఈ నాడు డ్యూటీసు వేస్తున్నారు. యూరోపియన్ కంట్రిస్‌లో 300 పర్సెంటు దాకా వుండాలి. దాంట్లో, వ్యవసాయం మీద డ్యూటీ లు తగ్గించమని చెప్పి, ఇంకోవైపు మీ ప్రొడక్ట్సు బాగాలేవు అంటున్నారు. రొయ్యలు విషయంలో డిసీజ్ వుంది – ఇటువంటి వాటి వల్ల ఆరోగ్యం పాడు అవుతుందని, కొన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది. అదేరకంగా, వారు అయితే డ్యూటీస్ తీసుకోవచ్చు గాని మనకు అయితే ఆ డ్యూటీలు వెయ్యడానికి రెస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది. సీలింగు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని కంట్రోల్సు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ డబ్లుటివో ఎగ్రిమెంటు ప్రకారంగా ఈనాడు ఇటువంటి వాటి అన్నిటిలో కాంపిటిషన్ వుంది. ఇది ఎట్లా వుందంటె, ఇద్దరు అన్నదమ్ములున్నారు. వీరిద్దరికి తండ్రి సంపాధించిన ఆస్థి ఏమిటంటె, ఒక కొబ్బరి చెట్టు, ఒక ఆవు, ఒక పాత బొంత – ఈ మూడు ఆస్థులను సంపాధించినటువంటి ఆ పెద్ద మనిషి, చనిపోతూ, ఆ ముగ్గురు అన్నదమ్ములను పిలిచి, మీరు పోట్లాడుకోవద్దు, నేను సంపాధించింది ఇది – మీరు సమానంగా పంచుకొండని చెప్పితే, పెద్దవాడు తెలివైనవాడు, స్వార్థపరుడు ఇలా పంచాడు. కొబ్బరి చెట్టు పైభాగం నాది, క్రింది భాగం మీది, ఆవు ముందు భాగం మీది, వెనుక భాగం నాది, బొంత పగలు మీరు కప్పుకోండి, రాత్రి నేను కప్పుకుంటాను అని పంచి ఇచ్చాడు. ఇది ఎక్కడి పంపకం, కొబ్బరి చెట్టుకు నీరు పోసి పెంచడం జరుగుతావుంది. పంట వచ్చిన తరువాత పైభాగం నాది కాబట్టి, కాయలను ఎత్తుకపోయాడు పెద్దవాడు. అదేరకంగా ఆవుకు మేతపెట్టడం పోషించడం జరుగుతా వుంది. వెనుకభాగం నాది కాబట్టి పాలు నేను తీసుకుంటాను అని తీసుకోవడం జరిగింది. చిన్నవాడికి ఏదీ ఇవ్వకుండా పంపించాడు. బొంత పగలు ఏమి చేసుకుంటారు. కాబట్టి, రాత్రి ఆయన హాయిగా కప్పుకొవడం జరిగింది. ఆ రకమైన కండిషన్స్‌తో పంపకం జరిగింది. అలాగే విదేశాలలో వున్న డెవలప్ అయిన కంట్రిస్ అన్నీ డబ్లు టివొలొ లేవు. అందులో డెవలప్ అయిన కంట్రీస్ కేవలం 25 మాత్రమే వున్నాయి. 139 కంట్రిస్‌లో కేవలం 29 మాత్రమే పైన చెప్పినట్లు ఏరకంగా పంపకం జరిగిందో ఆ మాదిరిగా కండిషన్స్ పెట్టుకుని ఒప్పందం చేసుకోవడం జరిగింది. కొబ్బరి

చెట్టుమాదిరిగా పైభాగం మాది, ఆవు వెనకభాగం నాది, బొంత రాత్రికి నాది అని చెప్పి ఈ రకమైన పద్ధతిలో మనలను మోసం చేయడానికి డబ్లుటివో . ను తయారు చేయించి, రైతుల కొంపలను ముంచే పరిస్థితి వచ్చింది .
రా.7.30

మరి ఈనాడు దీనిని మనం ఎదుర్కోకపోతే, చాల క్లిష్ట పరిస్థితులు రాబోతున్నాయి. ఒకవైపున నాణ్యత పెంచుకోవలసిన అవసరం ఉంది. మరో వైపున ఇన్‌పుట్స్ యొక్క కాస్ట్‌ను మనం తగ్గించుకోవలసిన అవసరం ఉంది. పండించాలనుకొంటున్న పంటల యొక్క పెట్టుబడులను కూడ మనం తగ్గించుకోవాలి. అధ్యక్షా, మీకు తెలియంది కాదు, ఎరువులున్నాయి, సీడ్స్ ఉన్నాయి. వాటి కోసం మనం తీసుకొని వచ్చే అప్పులకు వడ్డీ రేటు చూసుకొన్నప్పుడు మిగతా దేశాలతో సమానంగా సబ్సిడీ ఇవ్వవలసి ఉంది. జపాన్‌లో నూటికి కేవలం 2.5 శాతం మాత్రమే వడ్డీ రేటు వేస్తుండగా, ఇతర డెవలప్డ్ దేశాల్లో అయితే నాలుగు శాతం మాత్రమే. అదే మన దేశంలో అయితే నూటికి 12.5 శాతం వడ్డీ రేటు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్‌పుట్స్ కాస్ట్ పెరిగిపోయి, సరైన సీడ్స్ లేని ఈ సిస్టమ్‌లో మనం ప్రొడక్టివిటీ ఇంప్రూవ్ చేసుకొని, నాణ్యత పెంచుకొని, ఫాస్ట్ హార్వెస్టింగ్ మేనేజ్‌మెంట్‌ని బాగా మెరుగుపరచుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడ ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఉదాహరణకు చైనా దేశాన్ని తీసుకోండి. చైనా భూభాగం పెద్దది అయినప్పటికీ, ఇక్కడి కల్టివబుల్ ల్యాండ్ కేవలం 10 శాతం మాత్రమే. భారతదేశంలో కల్టివబుల్ ల్యాండ్ 65 శాతం అయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు అతి తక్కువగా ఉన్నాయి అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల మాదిరిగా మనం కూడ అభివృద్ధి చెందాలంటే, మనం అభివృద్ధి పథంలో నడవాలంటే, మనం ప్రగతి బాటలో పోవాలంటే మనం చేయవలసింది...మనల్ని పట్టిపీడిస్తున్న సమస్యలు కొన్ని ఉన్నాయి. వాటిని పూర్తిగా పరిష్కరించుకొని, ఒక అడుగు ముందుకు పోవాలని చెప్పి కోరుతున్నాను. చైనాలో 10 శాతం మాత్రమే కల్టివబుల్ ల్యాండ్ ఉన్నప్పటికీ వాళ్లు ప్రొడక్టివిటీలో అయితేనేమి, నాణ్యతా విషయంలో అయితేనేమి ఈనాడు ఆసియా దేశంలోనే నంబర్ వన్ కంట్రీగా వ్యవసాయ రంగంలో ఎదిగిపోయారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి అధ్యక్షా. మనల్ని పట్టి పీడిస్తున్న సమస్యలు కొన్ని ఉన్నాయి. అందులో ప్రధానంగా పాప్యులేషన్ గ్రోత్, రెండవది పావర్టీ. ఈ రెండింటి మీద కాన్‌సన్‌ట్రేషన్ చేయకుండా మనల్ని ప్రిపేర్ చేయకుండా, ఏ విధంగా దేశం ముందుకు పోగల్గుతుంది? అక్కడ ఈవెన్ నెగిటివ్ గ్రోత్ పరిస్థితిలో కూడ అక్కడి పాప్యులేషన్ గ్రోత్‌ను ఎదుర్కోవడం జరిగింది. ఇటువంటి సమస్యల్ని వారు అధిగమించి, వాటిని సెటిల్ చేసుకుని, ఆర్థికంగా ముందుకు పోవాలని చెప్పి, వాటిని పరిష్కరించుకుని ముందుకు పోయారు. ఆ విధంగా వాళ్లు ముందుకు పోయారే కాబట్టి అక్కడి వ్యవసాయ రంగం కూడ బాగా అభివృద్ధిని సాధించింది. కాబట్టే ఈనాడు డబ్ల్యూ.టి.ఓ.లో చేరే దానికి వారు కూడ దరఖాస్తు పెట్టడం జరిగింది అని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే మనం ప్రిపేర్ కాలేదు. మనకు ఫిట్‌నెస్ లేదు. నేను తెలియచేసేదేమిటంటే, International competition is like hunting a rogue elephant with an airgun. ఈ ఎయిర్‌గన్‌తో ఎలిఫెంట్‌ను హంట్ చేసే దానికి శక్తి చాలదు. అందుకే మనం వేయిట్ చేయాలి. మన పరిస్థితులను బాగుపరచుకోవాలి.

1994లో డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ మీద సంతకం చేసిన విషయం అందరికీ తెలిసినదే. పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా చాల బ్రహ్మాండంగా చేశారని అన్ని పత్రికలు ఆనాడు వ్రాశాయి. గ్లోబలైజేషన్‌లో భాగంగా అగ్రికల్చర్‌ను కూడ చేరుస్తున్నారని, దాని వల్ల మనం బాగా ప్రగతి సాధిస్తామని ఆనాడు పత్రికలు తప్పుడు సమాచారం వ్రాస్తూ, వాళ్ల ఫోటోలను వేస్తూ, దేశమంతా , మీడియా అంతా వాళ్లను ఆనాడు ప్రేయిజ్ చేయడం జరిగింది. కాని ఈనాడు పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మనం పూర్తిగా ఒక రకమైన పద్ధతిలో డెవలప్డ్ కంట్రీస్‌కు సరెండర్ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది .ఈ దారిద్ర్యం నివారణ కావాలన్నా, ఈ పావర్టీ తగ్గిపోవాలన్నా, 90 శాతం బ్రతుకుదెరువు సాగిస్తున్న వ్యవసాయ రంగం బాగుపడాలన్నా, మరొక్కసారి మనం ఈ డబ్ల్యూ.టి.ఓ. యొక్క కండిషనాల్టీస్‌ను, అగ్రిమెంట్స్‌ను మళ్లీ మళ్లీ చర్చ చేసుకొని, వాటి మీద తిరిగి నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నాకు ఇక్కడ ఒక విషయం జ్ఞాపకం వస్తున్నది. ఆనాడు మహాత్మాగాంధీ గారు ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారు. మహాత్మాగాంధీగారి ఆత్మ ఘోషిస్తూ, నెహ్రూగారి వద్దకు పోయిందంట. ఆ ఆత్మ నెహ్రూ గారి వద్దకు వెళ్లి అడిగిదంట-- నా పేరు నిలబెట్టడానికి నువ్వు ఏమి చేశావని. అప్పుడు నెహ్రూగారు చెప్పారంట, ఏమీ లేదు నేను రాజ్‌ఘాట్‌లో నీ సమాధిని కట్టాను. అక్కడ ఎప్పుడు బాగా ప్రార్థనలు జరుగుతుంటాయి, విదేశీయులు కూడ వచ్చి అక్కడ ప్రార్థన చేస్తూ ఉంటారు, ఆ విధంగా నీ పేరు నిలబెట్టాను అని చెప్పారంట. ఆ తరువాత గాంధీగారి ఆత్మ లాల్‌బహుద్దర్‌శాస్త్రిగారి వద్దకు వెళ్లి, లల్లూ, నువ్వు ఏమి చేశావు నా పేరు నిలబెట్టడానికి అని అడిగితే, నేను గ్రామ, గ్రామాన నీ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఆ విగ్రహాల్ని చూసి ప్రజలు నిన్ను ఎప్పుడూ జ్ఞాపకం పెట్టుకొనే రీతిలో చేశానని శాస్త్రిగారు చెప్పారంట. ఆ తరువాత గాంధీగారి ఆత్మ పి.వి.నరసింహారావుగారి వద్దకు వెళ్లి, నరసింహా, నువ్వు ఏమి చేశావని అడిగితే, బాపూ, నెహ్రూ అయితే సమాధి కట్టాడు, శాస్త్రి గ్రామ గ్రామాన విగ్రహాలు కట్టి ప్రజలు నిన్ను జ్ఞాపకం చేసుకొనేటట్లు చేశారు. నేను మాత్రం ఇంకా అంతకంటె గొప్ప పని చేశాను, ఈ దేశంలో అందరికీ తిండి లేని విధంగా చేసి, కట్టుకొనేందుకు బట్ట కూడ లేకుండా చేసి ప్రజలు నీ రూపాన్ని నిరంతరం జ్ఞాపకం చేసుకొనే విధంగా డబ్ల్యూ.టి.ఓ మీద సంతకం చేసి, అందర్నీ పాపర్‌గా చేసి, గ్రామీణ ప్రజల్ని పేద వాళ్లగా చేసి నీ రూపాన్ని మరచిపోకుండా చేశానని నరసింహారావు చెపితే, ఓరి దౌర్భాగ్యుడా, ఎంత పని చేశావురా, స్వాతంత్ర్యం సంపాదించింది ఇందుకా అని గాంధీగారి ఆత్మ ఘోషిస్తూ వెనక్కి వెళ్లిపోయిదంట. ఆ విధంగా గ్రామీణ వ్యవస్థకు ఎంతో అన్యాయం చేశారు. ఈ వ్యవసాయ రంగం బాగుపడాలంటే, ఈ దేశం బాగు పడాలంటే, నేను పోయినసారి డిమాండ్ చేశాను, ఇప్పుడూ చేస్తున్నాను. If the Indian farmer smiles, the whole Indian economy will smile; if the Indian farmer cries, the whole Indian economy will cry. కాబట్టి గ్రామీణ వ్యవస్థ బాగుపడాలంటే, వ్యవసాయ రంగం బాగు పడినపుడే, పేదరికాన్ని నిర్మూలించినప్పుడే మొత్తం ఈ దేశం బాగుపడుతుంది అనుకుంటాము తప్ప, ఊరికే ఈ రకమైనటువంటి తొందరపాటు నిర్ణయాల వల్ల మనం సర్వనాశనం అయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి మరొక్కసారి మనం ఈ డబ్ల్యూ.టి.ఓ ఒప్పందం గురించి చర్చ చేసుకోవలసిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా చర్చ జరగవలసిన అవసరం ఉంది. ఇంకొక మార్గం ఏమిటంటే, డ బ్ల్యూ .టి.ఓ.లో మొత్తం 139 సభ్య దేశాలుంటే, అందులో కేవలం 29 దేశాలు మాత్రమే డెవలప్ అయిన దేశాలు. మిగతా దేశాలన్నీ కూడ ఒక త్రాటిపైన రావాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ కూడ ఒకే త్రాటి మీదకు వచ్చి, ఒక సంఘటిత శక్తిగా ఏర్పడి ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొంటే తప్ప, మన దేశం బాగు పడే పరిస్థితి లేదని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, ఇది కేవలం వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్య కాదు. దేశానికి సంబంధించిన సమస్య ఇది. ఈనాడు బడ్జెట్ అలోకేషన్ విషయంలో గాని, లేకపోతే ఇంకొకటి గాని, మన పరిధిలో మనం ఈ రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపించుకోవాలి. అందుకు గాను ఈ రాష్ట్రంలో నాణ్యత గల పంటలు పండించుకొని, ప్రొడక్టివిటీ ఎక్కువ చేసుకొని, ఇన్‌పుట్స్ కాస్ట్ తగ్గించుకొని ఈ రాష్ట్రాన్ని పంజాబ్ వంటి రాష్ట్రాల మాదిరిగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందించి, ఇంటర్నేషనల్ మార్కెట్‌లో నిలదొక్కుకునే విధంగా ఈనాడు కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

సా.7.40

ఈ చర్యలైతే అంత పెద్ద కాంపిటీషనును ఎదుర్కొనే శక్తి నిచ్చే చర్యలు కావు. మనకున్న శక్తి కూడా చాలా తక్కువ. ఈనాడున్న పరిధిలోనే ఉన్న శక్తి ద్వారా చాలామటుకు ఈ వ్యవసాయ రంగాన్ని బాగు చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. దీనిలో వ్యవసాయం ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి.

వ్యవసాయరంగంలో చాలా మార్పులు తీసుకురావాలని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. దానిలో సెరికల్చర్ ఒకటి. సెరికల్చర్‌లో కొత్త వెరైటీస్‌ను కనిపెట్టడం జరిగింది. కొత్త వెరైటీస్ తో చైనాతో కాంపిటీషనులో నిలబడాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. సిల్కులో చైనాతో కాంపిటీషన్ ఉంది. సెరికల్చర్‌లో ఇంటర్నేషనల్ మార్కెట్‌లో నిలబడే ప్రొడక్టును

డెవలప్ చేయడానికి, నాణ్యత పెంచడానికి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది ఒక ఎగ్జాంపుల్. దీనిలో జపనీస్ కోఆపరేషన్‌తో కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సెరికల్చర్, యానిమల్ హస్బండరీలలో కొన్ని రకాల చర్యల వల్ల కొంత మనం మెరుగుపడే అవకాశం ఉంది గాని, ఈ డబ్ల్యు.టి.ఓ. వల్ల మాత్రం నష్టం పూడ్చే పరిస్థితి లేదని తెలియజేస్తూ, ఈ వ్యవసాయ రంగాన్ని బాగు పరచడానికి దేశ వ్యాప్తంగా రైతాంగం సంఘటితమై ప్రభుత్వాలను ప్రశ్నించే పరిస్థితి వస్తే తప్ప ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ బాగుపడదని తెలియజేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on 14th March, 2001.

(The House then adjourned at 7.42 p.m. to meet again at 8.30 a.m. on Wednesday 14th March,2001)

.....